ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

11-1-2023 బుధవారం సంపుటి : 28 సంచిక : 342, పేజీలు : 10+6 వెల : 6.50

తారుమారు సంతకు పోటెత్తిన గిరిజనం 3లో
తమిళ గవర్నర్‌పై డిఎంకె యుద్ధం 5లో

## తెలంగాణ సిఎస్ సోమేశ్ ఎపికి..



### వెంటనే రిలీవ్ చేసిన కేంద్రం
### రేపటిలోగా వెళ్లాలని ఆదేశం
### తెలంగాణకు సోమేశ్ కేటాయింపును రద్దు చేసిన హైకోర్టు
### విఆర్ఎస్ తీసుకొనే యోచన..
### సిఎం కెసిఆర్‌తో భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జనవరి10:** రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్‌కు షాక్‌ల మీద షాక్‌లు తగిలాయి. తెలంగాణ నుంచి సోమేశ్‌కుమార్‌ను కేంద్ర సిబ్బంది వ్యవహారాలు, శిక్షణా శాఖ(డివోపీటీ) రిలీవ్ చేసింది. తెలంగాణలో సోమేశ్ కొనసాగింపును రద్దు చేస్తూ హైకోర్టు తీర్పు నేపథ్యంలో సోమేశ్‌కుమార్‌ను రిలీవ్ చేస్తూ డీవోపీటీ మంగళవారం సాయంత్రం ఆదేశాలు జారీ చేసింది. క్యాట్ ఆదేశాలను కొట్టివేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును ప్రస్తావించిన కేంద్రం సోమేశ్‌కుమార్‌ను తెలంగాణ నుంచి రిలీవ్ చేసింది. ఈ అదేశాలు తక్షణమే అమల్లోకి వస్తాయని స్పష్టం చేసింది. 12వ తేదీలోగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో చేరాలని సోమేశ్‌కుమార్‌ను ఆదేశించిన డీవోపీటీ... ఇందుకు సంబంధించిన నివేదిక పంపాలని తెలంగాణ సిఎస్‌కు స్పష్టం చేసింది. 2014లో రాష్ట్ర విభజన వేళ అఖిల భారత స్థాయి ఉద్యోగుల విభజనలో భాగంగా సోమేశ్‌కుమార్‌ను ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించారు. దీనిని సవాల్ చేస్తూ అప్పట్లో ఆయన కేంద్ర పరిపాలన ట్రిబ్యునల్‌ను ఆశ్రయించారు. సోమేశ్ పిటీషన్‌ను విచారించిన క్యాట్.... ఆయన్ను తెలంగాణకు కేటాయిస్తూ 2016లో ఉత్తర్వులు జారీచేసింది. అప్పటి నుంచి సోమేశ్‌కుమార్ తెలంగాణలోనే కొనసాగుతున్నారు. కాగా, క్యాట్ జారీ చేసిన ఉత్తర్వులపై కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో అప్పీల్ చేసింది. సోమేశ్ కుమార్‌కు సంబంధించి క్యాట్ ఇచ్చిన ఉత్తర్వులపై స్టే ఇవ్వాలంటూ కేంద్రం పట్టుబడగా ఇలాంటి నిర్ణయాలతో రెండు రాష్ట్రాల్లో సీనియారిటీ గొడవలు తలెత్తుతాయని, బ్యూరోక్రాటిక్ బ్యాలెన్స్‌ను ప్రభావితం చేసే అవకాశం ఉందని రాష్ట్ర ప్రభుత్వం వాదిస్తూ వచ్చింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు సోమేశ్‌కుమార్ తరఫున సుదీర్ఘ వాదనలు విన్న ధర్మాసనం కొన్ని నెలల క్రితం తీర్పు రిజర్వ్ చేసింది. తాజాగా, పిఎస్ సోమేశ్‌కుమార్ తరఫున సుదీర్ఘవాదనలు విన్న ధర్మాసనం ≫2

## చిన్నారులకు పౌష్టికాహారం



### అంగన్‌వాడీ కేంద్రాల్లోని ఆహారంలో నాణ్యత పెరగాలి
### విద్యార్థులకు వైద్యపరీక్షలు జరపాలి
### వైఎస్సార్ సంపూర్ణ పోషణ్, షోషణ్ ప్లస్ పథకాలను పటిష్టంగా అమలు చేయాలి: సిఎం జగన్

**విజయవాడ,జనవరి10,ప్రభాతవార్తప్రతినిధి:** అంగన్‌వాడీలలో పరిపూర్ణ మౌలిక వసతులు కల్పించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారు.సీపీడీవో పోస్టుల భర్తీతో పాటు, పదోన్నతులను తక్షణం పూర్తి చేయాలన్నారు.మంగళవారం తన వ్యక్తిగత కార్యాలయంలో మహిళా శిశు సంక్షేమంపై నిర్వహించిన సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు అందించే ఆహారం విషయంలో నాణ్యతా ప్రమాణాలుండాలన్నారు.ఎక్కడ ఈ విషయంలో రాజీపడకూడదన్నారు.ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో ఫ్రిడ్జిని ఏర్పాటు చేయాలన్నారు.సుస్దిర ప్రగతి లక్ష్యాల్లో రాష్ట్రం దేశంలోనే నంబర్‌వన్‌గా నిలిచిందన్నారు.గతంలో పిల్లల ఆహారం కోసం రూ.500 కోట్లు వ్యయం చేసేవారన్నారు.ఇప్పుడు తమ ప్రభుత్వం నెలకు సుమారుగా రూ.1900కోట్లు వ్యయం చేస్తుందన్నారు. విద్యా,వైద్యం,వ్యవసాయంతోపాటుగా స్త్రీ,శిశు సంక్షేమ విషయంలో ప్రభుత్వం పూర్తి శ్రద్దను పెడుతుం దన్నారు. పూర్వ ప్రాథమిక స్ధాయి నుంచే పిల్లలకు ఇంగ్లీషుపై అవగాహన కల్పించడానికి ఫౌండేషన్, శాటిలైట్ స్కూల్స్ తీసుకుని వచ్చినట్లు తెలిపారు. శిశువులు,తల్లులు,చిన్నారులకు పోషకాహారాన్ని అందించే దిశలో వైఎస్సాఆర్ సంపూర్ణ పోషణ్,షోషణ్ ప్లస్ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. వీటి ద్వారా అందించే ఆహారం తల్లుల్లోను, పిల్లల్లోను మంచి పోషక విలువలను అందించే దిశలో ఉండాలన్నారు.స్త్రీల్లో అధికంగా కన్పిస్తున్న రక్తహీనత సమస్యను అరికట్టాల్సి వుంది.ఈ కార్యక్రమానికి సంబంధించి విశేష ప్రచారం జరగాల్సి ఉందన్నారు. ఇందుకు అనుగుణంగా గ్రామ, వార్డు సచివాలయాల్లో,అంగన్‌వాడీ కేంద్రాల్లో కూడా ఈ పోస్టర్లను ఏర్పాటు చేయాలన్నారు.పిల్లలకు మంచి ఆహారాన్ని అందించడం, శుభ్ర తలపై నిర్దేశించిన విధి,విధానాలతో ఎస్ఓపీ బుక్ అందిస్తున్నామని అధికారులు ముఖ్యమంత్రి జగన్‌కు వివరించారు. ఇందుకు సంబంధించిన వీడియోలను షేర్ చేస్తున్నామని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు.అంగన్‌వాడీ కేంద్రాలను పూర్వ ప్రాథమిక కేంద్రాలుగా అభివృద్ధి చేయడం.సంపూర్న పోషణ్ కార్యక్రమాల గురించి విస్తృతంగా ప్రచారం జరుగాలన్నారు.తగిన ప్రచారంలేక విషయం తెలియక ఈ కార్యక్రమాల వినియోగం తగ్గ కూడదన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో అంగన్‌వాడీ కేంద్రాలన్నింటిని ≫2

## కావలిలో టెన్షన్..టెన్షన్

### టిడిపి చలో కావలిని భగ్నం చేసిన పోలీస్ బలగాలు
### ఎక్కడికక్కడే అరెస్ట్‌లు, నేతల గృహ నిర్బంధాలు

వార్త 2లో...



టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటిని అరెస్ట్ చేస్తున్న పోలీసులు

## బహుళ ఉత్పత్తుల పారిశ్రామిక పార్కులు

### రాష్ట్రంలో 5 ఏర్పాటు: సీఎం జగన్

**విజయవాడ,జనవరి10,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పోరేషన్ (ఎపిఐఐసి) కింద ఏర్పాటు చేసిన బహుళ ఉత్పత్తుల పార్కుల అభివృద్ధిపై దృష్టి కేంద్రీకరించాలని సీఎం జగన్ సంబంధిత సంస్ధ అధికారులను ఆదేశించారు.బహుళ ఉత్పత్తుల దిశలో చేపడుతున్న ఈ పార్కులకు మౌలిక వసతుల కల్పనతో పాటుగా అవసరమైన ,రీతిలో ప్రభుత్వ సహకారాన్ని అందించాల్సి వుందన్నారు రాష్ట్రంలోని మూడు పారిశ్రామిక కారిడార్లలో ≫2





అబ్దుల్ అజీజ్‌ను హౌస్ అరెస్టు చేసిన పోలీసులు

# కావలిలో టెన్షన్..టెన్షన్

**కావలి(నెల్లూరు), జనవరి 10 ప్రభాతవార్త:** తెలు గుదేశం పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు నాయకత్వంలో శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా లో నిర్వహించాలనుకున్న చలో కావలి కార్యక్ర మంతో మంగళవారం క్షణం..క్షణం టెన్షన్...టెన్షన్ నెలకొంది. కావలి నియోజకవర్గంలో కావలి ఎమ్మె ల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి దళితులపై సాగుతున్న దాడుల్ని నిరసిస్తూ టిడిపి ఎస్సీ సెల్ చలో కావలి పిలుపు ఇవ్వడం తెలిసిందే. అయితే జిల్లా వ్యా ప్తంగా టిడిపి నేతలు, టిడిపి ఎస్సీ సెల్ నేతలు, ప్రజాసంఘాల నేతలు, కమ్యూనిస్టు పార్టీల నేతలు, దళిత సంఘాల నేతల ఇళ్లపై పోలీసులు సోమవారం రాత్రి నుంచి నిఘా పెట్టారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన జీవో నెంబరు1 కాపీని చూపిస్తూ పలువురి నేతలకు నోటీసులు ఇచ్చి రాత్రికిరాత్రి గృహ నిర్బంధంలో వుంచారు. పోలీసులు చలో కావలిని భగ్నం చేశారు. పోలీసుల కళ్లుగప్పి కావలికి కారులో వస్తున్న ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు యం.యస్.రాజును వింజమూరు సమీపంలో పోలీసులు భారీగా మోహరించి అరెస్ట్ చేసి సోమశిల పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కావలి పట్టణానికి నేతల్ని రానీయకుండా కావలి చుట్టు దాదాపు 13 పోలీస్ చెక్‌పోస్టులను ఏర్పాటు చేశారు. వందలాది పోలీస్ బలగాలు కావలిని చుట్టు ముట్టి కర్ఫ్యూ వాతావరణం తలపించేలా మోహరించాయి. భారీస్థాయిలో పోలీసులు పట్ట ణాన్ని చుట్టుముట్టడంతో ఒక్కసారిగా కావలికి ఎటు వంటి ఉపద్రవం వచ్చిందన్న భావనలోకి ప్రజలు లోనయ్యారు. నెల్లూరు అడిషనల్ ఎస్పీ హిమవతి, కావలి డిఎస్పీ వెంకట రమణల ఆధ్వర్యంలో వం దలాది మంది పోలీసులు తనిఖీలు నిర్వహించారు. మంగళవారం తెల్లవారుజాము నుంచి కావలి పట్ట ణానికి వచ్చే వాహనాలు, ఆటోలు, లారీలు, కార్లు పోలీసులు ఆపి తనిఖీలు నిర్వహించారు. తెల్లవారుజామున ఉదయపు నడక నడిచే వారిని కూడా పోలీసులు తనిఖీ చేశారు. చలో కావలిలో భాగంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌కు దళితులపై జరుగుతున్న దాడులకు సంబంధించి వినతి పత్రం ఇవ్వాలన్నదే టిడిపి నేతల ధ్యేయం. ఆ కార్యక్ర మాన్ని భగ్నం చేసేందుకు పోలీసులు నానా యాత నలు పడ్డారు. పోలీసుల కళ్లుగప్పి టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానా యుడు, ఎస్సీ సెల్ రాష్ట్ర నేతలు కావలి సమీపం లోని బుడమగుంట హరిజన కాలనీలో వున్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి దళితులపై జరుగుతున్న దాడుల వినతి పత్రాన్ని వుంచడంతో లక్ష్యం నెరవేరినట్లుగా భావించారు.

# తెలంగాణ తాత్కాలిక సిఎస్‌గా రామకృష్ణారావు?

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి10:** తెలంగాణ కేడర్ నుంచి రిలీవ్ చేస్తూ సోమేశ్‌కుమార్‌పై హైకోర్టు తీర్పు,డివోపిటీ ఉత్తర్వులు వెలువడిన నేపథ్యంలో ఆయన స్థానంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా ఎవరు నియమితులు అవుతారనేది ఉత్కంఠంగా మారింది. సిఎస్ విషయంలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఏం చేస్తారన్నది ఆసక్తి రేపుతోంది. డీవోపీటీ ఆదేశాలకు అనుగుణంగా సోమేశ్‌కుమార్‌ను విధుల నుంచి రిలీవ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో పాటు కొత్త సిఎస్‌ను నియమించాల్సి ఉంటుంది. ఈ విషయంలో సిఎం కెసిఆర్ ఏ నిర్ణయం తీసుకుంటారన్నది ఆసక్తికరంగా మారింది. రాష్ట్ర కేడర్‌లో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి హోదాలో పలువురు ఉన్నారు. వసుధా మిశ్రా,రాణి కుమిదిని, శాంతికుమారి, శశాంక్ గోయల్,సునీల్ శర్మ, రజత్‌కుమార్,రామకృష్ణారావు, అర్వింద్ కుమార్ ఉన్నారు. వీరిలో వసుధా మిశ్రా,శశాంక్ గోయల్,అశోక్‌కుమార్ కేంద్ర సర్వీసుల్లో ఉన్నారు. రాణికుమిదిని కార్మిక శాఖ, శాంతికుమారి అటవీ శాఖ బాధ్యతల్లో ఉన్నాడు, సునీల్ శర్మ ఇంధన శాఖ, రజత్‌కుమార్ నీటిపారుదల శాఖ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. రామకృష్ణారావు ఆర్థిక శాఖ,అర్వింద్‌కుమార్ మున్సిపల్ శాఖ బాధ్యతల్లో ఉన్నారు.

### SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:10/01/23

DAY - SINGAM SERIES Dr No:169
1st Prize Rs.100000/- 454565
2nd Prize Rs.7000/- 31338
3rd Prize Rs.3500/-
06500 12754 23286 25415 30702
35450 55079 60598 84159 95393
4th Prize Rs.200/-
2013 2462 3213 5520 6089 6138 8137
8717 9070 9378
5th Prize Rs.100/-
0981 1839 1887 4118 4893 5035 7742
9361 9406 9531
6th Prize Rs.50/-
0197 1509 3002 4583 6066 7492 9035
0202 1567 3390 4780 6072 7740 9186
0323 1900 3463 4828 6314 7822 9311
0379 1938 3737 4835 6326 7965 9338
0400 2138 3774 4868 6398 7973 9348
0617 2347 3811 4955 6454 8157 9436
0650 2368 3857 5220 6519 8194 9479
0709 2479 3883 5276 6573 8213 9748
0790 2483 4195 5281 6675 8351 9788
0824 2593 4208 5282 6761 8513 9852
0889 2594 4383 5283 6931 8697
0931 2690 4403 5291 6995 8854
1141 2777 4529 5472 7175 8951
1195 2822 4533 5703 7213 8964
1222 2896 4572 5883 7468 9011

DAY - KUIL SERIES Dr No:169
1st Prize Rs.100000/- 765389
2nd Prize Rs.7000/- 00869
3rd Prize Rs.3500/-
00346 06647 10781 10974 28264
40837 72827 83355 86247 98196
4th Prize Rs.200/-
3540 3990 3997 4082 4829 5365 5660
5899 8377 9947
5th Prize Rs.100/-
2272 2327 2971 4119 4687 6097 6358
6995 9142 9350
6th Prize Rs.50/-
0064 1411 3463 4664 6466 7776 8958
0154 1831 3705 4683 6551 7778 8975
0235 1904 3796 4721 6592 7809 9024
0236 2019 3837 4833 6734 7824 9114
0369 2126 3854 4932 6765 7939 9290
0363 2228 3867 4952 6813 8108 9548
0523 2336 3869 5011 6819 8224 9549
0541 2611 3886 5371 6888 8270 9670
0639 2682 3984 5406 6924 8349 9911
0662 2686 4100 5424 7303 8356 9944
0665 2711 4112 5597 7449 8624
0914 2755 4179 5844 7461 8696
1140 2886 4303 6030 7648 8751
1254 3035 4534 6116 7677 8795
1397 3063 4593 6328 7723 8933

### ROSA DEER SUPER TUESDAY
DrawDate on:10/01/23

DAY - ROSA SERIES Dr No:169
1st Prize Rs.100000/- 348715
2nd Prize Rs.7000/- 47623
3rd Prize Rs.3500/-
05497 08179 20424 36401 62136
74326 75589 75929 85003 97252
4th Prize Rs.200/-
0311 0370 0572 1836 1862 3484 5000
6048 9055 9556
5th Prize Rs.100/-
1654 2347 2860 4938 5358 6700 8438
8651 9785 9864
6th Prize Rs.50/-
0099 1147 2716 4697 6491 7726 8661
0288 1353 2952 4816 6502 7883 8707
0290 1357 3168 4982 6838 7892 8742
0293 1392 3234 5145 6921 7904 8782
0394 1646 3273 5284 6941 8039 8834
0471 1495 3281 5615 6996 8059 8862
0665 1598 3288 5679 6997 8129 8996
0736 1883 3609 5792 7035 8143 9018
0787 1899 3704 5895 7180 8233 9223
0877 1937 3813 6117 7281 8410 9559
0932 1959 3853 6133 7334 8448
0968 2127 4495 6227 7473 8480
1087 2172 4506 6248 7503 8510
1091 2416 4579 6309 7601 8572
1113 2610 4608 6440 7617 8582

DAY - DEER SERIES Dr No:169
1st Prize Rs.100000/- 338974
2nd Prize Rs.7000/- 94057
3rd Prize Rs.3500/-
05483 11089 13800 16955 25441
26703 33974 74041 91265 96205
4th Prize Rs.200/-
1282 2515 3330 4442 5372 6161 7907
8310 9415 9708
5th Prize Rs.100/-
0407 1954 4356 5369 5871 7132 7550
7567 8032 8529
6th Prize Rs.50/-
0008 1147 2885 4561 6141 7554 8853
0134 1227 2988 4911 6227 7726 8902
0238 1279 3277 5123 6262 7802 8992
0297 1634 3361 5310 6426 7880 9055
0394 1648 3382 5328 6615 7960 9070
0466 1705 3440 5520 6679 8192 9154
0495 1711 3454 5538 6695 8285 9163
0613 1865 3582 5547 6718 8309 9165
0747 1935 3616 5658 6846 8371 9750
0825 2494 3822 5705 6929 8431 9841
0860 2576 3947 5819 6931 8464
0948 2694 4198 5873 6963 8559
0983 2799 4274 6047 6984 8595
1060 2813 4443 6081 7210 8720
1146 2832 4536 6138 7299 8817

### THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:10/01/23

DAY - THANGAM SERIES Dr No:169
1st Prize Rs.100000/- 537436
2nd Prize Rs.7000/- 27344
3rd Prize Rs.3500/-
02414 09448 25061 28816 31009
43252 45845 72145 87119 95090
4th Prize Rs.200/-
1930 2164 2583 2923 3489 4126 6203
6395 6517 7301
5th Prize Rs.100/-
2942 3002 3871 4130 4511 4513 5303
6477 7761 9988
6th Prize Rs.50/-
0075 1352 2343 4780 6062 7562 9034
0364 1357 2366 4878 6192 7576 9049
0415 1533 2436 4927 6480 7582 9266
0443 1632 2717 5018 6509 7625 9295
0652 1792 2896 5072 6678 7725 9337
0691 1793 3038 5099 6735 7975 9410
0800 1798 3043 5240 6768 8018 9546
0945 1923 3115 5332 6838 8131 9748
1097 1973 3349 5402 6959 8224 9840
1160 1996 3384 5449 6985 8610 9896
1205 2084 3545 5502 7016 8690
1216 2090 4051 5507 7289 8759
1236 2101 4185 5753 7348 8799
1262 2116 4342 5782 7446 8895
1350 2152 4709 5922 7460 8964

DAY - VAIRAM SERIES Dr No:28
1st Prize Rs.50000/- 176428
2nd Prize Rs.7000/- 56700
3rd Prize Rs.3500/-
03621 33765 56904 64286 65110
69892 75897 91376 93138 98097
4th Prize Rs.200/-
1446 1688 2441 2883 3338 5644 6262
7057 8578 9526
5th Prize Rs.100/-
1304 1316 1477 2194 5156 5932 7110
8175 8301 8551
6th Prize Rs.50/-
0042 2047 3512 5538 6369 8036 9350
0046 2095 3516 5626 6506 8046 9527
0236 2121 3525 5635 6521 8195 9585
0390 2184 3730 5726 6696 8226 9668
0403 2478 3802 5799 6852 8350 9688
0671 2733 4069 5813 7230 8419 9780
0732 2850 4115 5879 7310 8479 9798
0774 3022 4178 5936 7348 8621 9852
0929 3126 4517 5973 7356 8860 9981
1009 3258 4693 6055 7479 8877 9998
1053 3325 4723 6155 7682 9004
1665 3328 4902 6168 7736 9086
1937 3359 5032 6211 7826 9197
2010 3380 5158 6319 7952 9332
2024 3430 5189 6356 8010 9334

### NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:10/01/23

DAY - NALLANERAM SERIES Dr No:169
1st Prize Rs.50000/- 447828
2nd Prize Rs.7000/- 57311
3rd Prize Rs.3500/-
16246 20445 27811 30272 33096
47412 49557 56333 69695 82538
4th Prize Rs.200/-
0273 2068 2405 2472 4692 5070 7356
8351 8664 9733
5th Prize Rs.100/-
0543 1488 2804 3087 3364 3731 3906
4078 8443 9842
6th Prize Rs.50/-
0060 1360 3254 4679 5430 7370 8557
0103 1364 3501 4874 5535 7539 8636
0312 1593 3551 4881 5574 7563 8639
0432 1669 3600 4926 5587 7633 8890
0484 1834 3692 4973 5944 7724 9093
0522 1892 3803 5033 6210 7769 9170
0798 2111 3847 5095 6539 7798 9373
0865 2270 3852 5133 6570 7951 9477
0881 2287 4009 5155 6637 8061 9621
0984 2438 4085 5206 6645 8252 9911
1010 2447 4188 5337 6967 8263
1045 2495 4407 5341 6989 8266
1166 2545 4619 5343 7010 8364
1177 2919 4628 5372 7027 8374
1297 3038 4651 5419 7099 8383

DAY - MANI SERIES Dr No:28
1st Prize Rs.50000/- 682159
2nd Prize Rs.7000/- 61585
3rd Prize Rs.3500/-
11331 34231 50186 51019 52872
58802 62925 84655 89526 89625
4th Prize Rs.200/-
1468 1600 2156 2212 4022 4682 6256
7000 9186 9693
5th Prize Rs.100/-
2530 2584 2802 3123 4509 5507 5930
6703 7835 9132
6th Prize Rs.50/-
0092 2297 3719 5456 6510 7659 8936
0111 2316 3854 5575 6549 7672 8985
0347 2346 3894 5647 6572 7776 9148
0632 2349 4090 5858 6649 7890 9577
0714 2365 4279 6053 6798 7918 9645
0773 2477 4505 6066 6824 8005 9727
0853 2663 4565 6138 6827 8024 9868
0854 3020 4840 6165 6846 8058 9879
0887 3066 4982 6203 6944 8079 9888
1109 3159 5047 6205 6964 8127 9946
1333 3169 5091 6377 7130 8287
1838 3178 5168 6426 7368 8368
1845 3331 5275 6469 7413 8570
1881 3399 5411 6479 7553 8680
2096 3453 5419 6499 7627 8681

### KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:10/01/23

DAY - KUMARAN SERIES Dr No:169
1st Prize Rs.50000/- 428343
2nd Prize Rs.7000/- 34912
3rd Prize Rs.3500/-
04715 05175 05872 11041 17149
45604 62136 81925 89721 99243
4th Prize Rs.200/-
1659 2013 5102 5299 5435 6625 7214
7713 7747 7951
5th Prize Rs.100/-
0308 0547 2464 3043 4000 5224 5697
5848 6461 7657
6th Prize Rs.50/-
0021 1547 2526 4895 6335 7654 9361
0038 1651 2533 4985 6388 7744 9390
0102 1761 2767 5107 6471 7923 9421
0385 1810 3045 5391 6622 8057 9507
0418 1823 3689 5518 6680 8070 9630
0442 1852 3746 5529 6701 8298 9679
0830 1938 3866 5670 6765 8322 9856
0856 2038 3898 5741 6831 8412 9906
0960 2120 4146 5757 6876 8561 9907
1118 2148 4309 5901 6892 8719 9931
1381 2239 4694 5912 6977 8773
1387 2267 4701 6100 7070 8829
1399 2292 4743 6132 7178 8953
1421 2437 4803 6323 7248 9028
1481 2520 4843 6331 7320 9220

DAY - VISHNU SERIES Dr No:169
1st Prize Rs.50000/- 934454
2nd Prize Rs.7000/- 62758
3rd Prize Rs.3500/-
06195 31835 38067 51579 60660
61803 63072 82542 88785 99048
4th Prize Rs.200/-
2140 5264 6143 6579 6840 7961 8422
8595 8742 9522
5th Prize Rs.100/-
1065 2394 3788 4018 5377 7075 7299
8060 8371 9012
6th Prize Rs.50/-
0064 1901 2976 4767 6370 7648 9145
0069 1943 3180 4868 6485 7687 9211
0147 1953 3363 4905 6732 7700 9374
0189 2009 3564 5099 6757 7744 9482
0482 2220 3660 5192 6819 7840 9580
0518 2354 3830 5231 6979 8043 9606
0631 2411 4061 5252 6980 8055 9710
0714 2489 4091 5390 7014 8202 9816
0768 2574 4409 5611 7058 8352 9832
0826 2617 4467 5624 7211 8525 9957
1071 2690 4483 5635 7309 8558
1311 2716 4554 5888 7339 8864
1332 2876 4577 6002 7360 8922
1691 2903 4663 6070 7521 8994
1832 2940 4701 6108 7545 9064

### SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:10/01/23

SWARNALAXMI SERIES Dr No:169
1st Prize Rs.50000/- 258201
2nd Prize Rs.7000/- 71435
3rd Prize Rs.3500/-
14572 25483 36302 47236 58839
69438 71713 82473 82900 93725
4th Prize Rs.200/-
1292 2343 2672 5650 6164 6503 7188
7781 8857 9552
5th Prize Rs.100/-
0114 0700 1975 2764 2895 4785 5619
6434 7003 9034
6th Prize Rs.50/-
0101 1749 2593 4196 5748 7643 9097
0293 1858 2603 4248 5873 7737 9424
0722 1972 2724 4291 5969 7743 9501
1063 2082 3014 4514 6051 7958 9524
1097 2126 3149 4667 6200 8108 9730
1110 2187 3197 4796 6294 8168 9845
1261 2290 3341 4874 6370 8281 9877
1301 2302 3407 5046 6382 8324 9933
1327 2333 3560 5104 6386 8326 9940
1353 2353 3621 5227 6412 8441 9972
1355 2384 3642 5299 6552 8775
1422 2483 3800 5526 7105 8829
1458 2487 3837 5586 7194 8865
1595 2539 4063 5589 7338 8880
1608 2551 4161 5633 7490 9006

DAY - LION SERIES Dr No:28
1st Prize Rs.50000/- 357962
2nd Prize Rs.7000/- 79260
3rd Prize Rs.3500/-
13732 24754 35140 46405 46993
57654 68644 79818 81729 92727
4th Prize Rs.200/-
0324 1032 4708 4965 5297 6992 7600
8538 9700 9752
5th Prize Rs.100/-
1955 2750 4211 4593 5074 6054 6435
7049 8204 9944
6th Prize Rs.50/-
0041 1321 2393 4761 6229 7633 9062
0095 1344 2454 4765 6372 7664 9088
0115 1406 3025 4978 6387 7791 9171
0346 1442 3152 5025 6395 7902 9216
0399 1550 3408 5083 6457 7966 9452
0434 1628 3590 5127 6528 7970 9582
0565 1669 3684 5154 6830 7988 9655
0601 1682 3823 5316 7109 8005 9748
0606 1870 3996 5539 7208 8106 9833
0757 1895 4041 5735 7319 8123 9838
0798 1980 4265 5834 7347 8537
1149 2057 4484 5886 7471 8578
1158 2158 4533 5970 7506 8710
1173 2285 4580 5973 7510 8852
1189 2392 4597 6078 7610 9055

# చిన్నారులకు పౌష్టికాహారం

≫ పూర్వ ప్రాథమిక విద్యాలయాలుగా మనం మారుస్తున్నామంటే అక్కడ ఆటపాటలతో పాటు విద్యాబుద్ధులు నేర్చుకునే పిల్లలకు ఆంగ్ల మాధ్యమం కీలకంగా బోధన చేస్తా మన్నారు. ప్రపంచవ్యాప్తంగా చోటుచేసుకుం టున్న పరి ణామలకు అనుగుణంగా ఎటువంటి పోటీనైనా తట్టుకునే సృజనాత్మకత,నిపుణత చిన్నతనం నుంచే అభివృద్ధి చెందాలన్నారు.ప్రభుత్వరంగ విద్యాసంస్థల విద్యార్థులు అత్యున్నతస్థాయిలో నిర్వహించే కార్పోరేట్ విద్యాసంస్థలకన్నా మెరుగైన విద్యాపరిజ్ఞానాన్ని అందించేస్థితిలో పటిష్టంగా ఉంటాయన్నారు..అంగన్‌వాడిల్లో నాడు,నేడు కార్యక్రమం విష యంలో అధికారులు అత్యంత అంకిత భావంతో వ్యవ హరిం చాలన్నారు.రక్తహీనత, పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న గర్భిణీలు, బాలింతలు 6 నుండి 72 నెలలలోపు పిల్లలకు పౌష్టి కాహారాం అందిస్తామని, చదువు, ఆలోచనల్లో బలహీనులుగా ఉండకూడదనే ఈ పథకాలు తీసుకువచ్చామన్నారు. గర్భిణీలు, బాలింతలకు నెలలో 25రోజులపాటు వేడిపాలు, అన్నం, పప్పు, కూరగాయలు, ఆకుకూరలు, గ్రుడ్డు అంద జేస్తారు. టేక్‌హోమ్ న్యూట్రిషన్ కిట్ క్రింద నెలకు 2కిలోల మల్టీగ్రెయిన్ ఆటా, అరకిలో వేరుశెనగ చిక్కీ, అరకిలో రాగిపిండి, అరకిలో బెల్లం, అరకిలో ఎండు ఖర్జూరం పంపిణీ చేయనున్నారు. ఒక్కో లబ్ధిదారురాలిపై నెలకు రు.1,100 చొప్పున మొత్తం రు.87.12కోట్లు ఖర్చుచేయనున్నామన్నారు. 36 నుండి 72 నెలలలోపు ఉన్న చిన్నారులకు నెలలో 25రోజుల పాటు వేడి అన్నం, పప్పు, కూరగాయలు, ఆకుకూరలతోపాటు 200 మిల్లీ లీటర్ల పాలు, కోడిగ్రుడ్డు, 50గ్రాముల బాలా మృతం లడ్డు ఇస్తారు. ఒక్కొక్కరికి రు.553 చొప్పున ఖర్చు చేయనున్నారు. 6 నుండి 36 నెలలలోపు ఉన్న చిన్నారులకు టేక్‌హోమ్ న్యూట్రిషన్‌కిట్ క్రింద నెలకు 2.5కిలోల బాలామృతం, 30కోడిగ్రుడ్లు, 6లీటర్ల పాలు అందించనున్నారు. ఒక్కొక్కరిపై నెలకు రు.620 చొప్పున ఖర్చుచేయనున్నారు. వైయస్ఆర్ సంపూర్ణ పోషణ్ పథకం క్రింద 26.36లక్షల మంది గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల కొరకు రు.1555.56 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు సీఎం జగన్మోహనరెడ్డి పేర్కొన్నారు. ఈ పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా 47,287 అంగన్‌వాడీ కేంద్రాల్లో అమలుచేస్తున్నామన్నారు. 5.80లక్షలమంది గర్భిణీలు, బాలింతలకు నెలలో 25 రోజుల వేడిపాలు, అనం, పప్పు, కూరగాయలు లేదా ఆకు కూరలు, కోడిగ్రుడ్లు సరఫరా చేస్తారు. టేక్‌హోమ్ న్యూట్రిషన్ క్రింద నెలకు 250గ్రాముల వేరుశెనగ చిక్కీ, కిలో రాగిపిండి, 250 గ్రాముల బెల్లం, 250గ్రాముల ఎండు ఖర్జూరం, కిలో సజ్జపిండి అందిస్తారు. అం గన్‌వాడీల్లో కొత్తగా ఖాళీగా ఉన్న సూప ర్‌వైజర్ పోస్టులను భర్తీ చేసామన్నారు. అం గన్‌వాడీల్లో పిల్లలకు ఇచ్చే ఆహారంలో నాణ్యత, పౌష్టికతల విషయంలో కచ్చితంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహ నరెడ్డి అధికారులకు ఆదేశించారు.వీటిని నూత నంగా అందుబాటులోకి వచి ్చన సూపర్‌వైజ రులు నిరంతరం పర్యవేక్షించి,ఎప్పటికప్పుడు నివేదికలు ఇవ్వాలన్నారు. అంగన్‌వాడీలో కచ్చి తంగా సార్టెక్స్ రైస్‌ను అందించాల న్నారు. పిల్లలకు ఇచ్చే న్యూట్రిషన్ కిట్ నాణ్యత కచ్చి తంగా అత్యున్నత ప్రమాణాలతో ఉండాల న్నారు. మహిళా,శిశు ఈ సమీక్షా సమావేశంలో మహిళా శిశు సంక్షేమ శాఖా మంత్రి కెవి ఉషశ్రీ చరణ్,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, మహిళా శిశు సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి ముద్దాడ రవి చంద్ర.పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కాటమనేని భాస్కర్, పౌరసరఫరాశాఖ ఎండీ జీ.వీర పాం డ్యన్, మార్క్‌ఫెడ్ ఎండీ రాహుల్ పాండే మహిళా శిశు సంక్షేమశాఖ డైరెక్టర్ డాక్టర్ ఎ,సిరి ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.




మంగళవారం న్యూఢిల్లీలో జాయింట్ ఇండో-యుకె అకడమిక్ వర్క్‌షాప్‌లో పాల్గొన్న కేంద్రమంత్రి జితేంద్ర సింగ్

# పారిశ్రామిక పార్కులు

≫ కేంద్ర ప్రభుత్వ రంగ నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ అండ్ ఇంప్లిమెంటేషన్ ట్రస్ట్ (నికెడిట్) నిధులతో అయిదు మల్టీ ప్రోడక్ట్ పార్కులను అభివృద్ధి చేసే విధంగా ఎపిఐఐసి ప్రణాళిక సిద్ధం చేసి అమలు లోకి తీసుకుని వస్తోంది. మూడు పారిశ్రామిక కారి డార్లలో వీటిని అభివృద్ధి చేస్తున్నారు. విశాఖ- చెన్నయ్ ఇండస్ట్రియల్ కారిడార్ (విసిఐసి)లో ఎడిబి రుణంతో చేపడుతున్న ప్రాజెక్టులకు అదనంగా మూడు పార్కులు, చెన్నయ్-బెంగళూరు కారిడార్, హైదరాబాద్-బెంగళూరు కారిడార్‌లో ఒక్కొక్కటి వంతున అభివృద్ధి చేస్తున్నారు. విసిఐసిలో నక్క పల్లి, శ్రీకాళహస్తి, కొప్పర్తి, చెన్నయ్-బెంగుళూరు కారిడార్‌లో కృష్ణపట్నం, హైదరాబాద్-బెంగళూరు కారిడార్‌లో ఓర్వకల్లు పారిశ్రామిక పార్కులను 42,313 ఎకరాల్లో అభివృద్ధి చేయాలని ఎపిఐఐ ప్రణాళిక సిద్ధం చేసింది. దీన్లో తొలిదశగా 13,292 ఎకరాల్లో మల్టీప్రోడక్ట్ పారిశ్రామిక పార్కుల అభివృద్ధికి నిధులు మంజూరు చేసేందుకునిక్‌డిట్ సూత్రప్రాయం అంగీకారం తెలిపింది. కృష్ణపట్నం పార్కులో 2,500 ఎకరాల్లో అభివృద్ధికి రూపొందించిన సమగ్ర ప్రాజెక్టు నివేదికకు ఆమోదం తెలుపడమే కాకుండా రూ.1,314 కోట్లు మంజూరు చేసింది. త్వరలోనే కృష్ణపట్నం పార్కు పనులకు టెండర్లు పిలవనున్నట్లు ఎపిఐఐసి ఉన్నతాధికారి తెలిపారు. అదేవిధంగా శ్రీకాళహస్తిలో 2500 ఎకరాల్లో, కొప్పర్తిలో 2596 ఎకరాల్లో నక్కపల్లిలో 3196 ఎకరాల్లో పార్కులను అభివృద్ధి చేయడానికి నికిడిట్ నిధులతో మాస్టర్‌ప్లాన్ రూపొందిస్తున్నట్లు, ఓర్వకల్లుకు సబంధించి సమగ్ర ప్రాజెక్టు నివేదిక తయారు చేస్తున్నట్లు వివరించారు. విద్యుత్, నీరు అందిస్తే ఎంత దరైనా చెల్లిం చడానికి పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారు.

# ఓబులాపురం మైనింగ్ పిటిషన్లు గ్రీన్ బెంచ్‌కు బదలీ

**విజయవాడ,జనవరి 10,ప్రభాతవార్త ప్రతినిధి:** ఓబులాపురం మైనింగ్ కార్య కలాపాలపై దాఖలైన పిటీషన్లను గ్రీన్‌బెంచికు సుప్రీం కోర్టు బదిలీ చేసింది. మైనింగ్ కొనసాగింపుపై సుప్రీం కోర్టు గ్రీన్ బెంచ్ విచారణ చేయనుంది. ఓఎంసి త్వకాల్లో హద్దులు చెరిపిన అంశం పరిగణలోకి తీసుకోవాలని పేర్కొంది

# ప్రజల్లోనే ఉంటా.. ప్రజల్లోనే చస్తా: పొంగులేటి

**పినపాక నియోజకవర్గం, ప్రభాతవార్త, జనవరి 10:** అవకాశం, అవసరం ఉన్న ప్రతి చోట తనను వాడు కుని వదిలేశారని, అధికార మదంతో బీఆర్ఎస్ పార్టీ నేతలు తనను, తన అనుచరులను పెడు తున్న ఇబ్బందులకు ప్రజా క్షేత్రంలో శిక్ష తప్పదని ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికార బీఆర్ఎస్‌కు హెచ్చరిక చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాతోపాటు తెలంగాణ రాష్ట్రంలో రాజ కీయ వేడిని రగిల్చిన పొంగులేటి కొత్త ప్రయాణానికి పినపాక నియోజకవర్గం వేదికగా మారింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 10 నియోజకవర్గాల్లో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించి కార్యకర్తలు, తన అనుచరుల అభీష్టం మేరకు భవిష్యత్తు ప్రణాళిక నిర్ణయించుకునేందుకు తొలి సమావేశాన్ని పినపాక నియోజకవర్గంలోని మణు గూరు కేంద్రంలో నిర్వహించారు. మంగళవారం స్థానిక సమ్మక్క సారక్క గుడి వద్ద నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న 1000 మంది ముఖ్య అనుచరగణంతో శ్రీనివాసరెడ్డి బృందం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించింది. ఈ సందర్భంగా డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య అధ్యక్షతన జరిగిన సమావేశానికి మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార బీఆర్ఎస్ పార్టీపై, పార్టీ అదినాయకుల తీరుపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ నాయకత్వంలో మంత్రి కేటీఆర్ హామీ మేరకు గులాబి కండువా కప్పుకున్న తనకు ఆదినుంచి అవమానాలే ఎదుర య్యాయన్నారు. సందర్భం వచ్చినప్పుడు ప్రతి అంశాన్ని కూలంకుశంగా అనుచరులతో పంచుకోవ డానికి మరో వేదిక ఎంచుకుంటానన్న పొంగులేటి ఇప్పటి వరకు జరిగిన ఇబ్బందులు దిగమింగుకుని ప్రయాణం చేస్తున్నామన్నారు. 2023 నూతన సంవత్సరం వేడుకల్లో భాగంగా జనవరి 1న తమకు జరిగిన అవమానాలను మీడియా ముందు వ్యక్తపరిచి నందుకు గింజుకుం టున్న అధినాయ కత్వం ఇన్నాళ్లపాటు తాము పడుతున్న ఇబ్బం దులకు ఏదైనా భరోసా ఇచ్చారా అని ప్రశ్నించారు. మాటలు చెప్పి కాలయాపన చేసి కార్యకర్తలను, నాయకులను మోసం చేసేది లేదని, ప్రత్యామ్నా యం తప్పదని తన మనస్సులోని మాటను బయట పెట్టారు. రాబోయే ఎన్నికల్లో తనను నమ్ముకుని ప్రజా క్షేత్రంలో ప్రజాప్రతిని ధులుగా ప్రజలకు సేవలు అం దించాలనుకున్న ప్రతి ఒక్కరు పోటీలో ఉంటారని ఆయన స్పష్టం చేశారు.



ఫాతిమా ఇంటి వద్ద సామాన్లను ధ్వంసం చేసిన దృశ్యం

# బెజవాడలో ఉద్రిక్తత

≫ ల గురించి అడిగితే డబ్బులిస్తేనే పెన్షన్లు,ఇళ్ళు ఇస్తామని స్థానిక వార్డ్ వాలెంటీర్ దురుసుగా జవాబిస్తోందని దేవినేని అవినాష్ దృష్టికి తీసుకెళ్ళింది. స్థానికులు కొంత మంది సదరు ఘటనను వీడియో ద్వారా వైరల్ చేశారు.దాంతో మంగళవారం ఉదయం గడప గడపకు కార్యక్రమానికి ముందుగానే 15 మంది వైసిపి మహిళా కార్యకర్తలు షేక్ ఫాతిమా ఇంటి వద్దకు వెళ్ళి వివాదానికి దిగి,వస్తువులను ధ్వసం చేశారు. వెంట తెచ్చుకున్న కారం జల్లి కుటుంబ సభ్యులపై దాడికి పాల్పడ్డారు. చుట్టుపక్కల వారు అడ్డు రాగా సదరు మహిళ ఇంటిపై గుర్తు తెలియని వ్యక్తులు వారి కళ్ళల్లో కారం కొట్టి మూకుమ్మడిగా దాడి చేశారు. స్థానికులు రాగా వారందరూ అక్కడి నుండి పరారయ్యారని భాధితురాలు ఆరోపిస్తోంది. ఈ దాడిలో తులసి, సుల్తాన అనే మహిళలకు స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం మేరకు అక్కడికి చేరుకున్న కృష్ణలంక సిఐ దుర్గారావు భాధితులను స్టేషన్‌కు తరలించారు.ఇరువర్గాలపై కేసులు నమోదు చేసినట్లు సమాచారం.

# తెలంగాణ సిఎస్ సోమేశ్ ఎపికి..

**విజయవాడ క్రైం(కృష్ణలంక),జనవరి 10,ప్రభాత వార్త:** విజయవాడ, కృష్ణలంక,రాణీగారితోట, తారకరామానగర్ 17వ డివిజన్‌లో ఓ పార్టీకి చెందిన మహిళ కుటుంబ సభ్యుల కళ్ళల్లో కారం కొట్టి మరికొంత మంది మహిళలు దాడికి పాల్పడిన వైనం బెజవాడలో ఉద్రిక్తతకు దారి తీసింది. అధి కార, ప్రతిపక్ష పార్టీల వర్గాలు కృష్ణలంక పోలీస్ స్టేషన్‌కు చేరాయి. ఈ నేపథ్యంలో తూర్పు నియో జకవర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ తమ పార్టీ మహిళా కార్యకర్తలపై దాడి జరిగినట్లు తెలు సుకొని పోలీస్ స్టేషన్‌కు చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల కళ్ళల్లో కారం కొట్టింది దేవినేని అవినాష్ అనుచరులేనని, ఎం ఎల్ఏనే కాకుండా పార్టీ ఇన్‌ఛార్జిగా ఉంటేనే ఇం తలా రౌడీయిజం చేస్తున్న అవినాష్ పొరపాటున వచ్చే ఎన్నికల్లో ఎంఎల్ఏగా గెలిస్తే బెజవాడ ఏమై పోతుందోనని ప్రజలు ఆలోచన చేయాలన్నారు. భాధిత మహిళలను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి పం పకుండా పోలీస్‌స్టేషన్‌కు తరలించడంపై శాసన సభ్యులు గద్దె ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమ వారం గడప గడపకు కార్యక్రమంలో భాగంగా డివి జన్‌కు వచ్చిన వైసిపి నాయకుడు దేవినేని అవి నాష్‌ను షేక్ ఫాతిమా అనే మహిళ తమ సమస్యలను పట్టించుకోవడం లేదని,పథకాకొన్ని నెలల క్రితం తీర్పు రిజర్వ్ చేసింది. తాజాగా, సిఎస్ సోమేశ్‌కుమార్ క్యాడర్ కేటాయింపు వివాదంపై ఎట్టకేలకు కీలక తీర్పును హైకోర్టు వెలువరించింది. ఈ వ్యవహారంలో గతంలో కేంద్ర పరిపాలన ట్రిబ్యునల్ ఇచ్చిన ఉత్తర్వులను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. తెలంగాణలో సిఎస్ సోమేశ్‌కుమార్ కొన సాగింపును రద్దు చేసింది. ఈ మేరకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్ ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా సోమేశ్‌కుమార్ 2019 డిసెంబర్ 31న బాధ్య తలు చేపట్టారు. రాష్ట్రంలో మూడేళ్ల పదవీకాలం పూర్తి చేసుకున్న తొలి సిఎస్‌గా సోమేశ్‌కుమార్ నిలిచారు. దేశంలో సుదీర్ఘంగా కొనసాగుతున్న సిఎస్‌లలో సోమేశ్‌కుమార్ ఒకరుగా ఉన్నారు. రెవెన్యూ,అబ్కారీ,వాణిజ్య పన్నులు,స్టాంపులు-రిజిస్ట్రేషన్లు,భూ పరిపాలన కమిషనర్ వంటి కీలక పోస్టులనూ ఆయనే నిర్వహిస్తున్నారు. భూ రికార్డుల కంప్యూటీకరణకు ఉద్దేశించిన ధరణి వెబ్‌సైట్ రూపకల్పనలో కీలక పాత్ర పోషించారు. 2023 డిసెంబర్ 31 వరకు సోమేశ్‌కుమార్ పదవీకాలం ఉండగా, తాజాగా హైకోర్టు తీర్పుతో తదుపరి కార్యాచరణపై అసక్తి నెలకొంది. తెలంగాణలో సోమేశ్‌కుమార్ కొనసాగింపును రద్దు చేస్తూ హైకోర్టు తీర్పును ఇచ్చిన నేపథ్యంలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుతో భేటీ అయ్యారు. ప్రగతి భవన్‌లో సిఎం కెసిఆర్‌ను కలిసిన సోమేశ్‌కుమార్ తాజా పరిణామాలపై చర్చించారు. ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావం నుంచి తెలంగాణలో వివిధ హోదాల్లో కొనసాగిన సోమేశ్ సిఎస్‌గా మూడేళ్లపాటు పదవీకాలం పూర్తి చేసుకున్నారు.

## వారం - వర్జ్యం

11-1-2023 బుధవారం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, పుష్య మాసం, కృష్ణ పక్షం, కార్తె ఉత్తరాషాఢ

చవితి ఉ.11-19; మఖ ఉ.09-31

వర్జ్యం సా.06-09 ల 07-52

రా.కా. మ.12-00 ల 1-30

యమగండం ఉ.7-30 ల 9-00 వ

దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** విద్యార్థులకు శుభ యోగం. శుభ కార్యాలకు హాజరవుతారు. గృహ ప్రాప్తి.

**వృషభం:** వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. తీర్థ యాత్రలు చేస్తారు.

**మిథునం:** వ్యవసాయదారులకు బాగుం టుంది. వృత్తి కళాకారులకు లాభం.

**కర్కాటకం:** కళాకారులకు బాగుం టుంది. క్రయ-విక్రయాలు సామాన్యం.

**సింహం:** సాహస నిర్ణయాలు అమలు. నూతన వ్యక్తులతో పరిచయం.

**కన్య:** ప్రముఖులతో పరిచయం ఏర్పడు తుంది. ఉద్యోగులకు అదనపు ఖర్చులు.

**తుల:** శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

**వృశ్చికం:** నూతన వ్యక్తులతో పరిచయం. ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి.


**వృశ్చికం:** విదేశీ వస్తువులపై మక్కువ ఏర్పడుతుంది.దేవాలయాలు సందర్శిస్తారు.

**మకరం:** ముఖ్యమైన నిర్ణయాలు అమలు. చిరు వ్యాపారులకు సామాన్యం.

**కుంభం:** ఆలోచనలు ఫలిస్తాయి. ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**మీనం:** శత్రువులు మిత్రులవుతారు. విందు-వినోదాల్లో పాల్గొంటారు. వాహన యోగం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 66.85 కోట్లు

మరణాలు-67.13 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 121

మరణాలు -1

**తెలంగాణలో**

తాజా కేసులు- 4

మృతులు -0

11-01Pg3exHMNWJQE:Layout 1 1/11/23 11:59 PM Page 1



# పాడి రైతుల సంక్షేమానికే అమూల్‌కు అవకాశం

## జగనన్న వినూత్న ప్రయోగం: శ్రీకాళహస్తి శాసనసభ్యుడు మధుసూదన రెడ్డి



శ్రీకాళహస్తి కో ఆపరేటివ్ పాలసరఫరా సంఘం సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఏ

**శ్రీకాళహస్తి, జనవరి 10 ప్రభాతావార్త:** పాడి పరిశ్రమకు నెలవు అయిన తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలో రైతులకు ఆదుకోవటానికి శ్రీకాళహస్తి కోఆపరేటివ్ పాలసరఫరా సంఘాన్ని ఏర్పాటు చేసి కృషి చేస్తున్నామని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు.

మంగళవారం మార్కెటింగ్ కమిటి ఆవరణలో పాడి రైతుల సర్వసభ్యసమావేశంను చైర్మెన్ మునగాల మధుసూధన్ నాయుడు సారధ్యంలో ఏర్పాటు చేసారు. ముఖ్య అతిధిగా శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి హాజరయ్యారు. ఆయనకు భారీ ఎత్తున బాణ సంచా కాలుస్తూ ఘనస్వాగతం పలికారు. సమావేశానికి అధ్యక్షత వహించిన మధుసూధన నాయుడు మాట్లాడుతూ శ్రీకాళహస్తిలోని పాడి రైతులకుఆదుకొనుటకు సుమారు 60 సంవత్సరాల ముందు పవార్ కుటుంబం నాటిన చిన్న మొక్క నేడు మహావృక్షమై శ్రీకాళహస్తి చుట్టుపక్కల గ్రామాల్లో పాడి రైతులకు చేయూతగా ఉందన్నారు. రోజుకు సుమారు9వేల లీటర్ల పాలు సేకరిస్తున్నా మన్నారు. ఇందులో సుమారు 5వేల లీటర్లు మాత్రమే అమ్ముడుపోతున్నాయని మిగిలిన పాలను అనుబంధ ఉత్పత్తుల ద్వారా వాడుతూ రైతులకు లాభాలను పంచిపెడుతున్నామని వివరించారు.

**పాడిరైతులను ఆదుకోవటానికే బోనస్:** శ్రీకాళహస్తి కోఆపరేటివ్ పాలసరఫరా సంఘం పాడి రైతులను ఆదుకొనుటకు ఎన్నో సంక్షేమ పథకాలను అందిస్తుందన్నారు. రాష్ట్రంలో పాడి రైతులను ఆదుకోవటానికి గిట్టు భాటు ధరలు కల్పించుటకు ముఖ్యమంత్రి జగనన్న అమూల్ ఉత్పత్తులకు అవకాశం కల్పించారన్నారు. అలాగే శ్రీకాళహస్తిలో పాడి రైతులను ఆదుకొనుటకు పలు సంక్షేమ పథకాలు అమలుకు కృషి చేస్తున్నామని శాసనసభ్యుడు బియ్యపు మదుసూధనరెడ్డి అన్నారు. గతంలో 30 సంవత్సరాలు పరిపాలించిన వారు సంస్థను దోచుకున్నారు. దాచుకున్నారు. రైతుల సొమ్ములను స్వాహా చేసారు. విచారణ జరుపుతాము. జైలుకు పంపుతామని శాసనసభ్యుడు హెచ్చరించారు. రైతుల సంక్షేమానికి సంబంధించి సంబరాలు జరుపుకుంటుంటే ఎవరో తప్పతాగి వచ్చి గొడవ చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. సమస్య ఉంటే తన దృష్టికి తెస్తే పరిశీలిస్తాము చర్యలు తీసుకుంటాము. అంతేకాని సమావేశం రసాభాస చేయటానికి ప్రయత్నిస్తే ఊరుకోమంటూ హెచ్చరించారు. పాడి పరిశ్రమను అభివృద్ధికి తాను రెండు సార్లు ఢిల్లి వెళ్ళి వచ్చాను, నష్టాలను సరి చేసుకోవటానికి వాడ వాడల్లో కకేంద్రాలు ఏర్పాటు చేసి పాలకోవాను విక్రయించేలా చర్యలు తీసుకుంటున్నాము.

అంతేకాక 30సంవత్సరాలు పరిపాలించిన వారి అనుచరులు గ్రామాల్లో పాలను తీసుకొనుటకు నష్టాల బూచి చూపే వారని తాను అధికారం చేపట్టిన తరువాత నియమించిన పాలకమండలి ఏ గ్రామం ముందుకు వచ్చి కేంద్రం ఏర్పాటు చేయమంటే ఏర్పాటు చేస్తున్నామని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి వివరించారు. నీతినిజాయితితో పరిపాలన అందిస్తూ పాడి రైతుల సంక్షేమానికి పాటు పడుతున్న యువ కమిటిని ప్రోత్సహించాలి తప్ప నిరాశ పరచకూడదని ఎంఎల్ఏ వివరించారు. రెండు సార్లు బోనస్ గతంలో పరిపాలించిన వారు అందించారా? అని ప్రశ్నించారు.



# ‘యువగళం’ విజయవంతానికి

## అలిపిరి పాదాలమండపంలో టిడిపి మొక్కులు

**తిరుపతి,జనవరి 10 ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని అధికార వైఎస్ఆర్‌కాంగ్రెస్ ప్రభుత్వంలో గత నాలుగుసంవత్సరాలలో ప్రజలకు అనేక సమస్యలు, అవమానాలు, మోసాలు ఎదురవుతున్నాయని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు స్వయంగా తెలుసుకునేందుకు టిడిపి యువనేత, జాతీయ కార్యదర్శి నారాలోకేష్ చేపట్టనున్న “యువగళం”పాదయాత్ర జయప్రదం కావాలని తిరుపతిలో టిడిపి శ్రేణులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిరుపతి కార్పొరేటర్ ఆర్‌సి మునికృష్ణ నాయకత్వంలో మంగళవారం ఉదయం తిరుపతి అలిపిరి వద్ద శ్రీవారి పాదాలమండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం కొబ్బరికాయలు కొట్టి మొక్కారు. లోకేష్ చేపట్టనున్న పాదయాత్రకు సాక్షాత్తు శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు, కరుణాకటాక్షాలు కలగాలని ఆకాంక్షించారు. ఈనెల 27వతేదీ నుంచి చిత్తూరు జిల్లాకుప్పం నుంచి ప్రారంభించనున్న యువగళంపాదయాత్రకు ఆ స్వామివారే రక్ష అని గోవిందనామాలతో స్వామివారిని ప్రార్థించారు. లోకేష్ ఆయురారోగ్యాలివ్వాలని ప్రార్థించినట్లు టిడిపి నాయకులు ఆర్‌సి మునికృష్ణ, చక్రాల ఉష, లత,తుపాలకు కన్నెమ్మ, లక్ష్మీప్రసన్న, కౌసల్య, మాధవి, పార్వతి, హేమ, నాయుడమ్మ, ప్రసన్న గౌరి తదితరులు కొబ్బరికాయలు కొట్టి ముందుగాపూజలు చేశారు. 400రోజులు జరగనున్న పాదయాత్రలో ఎలాంటి ఆటంకాలుకలగకుండా చూడుస్వామీ అంటూ ప్రార్థించారు.

# వెంకన్న భక్తులకు టిటిడి శుభవార్త!

## ఆలయంలో యధావిధిగా తిరుప్పావడసేవ

**తిరుమల,జనవరి 10ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంకొండల్లోని సప్తగిరుల్లో కొలువైన అఃలాండకోటి బ్రహ్మాండనాయకుడు శ్రీవేంకటేశ్వరస్వామికి నిర్వహించే సేవల్లో ఎంతో విశిష్టత ఉన్న తిరుప్పావడ(ప్రతి గురువారం ఉదయం)సేవను తిరుమల తిరుపతి దేవస్థానం పునఃప్రారంభించేందుకు సిద్దమైంది. 12వతేదీ (రేపటి నుంచి ప్రతి గురువారం)నుంచి తిరిగి వెంకన్నకు ఈ సేవను పునరుద్ధరిస్తూ నిర్ణయించారు. ఆన్‌లైన్‌లో జారీచేసే టిక్కెట్లతో బాటు ప్రతి బుధవారం ఉదయం తిరుమలలోని సిఆర్‌ఓ కౌంటర్‌లో లక్కీడిప్ విధానంలో 25టిక్కెట్లు అందుబాటులో ఉంచారు. ప్రతి గురువారం ఉదయం గోవిందునికి ఈ తిరుప్పావడసేవ(అన్నకూటమి) బంగారు వాకిలిలో నిర్వహిస్తారు. ఈ సేవలో స్వామివారి ప్రసాదంగా నిత్య నైవేద్యాలతో బాటు జిలేబీ,మురుకు కూడా నివేదిస్తారు. భక్తులుసేవ అనంతరం ఈ ప్రసాదాలను గతంలో సేవా టిక్కెట్‌పై అందుకోనే వారు ఇప్పుడు ప్రత్యేకంగా 500 రూపాయలు వెచ్చించి కొనుగోలుచేయాల్సి ఉంది. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి నిత్యం ఎన్నో సేవలు, కైంకర్యాలు వైఖానస ఆగమశాస్త్రోక్తంగా ఆచరింపబడుతున్నాయి. దేశంలోనే మరే ఆలయంలోనూ జరగని విధంగా పచ్చనితోరణాలతో ..భక్తజనుల గోవిందనామస్మరణలతో నిత్యకల్యాణం దేవదేవుడు సప్తగిరీశునికి అత్యంత వైభవంగా జరుపబడుతున్నాయి. సుప్రభాత సేవ మొదలు ఏకాంత సేవ వరకు జరిగే ఉత్సవాలు “నిత్యోత్సవాలు”. సోమ, మంగళ, బుధ, గురు, శుక్రవారాలలో జరిగే విశేషపూజాదికార్యక్రమాలు అన్నీ ప్రత్యేకమే.

తెల్ల వారుజామున జరిగే ‘సుప్రభాతసేవ”తో వేదపండితులు, అర్చకస్వాములు, సన్నిధిగొల్ల వెంకన్నను మేల్కొలుపుతారు. అలాగే తోమాల,ఖఅర్చన” ,కల్యాణోత్సవం, డోలోత్సవం, ఉయ్యాలసేవ, సహస్రదీపాలంకారసేవ, అర్ధరాత్రి ఏకాంతసేవతో ముగుస్తాయి. వారపుసేవలుగా సోమవారం విశేషపూజ, మంగళవారం అష్టదళ పాదపద్మారాధన సేవ, బుధవారంసహస్రకళశాభిషేకం, గురూవారం తిరుప్పావడ, శుక్రవారం అభిషేకం, వస్త్రం సేవలు ఎంతో పవిత్రమైనవి. ఈ సేవా టిక్కెట్లు లభించిన భక్తుల జన్మ ధన్యమవుతుంది. గతంలో భక్తులరద్దీ కారణంగా ఏకాంతంగా నిర్వహించే తిరుప్పావడసేవను రేపు గురూవారం నుంచి యధావిధిగా పునఃప్రారంభిస్తున్నారు. ఈ లక్కీడిప్ టిక్కెట్లు 25 వరకు జారీచేసే వాటికి భక్తులు ముందురోజు బుధవారం ఉదయం సిఆర్‌ఓ కౌంటర్‌లో ఆధార్‌కార్డు ఆధారంగా చేసుకుని లక్కీడిప్‌కు పేర్లు నమోదు చేస్తారు. సాయంత్రం ఈ సేవ టిక్కెట్ మంజూరైతే మెసేజ్ అందిన భక్తులు ఆనంద పరవశులువుతారు.

# ఎస్‌బిఐ సిఎస్‌ఆర్ నిధులతో అన్నవరం సత్యదేవునికి రెండు బ్యాటరీ వాహానాలు బహూకరణ



**అన్నవరం, జనవరి 10 ప్రభాతవార్త :** అన్నవరం శ్రీవెంకటసత్యనారాయణ స్వామివారి దేవస్థానానికి అమరావతి సర్కిల్ ఎస్‌బిఐ బ్యాంకు చీఫ్‌జనరల్ మేనేజర్ నవీన్ చంద్ర అన్నవరం సత్యదేవుని సన్నిదికి విచ్చేసే భక్తులకు అందుబాటులో స్టేట్ బ్యాంక్‌ఆఫ్ ఇండియా తరుపున మంగళవారం ఉదయం రెండు బ్యాటరీ వాహానాలను దేవస్థానం ఈవో సత్యనారాయణ మూర్తి సమక్షంలో అందజేశారు. అమరావతి స్టేట్‌బ్యాంకు చీఫ్‌జనరల్ మేనేజర్ నవీన్ చంద్ర మాట్లాడుతూ ఈ వాహనంలో భక్తులు సుమారు 16 మంది కూర్చుని ప్రయాణించవచ్చని తెలిపారు. ఈ రెండు వాహానాలను సత్యదేవుని నుంచి రత్నగిరికి రాకపోకలకు సాగించే భక్తులకు ఉపయోగిస్థామని ఆలయ అధికారులు తెలిపారు. ముందుగా రెండు వాహానాలకు అమరావతి సర్కిల్ ఎస్‌బిఐ బ్యాంకు చీఫ్ జనరల్ మేనేజర్ నవీన్ చంద్ర, వేదపండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పిఆర్‌ఓ దామోదరవెంకటకృష్ణారావు, అమరావతి సర్కిల్1 జనరల్ మేనేజర్ కృష్ణశర్మ, జిల్లాబ్యాంకు మేనేజర్లు, అలాగే తుని బ్రాంచి ఆర్‌ఎం సురేష్‌బాబు అన్నవరం బ్రాంచిసిబ్బంది, దేవస్థానం అధికారులు, సూపరింటెండెంట్లు రమణ, అనకాపల్లి ప్రసాద్, పిఆర్‌ఓ ఆఫీసు ఇన్సుఫెక్టర్ లక్ష్మీనారాయణ, ఎలక్ట్రికల్ డిఈ తదితరులు పాల్గొన్నారు.

# తారుమారు సంతకు పోటెత్తిన గిరి‘జనం’

## సంక్రాంతి ముందు ఈ సంతకు ప్రత్యేక ప్రాధాన్యత

## ఏజెన్సీలో ఎక్కడా జరగని వింతవిధానం

## పెళ్లిళ్లకు..చుట్టరికాలకు వారధి ఈ సంత

**పాడేరు/ జి.మాడుగుల,జనవరి 10,ప్రభాతవార్త:** ప్రతీ సంవత్సరం సంక్రాంతి పండుగ ముందు నిర్వహించే జి.మాడుగుల తారుమారు సంతకు అల్లూరి జిల్లా పాడేరు ఏజెన్సీ నుంచే కాకుండా ప్రక్క రాష్ట్రం ఒడిశా,తెలుగు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో ఉన్న గిరిజనులు తారుమారు సంతకు వేలాది మంది రావడంతో జి.మాడుగుల మండల కేంద్రం స్వర్గీయ మత్స్యరాస వెంకటరాజు ఘాట్ సమీపంలో ఉన్న పొలాల్లో ఏర్పాటు చేసిన తారుమారు సంతకు రావడంతో గిరిజనులతో సంత కిక్కిరిసి పోయింది. అలాగే జి.మాడుగుల ప్రధాన రహదారి అంతా ఇసుక వేస్తే రాలనంత గిరిజనంతో కిక్కిరిసిపోయింది. పూర్వకులు దగ్గర నుంచి సంప్రదాయంగా ఏర్పాటు చేస్తున్న జి.మాడుగుల తారుమారు సంతకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంది. అయితే పూర్వికులు తారుమారు సంతను నిర్వహిస్తూ ఉండగా వారు కాలంచేయడంతో దాని వారసత్వంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు స్వర్గీయ వెంకటరాజు ఈ తారుమారు సంతను కొనసాగిస్తూ వచ్చారు. అయితే కీ.శే? వెంకటరాజు లేకపోయినా ప్రతీ ఏడాది గిరిజన సంప్రదాయ బద్దంగా నిర్వహించే తారు మారు సంతను తన భార్య, మాజీ మంత్రి మత్స్యరాస మణికుమారి, తన సోదరుడు, తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు మత్స్యరాస వరహలు రాజు ఈ తారుమారు సంతను కొనసాగిస్తూ వస్తున్నారు. తారుమారు సంత సందర్భంగా కీ.శే. మత్స్యరాస వెంకటరాజు ఘాట్‌లో ఏర్పాటు చేసిన వెంకటరాజు విగ్రహానికి భార్య మణికుమారి, సోదరుడు మత్స్యరాస వరహాలురాజు పూలదండలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం తారుమారు సంత ప్రారంభించారు. జి.మాడుగులలో జరిగే తారుమారు సంత ప్రాధాన్యత ప్రత్యేకతలు ఈ విధంగా ఉన్నాయి. సంక్రాంతి పండుగ ముందు జి.మాడుగులలో తారుమారు సంత గత దశాబ్దాలుగా నిన్వహిస్తూ ఉన్నారు. ఈ సంతకు వివిద మైదాన ప్రాంతాల నుంచి వందలాదిగా అన్ని రకాల విక్రయాలు చేపట్టే వ్యాపారు వస్తారు. ఈ సంతలో లభ్యకాని వస్తువంటూ ఏదీ ఉండదు. సంక్రాంతి పండుగలో మరణించిన కుటుంబ పెద్దలకు ఉపారం పెట్టడం ప్రత్యేక పూజలు చేయడం హిందూ సంప్రదాయంగా వస్తూ ఉంది. అయితే ఈ సంత ప్రాధ్యాత వేరు. జి.మాడుగులలో జరిగే తారుమారు సంతలో పెద్దలకు ఉపారం పెట్టాలన్నా ఈ సంతలో కొత్త కుండా, కొత్తబెల్లం, కొత్త పంచెలు, కొత్త వస్త్రాలు మూలన పెట్టే ఇతర సామాగ్రి అంతా తారుమారు సంతలో కొని పెద్దలకు ఉపారంలో మూలన పెడితే పెద్దలకు మంచి జరుగుతుందని పూర్వీకుల నుంచి నమ్మకం. ఈ నమ్మకంతోనే ఎక్కడెక్కడ మారు మూల ఉన్నా గిరిజనులు ఈ సంతకు వచ్చి వారికి కావలసిన కొత్త వస్తువులు, నిత్యవసరసరుకులు కొని ఇళ్లకు గిరిజనులు వెళతారు. తారు మారు సంతలో కొనే వస్తువులనే పెద్దలకు పెట్టడం అనవాయితీగా వస్తూ ఉంది. ఈ తారు మారు సంత జి.మాడుగులలో తప్పా రాష్ట్రంలో ఉన్న ఏ ఎజెన్సీ ప్రాంతంలో ఇటువంటి తారుమారు సంత ఎక్కడా జరగదు. అందుకే జి.మాడుగులలో జరిగే తారుమారు సంతకు గిరిజనుల్లో అంత ప్రాధ్యాన. ఇదిలా ఉండగా తారుమారు సంతకు వివిద గిరిజనగ్రామల నుంచి వచ్చే వారు కూడా జోరబాబు అంటూ చుట్టరికం కలుపుకుంటూ పెళ్లిళ్లు సైతం కుదుర్చుకుంటారు. ఈ తారుమారు సంతలో పెళ్లికాని గిరిజన యువకుడికి ఎవరైనా అమ్మాయి నచ్చితే ఆ అఅమ్మాయిని రెక్కపట్టుకుని లాగుకొని తన స్వంత గ్రామానికి యువకుడు తీసుకువెళ్లి పోతాడు. అయితే రెక్క పట్టుకుని లాగిన అమ్మాయికి ఇష్టం లేకపోయినా ఆ యువకుడు బలవంతంగా ఇంటికి తీసుకువెళతాడు. దీంతో అమ్మాయి తాలుకా తల్లిదండ్రులు, కుటుంబీకులు యువకుడు తాక్కోని వెళ్లిన కుమార్తె కోసం ఆ గ్రామానికి అమ్మాయి బందువులు వెళ్లి పెద్దలు సమక్ష ంలో కూర్చోని పెళ్లి వ్యవహారంపై చర్చించుకుంటారు, అయితే అమ్మాయికి ఇష్టం ఉంటే పెద్దలు కుదుర్చుకున్న పెళ్లి ముహూర్తం పెట్టుకొని వివాహం ఇద్దరూచేసుకుంటారు. అయితే అమ్మాయిని లాక్కోని వెళ్లిన యువకుడు అమ్మాయికి నచ్చకపోతే రెక్కపట్టి లాక్కోని వెళ్లినందుకు గిరిజన సంప్రదాయం ప్రకారం గ్రామస్తులు సమక్ష ంలో జరిమానా విధిస్తారు. అంతటి ప్రాధాన్యత గల జి.మాడుగుల తారుమారు సంత. జి.మాడుగుల తారుమారు సంతకు వేలాది మంది గిరిజనులు కొత్త బట్టలు, కొత్త వస్తువులు, నిత్యవసర వస్తువులు కొనడానికి రావడంతో తారుమారు సంతలో ఏర్పాటు చేసిన ప్రతీ దుకాణం వద్ద గిరిజనులు బారులు తీరి వారికి నచ్చిన బట్టలు, సామాన్లు కొనుగోలు చేసుకుంటూ అలాగే తారుమారు సంతలో ఉపసమనం పొందేలా జీలుగు కల్లు ఆడ మగా తేడాలేకుండా సేవించడం ,తుడుం డప్పులు, కొనుగోలు చేస్తూ సందడిచేయడం. కొత్త గాజులు వేసుకోవడం ఇలా తారుమారు సంతలో గిరిజన సంప్రదాయం ఉట్టిపడేలా కనిపించింది. ఎక్కడ చూసినా గిరిజనులతో రోడ్లు, పొలాలు తారుమారు సంత వేలాది మంది గిరిజనులతో కిక్కిరిసిపోయి సందడిగా మారింది. తారుమారు సంతలో ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సత్యనారయణ, సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీనిసరావు భారీ పోలీస్ బందో బస్తును సిఆర్‌పిఎఫ్ ,సివిల్ సిబ్బందితో నిర్వహించారు. జి.మాడుగుల తారుమారు సంత కావడంతో ట్రాఫిక్ సమస్యలు రాకుండా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు తీస్కుఉంది. ఏదిఏమైనా జి.మాడుగుల తారుమారు సంత ఎంతో సందడిగా జరిగింది. తారుమారు సంతలో సుమారు రూ/- 2 కోట్ల వరకూ వ్యాపార లావాదేవీలు జరిగే అవకాశాలు ఉన్నాయని స్థానిక వ్యాపారులు పేర్కొన్నారు.



తారుమారు సంతలో వేసిన దుకాణాలు

# అయ్యప్ప భక్తులతో పోటెత్తిన కాణిపాకం



**కాణిపాకం, జనవరి 10 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిది వినా యక స్వామి అలయం మంగళవారం అయ్యప్ప భక్తుల రద్దీతో పోటెత్తింది. ఆలయంలో సాధారణంగా వారంతపు రోజులు, ముఖ్యమైన రోజుల్లో భక్తులు రద్దీ తీవ్రస్థాయిలో వుంటుంది. అయితే మంగళవారం అయినప్పటికి అయ్యప్ప భక్తుల రద్దీతో పోటెత్తింది. ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి పొరుగు రాష్ట్రాలలో అయ్యప్ప మాలధారణ చేసిన భక్తులు శబరిమల మకరజ్యోతి దర్శనం కోసం పెద్దఎత్తున తరలి వెళుతున్నారు. శబరిమల దర్శనంకు వెళ్ళే అయ్య ప్పభక్తులు ముందుగా విఘ్ననాయకుడైన కాణిపాకం వినాయకునికి దర్శిం చుకోవడం ఆనవాయితీ. ఈమేరకు మంగళవారం అయ్యప్ప భక్తులు వివిధ ప్రాంతాల నుండి స్వామిదర్శనం కోసం భారీగా తరలివచ్చారు. అలాగే సంక్రాంతి పండుగ సెలవులు రావడంతో వివిధ ప్రాంతాల నుండి భక్తులు స్వామివారి దర్శనం కోసం పెద్దఎత్తున తరలివచ్చారు. దీనితో సాధారణ భక్తులతో పాటు అయ్యప్ప భక్తులు తరలిరావడంతో ఆలయంలో తీవ్రస్థాయిలో రద్దీ నెలకొంది. ఉదయం నుండి ఆలయంలోని క్యూలైన్లన్ని అయ్యప్ప భక్తులతో పోటెత్తింది. అయ్యప్ప భక్తులు వేకువజామున నుండి స్వామి దర్శనంకోసం క్యూలైన్లలో బారులు తీరి నిలబడ్డారు.

అయినప్పటికి భక్తులు గంటల తరబడి స్వామి దర్శనం కోసం వేచి వుండాల్సిన పరిస్థితి నెలకొంది. 100 రూపాయల శీఘ్రదర్శనం, 150 రూపాయల అతిశీఘ్రదర్శనం టిక్కెట్లు తీసుకున్న భక్తులు సైతం క్యూకాంప్లెక్స్, క్యూలైన్లులో సుమారు మూడు నాలుగు గంటల వరకు వేచి వుండాల్సిన పరిస్థితి నెలకొంది. అలాగే అయ్యప్పభక్తులు వచ్చిన వివిధ రకాల వాహానాలతో కాణిపాకం పరిసరాలు, వాహన పార్కింగ్‌లు పూర్తిగా నిండిపోయాయి. రద్దీ దృష్ట్యా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేపట్టారు.



కృష్ణా విశ్వవిద్యాలయం వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ పోటీల్లో విజేతలుగా నిలిచిన విశ్వభారతి డిగ్రీ కళాశాల విద్యార్థులను అభినందిస్తున్న జెఆర్‌సి-విశ్వభారతి విద్యాసంస్థల ప్రతినిధులు

# కృష్ణా విశ్వవిద్యాలయం వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ పోటీల్లో విశ్వభారతి విద్యార్థుల విజయభేరి

**జగ్గయ్యపేట, జనవరి 10, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని విశ్వభారతి డిగ్రీ కళాశాల విద్యార్థులు కృష్ణా విశ్వవిద్యాలయస్థాయిలో నిర్వహించిన వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ పోటీల్లో ఉత్తమ ప్రతిభను ప్రదర్శించి విజయదుందుభి మ్రోగించారు. జెఆర్‌సి-విశ్వభారతి డిగ్రీ కళాశాలలో బిఎస్‌సి కంప్యూటర్స్ మొదటి సంవత్సరం చదువుతున్న గంటా సింధు, గంటా సంధ్యశ్రీ కృష్ణా యూనివర్శిటీస్థాయి బాలికల వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ విభాగాల్లో జైత్రయాత్ర చేశారు. 55 కిలోల విభాగంలో పవర్ లిఫ్టింగ్‌లో గంటా సింధూ ద్వితీయ స్థానాన్ని, అలాగే వెయిట్ లిఫ్టింగ్‌లో కూడా ద్వితీయ స్థానాన్ని సాధించింది. అలాగే 47 కిలోల విభాగంలో పవర్ లిఫ్టింగ్‌లో గంటా సంధ్యశ్రీ తృతీయ స్థానాన్ని, వెయిట్ లిఫ్టింగ్‌లో ద్వితీయ స్థానాన్ని సాధించింది. క్రమశిక్షణ, పట్టుదల, శ్రద్ధలను పెట్టుబడిగా పెట్టి అత్యుత్తమ ప్రతిభతో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు యాజమాన్య ప్రతినిధులు కళాశాల చైర్మన్ రంగాపురం నరసింహారావు, సెక్రటరీ, కరస్పాండెంట్ పెనుగొండ రాజీవ్, ప్రిన్సిపాల్స్, వైస్ ప్రిన్సిపల్స్ జూటూరి వెంకటేశ్వర్లు (అబ్బులు మాష్టారు), కొల్లా నాగరమేష్, విశ్వభారతి డిగ్రీ కళాశాల డైరెక్టర్లు జల్లా తిరుపతిరావు, వివిఎల్ నారాయణ మంగళవారం అభినందిస్తూ సత్కరించారు. జాతీయస్థాయి క్రీడాకారుడు, వ్యాయామశాఖ ఉపాధ్యాయుడు గంటా వెంకటేశ్వర్లు కుమార్తెలైన విజేతలు ఇరువురు బాలికలు తండ్రి వద్ద శిక్షణ పొంది, సాధనచేసి పతకాలు సాధించినట్లు కోచ్ వెంకటేశ్వర్లు తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో జరిగే పోటీలకు అవసరమైన శిక్షణనిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# జగన్ క్రిమినల్ కాబట్టి ఎవరైనా భయపడతారు: యనమల

**మంగళగిరి, జనవరి 10, ప్రభాతవార్త :** జగన్ క్రిమినల్ కాబట్టి కలవడానికి ఎవరైనా భయపడతారని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు విమర్శించారు. చంద్రబాబు,పవన్ కలవాలి అంటే జగన్ అనుమతి తీసుకోవాలా అని నిలదీశారు. చంద్రబాబు,పవన్ భేటితో ఓడిపోతామనే భావనలోనికి సీఎం జగన్ వెళ్ళారని ఎద్దేవ చేశారు. జగన్..మోదీ,అమిత్‌షాను ఎందుకు కలుస్తున్నారని ప్రశ్నించారు. 40ఏళ్ళుగా ఉన్న పార్టీతోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. చంద్రబాబు నాయకత్వం కోసం ఏపి ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. సీఎం జగన్‌కు ఈసారి ఎన్నికల్లో ఘోర ఓటమి తప్పదని తెలుగుదేశం సీనియర్ నేత యనమల రామకృష్ణుడు అన్నారు. వైకాపా ప్రభుత్వం చేసిన తప్పిదాలు అన్నీ ఇన్నీ కావన్న ఆయన...ప్రజా వ్యతిరేకత తీవ్రస్థాయిలో ఉందన్నారు. పొత్తులు అనేది ఎన్నికల సమయంలో తీసుకునే నిర్ణయమని స్పష్టంచేశారు. జాతీయ పార్టీలు పొత్తులు పెట్టుకుంటుంటే ప్రాంతీయ పార్టీలు పెట్టుకోకూడదా అంటూ యనమల నిలదీశారు.

# అల్లూరి జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ

**రాజవొమ్మంగి, జనవరి 10, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో గల 3,214 అంగన్వడీ కేంద్రాలు పరిధిలో 90,218 మంది చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందిస్తుండగా వారిలో 4,217 మంది చిన్నారులు బరువు తక్కువగా ఉన్నట్లు గుర్తించామని జిల్లా సమగ్ర మహిళా అభివృద్ధి శిశు సంక్షేమశాఖ



రాజవొమ్మంగి పిహెచ్‌సిలో గర్భిణీని వివరాలను అడుగుతున్న జిల్లా పిడి సూర్యలక్ష్మి

సాధికారత అధికారిణి ఎన్.సూర్యలక్ష్మి అన్నారు. మంగళవారం రాజవొమ్మంగి మండల కేంద్రంలో మూడు అంగన్వడీ కేంద్రాలను తనిఖీ చేసి ప్రీస్కూల్ విద్యాబ్యాసంపై పరిశీలన చేసారు. రాజవొమ్మంగి పిహెచ్‌సిలో బెర్త్‌వెయిటింగ్ హాలులో ఉన్న గర్భిణీకి అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రభాత వార్తతో మాట్లాడుతూ అల్లూరి జిల్లాలో ముగ్గురు వర్కర్లు, 11 మినీ వర్కర్లు, 6 హెల్పరు పోస్టులు కలిపి 20 పోస్టులను నిబందనల ప్రకారం స్థానిక అభ్యర్దులు, చదువు లేకపోవడం వంటి కారణాలతో భర్తీ చేయలేక పోతున్నామన్నారు. పాడేరు డివిజన్‌లో ఒక సూపర్‌వైజరు పోస్టు భర్తీ చేయడం జరిగిందని వెల్లడించారు. జిల్లాలో గ్రేడ్ 1 సూపర్‌వైజర్లు 32 మంది, గ్రేడ్ 2లో 27 పోస్టులు భర్తీ కావాలన్నారు. జిల్లాలో చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు కలిపి 1,23,999 మందికి 1,23,915 మందికి పౌష్టికాహారాన్ని పొందుతున్నారన్నారు. వైయస్‌ఆర్ యాప్‌లో అప్‌లోడ్ చేయడానికి కొన్ని ప్రాంతాల్లో శాంకేతిక సమస్య ఉందని, వేయింగ్ మిషన్లు, స్కేల్‌లు, డివైజర్లు కొరత ఉందన్నారు. జిల్లాలో నాడు.నేడు పథకంలో 106 అంగన్‌వాడీ భవనాలు, ఆటస్థలంకు ఒకొక్క భవనానికి రూ.16 లక్షలు కాగా, ఇప్పటికే జరిగిన పనులకు ఒకొక్క దానికి రూ.2.50 లక్షలు వంతున చెల్లించడం జరిగిందన్నారు. అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి కమిటీగా సూపర్‌వైజర్, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్, అంగన్‌వాడీ వర్కరు, తల్లులు నుండి ఐదుగురు ఉంటారన్నారు. ఈకార్యక్రమంలో పిడి సూర్యలక్ష్మి, సిడిపిఓ మణెమ్మ, సూపర్‌వైజరు అరుణలత, అంగన్వడీ వర్కర్లు రమణి, కలింకోట వెంకటలక్ష్మి, నర్సివేణి, హెల్పర్లు పాల్గొన్నారు.



# జాతీయస్థాయి వీరగాధ పోటీల్లో విజేతగా యశ్విక

## రిపబ్లిక్ డే నాడు న్యూఢిల్లీలో అవార్డు ప్రదానం

**శాంతిపురం, జనవరి 10 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 3-5తరగతుల విభాగంలో నిర్వహించిన జాతీయ వీరగాథ పోటీల్లో చిత్తూరు జిల్లా శాంతిపురంలోని పరమహంస యోగానంద పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్న యశ్విక తాను గీచిన చిత్రంతో భారతదేశంలోనే ప్రథమస్థానంలో నిలిచిందని ప్రిన్సిపాల్ ఆజాద్ హుసేన్ తెలిపారు. ఈనెల 26న న్యూఢిల్లీలో జరిగే గణతంత్ర వేడుకల సందర్భంగా అవార్డు స్వీకరించాలని సిబిఎస్ఇ, న్యూఢిల్లీ వారు ఆహ్వానించినటుల తెలిపారు. ఈ పోటీల్లో దేశవ్యాప్తంగా ఆరుమంది మాత్రమే ఎన్నిక కాగా ఎపి నుంచి తమ విద్యార్థిని ఎంపిక కావడం పట్ల స్కెర్ట్, అమరావతి వారు అభినందించారు. ఈసందర్భంగా జాయింట్ కరస్పాండెంట్ రాధాకృష్ణ, ఛైర్మన్ గోపాల్ అగర్వాల్‌ను విద్యార్థిని యశ్వికను అభినందించారు.

# కొవిడ్ మృతుల ఎక్స్‌గ్రేషియాకు రూ.10 కోట్లు విడుదల

## మృతి చెందిన వ్యక్తుల కుటుంబాలకు రూ.50వేలు చొప్పున పంపిణీ

## జిల్లాల వారీగా విడుదలైన నిధులు, ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

**విజయవాడ,జనవరి10,ప్రభాతవార్తప్రతినిధి:** కోవిడ్-19(కరోనా)తో మృతి చెందిన వ్యక్తుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తోంది. వ్యాధి నుంచి కొలుకొన్న వారికి మందులు ఇతరవసరాలకు సహకారం అందచేస్తుంది. ఈ క్రమంలో వ్యాధి బారిన పడి మరణించి వారి కుటుంబాలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.10 కోట్లను విడుదల చేసింది. ఈ మేరకు రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ ఉత్తర్వులు జారీ చేసారు. ఇప్పటికే కోవిడ్-19తో చాలా మంది కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా చెల్లించింది. ఇంకా మిగిలిపోయిన మృతి చెందిన కుటుంబాలకు రూ.50 వేల చొప్పున చెల్లించేందుకు జిల్లాల వారీగా రూ.10 కోట్లను విడుదల చేసింది.

11-1Pg4 :Layout 1 1/11/23 11:56 PM Page 1



వార్త


ప్రపంచంపై ఒకరు సుగంధతైలం పులిమితే, మరొకరు ప్రపంచానికి క్షోభను కలిగిస్తారు.

-జాన్‌కీట్స్

# విద్యార్థుల జీవితాలతో ఆటలాడొద్దు!

అందరికి నాణ్యమైన విద్యాబోధన సౌకర్యం కల్పించేందుకు స్వాతంత్య్రం వచ్చినప్పటి నుండి ప్రయత్నాలు చేస్తున్నట్టు చెప్పుకుంటూనే ఉన్నారు. లక్షలాది కోట్ల రూపాయలు వెచ్చించారు, వెచ్చిస్తున్నారు. అధికారుల మీద అధికారులను నియమిస్తున్నారు. ప్రకటనలు ఇచ్చే విషయంలో ఉన్న ఉత్సాహం ఆచరణలో కన్పించడంలేదు. ప్రధానంగా మితిమీరిన నిర్లక్ష్యం, అంతకుమించిన అవినీతి వల్లనే ఆశించిన ఫలితాలు రావడంలేదు. అసలు విద్య ఒకవ్యాపారంగా రూపాంతరం చెందిన తర్వాత పరిస్థితి మరింతగా దిగజారిపోయింది. దీనికితోడు ఇతర రంగాల్లోని కొందరు రాజకీయ నేతలు ఈ విద్యావ్యాపారంలోకి ప్రవేశించడంతో పరిస్థితి అదుపుతప్పిపోయింది. ఎప్పుడు ఏ ఆదేశాలు ఇస్తారో, అసలు గుర్తింపులేని విద్యాసంస్థలెన్నో అనుమతి పొందిన తరగతుల కంటే అదనంగా తరగతులు నిర్వహిస్తున్న యాజమాన్యాలు ఎన్నో ప్రజలకు తెలియదు. కానీ అధికారులకు తెలియదు అనుకోలేం. పరీక్షలు మరో రెండు నెలలు ఉన్న సమయంలో తాజాగా మొన్న శనివారం రాష్ట్రంలో ఇరవైనాలుగు జూనియర్ కళాశాలలకు గుర్తింపులు లేవని ఘనత వహించిన ఇంటర్మీడియేట్ బోర్డు ప్రకటించింది. అనుబంధ గుర్తింపునకు అవసరమైన ధృవపత్రాలు చూపనందున ఆ కళాశాలలకు ప్రస్తుత విద్యాసంవత్సరానికి సంబంధించి (2022-2023) గుర్తింపు ఇవ్వరాదని బోర్డుఉత్తర్వులు వెలువరించింది. ఈ ఇరవైనాలుగు కాలేజీల విద్యార్థులు మరో కళాశాలలోకి చేరి పరీక్షలు రాయాలని ఆదేశాలు జారీచేశారు. చివరి క్షణంలో ఇలాంటి ఆదేశాలు ఇవ్వడంతో కొందరు విద్యార్థులే కాదు వారి తల్లిదండ్రుల్లో టెన్షన్ మొదలైంది. ఒకరు, ఇద్దరు కాదు ఏకంగా ఐదువేల మందికిపైగా విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఏర్పాట్లు చేస్తామని చెప్పినా వారిలో టెన్షన్ తగ్గడంలేదు. ఆ కాలేజీలు ఏవో ఇప్పటికిప్పుడు పుట్టుకొచ్చినవికాదు. పరీక్షలు రాయనున్న చివరి దశలో ఇలా ప్రకటించడం ఎంతవరకు సమంజసమో అధికారులు ఆలోచించాలి. ఇదేకాదు ఎన్నో విషయాలు ఇంటర్మీడియేట్ బోర్డు వ్యవహారిస్తున్నతీరు అభ్యంతరకరమే కాదు ఆందోళన కలిగిస్తున్నది. ఇంటర్మీడియేట్ కోర్సు అనేది ఎంతో కీలకమైంది. ఉన్నత విద్యకు పునాది వంటిది. విద్యార్థుల భవిష్యత్తుకు బాటలుపడే కీలకదశ అదే. అందుకే ఆ స్థాయిలో అటు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎంతో జాగ్రత్తలు తీసుకుంటారు. పిల్లలకు నాణ్యమైన చదువులు చెప్పించేందుకు తలతాకట్టుపెట్టి లక్షలాది రూపాయల డబ్బులు వెచ్చిస్తున్నారు. ఇంటర్మీడియేట్ చదివే రెండేళ్లకు ఐదు లక్షల నుంచి పది లక్షల రూపాయలు వసూలు చేసే కాలేజీలు కూడా పుట్టుకొచ్చాయి. ఇంటర్మీడియేట్ బోర్డు ఎప్పుడూ ఈ ఫీజులను అదుపు చేయడంలో సమర్థవంతంగా వ్యవహారించడం లేదనే అపోహ ఏనాటి నుంచో మూటకట్టుకుంటున్నది. ఇక విద్యార్థులు కూడా ఇల్లు, ఒళ్లు పట్టించుకోకుండా తపస్సు మాదిరి ఈ రెండేళ్లపాటు అహర్నిశలు కష్టపడి చదువుతున్నారు. శక్తికిమించి శ్రమచేస్తున్నారు. ఈ చదువుల కోసమే ఆరోగ్యాన్ని పణంగా పెడుతున్న విద్యార్థులు ఎందరోఉన్నారు. ఈ పోటీలో కారణాలుఏమైనా, కారకులు ఎవరైనా ఇంటర్మీడియేట్ బోధనను పరీక్షల నిర్వహణను పర్యవేక్షించాల్సిన ఇంటర్మీడియేట్ బోర్డు నిర్వాహకంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. ప్రభుత్వరంగంలో నడుస్తున్న జూనియర్ కళాశాలల్లో విద్యాప్రమాణాలు రోజురోజుకు పడిపోతున్నాయి. అంతకురెట్టింపుస్థాయిలో ప్రైవేట్ రంగం నాణ్యత పెంచినట్టు నమ్మించి లక్షలాది రూపాయలు సొమ్ము చేసుకుంటున్నది. ప్రభుత్వ కళాశాలల్లో లెక్కకుమించి అధ్యాపకుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. తాత్కాలిక అధ్యాపకులతో నడుస్తున్న కాలేజీలుమరికొన్ని. ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలతో ఏర్పడిన అవినాభావ సంబంధమో, మరేకారణమోకానీ వారిని ప్రోత్సహించేందుకు ప్రభుత్వ కళాశాలలను ఒక వ్యూహం ప్రకారం దెబ్బతీస్తున్నారనే భావన కలిగేలా పరిస్థితి దర్శనమిస్తున్నది. ప్రభుత్వ చేతకాని తనాన్ని చాటుతూ ఇంటర్మీడియేట్ స్థాయిలోనే విద్యావ్యాపారం మూడుపువ్వులు, ఆరుకాయలుగా వర్థిల్లుతున్నది. ప్రస్తుతం అన్నివ్యాపారాల్లోకల్లా విద్యావ్యాపారం అనూహ్యమైన లాభాలు తెచ్చిపెడుతున్నది. ఒక ఇంటర్మీడియేట్ స్థాయిలోనే రెండు తెలుగు రాష్ట్రాల్లో దాదాపు పది, పదిహేనువేల కోట్లరూపాయలు వ్యాపారం జరుగుతుందని అనధికార అంచనా. ప్రభుత్వ నిబంధనలనుకొన్ని ప్రైవేట్ యాజమాన్యాలు పాటించవు. కొన్ని కార్పొరేట్ యాజమాన్యాలు అయితే ప్రభుత్వాన్నే శాసించే స్థాయికి ఎదిగిపోయాయి. ఏ అధికారి ఎక్కడ ఉండాలో కూడా కొన్ని కార్పొరేట్ విద్యాసంస్థలను నిర్దేశిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వ ఆదేశాలు ఏ సందర్భంలోనూ తమను ఏమీ చేయలేవనే ధీమా కొందరు ప్రైవేట్ యాజమాన్యాల్లో పెరిగిపోయింది. నిర్దిష్టమైన, నిబంధనలకు అనుగుణంగా ఫీజులు వసూలు చేయాలని ప్రభుత్వం స్పష్టం చేసినా కొన్నికాలేజీలు పట్టించుకునే పరిస్థితిలో లేవు. చదువులతల్లి సరస్వతిని నడిబజారులో విక్రయించే ఘోరస్థితికి చేరుకోవడం, చదివే జీవన్మరణ సమస్యగా రాత్రింబవళ్లు కృషిచేస్తున్న విద్యార్థుల భవిష్యత్తుగురించి ఆలోచిస్తే ఆవేదన కలగకతప్పదు. అందరూ ఇలా చేస్తున్నారని చెప్పడంలేదు. వారిలో కూడా కొందరు ఇప్పటికీవిద్యా బోధన పరమావధిగా భావించేవారుఉన్నారు. ఏదిఏమైనా విద్యా వ్యాపారంగా కోట్లకుపడగెత్తాలనే అత్యాశదురాశగారూపాంతరం చెందితే అక్రమాలకు అదుపుఉండదు. అందుకువారిని విమర్శించేకంటే నెలనెలావేలాది రూపాయలు జీతాలు తీసుకుంటున్న అధికారగణాన్ని నిందించాలి, తప్పుపట్టాలి.

మర్రి విత్తనమంత చిన్న పద్యంలో మహావృక్షమంత అనుభవాన్ని ఇవ్వగలడు మహాకవి.



బైరన్

నిజాయితీగల రాజకీయవేత్త అమ్ముడుపోయినప్పటికీ, అమ్ముడుపోనట్లుగానే కన్పిస్తాడు.



సైమన్ హేమరన్

## ప్రజావాక్కు



### ఒరిగిపోతున్న నగరం

**ఉత్తరాఖండ్** రాష్ట్రంలో బద్రీనాథ్‌కి దగ్గరలో ఉన్న జోషీమట్ పట్టణంపూర్తిగా మట్టిలోకి కృంగిపోతున్నదన్న వార్త ఆందోళనకరం. ఆ చారిత్రాత్మక పట్టణంలో రోడ్లు, ఇళ్లు పగుళ్లుబారడం అక్కడి నుండి వందలాది కుటుంబాల్ని సురక్షిత ప్రాంతాలకు తరలించాల్సి రావడం బాధాకరం. ప్రధాని, అక్కడి ముఖ్యమంత్రి విపత్తు సహాయకచర్యల్ని స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. అయితే 17వేల మంది జనాభా కల ఆ పట్టణానికి ఈ ఉపద్రవం హఠాత్తుగా వచ్చిపడలేదు. యాభై ఏళ్ల క్రితం ఒక కమిషన్ ఆ ప్రాంతానికి రాగల ప్రమాదం గురించి ముందే హెచ్చరించింది. హిమాలయాలకు దగ్గరలో ఉన్న ఆ పర్వత ప్రాంతపు నేల స్వభావాన్ని బట్టీ అక్కడ స్వభావసిద్ధంగా ఉన్న బండరాళ్లను తొలగించరాదని, మొక్కల్ని ఎక్కువగా పెంచాలని చెప్పింది. పన్నెండేళ్ల క్రితం జియాలజిస్టులు కూడా నూతన నిర్మాణాల విషయమై సూచనలు చేసింది. అయితే పర్యావరణ సమతుల్యత సంబంధిత జాగ్రత్తలు తీసుకోవడంలో అధికారులు, ప్రజలు తేలిగ్గా తీసుకున్నట్లు తెలుస్తోంది. ఫలితంగా ఇప్పుడా సమస్య ముదిరి మరింత ప్రమాదకరంగా తయారైంది.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### గంజాయి ప్రదేశ్!

**రాష్ట్రంలో** గంజాయి, తదితర మాదకద్రవ్యాల సరఫరా, వినియోగం రాష్ట్రమంతా శరవేగంగావిస్తరిస్తున్నవైనం సభ్య సమాజానికి విస్తుగొలుపుతున్నది. విశ్వవిద్యాలయాల నుంచి పాఠశాలల వరకు, నగరాల నుంచి పల్లెలకు ఎటువంటిఆటంకం లేకుండా కొనసాగుతున్నది. పోలీసులు కూడా రాజకీయ జోక్యంతో ఏమీచేయలేని నిస్సహాయ స్థితిలోఉన్నారు. మీడియాలో విస్తృతంగా ప్రచారమైన సందర్భాలలో నామమాత్రపు కేసులతో ముక్తాయిస్తున్నారు. ప్రపంచమంతా మనవైపు చూసే మాటేమోగానిరాష్ట్రంమొత్తం గంజాయివైపు చూసేపరిస్థితి తీసుకొచ్చారు.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### పార్కుల్లో వృద్ధులను అనుమతించాలి

**హైదరాబాద్** నగరంలో అనేక ఉద్యానవనాలలో ఉదయం పది గంటలలోపు వరకు అనుమతిస్తున్నారు. ఆతర్వాత అధికారులు అనుమతించడం లేదు. దీనివల్ల పెద్దవారికి వయోవృద్ధులకు చాలా ఇబ్బంది కరవవుతున్నది. వీరు ఉదయాన్నే లేచి రావడానికి వయసురీత్యా సాధ్యంకాదు. కనీసం వారికి పార్కుల్లో అనుమతి ఇస్తే10-11గంటల వరకు సూర్యుని వెలుతురు వల్ల ఆరోగ్యానికి ఎంతోమేలు కలుగుతుంది. కావున అధికారులు వయోవృద్ధులను 10నుంచి 12గంటల వరకు అనుమతించాలి.

-పొన్నాల నరహరి, హైదరాబాద్

### ఎందుకు భయపడుతున్నారు?

జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ తెలుగుదేశం అధినేత చంద్రబాబుతో సమావేశం అవడం, రాష్ట్ర వైకాపా నేతలు జీర్ణించుకోలేకపోతున్నారు. కంగారుపడుతున్నారు. ఈవిషయంలో వైకాపా నేతలు ఆత్మవిమర్శ చేసుకోవాలి. నిరంకుశ, నిర్బంధ విధానాలతో రాజకీయపక్షాల ప్రజాస్వామ్యహక్కులను కాలరాస్తే ఇద్దరు నేతలే కాదు, రాష్ట్ర ప్రజలు మొత్తం ఏకమై గద్దెదించే పరిస్థితి వస్తుంది. చరిత్రలో ఎంతో మంది అహంకారంతో విర్రవీగి ప్రజాగ్రహానికి గురైన వారిని చూశాం. వైకాపాకు కూడా అదే పరిస్థితి దాపురించింది. వ్యర్థ ప్రేలాపనలతో, వెకిలి చేష్టలతో ప్రజలకు మరింతదూరం అవుతున్నారు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### ఆపదలో జోషిమఠ్ నగరం

**జగద్గురు** ఆదిశంకరాచార్యులు స్థాపించిన మఠాలలో ఒక దానికి నెలవుగా ఉన్న జోషీమఠ్ నగరానికి ఆధ్యాత్మికంగా ఎంతో పేరుంది. హిమాలయ సానువుల్లో 6150 అడుగుల ఎత్తులో ఉన్నఈమఠాన్ని సందర్శిస్తే కాశీ, రామేశ్వరం సందర్శన ఫలాన్ని పొందుతామని హిందువుల విశ్వాసం. ఇక్కడినేల కుంగి భవనాలకు పగుళ్లు ఏర్పడ్డాయి. వందలాది కుటుంబాలను అత్యవసర ప్రాతిపదికన సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఈ విపత్తుకు ప్రభుత్వాలు, పాలక మండళ్ల స్వయంకృతాపరాధాలే కారణం. 1976లోనే మహేశ్‌చంద్ర కమిటీ ఇలాంటి విపత్కర పరిస్థితులు సంభవిస్తాయని హెచ్చరించింది. జోషిమఠ్ దుస్థితి నైనిటాల్, ఉత్తరకాశీ వంటి చోట్ల పునరావృతం కాకుండా తక్షణ దిద్దుబాటు చర్యలు చేపట్టాలి.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### బిజెపిలో భిన్న స్వరం!

**రాష్ట్రంలో** రహదారులపై బహిరంగ సభలు, ఊరేగింపులు జరపకూడదని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన చీకటి జి.ఓ.ని బిజెపి రాష్ట్రశాఖ వ్యతిరేకించగా ఆపార్టీ రాజ్యసభ సభ్యుడు జి.వి.ఎల్ నరసింహారావు జి.ఓ.నిసమర్థించారు. ఇలాంటి నిబంధనలు, జి.ఓ.లు బిజెపి పాలిత రాష్ట్రాల్లో కానీ, దేశంలో మరే రాష్ట్రంలో కూడాలేదు. బిజెపిరాష్ట్రశాఖ ఉండగా ఎక్కడో యు.పి నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న జి.వి.ఎల్ ఇక్కడ వేలు పెట్టి వివాదాస్పద ప్రకటనలు, అదీ విధానపరమైన అంశాల్లో భిన్న వ్యాఖ్యలుచేయడం క్రమశిక్షణారాహిత్యంఅవుతుంది. వారేమైనా ఇక్కడి అధికారపార్టీకి అధికార ప్రతినిధిగా ఉన్నారాఅన్న అనుమానం వస్తుంది. దీనిపై బిజెపి రాష్ట్రశాఖ స్పష్టతనివ్వాలి.

-జి.భారతీదేవి, ఏలూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# నానాటికి పెరుగుతున్న నిరుద్యోగుల ఆత్మహత్యలు

**ఉద్యోగం కావాలనే సంకల్పంతో నిరుద్యోగులు కష్టపడి, ఒక ఉద్యోగాన్ని మనసులో ఫిక్స్ చేసుకొని, దానికోసం కష్టపడి చదివి పరీక్షలకు సన్నద్ధమవుతున్నారు. అది రాకపోతే డిప్రెషన్‌లోకి వెళ్లిపోయి, చిన్న పనులు కూడా చేయలేని స్థితిలో ఉన్నారు. అలా కాకుండా చిన్న చిన్న పనులు చేసుకుంటూ జీవితాన్ని ప్రారంభించాలి తప్ప ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచనలు మనసు నుండి తీసివేసి, బతకడానికి బలంగా తయారు కావాలి. అలాంటప్పుడే నిరాశ, నిస్పృహలో ఉన్న యువత కూడా ఒడిదుడుకులొచ్చినా దృఢ సంకల్పంతో వారు అనుకున్న గమ్యాలను చేరుతారు.**



మోటె చిరంజీవి

గత కొన్నేళ్లలో ప్రజల్లో నిరుద్యోగం, నిరాశ, నిస్పృహాలు గణనీయంగా పెరిగాయి. నిరుద్యోగం కారణంగా ఆత్మహత్యలు చేసుకుంటున్నవారి సంఖ్య చాలా ఎక్కువగా ఉంది. ప్రభుత్వం చెబుతున్నా లెక్కల మాట అటుంచితే వాస్తవంలో పరిస్థితి ఇంకా ఘోరంగా ఉంది. దేశంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉంది. లక్షల్లో యువత ఉద్యోగాలకు సిద్ధమవుతున్నవేళ వారికి ఉద్యోగాలు దక్కట్లేదు. అదేవిధంగా నిరుద్యోగుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయి. దేశంలో నిరుద్యోగుల ఆత్మహత్యలు పెరుగుతుంటే, తెలంగాణలో నిరుద్యోగిత రేటు తగ్గుతుంది. కేంద్రప్రభుత్వం వెల్లడించినటువంటి నేషనల్ క్రైమ్ రికార్డుబ్యూరో (ఎన్‌సిఆర్‌బి) గణాంకాలు, తాజాగా సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (సిఎంఐఈ) విడుదల చేసిన నివేదిక ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. 2016-2019 మధ్యకాలంలో దేశంలో నిరుద్యోగుల ఆత్మహత్యలు 24శాతం పెరిగినట్టు ఎన్సీఆర్బీ గణాంకాల ద్వారా వెల్లడయింది. దేశవ్యాప్తంగా నిరుద్యోగం కారణంగా 2018 నుండి 2020వరకు 9140 మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారని హోంశాఖ సహాయమంత్రి నిత్యానంద రాయ్ సైతం రాజ్యసభలో తెలిపారు. 2014తో పోలిస్తే 2020లో నిరుద్యోగం కారణంగా ఆత్మహత్యలు 60శాతం పెరిగాయి. 2014 నుంచి 2017 వరకు నిరుద్యోగం కారణంగా ఆత్మహత్యలు పెద్దగా పెరగలేదు కానీ 2020లో ఈ సంఖ్య అకస్మాత్తుగా పెరిగింది. ఇది చాలా పెద్దమార్పు. 2020లో ఆత్మహత్యలు ఇంతలా పెరగడానికి గత సంవత్సరాల్లో ఎలాంటి మార్పు చోటు చేసుకున్నాయో పరిశీలించాలి. ఒక్క రోజులో ఉద్యోగం పోవడమో, లేదా రాకపోవడమో కారణంగా ఎవరూ ఆత్మహత్యచేసుకోరు. పరిస్థితులు మెల్లమెల్లగా విషమించి, పరిస్థితులను భరించలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు యువత. ఐదో ఎకనామీ దేశంగా దూసుకెళ్తున్న భారత్‌ను పట్టిపీడిస్తున్న ప్రధాన సమస్యనిరుద్యోగ సమస్య. 2014లో బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి రికార్డు స్థాయిలో నిరుద్యోగ సమస్య పెరిగిపోయింది. తాము అధికారంలోకి వస్తే సంవత్సరానికి ఒక కోటి ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి, ఎన్నికల్లో ప్రగల్భాలు పలికి అధికారంలోకి వచ్చాక ఆ ఊసే లేదు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో తమ పార్టీకి ఓట్లువేస్తే మరో అడుగు ముందుకేసి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు. 2014లో అధికారంలోకి వచ్చినప్పుడు నిరుద్యోగిత రేటు 5.44 శాతం ఉండగా 2017లో 5.44శాతం వద్ద ఉన్న తర్వాత నాలుగేళ్ల పాటు ఇదే విధంగా నత్తనడకన కొనసాగింది. 2019లో కొవిడ్ కారణంగా ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బతింది. డిమాండ్, సప్లయ్ గొలుసు దెబ్బతినడం, కార్మికుల వలస, ఇతర కారణాలరీత్యా 2020 నాటికి నిరుద్యోగ సమస్య ఎనిమిది శాతానికి పెరిగింది. 2021లో 2.02శాతం పుంజుకొని 5.98 శాతానికి క్షీణించింది. ప్రస్తుత ఆర్థికసంవత్సరం త్రైమాసికంలో నిరుద్యోగిత రేటు ఏకంగా 12.76 శాతం నమోదైంది. మానవాభివృద్ధి నివేదిక ప్రకారం 192 దేశాల్లో నిర్వహించిన సర్వేల్లో ప్రపంచ దేశాల్లో ఐదో అతిపెద్ద ఆర్థిక దేశంగాఎదుగుతున్న భారత్ ర్యాంకు నిరుద్యోగ ఆత్మహత్యల్లో 132కు పడిపోయింది. ఇక మన దాయాది దేశాల్లో పరిస్థితి మరీ అధ్వాన్నంగా ఉంది. నేపాల్ 143ర్యాంక్, పాకిస్థాన్ 161వ ర్యాంకులో ఉన్న ఇదేమీ ఓదార్పునిచ్చే విషయం కానే కాదు. మన పొరుగు దేశాల లిస్టులో ఉన్న భూటాన్ 127వ స్థానంలోను, బంగ్లాదేశ్ 129వ స్థానాల్లో ఉండి మనకంటే ఎంతో



బెటర్‌గా ఉన్నాయి. భారత్ కన్నా పైర్యాంకుల్లో నిలిచాయి. తాజా మానవాభివృద్ధి నివేదిక 2021-2023 చూస్తే మనదేశంలో నిరుద్యోగ సమస్య ఊహించని స్థాయికి చేరింది. 2020-2021లో 24శాతం నిరుద్యోగులు ఆత్మహత్యలు జరిగాయి. నిరుద్యోగ భృతేకాకుండా అప్పులపాలవడం, దివాలా వంటి ఆర్థిక సమస్యల కారణంగా కూడా 2018-2020 మధ్య ఆత్మహత్యలు పెరిగాయి. ఈ మూడేళ్లలో ఆర్థికసమస్యల కారణంగా 16,091 మంది ఆత్మహత్య చేసుకున్నారు. 2019లో అత్యధికంగా 5,908 మంది ఆత్మహత్య చేసుకున్నారు. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో రిపోర్టు ఆధారంగా ఈ గణాంకాలను ప్రభుత్వం వెల్లడించింది. 2016-19 మధ్యకాలంలో దేశంలో నిరుద్యోగుల ఆత్మహత్యలు చాలా పెరిగాయి. దేశవ్యాప్తంగా 2016లో నిరుద్యోగులు ఆత్మహత్య కేసులు 2,298 నమోదుకాగా, 2019లో ఈ సంఖ్య 2,851కి పెరిగింది. బిజెపి పాలిత రాష్ట్రాల్లో వీటి సంఖ్య ఎక్కువ ఉన్నట్టు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలతోపాటు కేంద్రపాలిత ప్రాంతాల్లో సైతం నిరుద్యోగుల ఆత్మహత్యలు ఎక్కువగా నమోదవుతున్నాయి. కర్ణాటకలో 2016లో 224 ఆత్మహత్యలు నమోదుకాగా, 2019 నాటికి 553కు ఎగబాకింది. 2016లో 2,298, నిరుద్యోగుల బలవన్మరణాలు జరిగితే 2017లో 2,404 మంది, 2018లో 2,741 మంది, 2019లో 2,851 నిరుద్యోగుల ఆత్మహత్యలు వారి బలవన్మరణాలు కనిపిస్తున్నాయి. తాజాగా వెలువడిన గణాంకాల ప్రకారం రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాల వారీగా చూస్తే దేశంలోఅత్యధికంగా హర్యానాలో 37.3 నిరుద్యోగ రేటు ఉంది. ఆ తర్వాత జమ్మూకాశ్మీర్ 32.8, రాజస్థాన్ 31.4, జార్ఖండ్ 17.3, త్రిపుర 16.3, గోవా 13.7, బీహార్ 12.8నిరుద్యోగ రేటు గల రాష్ట్రాలుగా ఉన్నాయి. ఇక తెలంగాణ రాష్ట్రానికి వస్తే నిరుద్యోగిత రేటును తగ్గించడంలో తెలంగాణ రాష్ట్రం మెరుగైన ఫలితాలు సాధించింది. సిఎంఈఐ నివేదిక ప్రకారం నిరుద్యోగిత రేటు ఏడుశాతం నుండి నాలుగుశాతానికి పరిమితమైనది. రాష్ట్రంలో నాలుగుశాతం ఉండగా, దేశంలో గ్రామీణప్రాంతాల్లో గతనెలలో 8.04 శాతం, పట్టణ ప్రాంతాల్లో 7.74 శాతం, నిరుద్యోగ రేటు పెరిగింది. ప్రపంచంలోనే టాప్ 6వ ఆర్థికవ్యవస్థలోని నిరుద్యోగిత రేటును పరిశీలిస్తే టాప్ 1 దేశమైన అమెరికాలో నిరుద్యోగిత రేటు 3.7 శాతంగా ఉండగా, రెండవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న చైనాలో 5.40 శాతం, మూడో స్థానంలో ఉన్న జపాన్ 2.60 శాతం, జర్మనీలో ఇది 1.90 శాతం, యూకెలో నిరుద్యోగిత రేటు 3.80 శాతం ఉన్నాయి. ప్రపంచంలోనే ఏడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ కలిగిన ఫ్రాన్స్‌లో నిరుద్యోగిత రేటు 7.40శాతం, ఎనిమిదో ఆర్థిక వ్యవస్థ కలిగిన కెనడాలో 4.90 శాతం, తొమ్మిదో ఆర్థికవ్యవస్థ కలిగి ఉన్న ఇటలీలో 8.1 శాతం, పదవ ఆర్థిక వ్యవస్థ ఉన్న బ్రెజిల్‌లో నిరుద్యోగిత రేటు 9.10 శాతంగా ఉంది. ఈ దేశాలతో పోల్చితే మనదేశ నిరుద్యోగ రేటు మరీ దారుణమైనస్థితి ఉన్నట్లు అనిపించదు. అయితే వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా పేరుగాంచిన భారత్‌కు మాత్రం ఇవి గొడ్డలిపెట్టు వంటిదే. 2020 మార్చి1 నాటికి ప్రభుత్వ శాఖల్లో 8,72,243 పోస్టులు ఖాళీగా ఉన్నాయని పార్లమెంటులో వెల్లడించారు. పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నకు లిఖితపూర్వకంగా సమాధానమిస్తూ 2018 మార్చి 1నాటికి 6,83,823 ఖాళీ పోస్టులు, 2019 మార్చి 1 నాటికి 9,10,153 ఖాళీలున్నాయన్నారు. అంటే రెండింటికి పొంతనలేని సమాధానాలు చెబుతుంది కేంద్ర ప్రభుత్వం. రైల్వే రిక్రూట్మెంట్ బోర్డు స్టాఫ్ సెలక్షన్ కమిషన్, యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ల ఆధ్వర్యంలో 2018-19నుంచి 2020-2021వరకు, 2,65,468 ఖాళీలను మాత్రమే భర్తీచేశారు. ఉద్యోగం కావాలనే సంకల్పంతో నిరుద్యోగులు కష్టపడి, ఒక ఉద్యోగాన్ని మనసులో ఫిక్స్ చేసుకొని, దానికోసం కష్టపడి చదివి పరీక్షలకు సన్నద్ధమవుతున్నారు. అది రాకపోతే డిప్రెషన్‌లోకి వెళ్లిపోయి, చిన్న పనులు కూడా చేయలేని స్థితిలో ఉన్నారు. అలా కాకుండా చిన్న చిన్న పనులు చేసుకుంటూ జీవితాన్ని ప్రారంభించాలి తప్ప ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచనలు మనసు నుండి తీసివేసి, బతకడానికి బలంగా తయారు కావాలి. అలాంటప్పుడే నిరాశ, నిస్పృహలో ఉన్న యువత కూడా ఒడిదుడుకులొచ్చినా దృఢ సంకల్పంతో వారు అనుకున్న గమ్యాలను చేరుతారు. ●

# అత్యాచారాలకు కఠిన శిక్షలు అవసరం

సి.హెచ్.ప్రతాప్

కామ పిశాచుల నుండి అభంశుభం ఎరుగని అమాయకపు పిల్లలను కాపాడడానికి పదేళ్ల క్రితం కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన పోక్సో (లైంగిక అత్యాచారాల నుంచి బాలలను రక్షించే) చట్టం ఆశించిన ప్రయోజనం కలిగించలేదన్న జాతీయ నేర గణాంకాల బ్యూరో గణాంకాలు ఆందోళన కలిగిస్తున్నాయి. సదరు గణాంకాల ప్రకారం ఈ పోక్సో చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత చిన్నారులపై లైంగిక వేధింపులు, దాడుల కేసులు తగ్గడానికి బదులు గణనీయంగా పెరిగాయి. 18ఏళ్లలోపు బాల బాలికలను లైంగిక దాడుల నుంచి కాపాడడం కోసం 2012 నవంబర్ 14 బాలల దినోత్సవం నాడు పోక్సో అవతరించింది. కాగా 2016-2020 మధ్య పోక్సో కేసులు 30శాతం పెరిగాయి. 2019, 2020లలో చేరి 49 వేలకు పైగా కేసులు రికార్డయ్యాయి. 2017-2020 మధ్య సంభవించిన ఉదంతాల్లో 97 శాతానికి పైగా బాలికలపై జరిగిన అత్యాచారాలే కావడం గమనార్హం. పసితనంలో జరిగే లైంగిక వేధింపులు వారి మనస్సులపై చెరగని ముద్ర వేసి వారి ప్రవర్తనను జీవితాంతం క్షోభ పెడుతుందని పలు మానసిక శాస్త్రవేత్తలు కుండబద్దలు కొడుతున్నారు. పిల్లలపై లైంగిక వేధింపుల వల్ల దీర్ఘకాలిక ఇబ్బందులు, వేధింపుల నివారణ, వాటిని సకాలంలో గుర్తించడం, చట్టం ద్వారా ఎదుర్కొనేందుకు ప్రభుత్వంతోపాటు ఇతర భాగస్వాములకు అవగాహన కల్పించడం ముఖ్యం. చాలా మంది చిన్న పిల్లలు లైంగిక వేధింపులు ఎదు



ర్కొంటున్నప్పటికీ వారిని గుర్తించలేకపోతున్నారు. దీంతో కీచకులపై ఫిర్యాదులు చేయలేకపోతున్నారు. ఇదే దుర్మార్గులకు అనుకూలంగా మారింది. చాలా సందర్భాల్లో లైంగికంగా వేధించే వారు కుటుంబ సభ్యులు లేదా దగ్గరి బంధువులై ఉండటం వల్ల ఫిర్యాదు చేయడానికి వెనుకాడుతున్నారు. ఈ చట్టం కింద నమోదవుతున్న 43.44 శాతం కేసుల్లో నిందితులు విడుదలైపోతున్నారని గణాంకాలు తెలియచేస్తున్నాయి. కేవలం 14.03 శాతం కేసుల్లోనే శిక్షలు పడుతున్నాయి. చట్ట ప్రకారం బాలలపై అత్యాచార కేసులను ఏడాదిలో పరిష్కరించాలి. కాని వాస్తవంలో కేసుల పరిష్కారానికి 6-8 సంవత్సరాలు పడుతోంది. దీనివల్ల విచారణ సమయంలో బాధితబాలలు మానసిక వేదనకు గురవుతున్నారు. కేసులు తొందరగా గట్టెక్కడానికి ప్రత్యేక న్యాయస్థానాల నియామకం కూడా జరుగుతున్నది. అయినా ప్రయోజనం కలగడం లేదు. కేసు నడుస్తున్న సమయంలో బాధిత బాలలకు సహాయకులను ఏర్పాటు చేయాలన్న నిబంధన అమలుకు నోచుకోవడం లేదు. బాలలపై అత్యాచారమనే అంశమే అత్యంత జుగుప్సాకరమైంది. బాధాకమైనది. పోక్సో చట్టం కూడా దీనిని అరికట్టలేకపోవడం దురదృష్టకరం. ఎన్ని చట్టాలు తెచ్చినా, ఎన్ని ప్రత్యేకన్యాయస్థానాలను నియమించినా వృథా అవుతున్నదితప్ప కేసులు తగ్గడంలేదు. బాలికలపై లైంగిక దాడుల నివారించడానికి ప్రభుత్వం తీసుకొస్తున్న చట్టాల ద్వారా విధించే శిక్షలు కఠినంగా ఉండాలి. నిందితులు శిక్షలనుండి తప్పించుకోకుండా చూడాలి. ●

# 'పొగమంచు నీరు' ఎద్దడికి పరిష్కారం!



యేచన్ చంద్రశేఖర్

మానవ మనుగడకు నీరు అత్యంతావశ్యకమని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ప్రపంచ జనాభాలో దాదాపు 40 శాతం మంచి నీటిఎద్దడి ఎదుర్కొంటున్నారు. దాదాపు ఇరవై లక్షల మంది రక్షిత మంచినీటి సమస్యను ఎదుర్కొంటుండగా అందుకురెట్టింపు సంఖ్యలో అంటే దాదాపు నలభైఐదు లక్షల మంది సరైన మురుగునీటి వ్యవస్థలేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. పాపులేషన్ యాక్షన్ ఇంటర్నేషనల్ సంస్థ అంచనా ప్రకారం 2025 నాటికి 48 దేశాలలో దాదాపు రెండు కోట్ల 80 లక్షలపై చిలుకు జనాభా నీటిఎద్దడి ఎదుర్కోనున్నామని తెలిపింది. వీటిలో అత్యధికంగా 40దేశాలుపశ్చిమ ఆసియా, ఉత్తర ఆఫ్రికాలో ఉన్నాయి. భవిష్యత్తులో పొంచి ఉన్న ముప్పు నుండి ఉపశమనం పొందడానికి ఆయా దేశాలు ఇప్పటికే తమ ప్రయత్నాలు మొదలు పెట్టాయి. పొగమంచు నుండి మంచినీటిని ఉత్పత్తి చేయడం అన్ని సమస్యాత్మక ప్రాంతాల్లో సాధ్యం కాకపోయినప్పటికీ ఈ తరహా ఏర్పాట్లు పర్వత ప్రాంతాలు అధికంగా ఉండే యెమెన్, చిలీ, మెక్సికో, దక్షిణాఫ్రికా దేశాలలో చేపడుతున్నారు. ఉత్తర ఆఫ్రికా దేశమైన మొరాకో 'క్లౌడ్ ఫిషర్ నెట్' ప్రక్రియద్వారా పొగమంచును నీటిని ఒడిసిపట్టే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. జర్మన్ వాటర్ ఫౌండేషన్‌కు చెందిన పీటర్ ట్రౌట్వీన్ అభివృద్ధి చేసిన ఈ అధునాతన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి వాతావరణంలో ఉండే తేమని మంచి నీరుగా మార్చే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. కొన్ని ఇతర దేశాలు కూడా ఈ సాంకేతిక ప్రక్రియను అవలంబిస్తున్నప్పటికీ ఈ ప్రక్రియ ద్వారా ప్రపంచంలోనే పొగమంచు నుండి భారీ పరిమాణంలో నీటిని సేకరిస్తున్న దేశం మొరాకో. క్లౌడ్ ఫిషర్ విధానంలో సాలేపురుగు తన గూడులోపడ్డ కీటకాలను భక్షించేలాగా ఇక ఇనుప జల్లెడను ఏర్పాటు చేసి దానిపై పేరుకునే పొగమంచు నుంచి స్వచ్ఛమైన మంచి నీటిని సేకరిస్తారు. గరిష్టంగా గంటకు 120 కి.మీ వేగంతో వీచే గాలిని సైతం తట్టుకునే సామర్థ్యం కలిగి ఉండటం క్లౌడ్ షిఫర్ నెట్‌ల ప్రత్యేకత. సాధారణంగా దైనందిన మానవ వినియోగానికి, వ్యవసాయానికి, పరిశ్రమలకు అవసరమయ్యే నీటికోసం మనం వర్షాలు, భూగర్భజలాలు, నదులపై ఆధారపడుతుంటాం. అయితే వాతావరణ అసొతుల్యం, యథేచ్ఛగా అడవుల నరికివేత, పట్టణీకరణ పెరిగిపోతున్న వాయుకాలుష్యం తదితర కారణాలతో రుతుపవనాలు ఆలస్యం కావడం దాని పర్యవసానంగా అతివృష్టి, అనావృష్టి పరిస్థితులు ఏర్పడడంతోపాటు భూగర్భజలాలు అడుగంటిపోయి తీవ్ర నీటి ఎద్దడి ఏర్పడుతోంది. ప్రజారోగ్యానికి రక్షిత మంచినీటి అవశ్యకతను గుర్తెరిగిన ప్రపంచ దేశాలు అందుకు అందుబాటులో ఉన్న ప్రతి అవకాశాన్ని వినియోగించుకుంటూ కృషి చేస్తూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రకృతిలోని ఆవిరి, పొగమంచు నుంచి క్లౌడ్ ఫిషర్ నెట్‌లను ఉపయోగించి మంచినీటిని ఉత్పత్తిచేసే సాంకేతికప్రక్రియ అందుబాటులోకి రావడం ఒయాసిస్సులో మంచినీరు దొరికినట్లయింది.



ఈ అద్భుతమైన సాంకేతిక ప్రక్రియను ఉపయోగించి ప్రపంచంలో నీటిఎద్దడి ఎదుర్కొనే ఎన్నో దేశాలకు అతి తక్కువ ఖర్చుతో ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాలకు అనుగుణంగా రక్షితమంచినీరు అందించగలడం విశేషం. క్లౌడ్‌ఫిషర్ నెట్ ఏర్పాటు, నిర్వహణ కూడా సులభమేకాక ఈ ప్రక్రియద్వారా మంచి నీటి ఉత్పత్తికి ఎలాంటి విద్యుత్‌శక్తి కూడా అవసరం లేదు. సంవత్సరం పొడుగునా పొగమంచు అధికంగా ఉండే పర్వతశ్రేణులు, తీర ప్రాంతాల్లో క్లౌడ్‌ఫిషర్ నెట్‌ల ఏర్పాటు ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. సగటున ఒక్కో నెట్‌నుండి ప్రతిరోజు 600 లీటర్ల మంచి నీటిని సేకరించే అవకాశం ఉంది. ఈ నూతన విధానం మానవాళికి ఒక గొప్ప మంచినీటి సేకరణ వనరుగా మారనున్నది. క్లౌడ్ ఫిషర్ నెట్‌లపై పేరుకున్న మంచుబిందువులు క్రమంగా ఘనీభవించి ఒక పాత్రలోకి చేరి అక్కడినుండి ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన వడపోత వ్యవస్థ ద్వారా రక్షిత మంచినీరుగా బయటికి వెలువడి పైపులద్వారా పరిసరగ్రామాలకు చేరుకుంటాయి. 2013 నాటికి పొగమంచు ద్వారా మంచినీటిని ఉత్పత్తి చేస్తున్న వివిధ సాంకేతిక ప్రక్రియల్లోని లోటుపాట్లు ప్రత్యేకించి వేగంగా వీచే గాలుల సమస్యను అధిగమించడానికి జర్మన్ వాటర్ ఫౌండేషన్ వారుపీటర్ ట్రౌట్వీన్, ఇతర పరిశోధకులతో పని ప్రారంభించారు. 2013 నుండి 2016 మధ్యకాలంలో పీటర్ ట్రౌట్వీన్ బృందం బౌట్మేజ్‌గైడా పర్వతశ్రేణుల్లో ప్రయోగాత్మకంగా చేపట్టిన ప్రాజెక్టులో పది రకాల నెట్‌లను ఉపయోగించి వాటి నమూనాల రూపకల్పన, నిర్మాణం, నాణ్యతా ప్రమాణాలను క్షుణ్ణంగా అధ్యయనం చేశారు. ఎట్టకేలకు రెండుసంవత్సరాలపాటు పీటర్ ట్రౌట్వీన్ వివిధ రకాల నెట్‌లను ఉపయోగించి తక్కువ ఖర్చుతో గరిష్ట నీటిసేకరణ సామర్థ్యాన్ని నిశితంగా అధ్యయనం చేసిన పిమ్మట 'మోనోఫిల్టర్స్' అత్యంత ప్రభావవంతమైనవిగా గుర్తించారు. క్లౌడ్ ఫిషర్ నెట్ ఏర్పాటు చేయబడినప్రాంతం, ఆయా రుతుకాలాన్నిబట్టి ఒక్క చదరపు అడుగు నెట్ నుండి దాదాపు నాలుగు నుండి పధ్నాలుగు లీటర్ల మంచి నీరు ఉత్పత్తి అవుతుంది. ఇప్పటికే ఈ ప్రాజెక్టు ద్వారా మొరాకోలోని దుర్భిక్ష ప్రాంతమైన బౌట్మేజ్‌గైడా ప్రజలకు మంచినీరు అందిస్తుండడంతో మహిళలు, పిల్లలకు ఎంతో సమయం ఆదా అవుతోంది. మంచినీటి సేకరణ కోసం ఎంతో సమయం వెచ్చించేవారు. ఈప్రాజెక్టు కారణంగా ఆదా అవుతున్న సమయాన్ని చదువు, ఇతర పనుల నిమిత్తం సద్వినియోగం చేసుకోగలుగుతున్నారు. క్లౌడ్ ఫిషర్‌నెట్ సాంకేతిక పరిజ్ఞానంతో వాతావరణంలోని ఆవిరితో మంచినీటిని సంగ్రహించే విషయమై సుదీర్ఘకాలంగా ఒక స్వచ్ఛంద సంస్థతో కలిసి పనిచేస్తున్న పీటర్ ట్రౌట్వీన్ మొరాకోలో అత్యంత పొడి వాతావరణం ఉండే 'బౌట్ మెజ్గీడా' పర్వత ప్రాంతంలో ఏర్పాటుచేశారు. రెండు సంవత్సరాల పాటు వివిధ రకాల నెట్‌లను ఉపయోగించి గరిష్ట నీటి సేకరణ సామర్థ్యాన్ని నిశితంగా అధ్యయనం చేసిన పిమ్మట 'మోనోఫిల్టర్స్' అత్యంత ప్రభావవంతమైనవిగా గుర్తించారు. క్లౌడ్‌ఫిషర్ నెట్‌ల కోసం ప్రత్యేకంగా రూపొందించిన మోనోఫిల్టర్స్ ఆహారభద్రత ప్రమాణాలతోపాటు అల్ట్రా వయొలెట్ కిరణాలను కూడా తట్టుకోగలవు. ఈ ప్రాజెక్టు యునైటెడ్ నేషన్స్ ఫ్రేమ్‌వర్క్ కన్వెన్షన్ ఆన్ క్లైమేట్ చేంజ్ మోమెంటం ఫర్ చేంజ్ అవార్డును దక్కించుకోవడం అత్యంత ప్రతిష్టాత్మకం. నానాటికీ తీవ్రమవుతున్న నీటిఎద్దడిని తట్టుకునేందుకు ప్రపంచవ్యాప్తంగా పర్వత ప్రాంతాలలో నివసించే ప్రజలకు పొగమంచు ద్వారా రక్షిత మంచినీటిని ఉత్పత్తి చేసే క్లౌడ్ ఫిషర్ నెట్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఒక చక్కటి పరిష్కారంగా అందించారు. ●

(రచయిత: మాజీ రాష్ట్ర కార్యదర్శి)

# ఇండోనేసియాలో భారీ భూకంపం

**న్యూఢిల్లీ, జనవరి 10:** ఇండోనేషియాలోని తనింబల్ ప్రాంతంలో మంగళవారం భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై 7.7గా తీవ్రత నమోదైంది. యూరోపియన్ మెడిటరేనియన్ సిస్మోలాజికల్ సెంటర్ ప్రకారం, భూకంపం భూమి ఉపరితలం నుంచి 97 కిలోమీటర్ల లోతులో ఉంది. ప్రజలంతా తమ నివాసాల నుంచి బయటికి వచ్చి ప్రాణాలు కాపాడుకోవాలని హెచ్చరించింది. భూమి కంపించడంతో భయాందోళనలకు గురైన ప్రజలు తమ నివాసాల నుంచి దూరంగా బయటికి పరుగులు పెట్టారు. మొదట భూ కంపం కారణంగా సునామీ హెచ్చరికలు కూడా వచ్చాయి. అయితే ఎలాంటి సూచనలు లేకపోవడంతో మూడు గంటల తర్వాత ఈ సునామీ హెచ్చరికలను ఉపసంహరించుకుంది. శక్తివంతమైన భూకంపం తూర్పు ఇండోనేషియాలోని అనేక భవనాలను దెబ్బతీసింది. ఉత్తర ఆస్ట్రేలియాలో కూడా ప్రకంపనలు విస్తృతంగా నమోదయ్యాయి. భూప్రకంపనలతో జనం ఇళ్ల నుంచి బయటికి పరుగులు తీశారు. 'భూకంపం కేంద్రం చుట్టూ నాలుగు టైడ్ గేజ్ పరిశీలనల ఆధారంగా, ఇది సముద్ర మట్టంలో గణనీయమైన క్రమరాహిత్యాన్ని లేదా మార్పును చూపలేదు' అని ఇండోనేషియా వాతావరణ శాస్త్రం, జియోఫిజికల్ ఏజెన్సీ అధిపతి ద్వికోరిటా కర్నావతి అన్నారు. నైరుతి మలుకులోని వాటువే గ్రామంలోని ఇళ్లు, కమ్యూనిటీ భవనాలకు నష్టం వాటిల్లినట్లు జాతీయ విపత్తు నివారణ సంస్థ తెలిపింది. ప్రాణనష్టం జరిగినట్లు ఎలాంటి సమాచారం లేదు. అయితే నివాసాలు, భవనాలు దెబ్బతిన్నట్లు తెలిసింది. డార్విన్ నగరంతో సహా ఉత్తర ఆస్ట్రేలియాలో 1,000 మందికిపైగా ప్రజలు భూకంపం అనుభూతి చెందినట్లు జియోసైన్స్ ఆస్ట్రేలియా తెలిపింది. జాయింట్ ఆస్ట్రేలియా సునామీ హెచ్చరిక కేంద్రం ఈ భూకంపం ప్రధాన భూభాగానికి లేదా ఏదైనా ద్వీపాలు లేదా భూభాగాలకు సునామీ ముప్పు లేదని పేర్కొంది. కాగా ఇండోనేషియా తరచుగా భూకంపాలతో వణుకుతుంది. పంచంలోని భూకంపం, అగ్నిపర్వత కార్యకలాపాలు చాలా వరకు సంభవించే పసిఫిక్ మహాసముద్రం చుట్టూ భూకంప లోపాల ఆర్క్ అయిన పసిఫిక్ రింగ్ ఆఫ్ ఫైర్ అని పడుతుంది. గత యేడాది నవంబర్‌లో ఇండోనేషియాలోని ప్రధాన ద్వీపంలో సంభవించిన శక్తివంతమైన భూకంపం వల్ల 162 మంది మంఁణించారు, వందలాది మంది గాయపడ్డారు.

# తమిళనాడు గవర్నర్‌పై డిఎంకె యుద్ధం




## గెట్ అవుట్ రవి పేరుతో సంచలన పోస్టర్లు

**చెన్నై, జనవరి 10:** తమిళనాడులో గవర్నర్ అండ్ సిఎం మధ్య సాగుతోన్న కోల్డ్ వార్ బరస్ట్ అయింది. అసెంబ్లీ వేదికగా గవర్నర్ వర్సెస్ సిఎం ఫైట్ కాకరేపుతోంది. రాజ్‌భవన్ అండ్ సెక్రటేరియట్ మధ్య గ్యాప్ రోజురోజుకీ పెరిగిపోతోంది. పరిస్థితి ఎంతవరకూ వచ్చిందంటే అసెంబ్లీలో ప్రసంగాన్ని మధ్యలో ఆపేసి గవర్నర్ వెళ్లిపోయేంతగా. అవును తమిళనాడు అసెంబ్లీ సాక్షిగా గవర్నర్ రవి, సిఎం స్టాలిన్ మధ్య రచ్చ జరిగింది. ప్రభుత్వం ఇచ్చిన ప్రసంగం కాకుండా ఇతర అంశాలను గవర్నర్ ప్రస్తావించారంటూ డిఎంకె కూటమి ఎమ్మెల్యేలు సభలో ఆందోళనకు దిగారు. దాంతో ప్రసంగాన్ని మధ్యలోనే ఆపేసి వెళ్లిపోయారు గవర్నర్ రవి. అసెంబ్లీలో గవర్నర్ రవి ప్రసంగాన్ని డిఎంకెతో సహా మిత్రపక్ష ఎమ్మెల్యేలు అడ్డుకున్నారు. లౌకికవాదంతో పాటు పెరియార్, అంబేద్కర్, కె.కామరాజ్, సిఎన్ అన్నాదురై, కరుణానిధి లాంటి ప్రముఖ పేర్లను ప్రస్తావించకుండా గవర్నర్ ప్రసంగించడం అభ్యంతరం తెలిపారు. తమిళనాడు పేరును తమిళగం అని మార్చాలన్న గవర్నర్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. కావాలనే తమిళ ప్రజలను గవర్నర్ కించపరుస్తున్నారని ఆరోపించారు డిఎంకె సభ్యులు. తమిళనాడు చరిత్రను వక్రీకరించి పుస్తకాలు రాశారని, వాటిని సవరించాల్సిన అవసరం ఉందన్నారు గవర్నర్ రవి. తమిళనాడు అంటే ద్రవిడుల భూమి ఉన్న ప్రచారం జరిగిందని, కానీ ఆ పేరు తమిళగం అని మార్చాలన్నారు. దీనిపై సిఎం స్టాలిన్‌తోపాటు డిఎంకె సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేల తీరును నిరసిస్తూ తన ప్రసంగాన్ని ఆపేసి వెళ్లిపోయారు గవర్నర్ రవి. దాంతో రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంచేసిన ప్రసంగాన్ని మాత్రమే రికార్డు చేయాలంటూ సిఎం స్టాలిన్ స్పీకర్‌ను కోరారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వ ప్రసంగాన్ని యథావిధిగా ఉంచాలంటూ అసెంబ్లీ తీర్మానాన్ని కూడా సభ ఆమోదించింది. అయితే గవర్నర్ ప్రసంగం కొనసాగుతున్నంతసేపు, అధికార సభ్యుల నినాదాలతో దద్దరిల్లిపోయింది తమిళనాడు అసెంబ్లీ. బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ సిద్ధాంతాలను ఇక్కడ రుద్దొద్దు, దయచేసి తమిళనాడు వదిలి వెళ్లిపోండి అంటూ నినదాలు చేశారు డిఎంకె అండ్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు. ఇదిలా ఉండగా, గవర్నర్ వ్యవహారం శృతిమించిందంటూ ఆగ్ర హం వ్యక్తంచేస్తోన్న డిఎంకె నేతలు, ఊహించని విధంగా గెట్ అవుట్ రవి అంటూ ప్రచారం చేస్తున్నారు. గవర్నర్‌కు వ్యతిరేకంగా గెట్ అవుట్ రవి అంటూ తమిళ నాడు వ్యాప్తంగా పోస్టర్లు అంటించారు. సోషల్ మీడియా ప్లాట్ ఫారమ్‌లలోనూ ఇదే స్లోగన్‌తో హ్యాష్‌ట్యాగ్ క్రియేట్ చేసి ట్రెండ్‌చేస్తున్నారు. దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 121, మృతి ఒకరు

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,80,215

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి వైదరాబాద్, జనవరి10:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 121 కేసులు నమోదయ్యాయి. ఒకరు మృతి. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,80,094 215కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,47,174మంది కోలుకోగా 2319మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,722కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,36,820కి చేరగా, 79,88,275 మంది వరకు కోలుకున్నారు. 1,48,418మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,28,929కి చేరింది. అందులో 67,56,016మంది కోలుకున్నారు. 71,567మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,72,317 చేరింది. అందులో 40,31,805మంది కోలుకున్నారు. 40,308మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 35,94,515కి చేరింది. అందులో 35,56,407 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.



## పంజాబ్‌లో భారత్ జోడోయాత్ర బహిష్కరణకు బిజెపి పిలుపు

**చండీగఢ్, జనవరి 10:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రను బహిష్కరించాలని పంజాబ్ ప్రజలకు బిజెపి పిలుపునిచ్చింది. సిక్కు వ్యతిరేక, పంజాబ్ వ్యతిరేక విధానాలను కాంగ్రెస్ ఇంకా విడిచిపెట్టలేదని ఆరోపించింది. బిజెపి జాతీయ అధికార ప్రతినిధి జైవీర్‌షెర్గిల్ మంగళవారం ఓ ప్రకటనలో ఈ పిలుపునిచ్చారు. సిక్కుల మనోభావాలను బిజెపి గౌరవిస్తుందని ఆయన అన్నారు. సిక్కుల అమరత్వ దినోత్సవం డిసెంబర్ 26నే వీర్‌బాల్ దివస్‌ను బిజెపి అంకితభావంతో నిర్వహిస్తుందని షెర్గిల్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. 1984లో సిక్కులపై దాడులకు పాల్పడినవారికి కాంగ్రెస్ బహిరంగంగానే కిరీటాలు పెడుతోందని, అదే ఆ పార్టీ నిజ స్వరూపమని ఆయన విమర్శించారు. 1984, అక్టోబర్ 31న ఇందిరాగాంధీ హత్యానంతరం ఢిల్లీలో సిక్కులపై దాడులు జరిగిన విషయం గమనార్హం. అందుకు కాంగ్రెస్ అధినేత్రి ఓ సందర్భంగా సిక్కులకు క్షమాపణ తెలియజేశారు కూడా.

## 16,17 తేదీల్లో బిజెపి జాతీయ కార్యవర్గ సమావేశాలు

## ఎజెండాపై జాతీయ కార్యదర్శులతో చర్చించిన జెపి నడ్డా

న్యూఢిల్లీ, జనవరి 10: బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా అధ్యక్షతన పార్టీ జాతీయ కార్యదర్శులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఢిల్లీలోని బిజెపి ప్రధాన కార్యాలయంలో ఈ భేటీ జరిగింది. జనవరి 16, 17 తేదీల్లో జరగనున్న జాతీయ కార్యవర్గ సమావేశాల ఎజెండా ఖరారు చేయడంతోపాటు పలు కీలక అంశాలపై ఈ సమావేశంలో చర్చించినట్లు తెలుస్తోంది. ఈ యేడాది పలు రాష్ట్రాల అసెంబ్లీలకు జరగనున్న ఎన్నికలతోపాటు, పార్టీలో సంస్థాగతంగా చేపట్టాల్సిన మార్పులపై వ్యూహ రచన చేయనున్నారు. జి 20కి భారత్ అధ్యక్షత వహిస్తున్న అంశంపైనా చర్చించనున్నారు. జాతీయ కార్యవర్గ సమావేశాలకు ప్రధాని మోడీతోపాటు పార్టీ సీనియర్ నేతలు హాజరు కానున్నారు.

# కొవిడ్ రూల్స్ సడలించిన సౌదీ అరేబియా

**రియాద్, జనవరి 10:** ప్రపంచం నలుమూలల నుంచి హజ్ యాత్రకు వెళ్లే యాత్రికులకు గుడ్‌న్యూస్. ఈ యేడాది హజ్ యాత్రకు వచ్చే యాత్రికుల సంఖ్యపై ఎలాంటి పరిమితి ఉండదని సౌదీ అరేబియా ప్రకటించింది. దేశ హజ్, ఉమ్రా మంత్రి తౌఫిక్ అల్-రబియా మాట్లాడుతూ, ఈ సంవత్సరం హజ్ యాత్రికుల సంఖ్య, వయోపరిమితి పరిమితులను తొలగిస్తున్నట్లుగా ప్రకటించింది. కరోనా మహమ్మారికి ముందు సంవత్సరాల్లో హజ్ యాత్రికుల సంఖ్య ఎక్కువగా ఉన్నందున, ఈ సంవత్సరం కూడా ఎక్కువ మంది వస్తారని భావిస్తున్నట్లుగా తెలిపారు. 2019లో తీర్థయాత్రలో సుమారు 2.5 మిలియన్ల మంది పాల్గొన్నట్లు తెలిపారు. కరోనా ఆంక్షల కారణంగా తర్వాతి సంవత్సరాల్లో సంఖ్య తగ్గిందన్నారు. ఆ తర్వాత కర్ఫ్యూ సడలింపు తర్వాత వారి సంఖ్య క్రమంగా పెరుగుతోందన్నారు. అయితే ఈ యేడాది హజ్ యాత్రికులకు వయోపరిమితి లేదన్నారు. ఈ వివరాలను సౌదీ అరేబియా హజ్, ఉమ్రా మంత్రిత్వ శాఖ ట్వీట్ ద్వారా ఈ వివరాలను వెల్లడించింది. దీంతో భారత్‌లో కూడా హజ్ యాత్రికుల కోసం నిబంధనలను విడుదల చేసింది. అందులో తీర్థయాత్ర దరఖాస్తు ప్రయాణం జులై మధ్య వరకు చేసుకోవచ్చని తెలిపింది. ఇందుకోసం జాతీయ లేదా నివాస ధృవీకరణ పత్రాలను కలిగి



ఉండాలి. కరోనా వ్యాక్సినేషన్‌కు సంబంధించిన రుజువు తప్పనిసరిగా ఉండాలి. అదనంగా వారు పవిత్ర స్థలాలను సందర్శించడానికి కనీసం 10 రోజుల ముందు ఎసివైడబ్ల్యూ క్వాడ్రపుల్ మెనింజైటిస్ వ్యాక్సినేషన్ సర్టిఫికేట్‌ను తీసుకెళ్లాలని సూచించింది.

## మెట్రో పిల్లర్ కూలి తల్లి, కుమారుడి మృతి

**బెంగళూరు, జనవరి 10:** కర్ణాటక రాజధాని బెంగళూరులో విషాదం చోటు చేసుకుంది. నిర్మాణంలో ఉన్న మెట్రో పిల్లర్ కూలి ఇద్దరు మృతి చెందారు. నగవర ప్రాంతంలో ఈ ఘటన చోటు చేసుకుంది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, ద్విచక్రవాహనంపై వెళ్తోన్న కుటుంబ సభ్యులపై నిర్మాణంలో ఉన్న ఇనుప రాడ్డులతో ఉన్న పిల్లర్ జారిపడింది. దాంతో వారు తీవ్ర గాయాలపాలయ్యారు. ఈ ఘటనలో తల్లి, మూడేళ్ల కుమారుడు మృతి చెందగా, తండ్రి, కుమార్తె తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం వారిద్దరిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. సహాయచర్యలు కొనసాగుతున్నాయని అధికారులు వెల్లడించారు. కొద్దిరోజుల క్రితం మహారాష్ట్రలో కూడా ఈ తరహా ఘటన ఒకటి చోటు చేసుకుంది.



## సెర్బియా కంపెనీలో సోనాకు వాటాలు

**ముంబై, జనవరి 10:** ఆటో విడిభాగాల తయారీ సంస్థ సోనా బిఎల్‌డబ్ల్యూ ప్రెసిషన్ ఫోర్జింగ్స్ (సోనా కామ్‌స్టార్) తాజాగా సెర్బియాకు చెందిన నోవెలిక్‌లో 54శాతం వాటాలు కొనుగోలు చేసింది. ఈ డీల్ విలువ 40.5మిలియన్ యూరోలు అంటే దాదాపు రూ.356 కోట్లు. అధునాతన డ్రైవర్ అసిస్టెన్స్ సిస్టమ్స్ సెన్సార్స్ మార్కెట్లోకి ప్రవేశించేందుకు ఇది ఉపయోగపడనుంది. ఆటోమోటివ్ పరిశ్రమలో అత్యంత వేగంగా ఎదుగుతున్న ఈ విభాగం 2030 నాటికి 43 బిలియన్ డాలర్ల స్థాయికి చేరుతుందన్న అంచనాలున్నాయి. వాటాల కొనుగోలు డీల్ 2023 ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికంలో పూర్తయ్యే అవకాశాలు ఉన్నాయని సోనా కామ్‌స్టార్ ఎడి వివేక్ విక్రమ్ సింగ్ తెలిపారు.

# ఆసుపత్రిలో చేరిన బొల్సొనారో

**ఒర్లాండో, జనవరి 10:** బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు జైర్ బోల్సొనారో అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరారు. అమెరికాలోని ఫ్లోరిడాలో ఓ ఆసుపత్రి బెడ్‌పై ఉన్న ఫొటోను ఆయన ట్విట్టర్‌లో షేర్ చేశారు. బ్రెజిల్‌లో బోల్సొనారో మద్దతుదారులు అరాచకం సృష్టించిన మరుసటి రోజు ఈ పరిణామం చోటు చేసుకోవడం విశేషం. కడుపునొప్పితో ఆయన ఆసుపత్రిలో చేరినట్లు సతీమణి మిషెల్ వెల్లడించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి మెరుగ్గానే ఉందని కుటుంబ వర్గాలు వెల్లడించాయి. 2018 ఎన్నికల సమయంలో బోల్సొనారో కత్తిపోట్లకు గురయ్యారు. ఆ దాడిలో ఆయన మృత్యువు అంచు వరకు వెళ్లి ప్రాణాలతో బయటపడ్డారు. ఆ తర్వాత కొన్ని శస్త్రచికిత్సలు జరిగాయి. ఆ దాడి కారణంగా ఇప్పటికీ ఆయన కడుపునొప్పితో బాధపడుతున్నారు. ఆది కూడా కడుపులో నొప్పి రావడంతో ఒర్లాండోలోని ఆసుపత్రిలో చేరానని బోల్సొనారో తెలిపారు. తన క్షేమం కోసం ప్రార్థించిన వారికి కృతజ్ఞతలంటూ ట్వీట్ చేశారు. కాగా, బ్రెజిల్ రాజధాని బ్రసీలియాలో బోల్సొనారో తెలిపారు. తన క్షేమం కోసం ప్రార్థించిన వారికి కృతజ్ఞతలంటూ ట్వీట్ చేశారు. కాగా బ్రెజిల్ రాజధాని బ్రసీలియాలో బోల్సొనారో మద్దతుదారులు ఆదివారం




హింసాత్మక అల్లర్లకు పాల్పడిన విషయం విదితమే. ఇటీవల జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో బోల్సొనారో ఓటమిని వ్యతిరేకిస్తున్న నిరసనకారులు, దేశ అధికార కేంద్రాలైన నేషనల్ కాంగ్రెస్, సుప్రీంకోర్టు, అధ్యక్ష భవనాలను ముట్టడించారు. భద్రతా వలయాలను ఛేదించుకుని కీలక భవనాల్లోకి చొరబడి అక్కడి సామగ్రిని ధ్వంసం చేశారు. భద్రతా దళాలు బాష్పవాయువు ప్రయోగించి ఆందోళనకారులను చెదరగొట్టారు.

# రూ.28 కోట్ల విలువైన కొకైన్ పట్టివేత

## ఓ మహిళ కోరికతో డ్రగ్ తెచ్చానన్న నిందితుడు

**ముంబయి, జనవరి 10:** రూ.28 కోట్ల విలువైన మాదక ద్రవ్యాలను తరలించేందుకు యత్నించిన ఓ ప్రయాణీకుడిని ముంబయి విమానాశ్రయంలో కస్టమ్స్ అధికారులు పట్టుకున్నారు. లగేజీ బ్యాగ్‌లో దాచిన 2.81 కిలోల కొకైన్‌ను



అధికారులు తమ తనిఖీల్లో భాగంగా గుర్తించారు. ఓ మహిళ హనీట్రాప్‌లో పడి ఆ ప్రయాణీకుడు ఈ డ్రగ్స్‌ను దేశానికి తీసుకొచ్చినట్లు దర్యాప్తులో తేలింది. నైనిటాల్‌కు చెందిన ఆ వ్యక్తి ఇటీవల ఇథియోపియాలోని అడ్డిస్ అబాబా నుంచి ముంబయికి వచ్చాడు. ఎయిర్‌పోర్టులో అతడి బ్యాగును తనిఖీ చేయగా 2.81 కిలోల కొకైన్ బయటపడింది. కొకైన్‌ను బ్యాగులో పెట్టి ఆపైన దుస్తులతో కవర్ చేశాడు. పట్టుబడ్డ కొకైన్ విలువ రూ.28.10 కోట్లు ఉంటుందని అంచనా. సోషల్ మీడియా ద్వారా పరిచయమైన ఓ మహిళ ఉద్యోగం ఇప్పిస్తానంటూ నమ్మబలికిందని దర్యాప్తు అధికారులకు నిందితుడు తెలిపాడు. ఆమె కోరిక మేరకే కొకైన్‌ను తీసుకొచ్చానని వివరించాడు. దీనిపై దర్యాప్తు కొనసాగుతుందని అధికారులు వెల్లడించారు. ఈ ఏడాది ముంబయ ఎయిర్ పోర్టులో మాదకద్రవ్యాలు పట్టుబడటం ఇది మూడోసారి. శుక్రవారం భారత్‌కు చెందిన ఓ ప్రయాణీకుడు అడ్డిస్ అబాబా నుంచి 1.59 కిలోల కొకైన్‌తో పట్టుబడ్డాడు. దీని విలువ రూ.15.96 కోట్లు. కాగా, జనవరి 4న నైరోబీ నుంచి వచ్చిన మరో భారత ప్రయాణీకుడు 4.47 కిలోల హెరాయిన్‌తో పట్టుబడ్డాడు. దీని విలువ రూ.31.29 కోట్లు. వీటితోపాటు 13.73 కిలోల బంగారం, రూ.కోటిన్నర విలువ చేసే విదేశీ కరెన్సీని కస్టమ్స్ అధికారులు పట్టుకున్నారు.



## జోషీమఠ్‌పై సుప్రీంకోర్టులో 16న విచారణ

## ప్రతిదానికీ మా వద్దకు రావొద్దు

## చీఫ్‌జస్టిస్ చంద్రచూడ్

**న్యూఢిల్లీ, జనవరి 10:** జోషీమంఠ్‌పై అత్యవసరంగా విచారణ చేపట్టాలంటూ సుప్రీంకోర్టులో దాఖలైన పిల్‌పై చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ పిఎస్ నరసింహ ధర్మాసనం మంగళవారం వాదనలు విన్నది. అయితే, దీనిపై అత్యవసరంగా విచారణ జరిపేందుకు నిరాకరించిన కోర్టు 16వ తేదీకి వాయిదా వేసింది.' ఈ దేశంలో ప్రతిదీ ముఖ్యమైందే. అందువల్ల ప్రతిదానికీ కోర్టు దాకా రావాల్సిన అవసరంలేదు. అక్కడ ప్రజలు ఎన్నుకున్న వ్యవస్థలు ఉన్నాయి. వారి పరిధిలో వారు చేయగలర్ను అని చీఫ్ జస్టిస్ వ్యాఖ్యానించారు. తక్షణం అక్కడి ప్రజలకు ఉపశమనం కలిగించాల్సి ఉన్నందున వెంటనే తాము దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యం(పిల్)పై విచారణ చేపట్టాలంటూ పిటిషన్‌దారు తరఫు న్యాయవాది పరమేశ్వర్‌నాథ్ మిశ్రా కోరగా చీఫ్ జస్టిస్ ఈ వ్యాఖ్యలు చేశారు. జోషీమఠ్ ఘటనను జాతీయ విపత్తుగా ప్రకటించాలని, అక్కడి బాధితులకు పరిహారం, ఆర్థిక సాయం అందించాలని అవిముక్తేశ్వరానంద సరస్వతి ఈ పిల్ దాఖలు చేశారు. పెద్దసంఖ్యలో ఆ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేసినందున ఈ విపత్తు సంభవించిందని సరస్వతి తన పిల్‌లో పేర్కొన్నారు.

### మరో పట్టణంలోనూ 50 ఇళ్లకు పగుళ్లు

### వణికిపోతున్న చమోలీ జిల్లావాసులు

**చమోలీ, జనవరి 10:** భూమి కుంగిపోవడం, ఇళ్లు, రోడ్లు పగుళ్ల పారడం జోషీమఠ్‌కే పరిమితం కాదని, ఉత్తరాఖండ్‌లోని మరికొన్ని ప్రాంతాల్లోనూ ఆందోళనకర పరిస్థితి ఉన్నట్లు తెలుస్తోంది. తాజాగా చమోలీ జిల్లాలోని కర్ణప్రయాగ్ పట్టణంలోనూ అలాంటి పరిస్థితి నెలకొన్నదని స్థానికులు తెలిపారు. ఈ పట్టణంలోని బహుగుణనగర్‌లోని 50 ఇళ్లు బీటలు పారాయి. దాంతో, స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

ప్రభుత్వం స్పందించి తమకు తక్షణం సాయం చేయాలని బాధితులు కోరుతున్నారు. బహుగుణనగర్‌లోని పలు కుటుంబాలకు చెందినవారు ఇప్పటికే తమ ఇళ్లను ఖాళీ చేసి బంధువుల ఇళ్లల్లో తలదాచుకుంటున్నారు.

## మాస్కో-గోవా విమానానికి బాంబు బెదరింపు

## జామ్‌నగర్ ఎయిర్‌పోర్టులో అత్యవసరంగా దించివేత

**జామ్‌నగర్, జనవరి 10:** గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో రష్యన్ విమానం అత్యవసరంగా దిగింది. మాస్కో నుంచి బయలుదేరిన అజుర్ ఏయిర్ అంతర్జాతీయ విమానాన్ని బాంబు బెదరింపు కారణంగా సోమవారం సాయంత్రం గుజరాత్‌లోని జామ్‌నగర్ విమానాశ్రయంలో అత్యవసరంగా దించారని విమానాశ్రయ అధికారి ఒకరు చెప్పారు. ఆ తర్వాత తన గమ్యస్థానమైన గోవాకు మంగళవారం మధ్యాహ్నం చేరుకుందని ఆయన అన్నారు. ఈ అంతర్జాతీయ విమానం అత్యవసరంగా దిగిన 15 గంటల తర్వాత జామ్‌నగర్ విమానాశ్రయం నుంచి మంగళవారం మధ్యాహ్నం బయలుదేరి ఓ గంట తర్వాత గోవాలోని డాబోలిమ్ విమానాశ్రయంలో దిగిందని విమానాశ్రయానికి చెందిన సీనియర్ అధికారి ఒకరు చెప్పారు. అంతకుముందు.. మాస్కో



నుంచి గోవాకు వెళ్లాల్సిన ఈ అంతర్జాతీయ విమానంలో క్షుణ్ణంగా పరిశీలించిన జాతీయ భద్రతా సిబ్బంది (ఎన్‌ఎస్‌జి)కి అందులో అనుమానాస్పదంగా ఏమి కనిపించలేదు. విమానంలో బాంబు ఉందన్న బెదరింపు విషయం గురించి గోవా ఎటిసి చెప్పడంతో దాన్ని గుజరాత్‌లోని జామ్‌నగర్ విమానాశ్రయానికి మళ్లించారని జామ్‌నగర్ విమానాశ్రయ డైరెక్టర్ తెలిపారు. ఈ విమానంలో 236 మంది ప్రయాణికులు, 8 మంది విమాన సిబ్బంది ఉన్నారు. దాంతో ఈ విమానాశ్రయంలో అత్యవసరంగా దిగిన మాస్కో-గోవా చార్టెడ్ విమానంలో జాతీయ భద్రతా సిబ్బంది అణువణువూ గాలించారని జామ్‌నగర్ విమానాశ్రయ డైరెక్టర్ తెలిపారు. అయితే ఆ విమానంలో ఎటువంటి అనుమానస్పదమైన వస్తువేదీ వారికి కనిపించలేదన్నారు. వాస్తవానికి ఈ విమానం మంగళవారం ఉదయం 10-30 గంటల నుంచి 11 గంటల మధ్య చేరుకోవాల్సి ఉండిందని, బాంబు బెదరింపు దృష్ట్యా ప్రయాణికులందరి సామాన్ల బ్యాగులను తనిఖీ చేశారని ఆయన అన్నారు.

# బలవంతపు మత మార్పిడులపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, జనవరి 10:** బలవంతపు మత మార్పిడులపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. మత మార్పిడి అనేది రాజకీయ రంగు పులుముకోకూడదని తీవ్రమైన సమస్య అని గమనించింది. మోసపూరిత మత మార్పిడులను నియంత్రించేందుకు కఠిన చర్యలు తీసుకునేలా కేంద్రానికి, రాష్ట్రాలకు దిశానిర్దేశం చేయాలని దాఖలైన పిటిషన్‌పై భారత అటార్నీ జనరల్ సాయాన్ని కోరింది. బెదిరించి, మోసపూరిత చర్యలు, ఆర్థిక బహుమతులు, ఇతర ప్రయోజనాలతో ప్రలోభపెట్టడం ద్వారా జరిపే మత మార్పిడులకు చెక్ పెట్టాలని దాఖలైన పిటిషన్‌ను జస్టిస్ ఎంఆర్ షా, జస్టిస్ సిటి రవికుమార్‌తో కూడిన బెంచ్ విచారిస్తోంది. న్యాయవాది అశ్వినీ కుమార్ ఉపాధ్యాయ ఈ పిటిషన్ వేశారు. పిటిషన్ విచారణకు హాజరుకావాలని అటార్నీ జనరల్ వెంకటరమణిని ధర్మాసనం కోరింది. ప్రలోభపెట్టి, బలవంతంగా, ఇతర మార్గాల ద్వారా మత మార్పిడులు జరుగుతున్నట్లయితే, ఏం చేయాలి? దిద్దుబాటు చర్యలు ఏమిటీ? అని ప్రశ్నించింది. విచారణ ప్రారంభ ప్రారంభంలో ఈ పిటిషన్ రాజకీయ ప్రేరేపితమైనదని తమిళనాడు తరపున వాది స్తున్న సీనియర్ న్యాయవాది విల్సన్ అన్నారు. అయితే దీనిపై కోర్టు అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇది కేవలం ఒక రాష్ట్రానికి సంబంధించిన విషయం మాత్రమే కాదని, దీన్ని రాజకీయం చేయొద్దని సూచించింది. బలవంతపు మత మార్పిడులు దేశవ్యాప్త సమస్య అని,



ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని పిటిషనర్ కోరారు. బెదిరించి, ఆర్థిక ప్రయోజనాల ఆశ చూపించి చేసే మత మార్పిడులను నియంత్రించడంపై లా కమిషన్ ఒక నివేదికలను, బిల్లును రూపొందించేలా చూడాలని పిటిషనర్ కోరారు. దీనిపై ఫిబ్రవరి 7న తదుపరి విచారణ జరుగనుంది. కాగా బలవంతపు మత మార్పిడి జాతీయ భద్రతకు ప్రమాదకరమే కాకుండా పౌరుల మత స్వేచ్ఛకు భంగం కలిగించవచ్చునని ఇటీ వల అత్యున్నత న్యాయ స్థానం పేర్కొంది. ఇలాంటి తీవ్రమైన సమ స్యను పరిష్క రించడానికి కేంద్రం జోక్యం చేసుకోవాలని, ఆ దిశగా నిజాయతీగా ప్రయతించాలని కోరింది. మోసం, ప్రలోభాలు, బెదిరింపుల ద్వారా తమ మార్పిడిని ఆపకపోతే చాలా క్లిష్ట పరిస్థితి తలెత్తుతుందని కోర్టు హెచ్చరించింది.

# రాహుల్ జోడో యాత్ర భద్రతకు పంజాబ్ పోలీసుల ప్రత్యేక దళం

**ఛండీగఢ్, జనవరి 10:** కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న భారత్ జోడో యాత్ర భద్రత విషయంలో ప్రతిపక్ష, అధికార పక్షాల మధ్య వివాదం నెలకొంది. రాహుల్ భద్రత విషయంలో కేంద్రం రాజీపడుతోందని కాంగ్రెస్ ఆరోపించింది. ఢిల్లీలో భద్రతా ఉల్లంఘనలు జరిగాయంటూ కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు లేఖ రాసింది. అయితే నిబంధనల ప్రకారం భద్రత ఇస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వ అధికారులు చెప్పారు. ప్రస్తుతం హర్యానాలో కొనసాగుతున్న రాహుల్ యాత్ర తదుపరి సున్నితమైన పంజాబ్ రాష్ట్రంలోకి ప్రవేశించనుంది. పంజాబ్ మీదుగా ఆయన ఎనిమిది రోజుల పాటు పాదయాత్ర చేస్తారు. ఈ నేపథ్యంలో యాత్ర సజావుగా సాగేలా పంజాబ్ పోలీసులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. యాత్ర అంతటా విధుల్లో ఉండే ఎడిజిపి ర్యాంక్ అధికారి, ఎఐజి ర్యాంక్ అధికారితో ప్రత్యేక దళాన్ని ఏర్పాటు చేసినట్లు పంజాబ్ ఇన్స్‌పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఐజిపి) సుఖ్‌చైన్ గిల్ తెలిపారు. 'రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రకు ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేశాం. ఎడిజిపి ఎస్‌ఎస్ శ్రీవాస్తవ పర్యవేక్షణ అధికారిగా ఉంటారన్నారు.

## ఘనంగా శ్రీ లక్ష్మీ గణపతి హెూమం



చోడవరం, జనవరి 10 ప్రభాతవార్త

చోడవరం స్వయంభు విఘ్నేశ్వర స్వామి వారి సన్నిధిలో మంగళవారం ఉదయం పుష్య బహుళ చవితి సందర్భంగా శ్రీ లక్ష్మి గణపతి హెూమం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో వేకువజాము నుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని శ్రీ లక్ష్మి గణపతి హెూమాన్ని తిలకించి స్వామి వారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమం ప్రధాన అర్చకులు కొడమంచిలి చలపతి దవల ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

సేవా కార్యక్రమాలతో మరింత ముందుకు నడవండి

## వాసవి ఉపాధ్యక్షుడు త్రినాధరావు

మాడుగుల జనవరి 10 ప్రభాతవార్త



వాసవి క్లబ్ సభ్యులు మరిన్ని సేవా కార్యక్రమాలతో ముందుకు నడవాలని అంతర్జాతీయ వాసవి క్లబ్ మల్టి పుల్ ఉపాధ్యక్షుడు వుడా త్రినాధరావు విజ్ఞప్తి చేశారు. మాడుగుల మండలం జంపిన గ్రామంలో సోమవారం రాత్రి నిర్వహించిన కింతలి గాదిరాయి రూరల్ వాసవి క్లబ్ నూతన పాలకవర్గం పదవి ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ క్లబ్ ఆధ్వర్యంలో ఇప్పుడు వరకు నిర్వహిస్తున్న కార్యక్రమాల పట్ల ఆయన అభినందనలు తెలుపుతూ భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలతో నూతన పాలకవర్గం ముందడుగు వేయాలని కోరారు. సంఘ అధ్యక్షుడు ఎస్.కన్నయ్య శెట్టి అధ్యక్షులు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా గవర్నర్ పిఎస్ వరహాలురావు విశిష్ట అతిథిగా పాల్గొని అంతర్జాతీయ స్థాయిలో క్లబ్ నిర్వహిస్తున్న కార్యక్రమాలను వివరిస్తూ నూతన అంతర్జాతీయ అధ్యక్షురాలు పాలకుర్తి గాయత్రి బాధ్యతలు చేపట్టి తీసుకున్న నిర్ణయాలతో ఈ ఏడాది చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి వివరించారు. నూతనంగా ఎన్నికైన కింతలి గాదిరాయి రూరల్ వాసవి క్లబ్ అధ్యక్షునిగా మేడిశెట్టి అర్జున్‌రావు, ఉపాధ్యక్షుడిగా కొట్టాడ గున్నయ్య శెట్టి, కార్యదర్శిగా అనపగడ్డి అప్పారావు, కోశాధికారిగా పుట్ట కొండలరావు లచే జిల్లా గవర్నర్ వరహాలు రావు ప్రమాణ స్వీకారం చేయించారు. అలాగే రీజనల్ చైర్మన్‌గా కడప గడ్డి హరిబాబు, జోన్ చైర్మన్‌గా శ్రీనాథ్ కన్నయ్య శెట్టిచే అంతర్జాతీయ ఉపాధ్యక్షుడు వుడా త్రినాధరావు ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన అధ్యక్షున్ని పలువురు సత్కరించారు. పేద మహిళలకు చీరలు, విద్యార్థులకు నోట్ పుస్తకాలను సంఘసేవ కార్యక్రమంలో భాగంగా నూతన అధ్యక్షుడు అర్జున్‌రావు ఆధ్వర్యంలో అందజేశారు. అంతర్జాతీయ ప్రోగ్రాం కోఆర్డినేటర్లు ఎస్ శ్రీనివాసరావు, సోమరాజు, కేబినెట్ సెక్రటరీ ఎస్ మధు, రీజనల్ సెక్రెటరీ పుట్ట మురళి, జంపిన వాసవి మాత ఆలయ కమిటీ చైర్మన్ పుట్ట మోహన్‌రావు, చీడికాడ వాసవి క్లబ్ అధ్యక్షుడు బత్తుల కొండలరావు, గ్రామ సర్పంచ్ మాట్లాడారు. నూతన పాలకవర్గం సంఘాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించి ఉత్తమ ఉత్తమ క్లబ్‌గా అవార్డు పొందాలని కోరారు. అతిథులందరినీ ఘనంగా సత్కరించారు. క్లబ్బు ప్రతినిధు లు రావాలా సతీష్, బత్తుల సత్యారావు, నాచు అప్పారావు బ్రదర్స్, పుట్టా ప్రకాష్, పచ్చిగొల్ల శ్రీరామ మూర్తి, పుట్టా పైడ్రాజు, అనపగడ్డి ధర్మరాజు బ్రదర్స్, వివిధ క్లబ్‌ల ప్రతినిధులు పాల్గొన్నారు.

## జీవో నెంబర్ వన్ రద్దు చేయాలి



నర్సీపట్నం జనవరి 10 ప్రభాతవార్త

జిఒ నెంబర్ 1ను రద్దు చేయాలంటూ సిపిఎం పార్టీ నాయకులు డి.సత్తిబాబు ఆధ్వర్యంలో మంగళవారం నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సత్తిబాబు మాట్లాడుతూ జిఒ నెంబరు 1ను అమలుపరుస్తూ ప్రజావాణిని గొంతునొక్కే కార్యక్రమం చేపట్టిందని విమర్శించారు. పెత్తందారులు చేతుల్లోని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నా యని రైతులకు అన్యాయాలు జరిగితే రోడ్డుమీదకు వచ్చి బాధను చెప్పడానికి అవకాశం లేకుండా ధర్నాలు, ర్యాలీలు చేయకుండా అడ్డుకునే జీవోను విడుదల చేసి అన్యాయం చేసిందన్నారు. ప్రజల మనోభావాలు దెబ్బతీస్తూ విడుదల తీసిన జీవో నెంబర్ వన్ రద్దు చేయాలని లేకపోతే భవిష్యత్తులో కార్యాచరణ రూపొంచి ఉద్యమాలు చేస్తామన్నారు. అనంతరం జిఒ కాపీలను దగ్ధం చేశారు.

## ఆర్టీసి కాంప్లెక్స్ ఖాళీ స్థలం లీజుపై టెండర్లు ఆహ్వానం జిల్లా రవాణాశాఖ అధికారి పద్మావతి వెల్లడి

నర్సీపట్నం జనవరి 10 ప్రభాతవార్త



నర్సీపట్నం ఆర్టీసి బస్టాండుకు చెందిన 1.56 ఎకరాల విస్తీర్ణం గల ఖాళీ స్థలం 15 సం.ల పాటు లీజు ప్రాతిపదికన ఇవ్వడానికి ఆన్లైన్ టెండర్లు స్వీకరిస్తున్నామని జిల్లా ప్రజారవాణాశాఖ అధికారి పద్మావతి వెల్లడించారు. మంగళవారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడారు. జిప్లస్ 1 స్థాయిలో భవనాలు నిర్మాణాలు చేపట్టవచ్చని, ఒకరు టెండర్లు పాడుకొని ఇతరులకు ఇచ్చుకోవచ్చు నన్నారు. అప్లాంట్ అమౌంట్ రూ.48లక్షలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఆ మొత్తాన్ని తిరిగి టెండర్ దారులకు చెల్లించడం జరగదన్నారు. నెలవారీ అద్దెగా రూ.4లక్షలు ప్రాధమికంగా నిర్ణయించారు. ఈ నెల 9న టెండర్ల ప్రక్రియ ప్రారంభమైందన్నారు. ఈనెల 27వ తేదీ వరకు ఆన్లైన్లో టెండర్లు వెబ్‌సైట్ ఓపెన్ అవుతుందన్నారు. పూర్తి పరిశీలన చేసి టెండర్‌కు సంబంధించిన గల పత్రాలు అన్ని సమర్పించినట్లయితేనే పరిగణలోకి తీసుకోబడుతుందన్నారు. ఒకరు టెండర్లు పాడుకొని ఎటువంటి తప్పులున్నప్పటికీ వాటిని తిరస్కరించడం జరుగుతుందన్నారు. అలాగే ఈ నెల 13 ఉదయం 10 గంటలకు అనకాపల్లి జిల్లా ప్రజారవాణాశాఖ కార్యాలయంలో ఎగ్జికూటివ్ డైరెక్టర్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశామన్నారు. ఆసక్తి గల వారు ఈ సమావేశానికి హాజరు కావాలన్నారు. ఈ సమావేశంలో డిపో మేనేజర్ ధీరజ్ పాల్గొన్నారు.

## జగద్గురుపీఠం ఆధ్వర్యంలో గురుపూజా మహోత్సవాలు

మాధవధార, జనవరి 10 ప్రభాతవార్త



మాస్టర్ ఏక్కిరాల కృష్ణమాచార్య (మాస్టర్ ఇ.కె) స్థాపించిన జగద్గురుపీఠం ఆధ్వర్యంలో 62వ గురుపూజోత్సవాలను జనవరి 11,12,13 తేదీలలో నిర్వహించడానికి సన్నాహాలు ఘనంగా జరుగుతున్నాయి. నగరంలో మున్న ఆంకోసా ఫంక్షన్ హాలులో ఈ ఉత్సవాలు జరుపుతున్నట్లు సంస్థ డైరెక్టర్ చింతలపాటి సత్యదేవ్ తెలిపారు. 1962లో తమ గురుదేవులైన మాస్టర్ సీవీవీ పేరిట మాస్టర్ ఇకె వీటిని గుంటూరులో ప్రారంభించారన్నారు. దేశ నలుమూలల నుండి 1500 మంది సాధకులు పాల్గొంటారని గురు ప్రార్ధనలు, రుద్రాభిషేకం, నారాయణ హోమం, లలిత సహస్రనామ పూజాదులను, సంప్రదాయ క్రతువులను జగద్గురు పీఠ సాధకులచే నిర్వహిస్తుందని మాస్టర్ ఇ.కె గ్రంథాలైన కులపతి బుక్ ట్రస్ట్ అధ్యక్షులైన సి.హెచ్.ఎస్.ఎన్.రాజా, అలాగే జగద్గురుపీఠం బెంగళూరు అధ్యక్షులుగా విశేష కృషి చేసిన స్వర్గీయ మాస్టర్ కె.పార్వతీకుమార్ రచనలపై ధనిష్ఠా ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ కంభంపాటి ప్రసాద్ గురుప్రసాద్ కార్యక్రమాలను నిర్వహిస్తారు. సంస్థ అధ్యక్షులైన డాక్టర్ కె.ఎస్.శాస్త్రి హోమియో గోష్ఠిని నిర్వహిస్తారు. యోగజీవనం, ఆధ్యాత్మికత, జీవన విధానాలపై జగద్గురుపీఠం వివిధ కేంద్రాల ప్రాంతీయ గణపతులు ప్రసంగిస్తారు. 40 మంది స్విడ్జర్లాండ్, స్పెయిన్, గ్రీస్, జర్మనీ, దేశాలనుండి వచ్చారని ప్రాక్పశ్చిమ ఆధ్యాత్మిక సమన్వయ సభలో పాశ్చాత్యులు మాట్లాడతారని ఈ గురుపూజ ఉత్సవ ఏర్పాట్లను జగద్గురుపీఠం కార్యకర్త సభ్యులు అజ్జరపు శ్రీనివాస్, బి.ఆర్.కె. రాజు పర్యవేక్షిస్తున్నారు.

## పేకాట శిబిరంపై దాడి.. నలుగురి అరెస్టు

ఎస్.రాయవరం, జనవరి 10 ప్రభాతవార్త



మేజర్ పంచాయితీ ధార్లపూడి శివారులో పేకాట శిబిరంపై దాడి చేసి నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు స్థానిక ఎస్ఐ పి ప్రసాదరావు తెలిపారు. అనకాపల్లి జిల్లా ఎస్పీ ఎంఎస్ గౌతమి శాలి ఐపీఎస్ వారి ఆదేశాల మేరకు మండలంలో ఎస్.రాయవరం మండలం, ధార్లపూడి గ్రామ సమీపంలో పేకాట ఆడుతున్న వారిపై పోలీసు సిబ్బందితో కలసి రైడ్ చేసి, పేకాట ఆడుతున్న 4గురిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి బెట్టింగులకు వినియోగించిన రూ.56,240ల నగదు, 11 మోటార్ సైకిల్, 4 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. సంక్రాంతిని పురస్కరించుకుని పేకాట కోడి పందాలు తదితర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## 12న 2కే రన్ కార్యక్రమం విజయవంతం చేయండి

పాడేరు, జనవరి10,ప్రభాతవార్త



యూత్ ఐకాన్ స్వామి వివేకానంద జయంతి సందర్భంగా భారతీయ జనతా యువమోర్చా అరకు పార్లమెంట్ ఆధ్వర్యంలో 12వ జాతీయ యువజన దినోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నామని బీజేవైఎం జిల్లా అధ్యక్షులు లకే భాస్కర్ రావు పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ యూత్ ఐకాన్ స్వామి వివేకానంద జయంతి సందర్భంగా భారతీయ జనతా యువమోర్చా అరకు పార్లమెంట్ ఆధ్వర్యంలో జనవరి 12వ జాతీయ యువజన దినోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. తలారిసింగి సి.పి.హెచ్ స్కూల్ గేట్ నుండి పాడేరు అంబేద్కర్ విగ్రహం మీదుగా మోదకొండమ్మ తల్లి దేవాలయం వరకు 2కే రన్ కార్యక్రమం నిర్వహించి ప్రముఖుల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం అందజేయడం జరుగుతుందని ఆసక్తి గల యువత, విద్యార్థులు జనవరి 12న ఉదయం 7.30కి తలారిసింగి సి.పి. హెచ్ స్కూల్ గేటు వద్దకు చేరుకొని ఈ రన్‌లో పాల్గొనాలని లకే భాస్కర్ కోరారు. బీజేవైఎం, బీజేపీ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. బీజేవైఎం జిల్లా ఇన్‌ఛార్జ్ సల్ల రామకృష్ణ, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పాంగి మత్స్య కొండ బాబు, బీజేవైఎం జిల్లా కార్యదర్శులు కూడా నవీన్, పూజారి బాను ప్రసాద్, బీజేవైఎం జిల్లా సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్ బూడిది కొండబాబు పాల్గొన్నారు.

## చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలించిన ఎండిఓ



నక్కపల్లి, జనవరి 10 ప్రభాతవార్త

మండలంలోని నక్కపల్లిలో నిర్మించిన చెత్త సంపద కేంద్రాన్ని ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, ఈవోపీ ఆర్డి వెంకట్ నారాయణలు కలిసి పరిశీలించారు. మంగళవారం కేంద్రాన్ని పరిశీలించి మరమ్మతులు సంబంధించి త్వరగా పూర్తి చేయాలని, ఈ కేంద్రం వద్ద శిక్షణ ఉంటుందని కార్యదర్శి పివి రాజశేఖర్‌కు సూచించారు. నక్కపల్లి చెత్త సంపద కేంద్రాన్ని సందర్శించిన వారు పారిశుద్ధి విషయంలో తగు చర్యలు తీసుకోవాలని కార్యదర్శి సూచించారు.

## టిడిపి నుంచి వైఎస్ఆర్సిపిలో పలువురి చేరిక

గూడెంకొత్తవీధి జనవరి 10 ప్రభాతవార్త



గూడెంకొత్తవీధి మండలం మొండిగెడ్డ పంచాయితీ పరిధిలోని గుడివాడ గ్రామానికి చెందిన తెలుగుదేశం నాయకులు, పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో మంగళవారం చేరారు. ఆ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పూజారి చిట్టిబాబు, పూజారి చంటిబాబు, జంతరంగి శంకర్రావుతో పాటు 27 కుటుంబాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరాయి. వీరికి పాడేరు శాసనసభ్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ కండువా వేసి సాధారణంగా పార్టీలో ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశయాలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి ధన్యవాదాలు తెలిపారు. గుడివాడ గ్రామంలో తెలుగుదేశం పార్టీకి చెందిన భారీ సంఖ్యలో ఇన్ని కుటుంబాలు చేరడం అనేది నిజంగానే శుభ పరిణామం అన్నారు. 2024 ఎన్నికల్లో మళ్లీ జగన్‌ను గెలిపించే బాధ్యత అందరిపై ఉందని పిలుపునిచ్చారు. మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### కేజీహెచ్‌లో ఉన్న ట్రైబల్ సెల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన

## అల్లూరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.జమాల్ భాషా

పాడేరు, జనవరి10,ప్రభాతవార్త



విశాఖపట్నం కె.జి.హెచ్‌లో ఉన్న ట్రైబల్ సెల్‌ను అల్లూరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.జమాల్ భాషా మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అనారోగ్యంతో కె.జి.హెచ్‌లో చేరుతున్న గిరిజన రోగులకు అందుతున్న వైద్య సేవలపై డీఎం అండ్ హెచ్ఓ ఆరాతీశారు. అలాగే ట్రైబల్ సెల్‌లో ఉన్న రికార్డులను ఆయన పరిశీలించారు. వైద్యం కొరకు వచ్చే గిరిజన రోగులపై ట్రైబల్ సెల్ సిబ్బంది తక్షణమే స్పందించాలని అవసరమైన వైద్య ఏర్పాట్లు అందించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టి.బి సూపర్‌వైజర్ వి.కిరణ్, ట్రైబల్ సెల్ కో ఆర్డినేటర్ క్రిష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## సిఐటియు మహాసభలు జయప్రదం కావాలి

పాడేరు, జనవరి10,ప్రభాతవార్త



అఖిల భారత సిఐటియు మహాసభలు జయప్రదం కావాలని స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ఆటో స్టాండ్ వద్ద సిఐటియు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు సహకార దర్శి ఎస్.నాగరాజు, జిల్లా కమిటీ సభ్యులు జె.సం జీవరావు మాట్లాడుతూ ఈనెల 18 నుంచి 23వ వరకు, 17వ సిఐటియు అఖిల భారత మహాసభలు జయప్రదం చేయాలని, కనీస వేతనాలు అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ కార్మికులకు పర్మినెంట్ చేయాలని, అసంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని, తదితర సమస్యలపై చర్చించి భవిష్యత్ కర్తవ్యాలు తీసుకొని పోరాటం చేస్తారని చెప్పారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం తీసు కొచ్చినటువంటి దుర్మార్గమైన జీవో నెంబర్ ఒకటిని రద్దు చేయాలని, గతంలో లాగానే సభలు సమావేశాలు, ర్యాలీలు, అనుమతి ఇవ్వాలని, కార్మికుల హక్కుని కాలరాయవద్దని నిర్బంధమైన టువంటి జీవోని రద్దు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఆటో కార్మికులు సూర్య ప్రకాష్, ప్రభు, సుందర రావు, లక్కు, కలసి నాయుడు, దాసు, వైజాగ్ శ్రీను కార్మికులు పాల్గొన్నారు.

## నాటుసారాతో పట్టుబడిన ఇద్దరు అరెస్ట్.. ఆటో సీజ్

పాడేరు, జనవరి10,ప్రభాతవార్త



పాడేరు ఘాట్ రోడ్‌లో డైమండ్ పార్క్ వద్ద ఆటోలో మోదాపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు 60 లీటర్ల నాటు సారా రవాణా చేస్తుండగా పట్టుబడ్డారని పాడేరు ఎస్ఐ రంజిత్ బుధవారం స్థానిక విలేకరులకు తెలిపారు. దీంతో ఆటో సీజ్ చేసి ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని ఎస్ఐ రంజిత్ తెలిపారు. ఈ దాడుల్లో సిబ్బంది పాల్గొన్నారు.

## గౌతమి పబ్లిక్ స్కూల్లో ఘనంగా సంక్రాంతి సంబరాలు

పాడేరు,జనవరి10,ప్రభాతవార్త



అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులోని తలారిసింగి గౌతమి పబ్లిక్ స్కూల్‌లో మంగళవారం ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ముగ్గులు, సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. పాఠశాల సిబ్బంది, విద్యార్థుల సంప్రదాయ వస్త్రాలంక రణతో సంక్రాంతి సంబరాల్లో పాల్గొనడంతో ఆకర్షణీయంగా ఉంది. భోగి మంటలు వేసి ఒకరికొకరు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ సరదాగా సంబరాలను నిర్వహించారు. పిల్లలకు తెలుగు సంప్రదాయాలు, పండుగ విశిష్టతలపై అవగాహన కల్పించేందుకే ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ శివ, చైర్మన్ మాణిక్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటిలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం



యలమంచిలి, జనవరి 10 ప్రభాతవార్త

పట్టణ మున్సిపాలిటీలో టీడీపీ ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా రామ్మూర్తి నగర్, బ్యాంక్ కాలనీలో ప్రతి ఇంటికి వెళ్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. టిడిపి పట్టణ అధ్యక్షులు గొర్లె శివన్నారాయణ (నానాజీ), జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ ఎస్ నాగేశ్వరరావు, టౌన్ ఐటిడిపి పెయ్యల రామకృష్ణ, క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు ఆదిమూర్తి, శ్రీనివాసరావు, పట్టణ ఉపాధ్యక్షులు బాబురావు, సుబ్బయ్యనాయుడు, సాగర్ హుస్సేన్, రాము, రమణబాబు, అర్జున మూర్తి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్ జిల్లాల హాకీ పోటీలకు పట్టణ క్రీడాకారులు


యలమంచిలి, జనవరి 10 ప్రభాతవార్త



ఈ నెల జనవరి 11 నుండి 13 వరకు ఏలూరు లోని సిఆర్ఆర్ ఇంజనీరింగ్ కాలేజీ ఆవరణలో హాకీ ఆంధ్రప్రదేశ్ వారి 13వ అంతర్ జిల్లాల సీని యర్ ఉమెన్ ఛాంపియన్‌షిప్ 2023లో జరగనున్న పోటీలకు మంగళవారం అనకాపల్లి జిల్లా యలమంచిలి నుంచి బయలుదేరిన హాకీ జట్టుకు అనకాపల్లి జిల్లా హాకీ అసోసియేషన్ కన్వీనర్ లెజెండరీ హాకీ క్లబ్ చైర్మన్ ఆడారి వీరునాయుడు స్పాన్సర్ చేసిన టీ షర్ట్‌ను రిటైర్డ్ ఇంగ్లీష్ లెక్చరర్ గోపి కృష్ణ మూర్తి క్రీడాకారిణులకు అందించినట్లు హాకీ జిల్లా అసోసియేషన్ కోఆర్డినే టర్, యలమంచిలి హాకీ అసోసియేషన్ సెక్రటరీ నరేష్ తెలియజేశారు. అనకాపల్లి జిల్లా జట్టు సీనియర్ మహిళా కేటగిరీలో మొదటిసారి రాష్ట్ర పోటీలలో పాల్గొనుచున్న జట్టుకు వైహెచ్ఏ ప్రెసిడెంట్ జి.వి.రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. జట్టుకు కోచ్‌లుగా రాంబాబు, మేనేజర్‌గా కె.సాయి ఉంటారని తెలిపారు.

## భూ సర్వేలో అన్నదమ్ములు మధ్య కొట్లాట

### సినీ పక్కీలో కర్రలతో హల్ చల్.. ఒకరికి గాయాలు



ఆనందపురం, జనవరి 10 ప్రభాతవార్త

ఆనందపురం మండలం చందక గ్రామంలోని మంగళవారం భూ సర్వే నిర్వహిస్తుండగా అన్నద మ్ముల మధ్య వివాదం చెలరేగి సినీ పక్కీలో కర్రలు మారణా యుధాలతో కొట్లాట జరిగింది. గ్రామానికి చెందిన లోలుగు కృష్ణ, లోలుగు సూర్యనారాయణ, అప్పల నాయుడు మధ్య పంపకాల విషయంలో వివాదం చెలరే గింది. ఈ మేరకు ఇరువర్గాలు మహిళలు, యువకులు కర్రలతో సినీ పక్కీలో ఒకరిపై ఒకరు జుట్టు పట్టుకొని దాడికి దిగారు. ఈ కొట్లాటలో లోలుగు కృష్ణకు తీవ్ర గాయాలయ్యి తగరపు వలస ఎన్నారై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ మేరకు కొంతమంది జరిగిన కొట్లాటను వీడియో తీసి సోషల్ మీడియాలో హల్చల్ చేశారు. ఈ విషయమై స్థానిక పోలీసులను సమాచారం అడగ్గా కొట్లాట జరిగిన విషయం వాస్తవమేనని కేసు మాత్రం ప్రస్తుతం నమోదు చేయలేదని స్థానిక సీఐ రామచంద్రరావు తెలిపారు.

## నిత్యావసర వస్తువులు వితరణ

భీమునిపట్నం, జనవరి, 10, ప్రభాతవార్త

చిట్టివలస జ్యూట్ మిల్ క్వార్టర్స్‌లో నివాసం ఉంటున్న అనంతవరపు లక్ష్మి కుమారుడు అనంతరపు బాలాజీ 4సం.ల క్రితం యాక్సిడెంట్‌లో స్పైనల్ కార్డు పనిచేయకపోవడంతో జీవితం అంతా మంచానికే పరిమితమైన ఆయన దాతల సహకారంతో వెంపాడ శ్రీనివాసరెడ్డి నిత్యావసర వస్తువులు ఏర్పాటు చేసినందుకు వెంపాడ వెల్ఫేర్ సొసైటీ ఫుయ్ కేర్ యు తరుపున ధన్యవాదాలు తెలిపారు.



## 12న రణస్థలంలో యువశక్తి

చోడవరం, జనవరి 10 ప్రభాతవార్త

చోడవరం నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ యువశక్తి ప్రచారకులు చింత సురేష్ బాబు ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ నెల 12న శ్రీకాకుళం జిల్లా రణస్థలంలో జరుగు యువశక్తి కార్యక్రమానికి నాలుగు మండలాల్లో గల యువత అందరు ఈ సభలో పాల్గొనాల్సిందిగా పిలుపు ఇచ్చారు. ఇందుకు గాను 5 ప్రత్యేక బస్సులను నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి పివిఎస్ఎన్ రాజు ఏర్పాటు చేశారని తెలిపారు. చోడవరం మండల పార్టీ అధ్యక్షులు గూనూరు మూలునాయుడు మండల ప్రధాన కార్యదర్శి అల్లం రామప్పరావు టౌన్ అధ్యక్షులు కర్రి రమేష్ యూత్ లీడర్ నవర ఉదయ్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రక్కన అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోండి

### ఆదివాసి చైతన్య వేదిక సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెదుళ్ళ లచ్చిరెడ్డి

అడ్డతీగల,జనవరి10, ప్రభాతవార్త

అడ్డతీగల మండల కేంద్రంలో గల స్థానిక ఎంపిడిఓ కార్యాలయం నుండి పవనగిరి దేవస్థానం ఎదురుగా ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతులు లేకుండా కొంతమంది శాశ్వత కట్టడాలు ఏర్పాటు చేసుకున్నారని వీటిపై తగు చర్య తీసుకోవాలని, వెంటనే తొలగించాలని ఆదివాసి చైతన్య వేదిక సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెదుళ్ళ లచ్చిరెడ్డి స్థానిక తాహశీల్దార్‌కు ఫిర్యాదు చేస్తూ వినతిపత్రం అందించారు. ఆ స్థలంలో కొంత భాగం ఆర్అండ్ బి, మరికొంత భాగం గ్రామ పంచాయితీకి చెందిన ప్రభుత్వ స్థలాలను కొంతమంది ఆక్రమించి సొంత వ్యాపారానికి కొట్లు కట్టి రోడ్డు పొడవునా వ్యాపారాలు చేస్తున్నారని వాటిని వెంటనే తొలగించాలని కోరారు. వినాయకుడి గుడి చుట్టుప్రక్కల స్థలాన్ని కూడా ఆక్రమించి అక్రమ కట్టడాలు కడుతున్నారని ఆరోపించారు. ఎటువంటి ఆక్రమణల వలన ఆదివాసీలు, ఆదివాసియేతరులు పండించిన చిరుధాన్యాలు, అటవీ ఫలాలు వారపు సంత రోజున అమ్మడానికి సరైన స్థలం లేదని దానికి ప్రత్యామ్నాయంగా ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న ఆర్ అండ్ బి స్థలాన్ని కేటాయించి రైతులకు న్యాయం చేయాలని కోరారు. అక్కపల్లి పండు, ఆదివాసీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జీవో నెం.1ని ఉపసంహరించుకోవాలి: సిఐటియు నాయకులు

అడ్డతీగల,జనవరి10, ప్రభాతవార్త



రహదారులపై సమావేశాలు, ర్యాలీలు రోడ్ షోలు, నిర్వహించకూడదనేలా వైసిపి సర్కార్ ఆంక్షలు విధించడం రాజ్యాంగ వ్యతిరేకమని ఈ చీకటి జీవోని వెంటనే ఉపసంహరించుకోవాలని సిఐటియు మండల నాయకులు గుల్లల సురేష్ అన్నారు. సిఐటీయూ నాయకులు, భవన నిర్మాణ కార్మికులు మంగళవారం ఉదయం వినాయక తాపీ పనివార్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భవనం వద్ద సిఐటియు జెండాను ఎగరవేసి జీవో నెం.1ను రద్దు చేయాలంటూ నినాదాలు చేశారు. బ్రిటిష్ ప్రభుత్వం స్వతంత్ర సమరయోధులు ఆనాడు రోడ్లపై ర్యాలీ చేస్తూ బహిరంగ సభలు పెడు తున్నారని ప్రజల్లో స్వతంత్రం పట్ల ఉత్తేజాన్ని నింపుతున్నారని బ్రిటిష్ ప్రభుత్వం జీవో నెం1ని ప్రవేశపెట్టిందని అదే జీవోని ప్రస్తుతం వైసిపి ప్రభుత్వం అమలు చేయాలని చూస్తుందని సిఐటి యు మండల నాయకులు సురేష్ అన్నారు. ఈ కార్యక్రమానికి భవననిర్మాణ కార్మికులు బోండ్ల సునీల్‌కుమార్, చాగంటి ఆదిబాబుపాల్గొన్నారు.



## సాగరంలో పారిశుధ్య పనులు

మాడుగుల జనవరి 10 ప్రభాతవార్త

మాడుగుల మండలం సాగరం పంచాయితీలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు ప్రారంభించారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు ఇటీవలే మాడుగుల వచ్చినప్పుడు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సంక్రాంతి పండుగ వస్తున్న నేపథ్యంలో మాడుగులతో పాటు అన్ని పంచాయితీలను ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి కాలువలు కూడుకు తీయించాలని, అంటురాగాలు ప్రబలకుండా బ్లీచింగ్ వంటివి చల్లాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో సాగరం పంచాయితీలో గల సురవరం గ్రామాల్లో సర్పంచ్ కొట్నీ జయమ్మ సన్యాసినాయుడు ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గ్రామ కార్యదర్శి డి.ప్రసాదు పర్యవేక్షణలో పనులు జరుగుతున్నాయి.

## అంబరాన్ని అంతటిన సంక్రాంతి సంబరాలు

### అయ్యన్న విద్యాసంస్థల విద్యార్థుల కేరింతలు

మాడుగుల జనవరి 10 ప్రభాతవార్త



కె కోటపాడు అయ్యన్న విద్యాసంస్థలలో సంక్రాంతి పండగ ముందస్తు సంబరాలు మంగళవారం అంబరాన్నంటాయి. సంబరాలతో పాఠశాల ప్రాంగణమంతా కళకళలాడింది. విద్యా సంస్థలలో సంక్రాంతిని ప్రతిబింబించే రంగురంగుల రంగవల్లులు అందరినీ ఆకర్షించాయి. విద్యార్థులు సాంప్రదాయ వస్త్రధారణలో విశేషంగా ఆకట్టుకున్నారు. పాఠశాల ప్రాంగణంలో పల్లె వాతావరణాన్ని తలపించేలా నిర్మించిన తాటాకు ఇళ్లు, ఎద్దుల బండి, గంగిరెద్దుల వేషధారణలు, హరిదాసుల వేషధారణలు, బొమ్మల కొలువు, పాడి,పంటల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఉత్సాహ పూరిత పాటలు, నృత్యాల నడుమ భోగి మంటలు, పలు రకాల సాంప్రదాయ పిండి వంటల ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు, చిన్నారుల నృత్యాలతో పాఠ శాల ప్రాంగణమంతా పండగ శోభ సంతరించుకుంది. అయ్యన్న విద్యాసంస్థల అధినేత డా. ఖాసీం ఆధ్వర్యంలో జరిగిన సంక్రాంతి సంబరాల్లో ఉపాధ్యాయులకు అధ్యాపకులకు, తల్లిదండ్రు లకు డా.ఖాసీం సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా రైతులు తమ తొలి పండగను ఇష్టదైవానికి నైవేద్యంగా సమకూర్చుకొని ఉత్సాహంగా ఉల్లాసంగా గడిపే పండుగగా అభివర్ణిస్తారన్నారు. అనంతరం ముగ్గుల పోటీలు, పిండి వంటల ప్రదర్శన పోటీల విజేతలకు మాజీ సర్పంచ్ చల్లా శకుంతల, ఆర్.ఐ.లు జానకి, తరంగిణి చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు. శకుంతల, జానకి, తరంగిణిలకు అయ్యన్న విద్యా సంస్థల అధినేత డా.ఖాసీం జ్ఞాపికలు బహుకరించారు. ప్రిన్సిపాల్ హరీష, సతీష్ పాల్గొన్నారు.

## భూములు రీ సర్వేతో రైతులకు మేలు : రీ సర్వేర్ స్పెషల్ డిటి సూరి


మాడుగుల జనవరి 10 ప్రభాతవార్త



భూములు రీ సర్వేతో రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని రీ సర్వేయర్ స్పెషల్ డిటి బి సూరి అన్నారు. మంగళవారం కే కోటపాడు మండలంలోని ఆర్ వై అగ్రహారం గ్రామపంచాయితీ రెవెన్యూ పరిధిలో సమగ్ర భూసర్వే ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర సర్వే వలన రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ఆర్వై అగ్రహారం గ్రామ పరిధిలో 650 ఎకరాలు భూమిని సర్వే చేయవలసి ఉంటుందని అందుకు రైతులంతా సహకరించాలని కోరారు. రీ సర్వే స్పెషల్ డిటి బి. సూరి, మండల సర్వేర్ రామచంద్ర మూర్తి, వీఆర్వో కృష్ణ కుమార్, గ్రామ సర్వేర్ కేశవ రైతులతో కలసి సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండ రమణమూర్తి మండ మల్లిఖార్జునరావు గవిరెడ్డి ముత్యాలనాయుడు రైతులు పాల్గొన్నారు.

## 18 నుంచి సిఐటియు అఖిలభారత మహాసభలు

అరకులోయ, జనవరి 10 ప్రభాతవార్త



సిఐటియు అఖిలభారత 17వ మహాసభలు ఈనెల 18 నుండి 22 బెంగళూరులో జరగనున్న నేపథ్యంలో సిఐటియు అఖిలభారత కమిటీ పిలుపుమేరకు అరకులోయ మండల కేంద్రంలో సిఐటియు జెండా ఆవిష్కరణ చేసి ఆంధ్ర రాష్ట్రంలో జాతీయ రాష్ట్ర పంచాయితీ రహదారులపై కార్మిక, ప్రజా సమస్యలపై ఆందోళన పోరాటాలకు వ్యతిరేకంగా వైసిపి ప్రభుత్వం తెచ్చిన జీవో నెం.1 రద్దు చేయాలని జీవో కాపీ దగ్ధం చేయడం జరిగిందని తెలిపారు. సిఐటియు జిల్లా కార్యదర్శి ఉమామహేశ్వరరావు అధ్యక్షులు పి.బాలదేవ్ మండల అధ్యక్షులు ఎస్.ప్రభుదాస్ మాట్లాడుతూ సిఐటియు అఖిలభారత మహాసభల్లో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చిస్తామని బిజెపి ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా తెచ్చిన నాలుగు లేబర్ కోట్లు రద్దు చేయాలని కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని కార్మిక హక్కులు చట్టాలు పటిష్టంగా అమలు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థలని కాపాడాలని మహాసభలో తీర్మానాలు చేయనున్నామని మహాసభలు విజయంతానికి సూచికగా మండల కేంద్రంలో జెండా ఆవిష్కరణలు జరుగుతున్నాయని, ప్రభుత్వం జీవో నెంబర్.1 తీసుకురావడం అత్యంత దుర్మార్గమని తక్షణమే రద్దు చేయాలని సిఐటియు డిమాండ్ చేస్తుందని తెలిపారు.



## విలువైన వస్తువులు ఉంచరాదు : ఎస్ఐ

భీమునిపట్నం, జనవరి 10, ప్రభాతవార్త

భీమిలి పోలీస్ స్టేషన్ పరిధిలో సంక్రాంతి సందర్భంగా ప్రజలు తమ సొంత ఊర్లకు వెళ్తూ ఉంటారు. తమ ఊరు వెళ్లేటప్పుడు ఇంటికి తాళాలు వేసుకుని వెళ్తారు. అటువంటి సందర్భంలో ఇంట్లో ఎటువంటి విలువైన వస్తువులు ఉంచరాదని ఒకవేళ విలువైన వస్తువులు ఉన్నచో వారు భీమిలి క్రైమ్ పోలీస్ వారికి తెలియజేసినచో రాత్రిపూట పగటిపూట మీ ఇంటిపై నిఘా ఉం చబడునని ఎట్టి పరిస్థితుల్లో కూడా విలువైన వస్తువులు ఇంట్లో పెట్టి తాళాలు వేసుకొని బయటకు వెళ్ళవద్దని విలువైన వస్తువులు బ్యాంకు లాకర్లో గాని భద్ర మైన ప్రదేశాల్లో గాని ఉంచవలెనని పరిసర ప్రాంతాలలో చుట్టుప్రక్కల నేరస్తులు గమనిస్తూ ఉం టారని వస్తువులు దొంగతనం చేసే ప్రయత్నం చేయవచ్చని ఎట్టి పరిస్థితుల్లో విలువైన వస్తువులను ఇంటిలో పెట్టి తాళం వేసుకొని వెళ్ళవద్దని ఒకవేళ తప్పని పరిస్థితిలో వెళ్ళవలసి వస్తే కచ్చితంగా భీమిలి క్రైమ్ పోలీస్ స్టేషన్ వారికి తెలియజేసి వెళ్ళవలెనని క్రైమ్ ఎస్.ఐ. సూర్య ప్రకాష్ తెలిపారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
బుధవారం 11 జనవరి 2023




# విశాఖ సిగలో మరో ముత్యం

## రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధానకార్యదర్శి విజయసాయిరెడ్డి

విశాఖపట్నం, జనవరి 10, ప్రభాతవార్త

పర్యాటక రంగంలో ప్రపంచ దేశాలతో పోటీపడుతున్న విశాఖపట్నంలో ఇప్పుడు సీ-హారియర్స్ యుద్ధ విమానం పర్యాటకులకు కనువిందు చేయనుందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధానకార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ట్విట్టర్ వేదికగా ఆయన మంగళవారం పలు అంశాలపై తనదైన శైలిలో స్పందించారు. ఐఎన్ఎస్ విక్రాంత్, ఐఎన్ఎస్ విరాట్ రెండు ఎయిర్‌క్రాఫ్ట్ కేరియర్స్ నుండి ప్రయోగించబడిన జెట్‌ఫైటర్ విశాఖ వీఎంఆర్డీఏ (విశాఖపట్నం మెట్రో రిజియన్ డెవలప్మెంట్ అథారిటీ) నిర్మించిన మ్యూజియంలో ప్రదర్శించనున్నారని తెలిపారు. ఈ విమానం గాలిలో ఎగురుతున్న అనుభూతిని కలిగించేందుకు మ్యూజియం సీలింగ్‌కు వేలాడదీయనున్నట్టు తెలిపారు. ఇది దేశ భక్తిస్ఫూర్తిసించేలా, విశాఖ పర్యాటక రంగానికి మరింత ప్రోత్సాహం అందించేలామిగతా11లో

# గాజువాక హౌస్ కమిటీ సమస్య పరిష్కరిస్తున్నాం

## గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి

విశాఖపట్నం, జనవరి 10 ప్రభాతవార్త



తెలుగుదేశం ప్రభుత్వం వలనే గాజువాక హౌస్ కమిటీ సమస్య వచ్చిందని, సమస్యను పరిష్కారం చేశామని చెప్పి ప్రజలను మోసం చేశారని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. ఈమేరకు విలేకర్లతో మాట్లాడుతూ అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం 301 జీఓ కింద పట్టాలిచ్చారని, ఆ పట్టాలు రిజిస్ట్రేషన్ కావు, ప్లాన్ అప్రూవల్ కావు, మార్ట్‌గేజ్‌కు కూడా పనికి రావని అన్నారు. ఎన్నికల ముందు హడావుడి కోసం తప్పుడు తడకలతో బౌండరీస్, పేర్లు తప్పులుగా నమోదు చేసినట్టు తెలిపారు. ఇన్ని పట్టాలిచ్చామని చెప్పుకోవడానికి మాత్రమే చేశారని అన్నారు. ఈ సమస్య నాలుగు దశాబ్దాల నుంచి ఉందని, ఆరు వార్డులకు సంబంధించిన సమస్య అని అన్నారు. ఎలక్షన్‌లో ఈ సమస్యను పరిష్కరిస్తామని మాటిచ్చామని, దానికి సంబంధించిన సొల్యూషన్ ఒక నెల కిందట కేబినేట్‌లో పెట్టామని అన్నారు. మరోనెల రోజుల్లో గాజువాక హౌస్ కమిటీ సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ సమస్యను పరిష్కరిస్తే ప్రజల నుంచి వంద శాతం మద్దతు ఉంటుందని తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వంలో నాయకులు తప్పుగా చేసి ప్రజలను మోసం చేశారని, జగన్మోహన్‌రెడ్డి ఇలాంటి మోసాలు చేయరని అన్నారు. పర్మినెంట్‌గా సమస్యకు పరిష్కారం చేసి దీనిపై జీఓ జారీ చేస్తామని తెలిపారు.

# వలసల విశాఖ వరస మారేనా

- అసెంబ్లీకి వెళ్ళడానికి ఎంవివి మొగ్గు - ఎంపీగా పోటీకి పల్లా విముఖత
- బిజెపి నుంచి జీవీఎల్ ఇండిపెండెంట్‌గా జేడీ లక్ష్మీనారాయణ సిద్ధం-బలమైన అభ్యర్థికోసం బీఆర్ఎస్ చూపు



విశాఖపట్నం, జనవరి 10, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిపాలనా రాజధానిగా ప్రభుత్వం చెబుతున్న విశాఖపట్నం లోక్‌సభకు వివిధ పార్టీల్లో అభ్యర్థిత్వాల పట్ల ఆసక్తికర చర్చ నడుస్తోంది. అధికార వైఎస్సార్‌సీపీ మళ్లీ ఈ సీటు దకి ్కంచుకోవాలని చూస్తుండగా ప్రతిపక్ష తెలుగుదేశం, జనసేన, బీజేపి సహా కొత్తగా ఏపీ రాజకీయాల్లోకి అడుగిడిన భారాస కూడా ఈసారి తమ అదృష్టాన్ని పరీక్షించుకోవాలని చూస్తున్నాయి. వలస నాయకుల్ని విశాఖపట్నం అక్కున చేర్చుకుంటుందని నానుడి విశాఖలో గడిచిన రెండు మూడు దశాబ్దాలుగా నిర్మాణ రంగంలో ఉన్న ఎంవివి సత్యనారాయణ వ్యాపార నిమిత్తం పశ్చిమగోదావరి జిల్లా నుంచి ఇక్కడకు వచ్చి స్థిరపడ్డారు. 2019 ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ తరుపున పోటీకి నిలిచి 4,414 ఓట్లతో అతికష్టం మీద గట్టెక్కగలిగారు అసెంబ్లీ నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీకి పోలై ఓట్లలో క్రాస్ ఓటింగ్ జరగడం వల్ల ఆ పార్టీ అభ్యర్థి భరత్ ఓటమి పాలయ్యారు. జనసేన తరపున పోటీలోకి దిగిన సీబీఐ మాజీ జేడీ వివి లక్ష్మీనారాయణ ఏకంగా 2,88 లక్షల ఓట్లు తెచ్చుకోవడం విశేషం.

### వెలగపూడితో ఢీకి సై

రాజకీయాలలో ఎంట్రీతోనే ఎంపీగా ఎన్నికైన ఎంవివి పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా ఉన్నప్పటికి పార్టీలోని కీలక నేతతో వచ్చిన గ్యాప్ కారణంగా కొంతకాలం స్తబ్దుగా ఉండిపోయారు. ఆ నేతకు విశాఖ బాధ్యతల అప్పచెప్పడంతో ఇప్పుడు యాక్టివ్ అయ్యారు. ఈసారి అసెంబ్లీకి వెళ ్ళడానికి ఎంవివి మొగ్గు చూపిస్తున్నారని సమాచారం వెలగపూడి రామకృష్ణబాబు వరుసగా మూడుసార్లు విజయవంతంతోమిగతా11లో

# భీమిలి నియోజకవర్గంలో మళ్లీ ముత్తంశెట్టే రావాలి : వైసీపీ శ్రేణులు

విశాఖఏట్నం, జనవరి 10, ప్రభాతవార్త

ఆత్మీయ సమావేశంలో మూడు జిల్లాల కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి నోటి వెంట మళ్ళీ మీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు గెలిపించుకోండి అనే మాట రాగానే నియోజకవర్గం వైసీపీ శ్రేణులు నోటి వెంట ముక్తకంఠంతో ఒకటే మాట నియోజకవర్గంలో ఎక్కడా అవినీతి లేని పాలతో వర్గ భేదాలు లేకుండా అందరిని కులుపుకుంటూ పోయి కరోనా సమయంలో కూడి నిరంతరం ప్రజల మధ్యలో తిరిగి సేవలు అందించడం అలాగే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గడపగడపకు తిరిగి సేవలు అందించడం అలాగే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గడప గడపకు తిరిగి సమస్యలు అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి ముందుడుగు వేసి భీమిలి నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడవాలంటే మళ్లీ ముత్తంశెట్టి శ్రీనివాసరావుయే కావాలని వైసీపీ శ్రేణులు కోరుకోవడం జరిగింది.



# నాడు-నేడు పనులపై జిల్లా కలెక్టర్ అసంతృప్తి



ఈఈకు షోకాజ్ నోటీసు

వార్త 11లో...

# మారేపల్లిలో డిప్యూటీ సీఎం బూడి పర్యటన

గడప గడపకు కార్యక్రమంలో సమస్యలు పరిష్కరిస్తానని హామీ



వార్త 11లో



# మన్యంలో పూలవనం



11లో

# దస్పల్లా భూముల్లో అక్రమ తవ్వకాలు : టీడిపి నిరసన



విశాఖపట్నం, జనవరి 10, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం వెనుకనున్న వివాదాస్పదమైన దస్పల్లా భూములలో తవ్వకాలు పనులు జరుగుచున్నవి వర్క్ ఆర్ ్డర్, కొండ తవ్వడానికి ఎటువంటి అనుమతులు లేకుండా పనులు సాగించడం చూసి పక్కనే ఉన్న మా విశాఖ తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయం కొండపై నుంచి రాళ్లు కిందపడి గోడలు బీటలు పడుతుంటే హుటాహుటిన పార్టీ కార్యాలయంలో ఉన్న అందరు నాయకులు కదిలి దస్పల్లా కొండపైన జరుగుతున్న అక్రమ తవ్వకాల్ల వద్ద నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్ రాష్ట్ర కార్యదర్శి పాశర్ల ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర, రాష్ట్ర ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి కోనేటి సురేష్, కార్యదర్శి నడిగట్ల శంకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి విశాఖ దేవదాయశాఖలో అరాచకం

- హిందు దేవుళ్లు పట్ల వివక్ష.. ఇంచార్జి ఈఓలు, మేనేజర్‌లతో ఆయాల సంరక్షణ - ఉమ్మడి విశాఖ జిల్లాలో దేవదాయ శాఖ పరిధిలో సుమారు 200 ఆలయాలకు కేవలం 29 మంది మాత్రమే ఈవోలు : టీడీపీ ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్

విశాఖపట్నం, జనవరి 10, ప్రభాతవార్త



హిందూ దేవుళ్ళ పట్ల వివో ఇంచార్జి ఈవోలు, మేనేజర్‌లతో ఆలయాల సంరక్షణ ఉమ్మడి విశాఖ జిల్లాలో దేవాదాయ శాఖ పరిధిలోని సుమారు 200 ఆలయాలకు కేవలం 29మంది మాత్రమే ఈవోలు అందులోనూ తొమ్మిది పోస్టులు ఖాళీ ప్రధాన ఆలయాలకు ఐదే దుర్గతి సింహాచలంలో ఇన్‌చార్జి ఈవో.. ద్వారకా తిరుమల ఈవోకు ఇక్కడ అదనపు బాధ్యతలు కనకమహాలక్ష్మి ఆలయానికి డిప్యూటీ కమిషనర్ ఈవోగా వుండాల్సి వుండగా అసిస్టెంట్ కమిషనర్‌కు ఇంచార్జిలు బాధ్యతలు ఈవోయే లేని సంపత్ వినాయగర్ ఆలయం చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు శారదాపీఠం స్వామీజీ దీనిపై నోరు మెదపరా.. ఆలయాల్లో ధూప దీప నైవైద్యాలు పాలన కొరవడుతున్నా పట్టించుకోరా ఇదేనా హిందూ ధర్మ పరిరక్షణ శారదా పీఠం స్వామీజీ సమాధానం చెప్పాలి అని, విశాఖకు సామంత రాజుల వున్న టీటీడీ చైర్మన్ సుబ్బారెడ్డికి వున్న చిత్తశుద్ధి ఇంతేనా కావాలనే ప్రభుత్వం హిందూ దేవాయాల పట్ల చిన్న చూపు చూసు ందని అనుమానం కలుగుతోంది. ప్రభుత్వం వెంటనే స్పందించి సింహాచలం, కనకమహాలక్ష్మి ఆలయాలకు పూర్తిస్థాయి ఈవోలను నియమించాలి అని ఉమ్మడి విశాఖ జిల్లాలో ఖాళీగా ఉన్న ఈవో పోస్టులు భర్తీ చేయాలి.

## యువశక్తి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి




గాజువాక, జనవరి 10, ప్రభాతవార్త

ఈనెల 12వ తేదీ గురువారం శ్రీకాకుళం జిల్లా రణస్థలంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో జరగబోవు యువశక్తి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పశ్చిమనియోజకవర్గ ప్రచారకర్త అమ్మిశెట్టి వాసు పిలుపునిచ్చారు. మంగళవారం 58వ వార్డు వైష్ణవి ఫంక్షన్‌హాల్‌లో జనసేన వీరమహిళ అంగప్రశాంతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు ఏం కావాలో వారే నిర్ణయించుకోవాలనే ఉద్దేశ్యంతో అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ యువశక్తి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. వైసీపీ నాయకులు ఎన్ని కుట్రలు పన్నిన తమ కార్యక్రమం విజయవంతం అవుతుందని చెప్పారు. రాష్ట్రంలో జగన్‌రెడ్డి పాలనను అందరూ గమనిస్తున్నారని త్వరలోనే వైసీపీ నాయకులకు తగిన గుణపాఠం ప్రజలే చెప్పబోతున్నారని అన్నారు. అనంతరం యువశక్తి కార్యక్రమం గోడపత్రికలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు పీలారామకృష్ణ, మునగపాక నాగవేణి, మునగపాక అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే గణేష్



గొలుగొండ డిసెంబర్ 10, ప్రభాతవార్త

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో చీడిగుమ్మల పంచాయితీలో ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకరగణేష్ పర్యటించారు. జెడ్పిటీసి సుర్ల వెంకటగిరిబాబు ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో మహిళలు హరతులు పట్టి స్వాగతం పలికారు. కాలు గాయంతోనే గ్రామంలో వీధుల వెంట తిరుగుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తు ఇకప్పటి వరకు అర్హులైన అబ్ధిదారులు పొందిని అబ్ధిని ముద్రించిన రపత్రం దా ్వరా తెలిపారు. పార్టీలకు అతీతంగా అర్హత ఒక్కటే కోలమానంగా ప్రభుత్వం పథకాలను అందిస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి అన్ని వర్గాల వారికి ఆర్ధిక భరోసా కల్పిస్తున్నారని తెలిపారు. ప్రతిపక్షాలు ఓర్వలేక చేస్తున్న అరోపలను నమ్మవద్దని హితవు పలికారు. ఎన్నికల సమీస్తున్నాయని సంక్షేమం కొనసాగాలంటే మరలా వైసిపికే ఓటు వేయాలన్నారు. మహిళను అన్ని విదాల అదుకుంటూ డ్వాక్రా మహిళలకు విడతల వారీగా రుణమాఫీ అందిస్తున్నారన్నారు. గ్రామాన్ని అన్ని అన్ని విధాల అభివృద్ధిబాటలో నడిపంచేందుకు స్థానిక నాయుకులతో కలిసి ప్రణాళికా బద్దంగా పనిచేస్తున్నామన్నారు. రైతుభరోసా కేంద్రం ప్రాధమిక దశలో కోర్టు వివాదంతో అగిందని, ప్రాధమిక అరోగ్యకేంద్రం నిర్మాణంకు ప్రతిపాదన చేసామన్నారు. ఇప్పటికే గ్రామ సచివాలయం పూర్తి చేశామన్నారు. పూర్తిస్థాయిలో నిర్మాణం జరిగేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత ్యనారాయణ,ఎంపిపి గజ్జలపు మణికుమారి,మండల మహిళా అధ్యక్షురాలు లోచల సుజాత,సర్పంచ్ కాపారపు చిన్నాబ్బాయి, ఎంపిటీసి లెక్కల అప్పలనాయుడు, పిఎసిఎస్ అధ్యక్షుడు రామకృష్ణ,ఎఎంసి చైర్మెన్ కోల్లు సత్యనారాయణ,స్థానిక నాయుకులు కసిరెడ్డి సత్యనారాయణ, మండలంలో పలు పంచాయితీల సర్పంచ్‌లు, ఎంపిటీసిలు తదితరులు పాల్గోన్నారు.

## గజవాహనంపై గోవర్ధనుడు



నక్కపల్లి, జనవరి 10 ప్రభాతవార్త

నక్కపల్లి మండలం ఉపమాక క్షేత్రంలో ధనుర్మాస అధ్యయ నోవాత్సవాలలో భాగంగా మంగళవారం ఉదయం గజవాహనంపై స్వామివారి తిరువీధి సేవ ఘనంగా జరిగింది. చిన్నపల్లకీపై గోదాదేవి అమ్మవారు ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. మాఢవీదుల్లో పలువురు భక్తులుస్వామివారిని దర్శించుకున్నారు. అంతకుముందు కొండపైన కింద ఉన్న ఆలయాలలో స్వామివారికిప్రత్యేకపూజులు నిత్యహోమాలు, ధూపదీపనైవేద్య నీరాజనమంత్రపుష్పాలు భాలభోగనివేదనలు చేశారు.అనంతరం వేణుగోపాలస్వామివారి సన్నిదిలో గోదాదేవి అమ్మవారి సన్నిధిలో తిరుప్పావైలోని మారిమలై మజిల్ మన్నిక్కిరంది రంగం 26వ పాశురవిన్నపం చేశారు. తరువాత గోదాదేవి అమ్మవారి నిరాటోత్సవాలలో భాగంగా అమ్మవారిని పుష్పతోటలోనికి తీసుకువెళ్ళి అక్కడప్రత్యేక ఆరాధనలు ప్రసాద నివేదనలు తీర్థగోష్టి అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీచేశారు.తరువాత స్వామివారి ఉత్సవమూర్తులను గజవాహనంపైన గోదాదేవి అమ్మవారిని పల్లకీలోనూ అధిష్టింపచేసి గ్రామతిరువీదిసేవ నిర్వహించారు. అనంతరం ఆలయంలో నిత్యకార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో ఆలయప్రధానఅర్చకులు ప్రసాదాచార్యులు, సంకర ్పల్లి కృష్ణమాచార్యులు, పీసపాటిశేషాచార్యులు, భాగవతం గోపాలాచార్యులు, నందూరి రాజగోపాలాచార్యులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రెండు గ్రామాలకు అవసరమైన శ్మశానవాటికకు ఎకరం భూమి కేటాయించండి



నక్కపల్లి, జనవరి 10 ప్రభాతవార్త

నక్కపల్లి మ oడలం జిజన్నాధపురం, ముకుంద రాజుపేట ఈ రెండు గ్రామాలకు చెందిన ఎస్సీకోల నీలకు ఒకఎకరం భూమి శ్మశానవాటికకు కేటాయించాలం టూ ఆగ్రామాలకు చెందిన దళితులు దళితవికాశ అలాగేసామాజిక సేవా సంఘం ఆధ్వర్యంలో తహసిల్దార్‌కు ఇచ్చిన వినతిపత్రం ద్వారా సమస్య పరిష్కారం కోరారు. గతంలో రెవెన్యూ పరిధిలో శ్మశానవాటిక ఉండేదని పోలవరం ప్రాజెక్టు ఎడమకాలువ పనులలో శ్మశానవాటిక కనుమరుగైపోయిందన్నారు. ప్రభుత్వం ప్రతి దళితవాడకు శ్మశానవాటిక ఏర్పాటు చేయమని జిల్లాకలెక్టర్‌కు ఆదేశించడం జరిగిందన్నారు. తక్షణం రెండు గ్రామాలదళితకాలనీల ప్రజల అవసరార్థం శ్మశానవాటికకు 1 ఎకరం స్థలం కేటాయించాల్సిందిగాతహసిల్దార్‌కు ఇచ్చిన వినతిపత్రం ద్వారా కోరారు. ఈ కార్యక్రమంలో దళితవికాశం అలాగేసామాజిక సేవాసంఘం గౌరవఅధ్యక్షులు మాజీఉపసర్పంచ్ జల్లూరి సుదర్శనరావు, వ్యవస్థాపకఅధ్యక్షులు కాకరవెంకట్రావు, ప్రధానకార్యదర్శి మాజీసర్పంచ్ కుంచాసురేష్ మాజీసర్పంచ్ ముకుందరాజుపేట సిహెచ్ అప్పలకొండ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ గారూ.. మా సమస్యలపై దృష్టి సారించండి



పాయకరావుపేట రూరల్, జనవరి 10 ప్రభాతవార్త

రీకౌన్సి లింగ్ పెట్టి మెరిట్ ఉన్నవారికి తగినప్రాధాన్యం కల్పించాలని ఈ విషయంపై జిల్లాకలెక్టర్ సమగ్ర దృష్టి సారించాలంటూ కాంట్రాక్టుహెల్త్ అసిస్టెంట్ పిఎన్‌విఎస్‌ప్రసాద్ జిల్లాకలెక్టర్‌ను కోరుతున్నట్టు తెలియజేశారు. మంగళవారం ఈ సందర్బంగాప్రసాద్ మాట్లాడుతూ కిందటి రోజు స్పందన కార్యక్రమంలో కాంట్రాక్టుహెల్త్ అసిస్టెంటు(మేల్)లకుఏర్పడిన సమస్యలపై విపులంగా వివరంగా ఫిర్యాదు సమర్పించడం జరిగిందన్నారు. ఉమ్మడి విశాఖ జిల్లాప్రాతిపదికన వారు ప్రస్తుతం విదులు నిర్వహిస్తున్న పిహెచ్‌సి పరిధిలో ఉన్న మూడుసచివాలయాలకు ఒక్కోహెల్తుఅసిస్టెంటు ఫ్యామిలీడాక్టర్ కాన్సప్టు క్లినిక్‌కు పర్యవేక్షనిగా నియమించి ఇంకా అక్కడ సచివాలయాలకుగాని హెల్తు అసిస్టెంట్ మిగిలితే ప్రక్కనే ఉన్న పిహెచ్‌సి పరిధిలోగల సచివాలయాలకు పనిసర్దుబాటుపేరుతో రీడిప్లాయిమెంట్ చేయాలని రాష్ట్ర వైద్యశాఖాధికారులు జిల్లాఅధికారులకు ఇచ్చిన ఆదేశాలను తృంగలోనికి తొక్కారన్నారు.ప్రలోభాలకు లొంగి సిపారు ్సల మేరకు లిస్టులు తయారుచేశారని ఆరోపించారు.గతేదాది నవంబర్ 6వ తేదీన ధర్నా చేయడంతో అప్పటి వైద్యాధికారి పోలీసుల అండతో అర్ధరాత్రిఒంటిగంట వరకూ నిర్వహించారని ఈ విషయంపై అనకాపల్లి జిల్లాకలెక్టర్ కార్యాలయంలో అదేరోజునఫిర్యాదు చేశామన్నారు. ఆ రోజున జరగవలసిన జాయినింగ్ ఆర్డర్సు ఇచ్చే ప్ర క్రియనిలుపుదల చేశారని చెప్పారు. మళ్ళీ ఇప్పుడు రెండు నెలల అనంతరం జాయినింగ్ ఆర్డర్సు గతంలో అవకతవకలు జరిగిన లిస్టులోనే జాయినింగ్ ఆర్డర్సు ఇస్తామని అయితే మళ్ళీరీకౌన్సి లింగ్ జరిగే అవకాశం లేదని నేను రాకముందు జరిగిన అవినీతి బాగోతానికి నాకుసంభందం లేదని నాకు వినతిపత్రాలు ఇచ్చినా చేసేదేమీలేదని ఇది ముగిసిన అధ్యాయమనిఅంటూ ప్రస్తుతం ఉన్న డిఎం అండ్‌హెచ్ఓ మా వినతిపత్రాన్ని తిరస్కరించినట్టు ప్రసాద్ తెలిపారు. విశాఖ జిల్లా కలెక్టర్ రీకౌన్సిలింగ్ పెట్టి మెరిట్ ఉన్న వారికి ప్రాధాన్యత ఇచ్చి ఎటువంటి ప్రలోభాలకు ఆరోగ్య సిబ్బంది పాల్పడకుండా చర్యలు తీసుకుని న్యాయం చేయాలంటూ కోరుతున్నట్టు కాంట్రాక్టు హెల్త్ అసిస్టెంట్ ప్రసాద్ ఈ సందర్బంగాతెలియజేశారు.

## అల్లూరి జిల్లాలో 4,217 మంది బరువు తక్కువ చిన్నారులు

**జిల్లా సమగ్ర మహిళా అభివృద్ధి శిశు సంక్షేమశాఖ సాధికారత అధికారిణి ఎన్.సూర్యలక్ష్మి**



రాజవొమ్మంగి, జనవరి 10, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లాలో గల 3,214 అంగన్వాడీ కేంద్రాలు పరిధిలో 90, 218 మంది చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందిస్తుండగా వారిలో 4,217 మంది చిన్నారులు బరువు తక్కువగా ఉన్నట్లు గుర్తించామని జిల్లా సమగ్ర మహిళా అభివృద్ధి శిశు సంక్షేమశాఖ సాధికారత అధికారిణి ఎన్. సూర్యలక్ష్మి అన్నారు. మంగళవారం రాజవొమ్మంగి మండల కేంద్రంలో మూడు అంగన్వడీ కేంద్రాలను తనిఖీ చేసి ప్రీస్కూల్ విద్యాబ్యాసంపై పరిశీలన చేసారు. రాజవొమ్మంగి పిహెచ్‌సిలో బెర్త్‌వెయిటింగ్ హాలులో ఉన్న గర్భిణీకి అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రభాతవార్తతో మాట్లాడుతూ అల్లూరి జిల్లాలో ముగ్గురు వర్కర్లు, 11 మినీ వర్కర్లు, 6 హెల్పరు పోస్టులు కలిపి 20 పోస్టులను నిబంధనల ప్రకారం స్థానిక అభ్యర్ధులు, చదువు లేకపోవడం వంటి కారణాలతో భర్తీ చేయలేక పోతున్నామన్నారు. పాడేరు డివిజన్‌లో ఒక సూపర్‌వైజరు పోస్టు భర్తీ చేయడం జరిగిందని వెల్లడించారు. జిల్లాలో గ్రేడ్ 1 సూపర్‌వైజర్లు 32 మంది, గ్రేడ్ 2లో 27 పోస్టులు భర్తీ కావాలన్నారు. జిల్లాలో చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు కలిపి 1,23,999 మందికి 1,23,915 మందికి పౌష్టికాహారాన్ని పొందుతున్నారన్నారు. వైఎస్ఆర్ యాప్‌లో అప్‌లోడ్ చేయడానికి కొన్ని ప్రాంతాల్లో శాంకేతిక సమస్య ఉందని, వేయింగ్ మిషన్లు, స్కేల్‌లు, డివైజర్లు కొరత ఉందన్నారు. జిల్లాలో నాడు. నేడు పథకంలో 106 అంగన్‌వాడీ భవనాలు, ఆటస్థలంకు ఒక్కొక్క భవనానికి రూ.16 లక్షలు కాగా, ఇప్పటికే జరిగిన పనులకు ఒక్కొక్క దానికి రూ.2.50 లక్షలు వంతున చెల్లించడం జరిగిందన్నారు. అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి కమిటీగా సూపర్‌వైజర్, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్, అంగన్‌వాడీ వర్కరు, తల్లులు నుండి ఐదుగురు ఉంటారన్నారు. ఈకార్యక్రమంలో పిడి సూర్యలక్ష్మి, సిడిపిఓ మణెమ్మ, సూపర్‌వైజరు అరుణలత, అంగన్వడీ వర్కర్లు రమణి, కలింకోట వెంకటలక్ష్మి, నర్సివేణి, హెల్పర్లు పాల్గొన్నారు.

## పందుల గుంపు... ఊరంతా కంపు కంపు

**- వీధిరౌడీల్లా తిరుగుతున్న పందులు - అధికారుల గుంపు అవినీతి**
**- కనుసైగలతో రెచ్చిపోతున్న పందుల వ్యాపారులు- పెట్టుబడులు లేకుండా లక్షలు సంపాదిస్తున్న వ్యాపారులు -పందుల వల్ల వందల మందికి గాయాలు- ఒకరిద్దరు మృతి, పట్టించుకోని అధికారులు**



పాయకరావుపేట, జనవరి 10 ప్రభాతవార్త

పాయకరావుపేటను దశాబ్దాల కాలం నాటినుంచి పందులసమస్య పట్టిపీడిస్తుంది. ఈ సమస్యను పరిష్కరిస్తామని ఎంతో మంది అధికారులు చెప్పారు. ఎమ్మెల్యేలు చెప్పారు. పంచాయితీ పాలకవర్గాలుచెప్పాయి. వీరందరూ చెప్పిన మాటలు నీటిమాటలుగా మిగిలాయితప్ప పందుల సమస్య ఎక్కడాపరిష్కారం కాలేదు. పందుల వల్ల గాయపడినవారు వాటివల్ల వ్యాదుల బారిన పడినవారు ఒక్కొక్కసారిపత్రికల ముందు గోడు వినిపించుకోవడం ఆగోడు విన్న పత్రికలు పందుల వల్ల కలిగే ఇబ్బందులు గురించిరాయడం అధికారులు నామమాత్రంగా ఒకటీ రెండు రోజులు పందులపై దాడిచేసి మళ్ళీ వదిలేయడంఇదే పాయకరావుపేట పంచాయితీలో జరుగుతున్న తతంగం. ఈ పందుల సమస్య శాశ్వతపరిష్కారం దిశగా ఒకపక్క అధికారులు గానీ మరోపక్క ప్రజాప్రతినిధులు గానీ అడుగులు వేయకపోవడం విచారకరం.పందులపై ఒక్కొక్కసారి పంచాయితీ అధికారులు దాడిచేయించి పట్టుకుంటుంటే పందుల పెంపకందారులు తిరిగి పందులపై దాడిచేసిన వ్యక్తులపై దాడులు చేస్తున్నారంటే పందులపెంపకందారులు ఏస్థాయిలో తయారయ్యారో అర్థంచేసుకోవచ్చు. ఈస్థాయిలో రెచ్చిపోతున్న పందులపెంపంకందారుల విషయంలోఅధికారుల ఉదాశీనత వైఖరి ఎందుకు అవలంబిస్తున్నారో ఎవరికీ అర్థంకావడం లేదు. వివరాలలోనికి వెళితే పాయకరావుపేటలో పందులు చేస్తున్న వీరవిహారం అంతా ఇంతా కాదు. ఈ పందుల పెంపకం వల్ల అనేకమంది రోజూ ఎవరోఒకరు గాయాలబారిన పడుతుండగా మరికొందరురోగాలబారిన పడుతున్నారు. పందులు దాడిచేసిన ఘటనలో ఒకరిద్దరు చనిపోయిన సందర్భాలుకూడా ఉన్నాయి. ఈ పందుల పెంపకం ఎక్కడో జరగడం లేదు. పాయకరావుపేటలోనిశ్రీలక్ష్మి దిఏటర్ వెనుక శ్మశానవాటిక దగ్గర్లో పందులపెంపకందారులు ఇళ్ళు కట్టుకుని అక్కడేపందుల పెంపకం చేస్తున్నారు. పెంపకం అంటే వీటిని కట్టి కుటీరాలలో పెట్టి పెంచడం కాదు.మేతకోసం ఊరుమీదకు వదిలేస్తున్నారు. ఊరుమీద ఇళ్ళబైట వదిలేసిన చెత్తా చెదారంతినేసి మళ్ళీ పందులపెంపకం దారులు ఏర్పాటుచేసిన కుటీరాల్లోనికి వచ్చి విశ్రాంతి తీసుకుంటాయి.మళ్ళీ వాటికి మేత అవసరమైనప్పుడు ఊరుమీదకు వచ్చేస్థాయి. ఇవీ పందులు చేసే నిత్యకృత్యకార్యక్రమాలు. పందులు మురికికూపంలో కొట్టుకుని వీదుల్లోనికి రోడ్లమీదకు అదే మురుకుకూపంతోతిరగడం వల్ల కంపు భరించలేక అనేకమంది ముక్కుమూసుకుంటున్నారు. ఈ ప oదులు రోడ్లమీదతిరుగుతూ పాదచారులు ఎవరైనా కవర్లో వేసుకుని తినుబండారాలు పట్టుకుని వెళుతుంటే ఆమనిషినుంచికవర్లు లాక్కుని తినేస్తున్నాయి. ఎదురుతిరిగితే మనుష్యులమీదకు దాడికి దిగుతున్నాయి. అదేవిధంగాటూవీలర్‌బళ్ళకు నిత్యవసర సరుకులు తగిలించి ఏదైనా షాపుకు వెళితే తిరిగి వచ్చేలోపల ఆసరుకులనబళ్ళతో సహా క్రిందకుపడేసి తినేస్తున్నాయి. రోడ్డుమీద అటూ ఇటూ విచ్చలవిడిగా తగిరగడం వల్ల వాహనాలు పందులకు గుద్దుకుని కిందపడిపోయి కాళ్ళుచేతులు విరగగొట్టుకున్న సంధర్భాలు కోకొల్లలుగాఉన్నాయి. కొంతమంది ప్రాణాలు కూడా కోల్పోయారు. కాగా కొన్నిపందులు ఇళ్ళమధ్య పంది పిల్లలనుకనేస్తున్నాయి. ఇటువంటి పందులు పర్లాంగుదూరంలో ఎవరు వెళ్ళినా దూకుడుగా కోపంతో వచ్చి గాయపరుస్తున్నాయి. అలాగే పందుల వల్ల పారిశుద్య సమస్య ఏర్పడి అనేకమంది రోగాలబారినపడుతున్నారు. పాయకరావుపేట పందులే కాకుండా పక్కనే తుని ప్రాంతంలో ఉన్న వేల సంఖ్యలో పందులుకూడా తిష్టవేస్తున్నాయి. గతం కొంతకాలం క్రితం పందులు పట్టించే టీమ్‌లను రప్పించి పందులను పట్టించగా వాళ్ళపై పందుల పెంపకందారులు దాడులుచేసిగాయపరిచారు. ఈ నేపథ్యంలో పోలీస్‌స్టేషన్‌లో పందులపెంపకం దారులపై కేసులను కూడా నమోదుచేశారు. అయినా పందుల పెంపకం ఎక్కడా ఆగలేదు. ఎమ్మెల్యే గొల్ల బాబూరావు సైతం పందులు కనిపిస్తే ఊరుకోనని ఈవోకు వార్నింగ్ కూడా ఇచ్చారు. అయినా పందులు వీధి రౌడీల్లాతిరుగుతునే ఉన్నాయి. రూపాయి పెట్టుబడి లేకుండా పందులను వీధుల్లోనికి వదిలేసి పందులద్వారావ్యాపారులు లక్షల్లో డబ్బులు సంపాదిస్తున్నారు. ప oదుల పెంపకందారులు భాదలుమరోలా ఉన్నాయి. ప్రభాతవార్త వీరిని సంప్రదించగా పందులవల్ల ప్రజలకు ఏమీ నష్టంలేదనిపందిమాంసం తినడం వల్ల రోగాలు రావని పందులు వీదుల్లో తిరిగితే కలరావంటి వ్యాదులుమనుష్యులకు రావని తనదైన శైలిలో పందులవద్దకు రావద్దని అంటున్నారు. కేజీ వందచొప్పున మాంసం అమ్ముతామని పెద్దగా లాభంలేకపోయినా దీనిమీద ఆధారపడి జీవించడం వల్ల ఈవృత్తినేనమ్ముకుని ఉన్నామని బీదకేకలు వేస్తూ వాళ్ళ కల్లబొల్లి కబుర్లతో ప్రభాతవార్తను నమ్మించే ప్రయత్నం చేసారు. పంచాయితీ అధికారులు ఇప్పటికైనా కళ్ళుతెరచి విచ్చలవిడిగా వీదిరౌడీల్లాతిరుగుతున్న పందులను అరికట్టాలి. మహిళా సర్పంచ్ గారా ఉషశ్రీ ఈపందుల వల్ల కలిగేనష్టాలను దృష్టిలో ఉంచుకుని గతంలో మాదిరిగా కాకుండా పాయకరావుపేటలో పందులులేకుండా శాశ్వత నివారణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఫార్మాసిటిలో టిడిఎస్‌పై అవగాహనా సదస్సు



పరవాడ, జనవరి 10, ప్రభాతవార్త

పరిపాలనా విభాగంలో ఆదాయము మూలం వద్ద పన్ను(టిడిఎస్) విషయంలో మార్పు జరిగిన చట్టాల గురించి అవగాహనా సదస్సులు నిర్వహించడం పారిశ్రామిక వర్గాలకు ఎంతగానో ఉపయోగపడనుందని విశాఖ ఫార్మాసిటి మేనేజింగ్ డైరెక్టర్ పిపి లాల్ కృష్ణ అన్నారు. మంగళవారం పరిశ్రమల పరిపాలన విభాగంలో టిడిఎస్ పన్ను వసూళ్లపై మారిన చట్టాలుపై పరిశ్రమల యాజమాన్య ప్రతినిధులకు ఇన్‌కమ్‌టాక్సు డిపార్టు మెంటు వారిచే ఫార్మాసిటిలో ఒక రోజు అవగాహనా సదస్సును నిర్వహించారు.ఈ సదస్సును విశాఖ ఫార్మాసిటి మేనేజింగ్ డైరెక్టర్ పిపి లాల్ కృష్ణ ప్రారంభించారు. సదస్సులో పాల్గొన్న ఐఆర్ఎస్ జాయింట్ కమీషనర్ ఆఫ్ ఇన్‌కమ్ టాక్సు శంఖర్ పాండే, ఐఆర్ఎస్ డిప్యూటి కమీషనర్ ఆఫ్ ఇన్‌కమ్ టాక్సు విష్ణు వర్ధన్ రెడ్డి తదితరుల ఆద్వర్యంలో టిడిఎస్‌లో మార్పు జరిగిన చట్టాలు 194ఆర్,194క్యూ,206ఎబి,206 సిసిఏ శెక్షన్ల గురించి చర్చించారు. అలాగే సదస్సుకు హాజరైన వారికి అవగాహన కల్పించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతు ఫార్మా సిటిలో తరుచు ఇటువంటి సమావేశాలు, అవగాహనా సదస్సులు నిర్వహిస్తు పన్ను చెల్లింపుల్లో ఉన్న సమస్యలు తెల్సుకుని ప్రభుత్వానికి కట్టాల్సిన పన్ను సఖాలంలో చెల్ల్ంచడానికి ఎంతగానో ఉపయోగపడ తాయని అన్నారు. ఈ సదస్సులో పలు ఫార్మా పరిశ్రమల ప్రతినిధులు, ఇన్‌కమ్ టాక్సు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు

## ఫార్మాసిటిలో గల సువేన్ లైఫ్ సైన్స్‌లో అమోనియం గ్యాస్ లీక్

**- కార్మికులకు అస్వస్థత - 3 రోజుల తరువాత విషయం బయటకు**



**ఫార్మాసిటిలో అంతా రహస్యం ప్రమాదం జరిగిన విషయం బయటకు రానివ్వరు. ప్రమాదంలో గాయపడిన కార్మికులు వివరాలు తెలియనివ్వరు. కనీసం ప్రభుత్వ నిఘా వర్గాలకు కూడా అందనివ్వకుండా పలు జాగ్రత్తలు తీసుకుంటున్న ఫార్మా యాజమాన్య వర్గాలు. వీరికి తమ సహాయ సహకారాలు అందిస్తున్న ఫ్యాక్టరీస్ డిపార్టుమెంట్ అధికారులు, కాలుష్య నియంత్రణా మండలి అధికారులు.పరిశ్రమల్లో తరుచు జరుగుతున్న ప్రమాదాల విషయంలో కఠినంగా వ్యవహరించాలని సంబంధిత శాఖలకు అన్ని వర్గాల నుంచి డిమాండ్ వస్తున్న వారు చేస్తున్నది శూన్యం. చేస్తున్నది ప్రమాదం జరిగిన పరిశ్రమ వర్గాలతో కుమ్మక్కు అంటు కార్మిక సంఘాల నుంచి వస్తున్న ఆరోపణలు**

పరవాడ, జనవరి 10, ప్రభాతవార్త

ఫార్మాసిటిలో గల సువిన్ లైఫ్ సైన్సస్‌లో అమోనియం వాయువులు లీకు అయ్యా పలువురు కార్మికులు ఆస్వస్థతతకు గురిఅయ్యారని వీరికి రహస్యంగా ఆసుపత్రిలో చికిత్సఅందించారని కార్మిక సంఘాల నాయకులు ఈ విషయాన్ని అలస్యంగా వెలుగులోనికి తీసుకువచ్చారు. వివరాల్లోకి వెళితే ఈనెల 7వ తేదిన సువేన్ లైఫ్ సైన్స్ పరిశ్రమలో విధి నిర్వాహణలో ఉన్న కార్మికుడు ఎస్.అప్పారావు పని ప్రదేశంలో అమోనియం వాయువులు వెలుబడడంతో తీవ్ర ఆస్వస్థతతకు గురి అయ్యాడని తెలిపారు. అప్పారావు అక్కడ కుప్పకూలిపోవడం చూసిన కొందరు కార్మికులు కూడా అక్కడకు చేరుకుని అతనని వెంటనే ఆసుపత్రికి తరలించారు. అదే సమయంలో అక్కడకు చేరుకున్న మరి కొందరు కార్మికులు కూడా ఆస్వస్థతతకు గురిఅయ్యారని కార్మిక సంఘాల నాయకులు అంటున్నారు. మంగళవారం సువేన్ లైఫ్ సైన్స్‌లో అమోనియం వాయువు పీల్చి ఆఅసుపత్రిలో చికిత్స పొందుతున్న అప్పారావును సిఐటియు జిల్లా నాయకులు గణిశెట్టి సత్యనారాయణ ను పరామర్శ్ంచి పరిశ్రమలో జరిగిన సంఘటనపై వివరాలు అడిగితెల్సుకున్నారు. ఈ సందర్భంగా గణిశెట్టి స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ సువేన్ లైఫ్ సైన్స్‌లో లీకైన విషవాయుల విషయంలో అయోనియం అంటున్నారని, వీటిపై పరిశ్రమల శాఖ, కాలుష్య నియంత్రణా మండలి అధికారులు సమగ్ర దర్యాప్తు చేయాలని కోరుతున్నామని అన్నారు. పరిశ్రమలో అయోనియం వాయువులు లీకు అయ్యి ఉద్యోగి అసుపత్రిలో చికిత్స పొందుతు ఉంటే 3 రోజులు అయిన సరే పోలీసు, సంబందిత అధికార వర్గాలకు సమాచారం అందించకుండా పరిశ్రమ యాజమాన్య వర్గాలు విషయంను రహస్యంగా ఉంచడ వెనుక కారణాలు ఎమిటని తాము ప్రశ్నిస్తున్నామని అన్నారు. ఇదిలాఉ oడగా సువేన్ లైఫ్ సైన్స్ పరిశ్రమలో అమోనియం వాయువుల లీక్‌పై పరిశ్రమ వర్గాల వారిని సంప్రదించడానికి ప్రయత్నించగా వారు ఎవరు అందుబాటులోకి రాలేదు. కనీసం పరిశ్రమలో జరిగిన విషయంపై సమాచారం ఇవ్వడానికి కూడా ముందుకు రాలేదు. ఈ సంఘటనపై స్థానిక సిఐ ఈశ్వరరావును వివరణ కోరగా సువేన్ లైఫ్ సైన్స్ పరిశ్రమలో అమోనియం వాయువులు లీకు అయి కార్మికుడు ఆస్వస్థతకు గురయ్యి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు తమకు ఈ రోజు వరకు ఎటువంటి ఫిర్యాదు కాని, ఆసుపత్రి వర్గాల నుంచి సమాచారం కాని రాలేదని అన్నారు. విషయం తెలిసి తాము కూడా విచారణ చేపడుతున్నామని అన్నారు.

## ఆకస్మిక అగ్ని ప్రమాదంలో సర్వం కాలిపోయి కట్టుబట్టలతో మిగిలిన గిరిజన కుటుంబం



రాజవొమ్మంగి, జనవరి 10, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం చికిలింత పంచాయతీ పెదగ్రంగి గ్రామంలో మంగళవారం ఉదయం జరిగిన ఆకస్మిక అగిoన ప్రమాదంలో గ్రామానికి చెందిన కాకూరి వెంకటరమణ అనే గిరిజనుడుకి చెందిన తాటాకు యిల్లు పూర్తిగా కాలిపోయి కట్టుబట్టలతో కుటుంబం మిగిలింది. రూ. 1.50 లక్షలు ఆస్తినష్టం జరిగినట్లు గుర్తించామని విఆర్వో చిన్ని దేవుడు తెలిపారు. తక్షణ సహాయంలో భాగంగా 35 కిలు బియ్యం, పామాయిల్ ప్యాకెట్ లను సర్పంచ్ కోండ్ల సూరిబాబు పంపిణీ చేసారు. రూ.2వేలు సహాయాన్ని సర్పంచ్ ఇచ్చారు.

## ఉపాధిహామీలో రూ.53 లక్షలు అవకతవకలు : జిల్లా పిడి రమేష్ రామన్

**(మండల స్థాయి ఉపాధి హామీ ప్రజావేదిక))**



రాజవొమ్మంగి, జనవరి 10, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండల కేంద్రంలో గల ఉపాధిహామీ కార్యాలయం వద్ద 2020..22 వరకూ రెండు సంవత్సరాలలో జరిగిన రూ.27కోట్ల 32 లక్షల 54 వేల విలువైన పనులకు సామాజిక తనిఖీ ప్రజావేదిక యంపిపి గోము వెంకటలక్ష్మి అద్యక్షతన జరిగింది. రూ.53 లక్షల 36 వేల652లు అవకతవకలు జరిగినట్లుగా ప్రజావేదికలో నిర్ధారణ అయ్యిందని జిల్లా డ్వామా పిడి రమేష్‌రామన్ అన్నారు. రూ.71 వేల 681లు రికవరీకి ఆదేశించామన్నారు. వారం వ్యవదిలో రూ.43 లక్షల 77వేల 926లు విలువైన పనులు సరిచేసి జిల్లా అధికారులకు చూపకపోతే ఆసొమ్ములు చెల్లించాలని పిడి వెల్లడించారు. ఉపాధిహామీ పథకం పట్ల అవగాహన లేదని, ఫీల్డ్‌అసిస్టెంట్లు విధులు పట్ల నిర్లక్ష్యం ఉందన్నారు. వెలుగు, పశువైద్యశాఖ, సర్వశిక్షాభియాన్ అధికారులు ఆడిటర్లకు రికార్డులను అందించలేదని ఎస్సార్పీ రాజేంద్రకుమార్ అన్నారు. ఆడిట్‌లో వచ్చిన వివరాలను జిల్లా కలెక్టరు దృష్టికి తీసుకుని వెళ్తామని విజిలెన్స్ అధికారిణి నిర్మలాదేవి వెల్లడించారు. ఈకార్యక్రమంలో యంపిపి గోము వెంకటలక్ష్మి, జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, యంపిడిఓ కోసు బాపన్నదొర, ఏపిడి బాగ్యారావు, ఏపిఓలు సురేష్‌కుమార్, సత్యనారాయణ, నాగరాజు, ట్రైబుల్ వెల్ఫేర్ ఏఇ వీరభద్రరావు, హౌసింగ్ ఏఇ చలపతి, వెలుగు డిపియం పరమేష్, ఏపియం ఆదినారాయణ, దాట్ల వెంకటేష్‌రాజు, సర్పంచులు సవిరాల చంద్రుడు, తొంటా ఆదిరాజు, లోతా రామారావు, కోండ్ల సూరిబాబు, యంపిటిసిలు సుంద్రు లోవలక్ష్మి, కనిగిరి గంగదుర్గ, మండల మహిళా సమైఖ్య అద్యక్షురాలు కొనకం వరలక్ష్మి, ఫీల్డ్‌అసిస్టెంట్లు, టిఏలు వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

## తారుమారు సంతకు పోటెత్తిన గిరి'జనం'

**సంక్రాంతి ముందు తారుమారు సంతకు ప్రత్యేక ప్రాధాన్యత:**
**-ఏజెన్సీలో ఎక్కడా జరగని తారుమారు సంత:-జి.మాడుగులలో మాత్రమే:**
**కొన్నేళ్లుగా జరుగుతున్న తారుమారు సంత-గిరిజన సంప్రదాయాలతో**
**తారుమారు సంత:-పెళ్లిళ్లకు..చుట్టరికాలకు వారధి ఈ తారుమారు సంత**




పాడేరు/ జి.మాడుగుల, జనవరి 10,ప్రభాతవార్త

ప్రతీ సంవత్సరం సంక్రాంతి పండుగ ముందు నిర్వహించే జి.మాడుగుల తారుమారు సంతకు అల్లూరి జిల్లా పాడేరు ఏజెన్సీ నుంచే కాకుండా ప్రక్క రాష్ట్రం ఒడిశా,తెలుగు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో ఉన్న గిరిజనులు తారుమారు సంతకు వేలాది మంది రావడంతో జి.మాడుగుల మండల కేంద్రం స్వర్గీయ మత్స్యరాస వెంకటరాజు ఘాట్ సమీపంలో ఉన్న పొలాల్లో ఏర్పాటు చేసిన తారుమారు సంతకు రావడంతో గిరిజనులతో సంత కిక్కిరిసి పోయింది.అలాగే జి.మాడుగుల ప్రధాన రహదారి అంతా ఇసుక వేస్తే రాలనంత గిరిజనంతో కిక్కిరిసిపోయింది.పూర్వకులు దగ్గర నుంచి సంప్రదాయంగా ఏర్పాటు చేస్తున్న జి.మాడుగుల తారుమారు సంతకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంది.అయితే పూర్వికులు తారుమారు సంతను నిర్వహిస్తూ ఉండగా వారు కాలంచేయడంతో దాని వారసత్వంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు స్వర్గీయ వెంకటరాజు ఈ తారుమారు సంతను కొనసాగిస్తూ వచ్చారు.అయితే కీ.శే? వెంకటరాజు లేకపోయినా ప్రతీ ఏడాది గిరిజన సంప్రదాయ బద్దంగా నిర్వహించే తారు మారు సంతను తన భార్య, మాజీ మంత్రి మత్స్యరాస మణికుమారి,తన సోదరుడు,తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు మత్స్యరాస వరహాలు రాజు




ఈ తారుమారు సంతను కొనసాగిస్తూ వస్తున్నారు. తారుమారు సంత సందర్భంగా కీ.శే.మత్స్యరాస వెంకటరాజు ఘాట్‌లో ఏర్పాటు చేసిన వెంకటరాజు విగ్రహానికి భార్య మణికుమారి,సోదరుడు మత్స్యరాస వరహాలురాజు పూలదండలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం తారుమారు సంత ప్రారంభించారు.జి.మాడుగులలో జరిగే తారుమారు సంత ప్రాధాన్యత ప్రత్యేకతలు ఈ విధంగా ఉన్నాయి.సంక్రాంతి పండుగ ముందు జి.మాడుగులలో తారుమారు సంత గత దశాబ్దాలుగా నిన్వహిస్తూ ఉన్నారు.ఈ సంతకు వివిధ మైదాన ప్రాంతాల నుంచి వందలాదిగా అన్ని రకాల విక్రయాలు చేపట్టే వ్యాపారు వస్తారు.ఈ సంతలో లభ్యకాని వస్తువంటూ ఏదీ ఉండదు.సంక్రాంతి పండుగలో మరణించిన కుటుంబ పెద్దలకు ఉపారం పెట్టడం ప్రత్యేక పూజలు చేయడం హిందూ సంప్రదాయంగా వస్తూ ఉంది.అయితే ఈ సంత ప్రాధ్యాత వేరు.జి.మాడుగులలో జరిగే తారుమారు సంతలో పెద్దలకు ఉపారం పెట్టాలన్నా ఈ సంతలో కొత్త కుండా,కొత్తబెల్లం,కొత్త పంచెలు,కొత్త వస్త్రాలు మూలన పెట్టే ఇతర సామాగ్రి అంతా తారుమారు సంతలో కొని పెద్దలకు ఉపారంలో మూలన పెడితే పెద్దలకు మంచి జరుగుతుందని పూర్వీకుల నుంచి నమ్మకం.ఈ నమ్మకంతోనే ఎక్కడెక్కడ మారు మూల ఉన్నా గిరిజనులు ఈ సంతకు వచ్చి వారికి కావలసిన కొత్త వస్తువులు,నిత్యవసరసరుకులు కొని ఇళ్లకు గిరిజనులు వెళతారు.తారు మారు సంతలో కొనే వస్తువులనే పెద్దలకు పెట్టడం అనవాయితీగా వస్తూ ఉంది.ఈ తారు మారు సంత జి.మాడుగులలో తప్పా రాష్టంలో ఉన్న ఏ ఎజెన్సీ ప్రాంతంలో ఇటువంటి తారుమారు సంత ఎక్కడా జరగదు.అందుకే జి.మాడుగులలో జరిగే తారుమారు సంతకు గిరిజనుల్లో అంత ప్రాధ్యాన.ఇదిలా ఉండగా తారుమారు సంతకు వివిద గిరిజనగ్రామల నుంచి వచ్చేవారు కూడా జోరబాబు అంటూ చుట్టరికం కలుపుకుంటూ పెళ్లిళ్ల సైతం కుదుర్చుకుంటారు.ఈ తారుమారు సంతలో పెళ్లికాని గిరిజన యువకుడికి ఎవరైనా అమ్మాయి నచ్చితే ఆ అఅమ్మాయిని రెక్కపట్టుకుని లాగుకొని తన స్వంత గ్రామానికి యువకుడు తీసుకువెళ్లి పోతాడు.అయితే రెక్క పట్టుకుని లాగిన అమ్మాయికి ఇష్టం లేకపోయినా ఆ యువకుడు బలవంతంగా ఇంటికి తీసుకువెళతాడు.దీంతో అమ్మాయి తాలుకా తల్లిదండ్రులు,కుటుంబీకులు యువకుడు తాక్కోని వెల్లిన కుమార్తె కోసం ఆ గ్రామానికి అమ్మాయి బందువులు వెళ్లి పెద్దలు సమక్ష oలో కూర్చోని పెళ్లి వ్యవహారంపై చర్చించుకుంటారు,అయితే అమ్మాయికి ఇష్టం ఉంటే పెద్దలు కుదుర్చుకున్న పెళ్లి ముహూర్తం పెట్టుకొని వివాహం ఇద్దరూచేసుకుంటారు.అయితే అమ్మాయిని లాక్కోని వెళ్లిన యువకుడు అమ్మాయికి నచ్చకపోతే రెక్కపట్టి లాక్కోని వెళ్లినందుకు గిరిజన సంప్రదాయం ప్రకారం గ్రామస్తులు సమక్ష oలో జరిమానా విధిస్తారు.అంతటి ప్రాధాన్యత గల జి.మాడుగుల తారుమారు సంత.జి.మాడుగుల తారుమారు సంతకు వేలాది మంది గిరిజనులు కొత్త బట్టలు,కొత్త వస్తువులు,నిత్యవసర వస్తువులు కొనడానికి రావడంతో తారుమారు సంతలో ఏర్పాటు చేసిన ప్రతీ దుకాణం వద్ద గిరిజనులు బారులు తీరి వారికి నచ్చిన బట్టలు,సామాన్లు కొనుగోలు చేసుకుంటూ అలాగే తారుమారు సంతలో ఉపసమనం పొందేలా జీలుగు కల్లు ఆడ మగా తేడాలేకుండా సేవించడం ,తుడుం డప్పులు,కొనుగోలు చేస్తూ సందడిచేయడం..కొత్త గాజులు వేసుకోవడం ఇలా తారుమారు సంతలో గిరిజన సంప్రదాయం ఉట్టిపడేలా కనిపించింది.ఎక్కడ చూసినా గిరిజనులతో రోడ్లు,పొలాలు తారుమారు సంత వేలాది మంది గిరిజనులతో కిక్కిరిసిపోయి సందడిగా మారింది.తారుమారు సంతలో ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సత్యనారయణ,సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీనిసరావు భారీ పోలీస్ బందో బస్తును సిఆర్‌పిఎఫ్ ,సివిల్ సిబ్బందితో నిర్వహించారు.జి.మాడుగుల తారుమారు సంత కావడంతో ట్రాఫిక్ సమస్యలు రాకుండా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు తీస్కుఉంది.ఏదిఏమైనా జి.మాడుగుల తారుమారు సంత ఎంతో సందడిగా జరిగింది.తారుమారు సంతలో సుమారు రూ/- 2 కోట్ల వరకూ వ్యాపార లావాదేవీలు జరిగే అవకాశాలు ఉన్నాయని స్థానిక వ్యాపారులు పేర్కొన్నారు.





# గడప గడపకు సమస్యలపై నిర్లక్ష్యం వద్దు

## 47వ వార్డు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కె.కె.రాజు

విశాఖపట్నం, జనవరి 10 ప్రభాతవార్త



గడప గడపకు సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి రూపకల్పన చేశారని గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి నేరుగా తెలుసుకుంటున్న సమస్యలపై నిర్లక్ష్యం వద్దని సచివాలయ సిబ్బందికి కె.కె.రాజు సూచించారు. ఈమేరకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 47వ వార్డు చంద్రగిరినగర్, అరుంధతినగర్, తదితర ప్రాంతాల్లో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె.రాజు 47వ వార్డు కార్పొరేటర్ కంటిపాము కామేశ్వరితో కలిసి మంగళవారం ఉదయం పర్యటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు. ఈ సందర్భంగా కె.కె.రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి



వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు కులమతాలకు, రాజకీయాలకు అతీతంగా నిష్పక్షపాతంగా అందాలనే ఉద్దేశంతో పని చేస్తున్నారని అన్నారు. సంక్షేమ ఫలాలు గడపగడపకు అందుతున్నాయా లేదా అని లబ్ధిదారుల వద్ద నుంచి ప్రజా ప్రతినిధులు నేరుగా అడిగి తెలుసుకునేందుకు వారి సమస్యలను వినతుల రూపంలో తీసుకునేందుకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కె.వెంగళరావు, యాత కార్పోరేషన్ చైర్మన్ పిల్లి సుజాత, డైరెక్టర్స్ రాయుడు శ్రీను, నూకరాజు, దిడ్డి రమేష్, 47 వార్డు నాయకులు వసంతల అప్పారావు, కోరిబిల్లి విజయ్, రాఘవులు, ముక్క రమణ, చందు, గురువోజీ, సురేష్, నర్సింగ్, సాగర్, రమేష్, భోగేష్, అనిల్, జె.కుమార్, రాజు, సంతోషి, అనసూయ, సీనియర్ నాయకులు సిద్ధార్ధ కె.వి.బాబా, కె.చిన్న, షేక్ బాబ్జి, అధికారులు, సిఓలు, ఆర్‌పిలు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# చదువుతో పాటు ఏదో ఒక కళలో రాణించాలి

## డాక్టర్ జహీర్ అహ్మద్



జగదాంబ, జనవరి 10, ప్రభాతవార్త

శ్రీస్వామి వివేకానంద 160వ జయంతి ఉత్సవాల సందర్భంగా విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిధిగా హాజరైన సంఘసేవకులు డాక్టర్ జహీర్ అహ్మద్ మాట్లాడుతూ విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసేందుకు ఇటువంటి పోటీలు దోహదపడతాయన్నారు. ఈ పోటీల్లో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొని చిత్రలేఖనాలు వేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అద్యక్షుడు సూరాడ అప్పారావు, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలను సందర్శించిన జాయింట్ సెక్రటరీ

ఆరిలోవ, జనవరి 10, ప్రభాతవార్త

శ్రీకృష్ణాపురం గురుకులం పాఠశాల, కళాశాలలో ఆదివారం విద్యార్థుల మధ్య జరిగిన ఘర్షణ నేపథ్యంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల సెక్రటరీ ఆర్ పావనమూర్తి ఆదేశాలు మేరకు మంగళవారం జాయింట్ సెక్రటరీ సంజీవరావు సందర్శించారు. ముందుగా ఆయన సంఘటన జరిగిన ప్రదేశాన్ని విద్యార్థులు ఉండే వసతి గృహాలను పరిశీలించారు. అనంతరం ఆయన గురుకుల పాఠశాల జిల్లా సమన్వయకర్త రూపావతి, పాఠశాల ప్రిన్సిపాల్ ఫ్లోరెన్స్, దాడికి పాల్పడిన విద్యార్థుల తల్లిద ండ్రులు, విద్యార్థులు, సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. దాడికి గల కారణాలను వేర్వేరుగా పిలిచి విచారించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇక్కడ జరిగిన సంఘటన పై ఉన్నతధికారులకు నివేదిస్తామన్నారు. ఉన్నధికారుల నిర్ణయం మేరకు విద్యార్థులపైనా, సిబ్బందిపైనా చర్యలు తీసుకుంటామన్నారు. పాఠశాలలో పరిస్థితులు చక్కబడేవరకు పాఠశాల ఆవరణలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసులను కోరనున్నట్లు తెలిపారు.

# అపోలోలో ఫుట్ క్లబ్ ఏర్పాటు

ఆరిలోవ, జనవరి 10, ప్రభాతవార్త



ఆరిలోవ అపోలో హాస్పటల్స్ లో మంగళవారం ఫుట్ క్లబ్ ఏర్పాటు చేసి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో డాక్టర్ రవిచంద్ర మాట్లాడుతూ ఫుట్ క్లబ్ అనేది పుట్టుకతో సంభవించు వంకర పాదాలని, ఇది నవజాత శిశువులపైన ప్రభావితమవుతుందన్నారు. చిన్నారులలోని ఈ శారీరక ఇబ్బందితో పాటు, వారి తల్లిద ండ్రులు అనుభవించు మానసిక బాధ అధికంగా ఉంటుందన్నారు. అలాంటి చిన్నారుల కోసమే ఈ ఫుట్ క్లబ్ ను ఒక స్వీయ సహాయక వర్గంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ విధంగా వంకర పాదాలతో జన్మించిన పిల్లలకు వైద్యం అందించడం వలనేకాక్ట్లే, అసాధారణ పాదం స్థితి కారణంగా వారు కొన్ని పనులు చేయలేరన్నారు. గత ఏదాది ఆరిలోవ అపోలోలో వంకర పాదాల సవరణ చికిత్సను విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. బాల్యంలోనే వంకర పాదాలకు చికిత్స చేయించుకున్న 12 ఏళ్ళ బాలిక సాధారణ స్థితి కలిగి ఈ కార్యక్రమంలో పాల్గొనడం విశేషం. క్లబ్ ఫుట్‌తో బాధపడుతున్న పిల్లల తల్లిదండ్రులకు ప్రేరణను, ఓదార్పుని అందించారు. ఈ సదస్సులో అపోలో సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్ అండ్ హెచ్.ఓ.డి. డాక్టర్ అబ్దుల్ డి ఖాన్, డాక్టర్ ఉదయ్‌కుమార్, డాక్టర్ నవీన్ పల్లా , కె.జి.హెచ్ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# అపోలోలో అతిక్లిష్టమైన అంగవైకల్య ఎముకల సవరణ శస్త్ర చికిత్స






ఆరిలోవ, జనవరి 10, ప్రభాతవార్త

ఆరిలోవ హెల్త్‌సిటీ ప్రాంగణంలో గల అపోలో హాస్పటల్స్‌లో సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్ అండ్ హెచ్.ఓ.డి. డాక్టర్ అబ్దుల్ డి ఖాన్ పర్యవేక్షణలో అరుదైన, అతిక్లిష్టమైన అంగవైకల్య ఎముకల సవరణ శస్త్ర చికిత్స నిర్వహించినట్టు ఓ ప్రకటనలో తెలిపారు. 52 ఏళ్ళ మహిళకు ఎడమ పాదం అన్ని వేళ్ళ వైకల్యంతో ఉండటంతో ఎంఆర్ఐ స్కాన్ చేయుగా చిటికెన వేలు ఇన్ఫెక్షన్ అయినట్లు వైద్యులు నిర్ధారించారు. స్క్రైయిన్స్ జై విధానం (వెక్స్టెన్సర్ స్నాయువు విడుదల, ఎముక ఎక్సిషన్ మరియు ఎక్స్టెన్సర్ టెనోడెసిస్) హౌస్మెన్ విధానం (ఫ్లెక్సర్ స్నాయువును ప్రాక్సిమల్ ఫాలాంక్స్‌కు బదిలీ చేయడం) ద్వారా వేలు సరిచేశారు. అన్ని వేళ్ళ వైకల్యాన్ని పూర్తిగా సరి చేయడం మరియు ఇన్ఫెక్షన్ సోకిన చిన్న వేళ్ళ ఎముకను తొలగించినట్లు తెలిపారు. శస్త్ర చికిత్స జరిగిన మరుసటి రోజునే రోగి పూర్తిగా కోలుకొని డిశ్చార్జ్ అయ్యారు. ఆంధ్ర రాష్ట్రంలోనే స్క్రైయిన్స్ జై మరియు హౌస్మెన్ విధానం ద్వారా అన్ని వేళ్ళ వైకల్యాన్ని సరిచేయటం ఇదే తొలిసారని డాక్టర్ అబ్దుల్ డి ఖాన్ తెలిపారు. రోగి కుటుంబసభ్యులు డాక్టర్ ఖాన్ మరియు అపోలో యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# స్మార్ట్‌సిటీ లయన్స్‌క్లబ్ నూతన అధ్యక్షుడిగా ఎం.త్రినాధరావు

జగదాంబ, జనవరి 10, ప్రభాతవార్త



విశాఖపట్నం స్మార్ట్‌సిటీ లయన్స్‌క్లబ్ నూతన అధ్యక్షుడిగా ఎం.త్రినాధరావు నియమితులయ్యారు. మంగళవారం సాయంత్రం డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎం.ఉమామహేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో లయన్ పిడిజి వెలగపూడి ఉమామహేశ్వరరావు నూతన పాలకవర్గాన్ని ప్రకటించారు. ఎం.త్రినాధరావు అధ్యక్షుడిగాను, వి.వల్లీకుమారిని కార్యదర్శిగా, బి.సత్యనారాయణరావును కోశాధికారిగా నియమించారు. వీరితోపాటు పలువుర్ని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డా.వి.గోపాలరావు, సెకండ్ వైస్‌డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎస్ఎవిఎస్ఎస్ ప్రసాద్, రీజియన్ చైర్‌పర్సన్ పి.శారద జోనల్‌చైర్‌పర్సన్ ఎస్.రోహిణిరాజు, న్యాయవిభాగ చైర్మన్ ఎస్ఎస్ఎస్ఆర్‌రాజు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు త్రినాధ్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో గౌరవబాధ్యతల్ని కల్పించిన లయన్స్ క్లబ్ గౌరవ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.

# 19న సికింద్రాబాద్ నుంచి వందే భారత్ రైలు ప్రారంభం

విశాఖపట్నం, జనవరి 10, ప్రభాతవార్త



తెలుగు రాష్ట్రాల ప్రజలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తోన్న వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలుకు సంబంధించి కీలక అప్‌డేట్ వచ్చింది. వందే భారత్ రైలు సికింద్రాబాద్-విశాఖపట్నం, విశాఖపట్నం-సికింద్రాబాద్ మధ్య నడవనున్నట్టు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. ఈ రైలును సికింద్రాబాద్ నుంచి ఈనెల 19న ప్రధాని నరేంద్రమోదీ ప్రారంభించనున్నట్టు తెలిపారు. సికింద్రాబాద్ నుంచి బయలుదేరి ఈ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు వరంగల్, ఖమ్మం, విజయవాడ, రాజమండ్రి మీదుగా విశాఖపట్నం చేరుకుంటుందని ఆయన పేర్కొన్నారు. చెన్నైలోని ఇంటిగ్రేటెడ్ కోచ్ ఫ్యాక్టరీ (ఐసీఎఫ్)లో తయారయ్యే వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లకు గరిష్టంగా 180 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే సామర్థ్యం ఉందని ఇవి ఇప్పటివరకు నాలుగు పట్టాలెక్కాయన్నారు. అయిదోది మైసూర్-బెంగళూరు-చెన్నై రైలు గతేడాది నవంబర్ 10న పట్టాలు ఎక్కిందని దక్షిణ భారతానికి ఇదే తొలి రైలు. ఆరో వందేభారత్ ఎక్స్‌ప్రెస్ తెలుగు రాష్ట్రాల మధ్య సేవలందించనుందన్నారు.

# జర్నలిస్టులు సమాజ ప్రగతి సాధకులు

## -ఘనంగా ముగిసిన పాత్రికేయుల క్రీడా సంబరాలు

## -విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన నగర కమిషనర్ శ్రీకాంత్, మేయర్



విశాఖపట్నం, జనవరి 10, ప్రభాతవార్త

సామాజం కోసం నిరంతరం అంకితభావంతో విధులు నిర్వహించే జర్నలిస్టులు క్రీడల్లో కూడా అదే స్ఫూర్తితో పాల్గొనడం అభినందినాయమని నగర పోలీస్ కమిషనర్ సి హెచ్ శ్రీకాంత్ కొనియాడారు. సమాజం కోసం పాటుపడే జర్నలిస్టులు సమాజ ప్రగతి సాధకులగా సీపీ అభివర్ణించారు. వైజాగ్ జర్నలిస్టులు ఫోరం, సిఎంఆర్, ఇంటర్ మీడియా స్పోర్ట్స్ మీట్‌లో భాగంగా సుమారు పది రోజుల పాటు నిర్వహించిన పాత్రికేయుల క్రీడలు ముగింపు వేడుకల్లో పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ నగర శాంతిభద్రతల పరిరక్షణలో జర్నలిస్టులు అందిస్తున్న సహకారం ప్రశంసనీయమన్నారు. పోలీసులతో సమానంగా విధులు నిర్వహించే జర్నలిస్టులు క్రీడల్లో కూడా పాల్గొనడము వల్ల వారి శారీరక దేహదారుఢ్యం మెరుగుపడుతుందన్నారు. అంతేకాకుండా మానసిక ప్రశాంతత లభిస్తుంది అన్నారు. విశాఖ నగరంలో నేరాలు గణనీయంగా తగ్గ ముఖం పట్టాయని ఇది సమిష్టికృషిగా సీపి పేర్కొన్నారు. వైజాగ్ జర్నలిస్టుల ఫోరం చేపట్టిన క్రీడా సంబరాలు విజయవంతంగా ముగియడం అందులో తాను భాగస్వాముల కావడం సంతోషం కలిగించింది అన్నారు. పోటీల్లో పాల్గోన్న జర్నలిస్టులు అందరూ విజేతలేనన్నారు. ఒకరు ఓడితేనే మరొకరు విజయం సాధించడానికి అవకాశం కలుగుతుంది అన్నారు. గౌరవ అతిధిగా హాజరైన నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి మాట్లాడుతూ జర్నలిస్టులు ఆరోగ్యంగా ఉంటేనా సమాజం కూడా మెరుగ్గా ఉంటుందన్నారు. ఈసంబరాల్లో సంతృప్తి కలిగించిందన్నారు. ఈకార్యక్రమానికి అధ్యక్షత వహించిన వైజాగ్ జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా క్రమం తప్పకుండా జర్నలిస్టుల క్రీడా సంబంరాలు నిర వ్వహిస్తున్నామన్నారు. విద్యా వైద వ్యంతో పాటు జర్నలిస్టుల క్రీడలకు అత్యధిదక ప్రాధాన్యత నిస్తున్నట్లు చెప్పారు. పది రోజుల పాటు 22కేటగిరిలలో స్పోర్ట్స్ మీట్‌ను విజయవంతంగా ముగించామన్నారు. విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన నగర పోలీస్ కమిషనర్ జర్నలిస్టుల క్రీడల్లో విజేతలుగా నిలిచిన వారికి నగర పోలీస్ కమిషనర్ శ్రీకాంత్ బహుమతలు ప్రధానం చేశారు. వీడియో జర్నలిస్టులు జట్టు విన్నర్స్‌గా నిలవగా ఆంధ్రజ్యోతి జట్టు రన్నర్‌గా, సాక్షి ఆంధ్రప్రభ జట్లు మూడో స్థానంలో సంయుక్త విజేతలను వీరు అభినిందించారు. ఈ సందర్భంగా విజేతలుగా నిలిచారు. ఇండోర్ గేమ్స్ విజేతతకు మేయర్ హరివెంటకుమారి కంచర్ల సినీ హీరో ఉపేంద్ర లు బహుమతులు అందజేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించాయి. ఉపాధ్యక్షులు నాగరాజు పట్నాయక్ స్వాగతం పలికారు. సింహాద్రి నాధుడు జ్ఞాపికలు శ్రీనుబాబు అందజేసి అతిధులను సత్కరించారు. విశాఖ స్పోర్ట్స్ జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు ఉమాశంకర్‌బాబు చైర్మన్ నరసింహారావు, కోశాధికారి బాస్కర్, టిటిఐ భాస్కర్ కార్యవర్గం సభ్యులు ఎమ్మెస్సార్ ప్రసాద్, డి గిరిబాబు, వరలక్ష్మి, ఇరోతి ఈశ్వరరావు, మాధవరావు, శేఖర్‌మంత్రి , దివాకర్ గయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాశ్యప్ విద్యాసంస్థలో ఆకట్టుకున్న సంక్రాంతి సంబరాలు



విశాఖపట్నం, జనవరి 10, ప్రభాతవార్త

రామాటాకీస్ డౌన్‌రోడ్డులో శ్రీనగర్‌లో గల శ్రీ కాశ్యప్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు సంప్రదాయ వస్త్రాలతో పండుగ వాతావరణాన్ని తీసుకువచ్చారు. రంగు రంగుల ముగ్గులు వేసి గొబ్బిలతో కళాశాల ఆవరణ సుందరంగా తయారు చేసారు. బోగి మంటలు హరిదాస్ గీతాలతో విద్యార్థులంతా ఆనందడోళికల్లో ఉత్సవాలను నిర్వహించారు. బోగిమంటలు వేసి నృత్యాలు చేశారు దీంతో పాటు పల్లె వాతవరణం తలపించే సుందరమైన నమూనలను తయారు చేశారు. విద్యార్థులకు కళాశాల కరస్పాండెంట్ టిఆర్ఎస్ వర్మ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ నారాయణ మూర్తి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి సత్యనారాయణ, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

# యువతకు యువశక్తి కోసం ప్రసారం చేస్తున్న రమాదేవి

అగనంపూడి, జనవరి 10, ప్రభాతవార్త



నిరుద్యోగం ఉత్తర వెనుకబాటుకోసం జరగబోయే యువశక్తి కార్యక్రమంకోసం శ్రీచైతన్య జూనియర్ కాలేజ్ విద్యార్థిని విద్యార్థులకు వివరిస్తున్నారు. అగనంపూడి, కూర్మన్నపాలెం పరిధిలో విద్యార్థులకు ప్రతి ఒక్కరు పవన్‌కళ్యాణ్ పాల్గొనే ఆ సభకు తరలివచ్చి తమ యొక్క సమస్యలను తెలయచేయాలని పెందుర్తి నియోజకవర్గం నాయకులుగొన్న రమాదేవి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు, ప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అగనంపూడి సెంటర్లో 36 గంటలు నిరాహారదీక్ష ప్రారంభం



అగనంపూడి, జనవరి 10, ప్రభాతవార్త

అగనంపూడి సెంటర్లో విశాఖ ఉక్కు నిర్వాసితుల ఐక్య సంఘం విశాఖ ఉక్కు నిర్వాసితుల కాంట్రాక్టర్ లేబర్‌యూనియన్ ఆధ్వర్యంలో విశాఖ ఉక్కుకర్మాఆరం ప్రవేటీకరణకు వ్యతిరేకంగా మంగళవారం ఉదయం 6 గంటల నుండి బుధవారం సాయంత్రం 6 గంటల వరకు 36 గంటలు నిరాహారదీక్ష జరుగుతుంది. మంగళవారంఉదయం 6 గంటలకు ఐఎన్‌టిసి జనరల్ సెక్రటరీ మంత్రి రాజశేఖర్, అధ్యక్షులు నీరుకొండ రామచంద్రరావు, ఎడిసి చైర్మన్ బలరెడ్డి సత్యనారాయణ, జివిఎంసి 85వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కర్రి దేశేంద్ర, 85వ వార్డు జనసేన పార్టీ ఇన్‌చార్జి గవర సోమశేఖర్ వైఎస్సార్‌సిపి నాయకులు జనపరెడ్డి నర్సింగరావు, టిఎన్టీయుసి సీనియర్ నాయకులు కరణం సత్యారావు, ఎఐటియుసి నాయకులుగంతకోరు అప్పారావు, ఐఎన్‌టియుసి నాయకులు దానబాల పైడికొండ స్టీల్‌ఆపల ఒట్ యూనియన్ నాయకులు కేజరంధామయ్య, 79వ వార్డు తెలుగు యువత అద్యక్షులు కరణం జగదీష్ నిరాహారదీక్ష కూర్చున్నవారికి పూలదండ కండువా వేసి అభినందనలు తెలిపారు. అనంతరం వారు నిర్వాసితుల డిమాండ్‌లతో కూడిన పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడుతూ ఎంతోమంది త్యాగాలు చేసి తెలుగువారి ఆత్మ అభిఆనంతో ఆవిర్భవించిన విశాఖ ఉక్కు కర్మాగారాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రైవేటు పరం చేయడానికి ప్రతిపిదనలు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. పలువురు నాయకులు మాట్లాడతూ కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని, ఆర్‌కార్డుదారులకు పర్మినెంట్ ఉద్యోగాలు ఇవ్వాలని, ఉద్యోగాలు ఇచ్చేవరకు ఆర్‌కార్డు కుటుంబాలకు జీవనభృతికి నెలకు 25 వేల రూపాయలుఇవ్వాలని లేనియెడల స్టీల్‌ప్లాంట్ మీకు భూములు ఆర్‌కార్డు వారికి ప్రభుత్వం పంపిణిచేయాలని కోరుతూ 36 గంటలునిర్వాసితులు నిరాహారదీక్ష చేయడం శుభపరిణామని అన్నారు. విశాఖ ఉక్కు నిర్వాసిత కాంటాక్ట లేబరే యూనియన్ నాయకులు డిఎస్‌వి.నర్సింగరావు, సభాధ్యక్షతన జరిగిన క్యాక్రమంలో అగనంపూడి ఆర్టికల్చర్ సొసైటీ అధ్యక్షులు నెల్లి శ్రీనివాసరావు, ఉక్కువ నిర్వాసిత నాయకులు జిన రామకృష్ణ, జి.చిన్న ఎన్.అప్పలరాజు, కె.నూక అప్పారావు, ఎం.శ్రీను, ఎం.అప్పలరాజు, జి.అప్పలకొండ, ప్రజా సంఘాల నాయులు శ్రమ శక్తి ఆటోయూనియన్ ఉక్కు నిర్వాసితులు పాల్గొన్నారు.

# చంద్రబాబును, నారా లోకేష్‌ను కలిసి ఆశీస్సులు తీసుకున్న కోట్ని బాలాజీ

విశాఖపట్నం, జనవరి 10, ప్రభాతవార్త





కోట్ని బాలాజీ జన్మదినం సందర్భంగా మంగళవారం ఉదయం హైదరాబాద్‌లోని మాజీ సీఎం తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడ్ని, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ లను ఉభయులను కలిసి తన జన్మదినం సందర్భంగా వారి ఆశీస్సులను తీసుకున్నారు.

# పీవీ చలపతిరావు కార్మిక సంఘం నాయకునిగా, ఎమ్మెల్సీగా రాష్ట్ర రాజకీయాల్లో చెరగని ముద్ర వేశారు

## బ్రాండిక్స్ సంస్థ భారతీయ భాగస్వామి దొరైస్వామి



విశాఖపట్నం, జనవరి 10, ప్రభాతవార్త

బిజెపీ సీనియర్ నాయకులు పీవీ చలపతిరావు కార్మిక సంఘం నాయకునిగా ఎమ్మెల్సీగా రాష్ట్ర రాజకీయాల్లో చెరగని ముద్ర వేసారని బ్రాండిక్స్ సంస్థ భారతీయ భాగస్వామి దొరస్వామి అన్నారు. వారు భౌతికంగా దూరం అయినా ఆయన అందించిన రాజకీయ విలువలు ఆరద్యనీయంగా నిలుస్తాయని అన్నారు. విశాఖలోని పీవీ చలపతిరావు ఇంటికి వెళ్లి ఆయన కుమార్డు ఉత్తరాంధ్ర పట్టభద్రులు ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్ ని కుటుంబ సభ్యులను కలిసిన దొరస్వామి తన ప్రగాడ సానుభూతిని సంతాపాన్ని తెలియజేసారు. ఈసందర్భంగా పివి చలపతిరావు చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దొరస్వామి మాట్లాడుతూ ఎమర్జెన్సీ రోజుల్లో చలపతిరావు చేసిన పోరాటం నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని కోరుకున్నారు.

# విశాఖ శారదాపీఠాన్ని సందర్శించిన పేడాడ కుటుంబం

విశాఖపట్నం, జనవరి 10, ప్రభాతవార్త



విశాఖ శారదాపీఠాన్ని వైసీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి సందర్శించారు రాజశ్యామల అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పీఠ ప్రాంగణంలోని దేవతా మూర్తుల ఆలయాలను సందర్శించారు. అనంతరం విశాఖ శ్రీ శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర స్వామి, విశాఖ శ్రీ శారదా పీఠం ఉత్తరాంధ్రికారి స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామిని కలిసి స్వామి వారి ఆశీస్సులు అందుకున్నారు.

# సంక్రాంతి శోభ సంతరించుకున్న కేజీహెచ్

## రూపాకుల రవికుమార్ రాజీవ్ గాంధీ మానవసేవ అవార్డు గ్రహీత




విశాఖపట్నం, జనవరి 10, ప్రభాతవార్త

కేజీహెచ్‌లో నర్సింగ్ స్టాఫ్ట్ మరియు ఇతర విభాగాల మహిళల ఉద్యోగులు సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రూపాకుల రవికుమార్ మాట్లాడుతూ కేజీహెచ్‌లో సంక్రాంతి లక్ష్మీ ముందాగానే వచ్చింది అని అన్నారు. తెలుగు వారి పెద్ద పండుగ సంక్రాంతి అని నవధాన్యములతో, నవ పిండి వంటలతో సంక్రాంతి లక్ష్మీని ఆహ్వానిస్తారని ఇది రైతుల పండుగ అని, రైతులు తమ సంవత్సర కష్టఉను ఈ పండుగను ఘనంగా జరుపుకుంటారని గ్రామాలలో కోడి పందెములు, ఎడ్ల పందెములు, పోటీలు నిర్వహించి కొత్త అల్లుళ్లను ఇంటికి ఆహ్వానించి వస్త్రములను బహుకరించి ఘనంగా జరుపుకుంటారని అన్నారు. ఈ ముగ్గుల పోటీకి న్యాయం నిర్ణయితగా ఆర్ఎంఒ డాక్టర్ అరుణ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ సిబ్బంది డి లక్ష్మి, ఎం ప్రశాంతి, పి వరలక్ష్మి, పి ఉషారాణి, కరాటే శ్రీను, అధిక సంఖ్యలో నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు సంయమనంతోనే ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

## బాలల హక్కుల కమిషన్ సభ్యులు సీతారాం

ఆరిలోవ, జనవరి 10, ప్రభాతవార్త




విద్యార్థులు ఎంత ఎక్కువ సంయమనం పాటించి ముందుకెళితే అన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం అన్నారు. ఈ మేరకు మంగళవారం శ్రీకృష్ణాపురం గురుకులం పాఠశాలను సందర్శించారు. ఆదివారం విద్యార్థుల మధ్య జరిగిన తగదా నేపథ్యంలో పాఠశాలల జిల్లా సమన్వయకర్త ఎస్. రూపావతి, పాఠశాల ప్రిన్సిపాల్ ఫ్లోరెన్స్, ఆరిలోవ సీ.ఐ. ఇమ్మాన్యుయేల్‌రాజు, విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చక్కటి ఆశయాలతో రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పరించిన ఇటువంటి గురుకుల పాఠశాలల్లో సంయమనం పాటించకపోవడం, విద్యార్థులు మధ్య సోదరభావం లేకపోవడం వంటి అంశాలను తాను గ్రహించానన్నారు. ఈ అంశాలన్నింటినీ ప్రభుత్వం దృష్టికి నివేదిక రూపంలో అందించనున్నట్లు తెలిపారు. చిన్న చిన్న అంశాలతో గొడవలకు దిగి చక్కని గురుకులాలను ప్రతిష్టను తెలిసీ తెలియని మిడి మిడి జ్ఞానంతో మసకబారేలా చేయడం తగదని హితవు పలికారు.

# మానవత దృక్పధంతో తన ఉనికిని చాటుకున్న ఆర్థోపెడిక్ సర్జన్ డా.మనోజ్‌కుమార్

## -సికిల్ సెల్ అనీమియా వ్యాధి నుంచి విముక్తి కలిగించిన డాక్టర్ మనోజ్

## - శివ కుటుంబకులచే డా.మనోజ్‌కు ఘన సన్మానం

విశాఖపట్నం, జనవరి 10, ప్రభాతవార్త



విశాఖలో శ్రీ శివాని మల్టీస్పెషాలిటీత హాస్పిటల్ ఆర్థోపెడిక్ సర్జన్ డి మనోజ్‌కుమార్ మానవతా దృక్పధంతో నిరుపేద అయిన నిమ్మకాయల శివ అనే యువకుడిని ఆరోగ్య వంతుడిగా మార్చారు. విజయనగరం జిల్లాలో మారుమూల ప్రాంతం దుంపల కొత్తూరు గ్రామానికి చెందిన 24 సంవత్సరాలు గల నిమ్మకాయల శివ చిన్నప్పటి నుంచి జాండిస్‌తో బాధ పడుతున్నాడు. అనారోగ్యంతో నడవలేకపోవడం వల్ల జాండిస్ ఉండటం వలన ప్రాణాలకు ప్రమాదం ఉందని డాక్టర్లు ఎవరు కూడా ముందుకు రాలేదు ప్రాణాపాయం ఉందని చెప్పగానే గత కొన్ని సంవత్సరాలుగా కుటుంబీకులు కూడా తీవ్ర మనస్థాపానికి గురైన గత సంవత్సరం నిమ్మకాయల శివ అమ్మ చనిపోవడం జరిగింది. తరువాత విశాఖ శ్రీ శివాని మల్టీ స్పెషలిస్ట్ హాస్పిటల్‌లో శివను జాయిన్ అవ్వడం జరిగింది. ఆర్థోపెడిక్ సర్జన్ మనోజ్, హాస్పిటల్ మేనేజర్ డి.అనిల్‌కుమార్ నిమ్మకాయల శివ కుటుంబీకులకుధైర్యాన్ని కలిగించి ఆరోగ్యశ్రీతో చికిత్స కొనసాగిస్తూ మిగిలిన ఖర్చులను డా.మనోజ్ హాస్పిటల్ యాజమాన్య భరించడం జరిగిందన్నారు. ఆరోగ్యవంతుడుడిని చేసిన శుభ సందర్భంలో డా.మనోజ్‌కుమార్‌ను ఘనంగా కుటుంబీకులు సన్మానం చేశారు. ఈ సందర్భంగా డా.మనోజ్ మాట్లాడుతూ సికిల్ సెల్ అనీమియా ద్వారా రక్తస్రావం తగ్గి తుంటి తాలూకా ఎముక అరుగుదల సహజంగా కనిపిస్తుంది అని తెలిపారు. సికిల్ సెల్ అనిమియా యాక్టివ్‌గా మేనేజ్ చేస్తూ దానికితో పాటు లివర్ ఫంక్షన్ అభివృద్ధి చేస్తూ తుంటి మార్పిడి చేయడం జరిగింది. తుంటి మార్పిడి చేసిన తర్వాత నిమ్మకాయల శివ ఎవరి సహాయం తీసుకోకుండా నడవడం, తన పని తాను చేసుకోవడం చూసి కుటుంబీకులు ఆనందంలో తేలిఆడుతూ డాక్టర్‌కి రుణపడి ఉంటామని తెలిపారు.

## రమణాజీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్యాన్సర్ పరీక్షలు



చోడవరం, జనవరి 10 ప్రభాతవార్త

రమణాజీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక ఉషోదయ డిగ్రీ కళాశాల వద్ద హోమియో బాబా క్యాన్సర్ రీచార్జ్ ఆధ్వర్యంలో మంగళవారం క్యాన్సర్ పరీక్షలు నిర్వహించారు. వైద్య శిబిరం నిర్వహించి 59 మందికి పరీక్షలు నిర్వహించారు. క్యాన్సర్ రోగాన్ని ముందుగా గుర్తించినట్లయితే నివారణ సాధ్యమవు తుందని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉషోదయ డిగ్రీ కళాశాల చైర్మన్ జే రమణాది, డా.తరుణ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## సిసి రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్



నర్సీపట్నం జనవరి 10 ప్రభాతవార్త

నర్సీపట్నం మున్సిపాలిటీ పెదబొడ్డేపల్లి 13వ వార్డులో గల మున్సిపల్ కార్యాలయానికి వెళ్లే దారిలో రూ.13.50 లక్షలతో నిర్మాణమైన సిసి రోడ్డును మంగళవారం నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపాలిటీలో అన్ని వార్డులు సమన్యాయంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. వార్డుల్లో మౌలిక సదుపాయల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. అనంతరం రోడ్డుకు ఇరువైపులా మొక్కలను నాటారు. చైర్ పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి, వైస్ చైర్మన్లు గొలుసు నరసింహమూర్తి, తమరాస అప్పల నాయుడు, కౌన్సిలర్లు బోడపాటి సుబ్బలక్ష్మి, వైసిపి పట్టణ అధ్యక్షులు ఏకా శివ, కమిషనర్ కనకారావు, కోఆప్షన్ మెంబర్ షేక్ రోజా తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి : నర్సీపట్నం రూరల్ సిఐ రమణయ్య



నర్సీపట్నం జనవరి 10 ప్రభాతవార్త

సంక్రాంతి పండుగను ప్రజలు ఆనందోత్సవాల మధ్య కుటుంబ సభ్యులతో జరుపుకోవాలని నర్సీపట్నం రూరల్ సి.ఐ రమణయ్య సూచించారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సంతోషంగా ఉండాలని అన్నారు. జూదం, పేకాట కోడిపందాలు ఆడితే చట్టప్రకారం చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.

## జీవో నెంబర్ 1ను రద్దు చేయాలి



చింతపల్లి జనవరి 10 ప్రభాతవార్త

ఉద్యమాలు పోరాటాల ద్వారానే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టగలమని సిఐటియు అల్లూరి జిల్లా అధ్యక్షులు, బోనంగి చిన్నయ్యపడాల్ అన్నారు. మంగళవారం ఆయన చింతపల్లిల్లో కేంద్రంలో సిఐటియు జెండా ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ సిఐటియు అఖిలభారత మహాసభలు 18 నుంచి 24 వరకు బెంగళూరులో జరుగుతున్నాయన్నారు. దేశవ్యా ప్తంగా అన్ని మండల కేంద్రంలో సిఐటియు జెండా ఆవిష్కరణలు జరుగుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సభలు సమావేశాలు రద్దు చేస్తూ ఇచ్చిన జీవో నెంబర్ 1 కాపీలను దగ్ధం చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను హక్కులను కాలరాశి కార్మికులను నిరాశ్రయులుగా చేస్తూ ఆనందం పొందుతుంటే, రాష్ట్ర ప్రభుత్వం తన వ్యతిరేకతను కప్పిపుచ్చుకునే విధంగా పోరాడే శక్తుల్ని నిలవరించేందుకు జీవో నెంబర్-1 తీసుకొచ్చిందని తెలిపారు. సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి, వేములపూడి రామకృష్ణ, సాగిన చిరంజీవి, రాజేశ్వరి, జ్యోతి, నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

## వాకర్స్ ఇంటర్నేషనల్ న్యూ కేబినెట్ చైర్‌పర్సన్‌గా వంశీ చింతపాటి



మాధవధార, జనవరి 10 ప్రభాతవార్త

వాకర్స్ ఇంటర్నేషనల్ -2023 న్యూ కేబినెట్ చైర్ పర్సన్‌గా చింతలపాటి వంశీ కృష్ణ వర్మని ఆ సంస్థ ప్రకటించింది. ఎంవిపి కాలనీ ఐఐఎం ఆడిటోరియంలో జరిగిన వాకర్స్ ఇంటర్నేషనల్ న్యూ కేబినెట్ సమావేశ సభలో సంస్థ అధ్యక్షులు డా.ఎస్.పి. రవీంద్ర ప్రసంగిస్తూ 1987సం.లో స్వర్గీయ సుంకర ఆళ్వార్ దాస్ నడవండి - నడిపించండి నినాదంతో స్థాపించిన వాకర్స్ ఇంటర్నేషనల్ నేడు దేశ విదేశాల్లో రెండు లక్షలకు పైగా సభ్యులతో 1350 శాఖలుగా విస్తరించిందన్నారు. వాకర్స్ ఇంటర్నేషనల్ 37 సం.చరిత్రలో 2018 సం.లో యూనివర్సల్ యూత్ వాకర్స్ క్లబ్ అధ్యక్షునిగా ప్రారంభమైన వంశీకృష్ణ వర్మ ప్రస్థానం 2019 సం.లో ఇంటర్నేషనల్ కేబినెట్ సర్వీసెస్ డైరెక్టర్‌గా, 2020సం.లో జోనల్ చైర్మన్, 2021-22 సం.లలో చైర్‌పర్సన్‌గా అనతి కాలంలోనే మహాత్మాగాంధీ ఫెలోగా తొలియువ నాయకునిగా ఎదిగిన వంశీని పలు విశిష్ట సేవా పురస్కారాలందించి సంస్థ గౌరవించిందని డా.రవీంద్ర పేర్కొన్నారు. వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఉప్పలపాటి శుభ మాట్లాడుతూ వర్మ నేతృత్వంలో యూనివర్సల్ యూత్ వాకర్స్ బృందం పర్యావరణ-పరిరక్షణ, స్వచ్ఛ భారత్‌లో భాగంగా సముద్ర తీర ప్రాంతంలో 150 మందితో ప్లాస్టిక్ తదితర వ్యర్థాలను తొలగించారన్నారు. గాంధీజీ జయంతిన ఆర్కేబీచ్‌లో వాక్ ఫర్ పీస్ పేరిట 350మంది యువతతో 4కి.మీ మేర భారీ ర్యాలీని అలాగే అనేక కాలుష్యాలతో నిండిపోతున్న భూమాతను కాపాడుకుందాం నినాదంతో సాక్షి నిర్వహించిన పుడమి సాక్షిగా ర్యాలీ, అపోలో, పార్థా డెంటల్, సెవెన్ హిల్స్ తదితర ప్రముఖ హాస్పిటల్స్ సౌజన్యంతో ఉచిత వైద్యశిబిరాల నిర్వహణ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో రక్త దాతలే-ప్రాణదాతలు నినాదంతో రక్తదానం, కేన్సర్ అవేర్నెస్, మహిళల రక్షాకవచం దిశ యాప్ అవేర్నెస్ ప్రోగ్రాం వంటి అనేక సామాజిక సేవాచైతన్య కార్యక్రమాలను వాకర్స్ ఇనర్నేషనల్, మాస్టర్ ఇ.కె. జనకులం ఫౌండేషన్ వంటి పలు స్వచ్ఛంద సేవాసంస్థల సమన్వయంతో తన స్నేహితుల సహకారంతో వంశీ నిర్వహిస్తున్న సేవలు నిరుప మానమైనవని, ఈనాటి యువతకు ఆదర్శనీయమని శుభ అన్నారు. కోవిడ్-19 విపత్కర కష్టకాలంలో సీఎం సహాయనిధికి ఆర్థిక సహాయ మందించి ఏపి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి నుంచి ప్రత్యేక ప్రశంసాపత్రాన్ని, రాష్ట్ర గవర్నర్ బిశ్వ భూషన్ హరిచందన్, నాటి హోంమంత్రి సుచరిత, ఎయు విసి డా.పి.వి.జి డి.ప్రసాదరెడ్డి, విశాఖ నగర మేయర్ గొలగాని హరివెంకట కుమారి, డిస్ట్రిక్ట్ కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున, పోలీస్ కమీషనర్ సిహెచ్. శ్రీకాంత్, గత జివిఎంసి కమీషనర్ డా.జి.లక్ష్మీశ నగర ప్రముఖుల ప్రశంసలను వంశీకృష్ణ వర్మ అందుకోవడం విశేషమని వాకర్స్ ఇంటర్నేషనల్ న్యూ కేబినెట్-2023 టీమ్ వంశీని అభినందించింది.

## సీతం కళాశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు



మాధవధార, జనవరి 10 ప్రభాతవార్త

స్థానిక గాజులరేగలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు జరిగాయి. మంగళవారం జరిగిన సంక్రాంతి సంబరాలలో విద్యార్థులనుద్దేశించి డైరెక్టర్ మజ్జి శశిభూషణరావు ప్రసంగిస్తూ భావితరాలకు సంక్రాంతి శోభతో ముడిపడిన తెలుగు వారి జీవన విధానాన్ని తెలియపరిచేందుకే ఈ వేడుకలు నిర్వహించినట్టు వారు తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డా.డి.వి. రామ్మూర్తి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అంటే కేవలం వేడుకలు మాత్రమే కాదని ఇది గొప్ప సంప్రదాయమని అన్నారు. కళాశాల డైరెక్టర్ మజ్జి శశిభూషణరావు తెలుగు అమ్మాయి -తెలుగు అబ్బాయి, రంగోలి, గాలిపటాల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను అంద జేశారు. దివ్యాంగుల పాటల ప్రదర్శనలు, నృత్యప్రదర్శనలు, సీతం విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఎంతో ఆకట్టుకున్నాయి. డైరెక్టర్ మజ్జి శశిభూషణ రావు సతీమణి అనురాధ బొత్స పూజిత సత్య డిగ్రీ పిజి కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం.వి.సాయి దేవమణి, సీతం అధ్యాపక బృందం, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## అవినీతి అడ్డాగా మారిన పాడేరు ఐటీడీఏ .. 23వ రోజు రిలే నిరాహార దీక్షలు



పాడేరు,జనవరి10,ప్రభాతవార్త

పాడేరు ఐటీడీఏ ముందు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు 23వ రోజుకు చేరుకుంది. గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు పి.లక్కు మాట్లాడుతూ ఐటిడిఏ అంటేనే ఆదివాసి గిరిజనులందరకు ఒక వేదిక లాంటిదని ఇప్పుడున్న ఐటీడీఏ పీవో వచ్చిన తర్వాత ఐటిడిఏ వ్యాపార కేంద్రంగా మారిపోయిందని ఈ పీవో గిరిజన ద్రోహి గా మిగిలిపోతారని ఈయన వచ్చిన తర్వాత అవినీతికి తావు లేకుండా పోయిందని ఈపీఓ వచ్చి న తర్వాత ఐటీడీఏ అవినీతి అడ్డాగా మారిపోయిందన్నారు. 90% సబ్సిడీలు ఇచ్చే వ్యవసాయ పరికరాలు పవర్ టిల్లర్స్ ఆయిల్ ఇంజిన్, మినీ పవర్ టిల్లర్, తర్పలిన్స్ సబ్సిడీ పేరుతో అదనపు రుసుములు తయారుచేసి వ్యాపారం చేస్తున్నారని గిరిజనలు పండిస్తున్న కాఫీ పై వ్యాపారం పెట్టి బయట వ్యక్తులు రాకుండా అడ్డుకుంటూ, రేటు పెంచకుండా కాఫీ రైతులకు అన్యాయం చేస్తు న్నారని, పీవో సిసిగా పవన్‌ను నియమించుకొని, ఐటీడీఏకు ఆడిందే ఆట పాడిందే పాట అన్న చందంగా సిసి పవన్ ద్వారానే ఐటీడీఏ కార్యకలాపాలు కొనసాగుతుందని, ఐటిడిఏ పీవో గోపాల కృష్ణ, పిఓ సిసి పవన్ కలసి ప్రజా ధనమంతా దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. గిరిజన విద్యార్థుల వరస మరణాలపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, విద్యార్థుల మర ణాలు అరికట్టేందుకు తక్షణమే హెల్త్ అసిస్టెంట్ ఆశ్రమంలో నియమించాలని, గిరిజన ఆశ్రమ విద్యార్థులు మరణాలు అరికట్టేందుకు శాశ్వత పరిష్కార మార్గం చూపాలని, ప్రజా సంఘాలతో సమావేశం ఏర్పాటు చేయాలని, గిరిజన విద్యార్థులు రెండు నెలల వ్యవధి కాలంలోనే ఆరుగురు విద్యార్థులు మరణించిన, అధికారులకు ప్రభుత్వానికి చలనం లేదని, గిరిజనులు, గిరిజన ప్రాంతంలో విద్యార్థుల వరస మరణాలపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ నిర్వహించాలని, పాడేరు ఐటిడిఏ పిఓ రోణంకి గోపాలకృష్ణను సరెండర్ చేసేం తవరకు ఉద్యమం ఆపేది లేదని, ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమం మరింత తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. ప్రజా సంఘాల వేదిక కన్వీనర్ కూడ రాధాకృష్ణ, కో-కన్వీనర్ ప్రభుదాస్, నాయకులు చిన్నరావు, బత్తిరి నరేష్, కంబిడి లతకుమారి, స్వరూప, ముప్వల లక్ష్మణరావు, బుజ్జయ్య తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం





ఎస్.రాయవరం, జనవరి 10, ప్రభాతవార్త

గ్రామాల్లో గల సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతీ ఒక్కరికి అందేలా చర్యలు చేపట్టడానికి రూపొందించిన మహోన్నత కార్యక్రమమే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమమని పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబురావు అన్నారు. మంగళవారం మండలంలోని ధర్మవరం గ్రామంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఆయన స్థానిక ప్రజలను కలుసుకుని వారి సమస్యలను అడిగి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలోని ప్రతీ ఇంటికి వెళ్తూ ప్రభుత్వ పథకాలు అమలుపై చర్చించారు. అధికారులు, నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

పేదల సీఎంను ఓడించేందుకు కంకణం కట్టుకున్న ప్రతిపక్షాలు

## ఎన్ని కుట్రలు పన్నిన జగనే మళ్లీ సీఎం : ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి



గూడెంకొత్తవీధి జనవరి 10 ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి మండలంలో మొండిగడ్డ పంచాయితీ పరిధిలో పలు గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పాడేరు శాసనసభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు ఎంతో మేలు చేస్తున్న మహనీయుడు, ప్రజల ముఖ్యమంత్రి, పేదల పాలిట పెన్నిధి జగనన్నను ఓడించేందుకు పెత్తందారులంతా ఏకమవుతున్నారని ప్రతిపక్షాలపై తీవ్రంగా మండిపడ్డారు. ఎంతమంది ఏకమైనా జగన్మోహన్ రెడ్డి ఒంటరిగానే బరిలో నిలుస్తారని, ఒంటరిగానే విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. జీకేవీధి మండలం మొండిగెడ్డ గ్రామ సచివాలయం పరిధిలోని తొట్లగొంది, చెక్కమది, గుడివాడ బూరుగుపాకలు, కొత్తవాడ గ్రామాలలో గడపగడప తిరుగుతూ ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. గడపగడపకు వెళ్లి ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ఈ మూడున్నరేళ్లలో ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాల అమలు గురించి అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు ఇంకా అర్హులు పొందలేనట్లయితే వారు ఏ విధంగా పొందచ్చున్న విషయాలపై అవగాహన కల్పించారు. స్థానిక సర్పంచ్ అడపా ప్రియాంక హరిబాబు, ఎంపిపి బోయిన కుమారి, వార్డ్ మెంబర్ నారాయణ, జెడ్పిటిసి కిముడు శివరత్నం, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, సీనియర్ నాయకులు అడపా విష్ణుమూర్తి, జీకేవీధి ఎంపిటీసీ పసుపులేటి నాగమణి, వైస్ సర్పంచ్ పొత్తూరు త్రిమూర్తులు, వంచుల సర్పంచు వనపల కాసులమ్మ, నాయకులు వనపల రాజేష్, అంజి, బాలకృష్ణ వార్డ్ మెంబర్ల బాలన్న, సత్యనారాయణ పాల్గొన్నారు.

## రాష్ట్ర కుటుంబ సంక్షేమశాఖ అదనపు డైరెక్టర్ డా.అనిక్ కుమార్ సమీక్ష సమావేశం



పాడేరు, జనవరి10,ప్రభాతవార్త

పాడేరు ఐ.టి.డి.ఏ మీటింగ్ హాల్ నందు పాడేరు డివిజన్‌లోని 3 వైద్య క్లస్టర్లు పాడేరు, ముంచంగిపుట్టు, అరుకు పరిధిలోని 20 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో విధులు నిర్వహిస్తున్న ఎ.ఎన్.ఎంలు, అన్ని కేడర్ల పర్యవేక్షణ వైద్య సిబ్బందితో మాతా శిశు సంక్షేమ కార్యక్రమాలపై రాష్ట్ర కుటుంబ సంక్షేమ శాఖ అదనపు డైరెక్టర్ డా. అనిక్ కుమార్ సమీక్షా సమావేశం నిర్వహించారని అల్లూరి సీతారామరాజు జిల్లా డి.టి.సి.ఓ డా.టి విశ్వేశ్వరరావు తెలియజేశారు. మాతాశిశు మరణాలను అరికట్టేందుకు మాతా శిశువులకు అందిస్తున్న వైద్య సేవలపై క్షుణ్ణంగా పరిశీలించారు. అర్హతకలిగిన వివాహితురాలు 3వ నెలలో గర్భిణిగా నిర్ధారింపబడి నప్పుడు తక్షణమే సంబంధిత వైద్య సిబ్బంది ఎం.సి.హెచ్ పోర్టల్‌లో నమోదు చేసి అప్పటి నుండి 9 నెలలు నిండేవరకు విధిగా వైద్య చెకప్‌లు జరుగునట్లు చర్యలు తీసుకోవాలని వారికి రక్తహీనత మాత్రలు అందించాలని తెలియజేశారు. కాన్పుకు సిద్ధమైనపుడు ప్రభుత్వ ఆసుపత్రిలో సుఖప్రసవం జరిపి తల్లి బిడ్డకు అందించే సేవలు, నిర్దేశించిన సమయానికి వ్యాక్సినేషన్ జరిపి ఆరోగ్యవంతంగా తల్లి బిడ్డకు తీర్చిదిద్దే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అందించే వైద్య పరీక్షలు, వ్యాక్సినేషన్ చికిత్సలను ఎప్పటికప్పుడు ఎం.సి.హెచ్ పోర్టల్‌లో అప్లోడ్ చెయ్యాలని అన్నారు. విధులపై నిర్లక్ష్యం చేయవద్దని అన్నారు. రాష్ట్ర డిప్యూటీ డైరెక్టర్, డెమోగ్రఫీ శివశంఖర్ బాబు, వైద్య పర్యవేక్షణ సిబ్బంది, ఎ.ఎన్.ఎం.లు పాల్గొన్నారు.

## పొలంబడి ప్రాముఖ్యతపై రైతులకు అవగాహన



యలమంచిలి, జనవరి 10 ప్రభాతవార్త

మండలంలో మర్రిపాలెం గ్రామంలో సోమవారం పొలంబడి సమావేశం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో డాట్ శాస్త్రవేత్త డా.గౌరీ మాట్లాడుతూ పొలంబడి ప్రాముఖ్యత, శత్రు, మిత్ర పురుగుల గుర్తింపు, సమగ్ర తెగులు నివారణ, సమగ్ర పోషక నిర్వహణ పద్ధతుల గురించి తెలియజేశారు. రబీలో వరి పంటకు మొవ్వు పురుగు ఆశించినదని రైతులు తెలియజేశారు. దీని నివారణకు కార్టప్ హైడ్రో క్లోరైడ్ వాడాలని తెలియజేశారు. జిల్లా వనరుల కేంద్రం ఎఓ విజేత మాట్లాడుతూ రబీ వరిలో వచ్చే తెగుళ్ళు, పురుగులు గురించి వాటి నివారణ గురించి తెలియజేశారు. పురుగు మందులు, రసాయనిక ఎరువులను అధికంగా వాడకూడదని, ఉత్తర దక్షిణ దిశకు కాలి బాటలు తీసుకొనుట వలన పంట ఆరోగ్యంగా వుంటుందని, తెగుళ్ల తీవ్రతను తగ్గించవచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి సుమంత, ఎఈఓ ప్రసాద్, ఎంపిఈఒ, వివిఎలు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## రోడ్డు తక్షణమే పూర్తి చేయాలని గిరిజన సంఘం డిమాండ్



అరకులోయ జనవరి 10 ప్రభాతవార్త

అరకులోయ మండలంలోని మాదల పంచాయితీ పరిధిలోకి వచ్చే దాబుగుడ, దోమలజోరు, రక్త కండి రోడ్డు సదుపాయంను తక్షణమే ఏర్పాటు చేయాలని గిరిజన సంఘం డిమాండ్ చేసింది. దీనిలో భాగంగా మంగళవారం రోడ్డు వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆయా గ్రామాలకు చెందిన గిరిజనులు మట్టి రోడ్డులో ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం మండల నాయకుడు రామన్న మాట్లాడుతూ 2014లో హుదూద్ తుఫాన్ కారణంగా దోమల జోరు, రక్త కండి గ్రామాలు నష్టపోయాయన్నారు. హుధూద్ తుఫాన్ వలన ఆయా గ్రామాలకు చెందిన గిరిజనులు తమ ఇల్లులు నష్ట పోవడంతో గతంలో టిడిపి ప్రభుత్వం రోడ్డు, ఇళ్లులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. అయితే ఆ గ్రామాలకు రోడ్డు సదుపాయం లేకపోవడంతో ఇప్పటివరకు ఇల్లుల నిర్మాణం జరగలేదని దీంతో అనారోగ్య సమస్య వచ్చినపుడు డోలి మోతలు తప్ప వేరే మార్గం లేదని, గతంలో అనారోగ్యంతో చాలా మంది మరణించడం జరిగిందని తెలిపారు. వెంటనే రోడ్డు పూర్తి చేసి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేయడం జరిగిందన్నారు. సమస్య ఇప్పటికైనా పరిష్కరించాలని లేనియెడల గిరిజనులతో కలిసి పెద్ద ఎత్తున పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. గిరిజన సంఘం పంచాయితీ నాయకులు కే గోపాల్, పి అప్పన్న, పి చిన్న, అప్పన్న దాబుగుడ వార్డు సభ్యులు ఎస్ సొన్ను, గ్రామస్తులు కొండబాబు, సీతారాం, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ హిందీ దినోత్సవం



భీమునిపట్నం, జనవరి 10 ప్రభాతవార్త

పండిట్ నెహ్రూ జీవీఎంసీ హైస్కూల్, భీమిలిలో ప్రపంచ హిందీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తిరుమల శ్రీదేవి సభ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రపం చవ్యాప్తంగా హిందీ భాష గురించి అవగాహన కల్పించడం, హిందీని అంతర్జాతీయ భాషగా ప్రదర్శించడం, ప్రపంచ స్థాయిలో హిందీ భాషను ప్రోత్సహించడం జనవరి 10 యొక్క ముఖ్య ఉద్దేశ్యమని దేవనాగరి లిపిలో వ్రాయ బడిన హిందీ భాషను రిపబ్లిక్ ఆఫ్ ఇండియా రెండో అధికారిక భాషలలో ఒకటిగా భారత రాజ్యాంగ సభచే జరుపుకుంటున్నారన్నారు. ఆదర్శ హిందీ ప్రేమీ మండలి అధ్యక్షులు గంటా నూకరాజు అలాగే ఆదర్శ హిందీ ప్రేమీ మండలి వ్యవస్థాపక అధ్యక్షులు కేవిఎస్ఆర్ కృష్ణారావు హిందీ జాతీయ భాష, అఖండ భారతాన్ని ఏకీ కృతంగా ఉంచడంలో హిందీ భాషదే ప్రముఖ స్థానం అని తెలియజేశారు. విద్యార్థులు, ఉపాధ్యా య సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థులకు వ్యాసరచన పద్య పఠనం, డిబేట్ కండక్ట్ చేయడం జరిగింది. సుమారు 100 మంది విద్యార్థులు ఈ పోటీలో పాల్గొన్నారు.

## నీరు పోయే మార్గాన్ని కప్పి ప్రహరీ గోడ నిర్మించే వ్యక్తిపై జోనల్ కమిషనర్ ఆగ్రహం

భీమునిపట్నం, జనవరి 10, ప్రభాతవార్త

జీవీఎంసీ పరిధి 2వ వార్డు సబ్బివాని పేట ప్రాంతంలో నీరు పోయే మార్గాన్ని మూసివేసిన కానూరి సింహాచలం అనే వ్యాపారి ప్రహరీ గోడ నిర్మించడంపై భీమిలి జోనల్ కమిషనర్ బి.రాము ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్వే నెం. 44/1,2,3,4, చిట్టివలస, 68/3 సంగివలస, 44/7 చిట్టివలస ప్రాంతాలను మంగళవారం స్థల పరిశీలనకు వచ్చిన కమీషనర్ స్థానిక సచివాలయం సిబ్బందిపై ప్లాన్ లేకుండా ప్రహరి గోడకు అనుమతి ఎలా ఇచ్చారని మండిపడ్డారు. స్థలం యజమానికి నోటీసులు జారీ చేయమని ఆదేశించారు. సుమారు 50 ఇళ్ళు వాడిక నీరు వెళ్లకుండా ప్రహరీ నిర్మించారని బాధితులు గుడ్డాల ఎల్లయ్య, పల్లా వెంకట రావు, నమ్మి భాస్కర రావు, నమ్మి సూరి, సి.ఎన్.రెడ్డి, డి.పోల్లి రాజు, పొట్టునూరు చిట్టి బాబు, తదితరులు కమీషనర్‌కు తెలిపారు. సచివాలయ సిబ్బంది, జీవీఎంసీ హెల్త్ ఆఫీసర్ శంకర్రావు పాల్గొన్నారు.

## చైన్ స్నాచింగ్‌ల గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలి



భీమునిపట్నం, జనవరి 10, ప్రభాతవార్త

దొంగతనాల గురించి చైన్ స్నాచింగ్‌ల గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలని ఉద్దేశంతో మంగళవారం తగరపువలస పరిసర ప్రాంతాల్లో పాంప్లెట్లు ద్వారా, ఫ్లెక్సీలు ద్వారా, ఆటోలో అనౌన్స్‌మెంట్ ద్వారా ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. ఈ ప్రచారంలో భీమిలి క్రైమ్ ఎస్సై సూర్య ప్రకాష్, సిబ్బంది పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు సన్మాన సభ



పద్మనాభం, జనవరి 10, ప్రభాతవార్త

పద్మనాభం మండలం, పాండ్రంగి గ్రామంలో మహంతి అప్పలరమణ (మహంతి శ్రీనివాసరావు) గ్రామ పంచాయితీ 1వ వార్డు సభ్యులు, భారతీయ జనతా పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సంక్రాంతి పండగ సందర్భంగా ఏర్పాటు చేసిన పారిశుధ్య కార్మికులకు సన్మాన సభ, 35 రకాల నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ ముఖ్య నేత లు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఉప్పాడ అప్పారావు, ఉత్తరాంధ్ర సోషల్ మీడియా కన్వీనర్ ప్రసాద్ పట్నాయక్, మండల అధ్యక్షులు ఆర్.శ్రీనివాస్‌రావు, మండల ప్రధాన కార్యదర్శి పి.కృష్ణారావు, యువ మూర్ఛ అధ్యక్షులు హంస మహేష్, కార్యకర్తలు పాల్గొని ముందుగా శ్రీ విప్లవ జ్యోతి అల్లూరి సీతా రామరాజుకి పూల మాలలు వేసి నివాళులు అర్పించి, తదుపరి పాండ్రంగి గ్రామ సచివాలయంలో గల పారిశుద్ధి కార్మికులను దుశ్శాలువతో సన్మానించి నిత్యావసర సరుకులు పసుపు, బియ్యం, చింతపండు, వంట నూనె, ఉప్పు, కారం, ఉల్లిపాయలు, కందిపప్పు, పెసర పప్పు, బెల్లం, పంచదార, టీ పొడి, పాలు, గోదిమపిండి, పోపులు, మైదాపిండి, మినపప్పు, సబ్బులు మొదలగునవి అందజేశారు.

## క్వారీ తవ్వకాలకు అనుమతులు ఇవ్వద్దు

### జగన్నాధపురం, బాకురుపాలెం గ్రామస్తులు నిలదీత



ఆనందపురం జనవరి 10 ప్రభాతవార్త

ఆనందపురం మండలం చందక పంచాయితీ జగన్నాధపురం రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 1లో ఏనుగు కొండ క్వారీ గ్రావెల్ తవ్వకాలకు అనుమతులు ఇవ్వద్దంటూ జగన్నాధపురం గ్రామస్తులు అధికారులను నిలదీశారు. మంగళవారం క్వారీ తవ్వకాల అనుమతిపై జగన్నాధపురం గ్రామంలో ప్రజాభిప్రాయ సేకరణ మైనింగ్ అధికారులు డిఆర్వో శ్రీనివాస్ మూర్తి, పొల్యూషన్ కంట్రోల్ అధికారి వెంకటేశ్వర్లు, మైనింగ్ అధికారి శాంతారావు ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. డిఆర్వో శ్రీనివాసరావు మూర్తి మాట్లాడుతూ ఆనందపురం మండలం చందక పంచాయితీ జగన్నాధపురం రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 01లో సుమారు 19.953 హెక్టార్లో గ్రావెల్ సంబంధించి ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలకు ఎటువంటి కాలుష్య సమస్యలు ఉన్నాయి మరైన ఇబ్బందులు ఉన్నాయని పరిశీలించారు. తహశీల్దార్ రామారావుతో పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. జగన్నాధపురం గ్రామస్తులు మతికాన జట్లయ్య, పాండ్రంకి రామారావు, బాకురుపాలెం సర్పంచ్ ధవళ నాగేశ్వరరావు రైతులు గొర్లె అప్పలనాయుడు ఆల్తి రమేష్‌లు అధికారులతో మాట్లాడుతూ సర్వే నంబర్లు 1లో సుమారు 40 మంది వరకు రైతులు పలు రకాల జీడిమామిడి తోటలు వేసుకొని జీవనోపాధి పొందుతున్నామన్నారు. కొండ గ్రావెల్ తరలించడానికి అనుమతులు ఇచ్చి నట్లయితే కాలుష్యంతో పక్కన ఉన్న పంట భూములు, గ్రామాలు కాలుష్యానికి గురవుతా యన్నారు. ఈ భూములపై ఆధార పడి అనేక కుటుంబాలు పశుపోషణ చేసుకొని జీవనం సాగిస్తున్నాయన్నారు. గతంలో క్వారీ అనుమతులు జారీ చేసి పలు ఇబ్బందులు రైతులు ఎదుర్కొంటున్నామన్నారు. క్వారీ అనుమతులు ఇవ్వడం వలన పంట భూములు నాశనమైపోతున్నాయని తెలిపారు. క్వారీ అనుమతులు ఇవ్వడం వలన పంట భూములు బీడు భూములుగా మారే అవకాశం ఉందన్నారు స్వల్ప ప్రయోజనాలకు అనుమతులు ఇచ్చి భావితరాలకు ప్రకృతిని నాశనం చేయడానికి నాంది ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతులు ఇవ్వరాదని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ మేరకు డిఆర్ఓ ప్రజాభిప్రాయాన్ని పై స్థాయి అధికారులకు తీసుకువెళ్తామన్నారు.

## గిరిజన రైతు సేవను సందర్శించిన కలెక్టర్



జి.మాడుగుల, జనవరి 10 ప్రభాతవార్త

ఎం.నిట్టాపుట్టు గిరిజన రైతు సేవా, ఉత్పత్తి దారుల మ్యాక్స్ సొసైటీ లిమిటెడ్, ఎం.నిట్టాపుట్టు గ్రామం, సింగర్భ పంచాయి తీ, గంగరాజు మాడుగుల మండలం, అల్లూరి సీతారామరాజు జిల్లాను సుమిత్ కుమార్, ఐఎఎస్, కలెక్టర్, డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్, అల్లూరి సీతారామరాజు జిల్లా సందర్శిం చారు. ఈ గిరిజన రైతు ఉత్పత్తిదారుల సంఘాన్ని కోవెల్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ప్రమోట్ చేసింది. దీని సిఇఓ పరదాని గంగరాజు పత్రికలతో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తమ గిరిజన రైతు ఉత్పత్తిదారుల సంఘం ఏర్పాటు చేసిన ఎకో పల్పింగ్, ఎకో సోలార్ డ్రైయింగ్ యూనిట్ సందర్శించి గిరిజన రైతులు నుండి కాఫీ కొనుగోలు ఏవిధంగా చేస్తున్నది. మాయి శ్చర్ ఏ విధంగా చూస్తున్నారు అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. గిరిజన రైతులకు అంతర్జాతీయ మార్కెట్ ధరలను అనుసరించి గిట్టుబాటు ధరలు కల్పిస్తూ వారి వద్ద నుంచి కాఫీ కొనుగోలు చేయాలని సూచించారు. తమ గిరిజన రైతు ఉత్పత్తిదారుల సంఘానికి సేంద్రియ వ్యవసాయ సాగు సర్టిఫికేషన్ లభించిందని, సిఏఎఫ్ ప్రాక్టీసెస్ సర్టిఫికెట్ కూడా ఉందని గత సంవత్సరం ఆలిండియా జైవిక్-2022 అవార్డు లభించిందని అన్నారు.

## అంగరంగ వైభవంగా సంక్రాంతి సంబరాలు



జి.మాడుగుల, జనవరి 10 ప్రభాతవార్త


నురుమతి జిటిడబ్ల్యుఎ స్కూల్ యందు 198 బెటాలియన్, జి.మాడుగుల పోలీస్ వారి ఆధ్వర్యంలో సౌత్ఇండియా ఫెస్టివల్ సంక్రాంతి స్కూల్ పిల్లలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినికి బట్టలు ఇవ్వడం, ప్రతి విద్యార్థినికి భోజనం పెట్టి వారికి ప్రతి క్లాస్లో ఫస్ట్ అండ్ సెకండ్ క్లాసు వచ్చిన విద్యార్థినికి క్యాష్ రివార్డ్ ఇచ్చారు. మడతకొండ, పుత్కామెట్ట రోడ్డు కొరకు ధన సహాయం చేయడం జరిగినది గ్రామ ప్రజలు రోడ్డు పూర్తయినంతవరకు సహకరించవలసిందిగా కోరడమైనది దానికి జి.మాడుగుల సిఐ సత్యనారాయణ మాట్లాడుతూ రోడ్డుపని కాకుండా ప్రతి పనిలోని మీ కుటుంబ సభ్యుడిగా సహాయ పడతానని మాట ఇచ్చారు. ముఖ్య అతిథులుగా అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ 198 బిఎన్ సిఆర్‌పిఎఫ్ కమాండెంట్ ఎస్‌హెచ్ రాజేష్ పాండే డిప్యూటీ కమాండెంట్ ఎస్‌హెచ్ ఆర్ సుదీప్ వాకచౌరే అసిస్టెంట్ కమాండెంట్ బి.ఉదయ కుమార్ సీఐ సత్యనారాయణ ఎస్సై శ్రీనివాస్ ఏఓపీ ఉదయ కుమార్, సత్యారావు గ్రామ సర్పంచ్ సూరిబాబు బోయితిలి పంచాయితీ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## దేశాభివృద్ధిలో యువత భాగస్వామ్యం కావాలి

చోడవరం జనవరి10 ప్రభాతవార్త

యువతరం శక్తిని గుర్తించి వారిని భారత దేశ అభివృద్ధిలో భాగస్వాములను చేయాల్సిన బాధ్యత అందరిపైనా వుందని సిబిఐ మాజీ జెడి వి.లక్ష్మినారాయణ అన్నారు. మంగళవారం చోడవరం వివేకానంద కళాశాల, విద్యాసంస్థల వార్షికోత్సవానికి లక్ష్మి నారాయణ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. సంస్థ యాజమాన్యం ఫలితాల సాధనలో విజయాలకు అభినందనలు తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో వివిధ వర్గాలను ఆదుకుంటూ విశేష కృషి చేస్తున్న వివిఫై గ్రూపు సంస్థల చైర్మెన్, విద్యా సంస్థల యాజమాన్య ప్రతినిధి పైలా ప్రసాదరావు సేవలను లక్ష్మినారాయణ కొనియాడారు. ఇంకా ఈ కార్యక్రమంలో నన్నయ విశ్వవిద్యాలయం మాజీ ఉప కులపతి ముర్రు ముత్యాల నాయుడు, విద్యా సంస్థల ప్రతినిధి పైలా ప్రసాదరావు, పైలా నాయుడు, పెంటా సోము నాయుడు, చోడవరం, మాడుగులలోని వివేకానంద విద్యా సంస్థల విద్యార్థినీ, విద్యార్థులు, అధ్యాపక సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తల శిక్షణా కార్యక్రమం



పీఎం పాలెం, జనవరి 10 ప్రభాతవార్త

పైనాపిల్ కాలనీ, మహిళా ప్రాంగణం నందు జరుగుచున్న ఆశా కార్యకర్తల శిక్షణా కార్యక్రమానికి అల్లూరి సీతారామరాజు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. జమాల్ పాషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లాలో పని చేస్తున్న ఆశా కార్యకర్తలు ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా మాతా, శిశు సంరక్షణ చర్యలు చేపట్టాలని, మాతా, శిశు మరణాలు తగ్గించడంలో కీలక పాత్ర వహించవలెనని తెలిపారు. సీజనల్ వ్యాధు లపై అవగాహన కార్యక్రమాలు చేపట్టవలెనని మలేరియా, డెంగ్యూ నిర్ధారణ ప్రాంతాలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టవలెనని తెలిపారు. ప్రతీ బుధవారం, శనివారం నిర్వహించే వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమానికి 0.5సం.ల లోపు పిల్లలందరికీ వ్యాధి నిరోధక టీకాలు, గర్భవతులకు వ్యాక్సినేషన్, ఐరన్ ఫోలిక్ మాత్రలు ఇస్తారని తెలిపారు. హైరిస్క్ గర్భవతులు, రక్తహీనత గలవారిని గుర్తించి, ఐరన్ సుక్రోజ్ చికిత్స అంద చేయవలెనని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలోనే కాన్పులు జరిగేలా ప్రోత్సహించాలని, మాతృ, శివు మరణాలు సంభవించకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.జమాల్‌పాషా, సత్యవతి, కె.ధర్మేంద్ర, మణికుమారి, మనోజ్ పాల్గొన్నారు.

## నిబంధనలను ఉల్లంఘించిన 45 బస్సులపై కేసులు నమోదు

### 3బస్సులు సీజ్ -రూ.2.63 లక్షల వసూలు -అధిక చార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు

మాధవధార, జనవరి 10 ప్రభాతవార్త

సంక్రాంతి పండుగ సందర్భంగా ఈ నెల 9నుంచి ప్రైవేటు బస్సులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి వివిధ రకాల నిబంధనలను ఉల్లంఘించిన 45 బస్సులపై కేసులు నమోదు చేసి 3 బస్సులను సీజ్ చేశామని ఈనెల 17 వరకు తనిఖీలు నిర్వహిస్తామని ఉప రవాణా కమిషనర్ జిసి రాజారత్నం తెలిపారు.

# మేమున్నాము.. ఆపదలో ఆదుకుంటాము

## అనారోగ్య ఎంపిటిసికి ఎంపి మాధవి దంపతులు ఆర్థికసాయం

కొయ్యూరు, జనవరి 10, ప్రభాతవార్త



మేమున్నాము, మేమున్నాము.. అంటూ అనారోగ్యంతోబాధపడుతూ చికిత్స పొందుతున్న మండలంలోని శరభన్నపాలెం ఎంపిటిసి లోకులసోమగాంధికి అరకుఎంపి గొడ్డేటి మాధవి దంపతులు మంగళవారం రూ.15వేలు ఆర్థికసాయం మందించి ఆదుకున్నారు. జబీవల ఎంపిటిసి సోమగాంధీ అనారోగ్యంతో తీవ్ర అస్వస్తత గురికావడంతో ఇది తెలుసుకున్న ఎంపి మాధవి, ఆమె భర్త నేనుసైతం ఛారిటబుల్‌ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.శివప్రసాద్ హుటాహుటిన నర్సీపట్నం ఆసుపత్రికి తరలించారు. ఆ సమయంలో ఆ కుటుంబానికి ఆసరాగా రూ.15వేలు అందించారు. సోమగాంధీకి మరింత ఉన్నతవైద్యం అందించడంకోసం విశాఖపట్నం తరలించడంతో మంగళవారం ఆసుపత్రికి వెళ్లిన శివప్రసాద్ చికిత్స పొందుతున్న ఎంపిటిసి సోమగాంధిని పరామర్శించి రూ.15వేలు ఆర్థికసాయమందించారు. ఆపదలోఉన్నవారికి మేమున్నామంటూ ఆదుకుంటున్న ఎంపిమాధవి దంపతులు స్థానికంగా పలువురి ప్రశంసలు పొందుతున్నారు.

# అరకు ఎంపి మాధవి కృషికి ఫలితం

## విధుల్లో చేరిన మాతృభాషా విద్యావాలంటీర్లు

కొయ్యూరు, జనవరి 10, ప్రభాతవార్త



అరకుఎంపి గొడ్డేటిమాధవి కృషికి ఎట్టకేలకు ఫలితం దక్కింది. రెండేళ్ల నిరీక్షణ తరువాత మాతృభాషా విద్యావాలంటీర్లు విధుల్లో చేరారు. గతంలో మాతృభాషా విద్యావాలంటీర్ల సమస్యలపై వారికి చెల్లించాల్సిన జీతాలు, వారిని కొనసాగించాల్సిన ఆవశ్యకతపై పార్లమెంటుసభాప్రాంగణంలోనూ, స్పీకర్ ద్వారా అలాగే వేర్వేరు సందర్భాల్లో అరకుమాధవి ప్రస్తావించిన విషయం తెలిసిందే. అంతేగాక రాష్ట్రముఖ్యమంత్రి జగన్, కేంద్రవిద్యాశాఖ, గిరిజన సంక్షేమశాఖల మంత్రులవద్దనూ ప్రస్తావించి వినతిపత్రాలను కూడా ఇవ్వడం జరిగింది. ఈ నేపథ్యంలో మాతృభాషా వాలంటీర్లు విధుల్లో చేరాలని అల్లూరి జిల్లా కలెక్టర్ మౌళికాదేశాలు ఇచ్చిన విషయం పాఠకులకువిదితమే. ఎంపి మాధవి విన్నపాన్ని మన్నించిన ఏపిసిఎం, అలాగే కేంద్రమంత్రులు వాలంటీర్లను విధుల్లోకి తీసుకోవాలని ఆదేశాలజారీచేసారు. ఈ సందర్భంగా ఎంపిమాధవి మాట్లాడుతూ భాషావాలంటీర్ల సమస్య పరిష్కారం విన్నవించిన తనకు ఇది సంతోషంగా ఉందన్నారు. గిరిజన "విద్యార్థుల విద్యాభ్యున్నతికి ఇది శుభపరిణామమని, తన జీవితంలో సాధించిన తొలివిజయమని తెలిపారు.

# ఆరుగురు వ్యక్తులపై కేసు నమోదు

పాయకరావుపేట రూరల్, జనవరి 10 ప్రభాతవార్త

పాయకరావుపేట మండలం సత్యవరం గ్రామశివారులో మంగళవారం కోడిపందాలు ఆడుతున్న ఆరుగురు వ్యక్తులపై కేసునమోదుచేసి వారివద్దనుంచి రూ1000 నగదు, మూడు కోడిపుంజులను స్వాధీనంచేసుకున్నట్లు ఎస్ఐ జోగారావు తెలియచేసారు.

# హుషారు గొలిపిన హిందీ చిత్ర గీతాలు

జగదాంబ, జనవరి 10, ప్రభాతవార్త



శారదా స్వరసంగమం సంగీత సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో హిందీ ప్రత్యేక చిత్రగీతాలతో సినీ సంగీత విభావరిని సంస్థ అద్యక్షుడు లెఫ్టినెంట్ లోకేష్ సారథ్యంలో నిర్వహించారు. ఈ విభావరిలో భయ్యాశ్రీనివాస్, మధుపాడ రమణి, లక్ష్మి సాత్వి, ఆం.సుధ ఈర్‌డి.శైలజ, డి.రమణి, వి.రాంబాబురాజు, లోకేశ్వరరావు, కవిత, లయ, పలుచిత్రోని హిందీ హిట్ సాంగ్స్ ఆలపించారు. లక్ష్మి స్వరూప వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కళాసంఘాల ప్రతినిధులు కొణతాలరాజు, చెన్నాతిరుమలరావు, ఎస్.ఫణిస్వామి, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.



కేంద్ర రైల్వే, జౌళి శాఖ సహాయ మంత్రి పర్లాకిమిడిని దర్శన జర్దోష్ గురువారం పర్యటించిన సందర్భంగా స్టాఫ్ అప్‌గ్రేడేషన్ గురించి వివరించిన రైల్వే డిఆర్ఎం అనూప్ సత్పతి (ప్రభాతవార్త, విశాఖపట్నం)

# జీవో నెంబరు 1ను రద్దు చేయాలంటూ నిరసన

రాజవొమ్మంగి, జనవరి 10, ప్రభాతవార్త



ప్రజాస్వామ్యాన్ని కాలరాసే జీవో నెంబరు 1ని తక్షణం ప్రభుత్వం రద్దు చేయాలని సిఐ టియు జిల్లా నాయకులు పుట్టా రామరాజు, గిరిజన సంఘం రాష్ట్ర అద్యక్షులు లోతా రామారావు డిమాండ్ చేసారు. మంగళవారం రాజవొమ్మంగి అల్లూరి జంక్షన్ వద్దనిరసన కార్యక్రమాన్ని చేసి జీవో ప్రతులను దగ్ధం చేసారు. ముందుగా 18తేదీ నుండి 22 తేదీ వరకూ బెంగుళూరులో జరిగే సిఐటియు 17 వజాతీయ మహాసభలు నేపద్యంలో సిఐటియు జెండాను ఆవిష్కరించారు. జగన్ ప్రభుత్వం ప్రజాసమస్యలను తమదృష్టికి తీసుకు వచ్చే ఉద్యమాలు అంటే భయపడుతుందని రామారావు ఆరోపించారు. ఉద్యమాలు జరుగకుండా ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తోందని రామరాజు అన్నారు. 1861 సం.లో పోలీస్ చట్టాన్ని తీసుకునివచ్చారని, ఈచట్టాన్ని జాతీయ లాకమీషన్ తిరస్కరిందన్నారు. జీవో నెంబరు 1 రదున్దకి అందరూపోరాడాలని రామారావు పిలుపు నిచ్చారు. ఈకార్యక్రమంలో పి.శ్రీను, జి.శ్రీను, కె.రాంబాబు, సిహెచ్.రాంబాబు, రాజేష్, అప్పన్న, వీరబాబు, బాబూరావు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల బీమాకు పోలీసుల సహకారం

రాజవొమ్మంగి, జనవరి 10, ప్రభాతవార్త



రాజవొమ్మంగి మండలంలోగల ది అల్లూరి ప్రెస్‌క్లబ్ సభ్యులు 23 మందికి భీమా సౌకర్యాన్ని రాజవొమ్మంగి, జెడ్డంగి ఎస్ఐలు తొర్లపాటి గోపి నరేంద్రప్రసాద్, కె.షరీప్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసారు. ఈపత్రాలను మంగళవారం రాజవొమ్మంగి పోలీస్‌స్టేషన్‌లో సిఐ రవికుమార్ పంపిణీ చేసారు. ప్రజలకు ప్రభుత్వానికి మద్య వారధిగా జర్నలిస్టులు విశేష కృషి చేస్తున్నారని సిఐ అన్నారు. ఈకార్యక్రమంలో సిఐ రవికుమార్, ఎస్ఐ తొర్లపాటి గోపి నరేంద్రప్రసాద్, ప్రెస్‌క్లబ్ అద్యక్షులు గొల్లపూడి బాలరాజు, గౌరవ అద్యక్షులు తూపాటి వీర్రాజు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

# నాలుగు లక్షలతో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

## గ్రామ సర్పంచ్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు

అనకాపల్లి, జనవరి 10, ప్రభాతవార్త

అనకాపల్లి మండలంలో గల రేబాక గ్రామ సంచాయితీ పరిధిలో నాలుగు లక్షల రూపాయల పంచాయితీ నిధులతో సిసి రోడ్ల నిర్మాణానికి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు శంకుస్థాపన చేశారు. గ్రామ సర్పంచ్ మాటురు సన్యాసమ్మ, ఎంపీటీసీ మంత్రి సంతోషం, మాటురు లక్ష్మణరావు, మంత్రి సత్యనారాయణ, గ్రామ కార్యదర్శి రామకృష్ణ పంచాయితీ బోర్డు సభ్యులు , గ్రామ వైసీపీ నేతలు పాల్గొన్నారు.

# ఆచార్య కె.వెంకటేశ్వర్ల మృతి పట్ల సిపిఐ సంతాపం

జగదాంబ, జనవరి 10, ప్రభాతవార్త



ఆంధ్ర విశ్వవిద్యాలయం రాజనీతి శాస్త్ర విశ్రాంత ఆచార్యులు కె.వెంకటేశ్వర్లు (88) మృతిపట్ల సిపిఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి.సత్యనారాయణమూర్తి ప్రగాడ సంతాపాన్ని తెలిపారు. వెంకటేశ్వర్లు ఎయులో వార్డెన్, ప్రిన్సిపాల్‌గా, సిండికేట్ సభ్యులుగా, ఆచార్యులుగా విధులు నిర్వహించారని వీరికి ఒక కుమార్తె లక్ష్మి, ఇద్దరు కుమారులు, రజని, శ్రీనివాస్‌లున్నారని ఆయన శ్రీమతి గతంలో మరణించారన్నారు. ఆయన మంచి నిబద్ధత గల వామపక్షవాదిగాను, రాజనీతి ఆచార్యులుగా ప్రసిద్ధిపొందారని వారి మరణం పట్ల సిపిఐ తరుపున ప్రగాడ సంతాపాన్ని, సానుభూతిని కుటుంబ సభ్యులకు తెలిపారు

# వలసల విశాఖ వరస మారేనా

7వపేజీ తరువాయి

మ్యాట్రిక్ సాధించిన తూర్పు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బరిలోకి దిగాలని చూస్తున్నారు. ఒకే సామాజిక వర్గానికి చెందిన ప్రత్యర్థిని ఓడించగల సత్తా ఎంవివికే ఉందని వైఎస్సార్‌సీపీలోని ఒక వర్గ ం అంటోంది అయితే ఈ సీటును 2019 ఎన్నికల్లో ఓడిపోయిన తూర్పు సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మలకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఖరారు చేశారని అంటున్నారు.

### స్థానికేతరుడికి వైఎస్సార్‌సీపీ టికెట్ దక్కేనా:

ఎంవివి అసెంబ్లీకి వెళ్తే వైఎస్సార్‌సీపీ నుంచి లోకసభకు స్థానికేతరుడు వచ్చే అవకాశముందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. గతంలో టి.సుబ్బరామిరెడ్డి, నేదురుమల్లి జనార్దనరెడ్డి, దగ్గుబాటి పురందేశ్వరి తదితరులు విశాఖకు వలస వచ్చి గెలిచినవారే గెలుపు ఓటములతో సంబంధం లేకుండా సుబ్బారామిరెడ్డి స్థానికంగా ఉంటూ సామాజిక కార్యక్రమాలు చేయగా నేదురుమల్లి, పురందేశ్వరి పదవీకాలం పూర్తయ్యాక స్థానిక రాజకీయాలలో కనిపించింది లేదు. 2014 ఎన్నిల్లో జగన్మోహన్‌రెడ్డి తల్లి విజయమ్మపై విజయం సాధించిన కుంభంపాటి హరిబాబు కూడా ప్రకాశం జిల్లా నుంచి వలస వచ్చి విశాఖలో స్థిరపడ్డారు. ఏయూలో రీడర్‌గా పనిచేస్తూ ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చారు.

### భరతా...పల్లానా

పార్టీ పరంగా గట్టి పట్టున్న టిడిపి గత ఎన్నికల్లో ఏమరుపాటు వల్ల స్వల్ప తేడాతో కోల్పోవాల్సి వచ్చిన విశాఖలోక్ సభను ఈసారి దకి ్కించుకోవాలని పట్టుదలతో ఉంది విశాఖపట్నం సిటీలోని తూర్పు, దక్షిణం, ఉత్తరం, పశ్చిమ, భీమిలి సహా ఎస్.కోట, గాజువాకల్లో టిడిపి బలంగా ఉంది. క్రాస్ ఓటింగ్ జరగకుండా చూసుకుంటే విజయం తమదేనని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ పార్టీ నుంచి గతంలో పలు మార్లు పోటీ చేసి ఎంపిగా ఎన్నికైన ఎంవివిఎస్ మూర్తి కూడా వ్యాపారం కోసం తూర్పుగోదావరి జిల్లా నుంచి విశాఖకు వలస వచ్చిన వారే. మూర్తి మనవడు భరత్ గత ఎన్నికల్లో తలపడి వైఎస్సార్ హవాలో సైతం నువ్వా నేనా అన్నట్టు పోటీ ఇచ్చారు. ఈసారి కూడా భరత్‌కు ఎంపీ టికెట్ ఇస్తారా లేదా స్థానిక నినాదాన్ని తెరపైకి తీసుకువచ్చి మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావును బరిలోకి దింపుతారా అనే అంశంపై పార్టీలో ఆసక్తికర చర్చ నడుస్తోంది. 2009 ఎన్నికల్లో ప్రజారాజ్యం పార్టీ తరపున ఎంపీగా పోటీకి దిగిన శ్రీనివాస్ 65 వేల ఓట్లతో కాంగ్రెస్ అభ్యర్థి పురందేశ్వరి మీద ఓడిపోయారు ఆ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి ఎంవివిఎస్ మూర్తి మూడో స్థానంలో నిలిచారు. విశాఖలో బలమైన యాదవ సామాజిక వర్గానికి చెందిన స్థానికుడైన పల్లా శ్రీనివాసరావును రంగంలోకి దింపితే ఈసారి విజయం ఖాయమని ఆ పార్టీ వ్యూహకర్తలు లెక్కలు వేసుకుంటున్నారు. పల్లా మాత్రం ఈసారి తాను గాజువాక అసెంబ్లీ నుంచి మాత్రమే పోటీకి దిగుతానని, ఎంపీ పట్ల తనకు ఆసక్తి లేదని తేల్చి చెప్పేస్తున్నారు.

### వ్యక్తిగత ఇమేజ్‌తో జేడీ ...స్థానికంగానే జీవీఎల్..

మరోవైపు గత ఎన్నికల్లో గణనీయమైన ఓట్లు తెచ్చుకున్న జనసేన ఈ దఫా తమకు ఆ విజయావకాశాలు ఉన్నాయని అంచనా వేసుకుంటుంది. ఉన్నత వర్గాల్లో లక్ష్మీనారాయణకు ఉన్న వ్యక్తి గత ఇమేజ్ కలిసి రావడం వల్ల 2లక్షల పైచిలుకు ఓట్లు వచ్చాయని విశ్లేషకులు చెబుతున్న మాట ఎన్నికల అనంతరం జనసేన నుంచి బయటకు వచ్చేసిన లక్ష్మీనారాయణ ఈసారి విశాఖ నుంచే ఇండిపెండెంట్ గానైనా పోటీకి దిగుతానని ప్రకటించారు. బీజేపీ రాజ్యసభ సభ్యుడు జివిఎస్ నరసింహారావు కూడా విశాఖ నుంచి పోటీకి రంగం సిద్ధం చేసుకుంటున్నారు. దీని కోసమే గత కొంతకాలంగా ఆయన స్థానికంగా నివాసముంటున్నారు. తన సామాజిక వర్గం కానప్పటికీ, కాపు రిజర్వేషన్ల కోసం పార్లమెంట్‌లో ప్రశ్నించడం, కాపు సమావేశాల్లో పాల్గొని వారి సమస్యలపై గొంతెత్తుతూ కాపు ఓట్లకు ఇప్పటి నుంచే గేలం వేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లోకి కొత్తగా దూసుకువచ్చిన బీఆర్ఎస్ బలమైన స్థానిక అభ్యర్థి కోసం చూస్తోంది. హైదరాబాద్ స్థాయిలో విశాఖపట్నానికి కూడా అపారమైన అభివృద్ధి అవకాశాలున్నాయనే నినాదంతో ముందుకు వెళ్లాలని ప్రణాళికలు రచిస్తోంది. వలస నాయకులను పెత్తిన పెట్టుకుని గెలిపించే విశాఖ వాసులు రాబోయే ఎన్నికల్లో స్థానికతను ప్రాధాన్య మిస్తారా లేకా ఎప్పటిలాగా వలస నాయకులనే ఆదరిస్తారా అనేది వేచిచూడాలి.

# విశాఖ సిగలో మరో ముత్యం

7వపేజీ తరువాయి

ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి తీసుకున్న చొరవ అని అన్నారు.

### యూనివర్శిటీలు, కాలేజీల్లో క్రియేటివ్ డిపార్ట్‌మెంట్లు ఏర్పాటు చేయాలి

యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్, ఎవిజిసి రంగంలో ప్రపంచ వ్యాప్తంగా ఉద్యోగావకాశాలు నిరంతరాయంగా పెరుగుతూనేఉన్నాయని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం పాఠశాలలు, కాలేజీల స్థాయి నుంచే ఎవిజిసి భోదించేలా చర్యలు చేపట్టాలని కోరారు. యూనివర్శిటీలు, కాలేజీల్లో క్రియేటివ్ ఆర్ట్స్, సైన్స్ డిపార్ట్‌మెంట్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. 2డి యానిమేషన్, 3డి యానిమేషన్, ఇంటర్ డిసిప్లినరీ యానిమేషన్,కామిక్ గేమ్ డిజైన్ గేమ్ ఆర్ట్, ప్రొడక్షన్, ప్రి-విజువలైజేషన్ వంటివి సబ్జెక్టుగూ పాఠ్యాంశంలో చేర్చాలని కోరారు.

### ఎపిటిఎస్ ఆస్తుల విభజన వేగవంతం చేయాలి

రాష్ట్ర విభజన అనంతరం పెండింగ్‌లో ఉన్న ఎపిటీస్ ఆస్తులు విభజన వేగవంతంచేయాలని ఆదేశిస్తూ సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వానికి, తెలంగాణ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసిందని విజయసాయిరెడ్డి తెలిపారు. ఆస్తుల విభజన వేగవంతం చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించిన నేపథ్యంలో దేశ అత్యున్నత న్యాయస్థానం రెండు ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసిందని అన్నారు.సుమారు 1.59 లక్షల మంది ఉద్యోగులు సందిగ్ధంలో ఉన్నారని తెలిపారు. సమస్యల పరిష్కారానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అన్నిచర్యలు చేపడుతోందన్నారు.

# తుగ్లక్ ముఖ్యమంత్రి పాలన నుంచి రాష్ట్రాన్ని రక్షించుకోవాలి-అయ్యన్న

మాకవరపాలెం జనవరి 10 ప్రభాతవార్త

తుగ్లక్ ముఖ్యమంత్రి పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవలసిన అవసరం ప్రతీ ఒక్కరిపై ఉందని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు పిలుపు నిచ్చారు. ఈమేరకు మంగళవారం మండలంలోని వజ్రగడ గ్రామంలో ఇదే ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమంలో భాగంగా అయ్యన్న హాజరయ్యారు. వజ్రగడ గ్రామ ఎస్సీకాలనీ చేరుకోగానే అప్పటికే భారీస్థాయిలో ఎదురు చూస్తున్న మహిళలు టిడిపి నాయకులు కార్యకర్తలు అయ్యన్నకు హారతులతో ఘన స్వాగతం పలికారు. తదనంతరం గ్రామంలో సుమారు కిలోమీటరు మేర అయ్యన్న అన్ని వీధుల్లో కలియ తిరిగి ప్రజలకు ప్రభుత్వం విధానాలపై వివరించారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులు ఆర్.వై.పాత్రుడు అధ్యతన జరిగిన బహిరంగ సభలో అయ్యన్న మాట్లాడారు. వజ్రగడ టిడిపి నాయకులు గోవింద టి.అప్పలనాయుడు పాత్రుడు శ్రీరామూర్తి (ఎల్,ఐ,సి) బోళెం జమ్మిలు అధ్వర్యంలో కార్యక్రమం విజయవంతగా జరిపించినందు అయ్యన్న వారిని అభినందించారు. ఈ సందర్భంగా అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల ముందుకు ఇచ్చిన హామీ మరచి నిత్యవసర వస్తులు ధరలు విపరీతంగా పెంచారని ధ్వజమెత్తారు. మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం మద్యపాన నిషేధం చేస్తానని నమ్మబలికి అదేషాపులపై 25 సంవత్సరాలకు 8వేల కోట్లు అప్పు తెచ్చిన ఘనత జగన్‌కే



చెల్లుతుందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి పాలనపై ప్రజలు విసుగెత్తిపోయారని మరలా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం బాగుపడు తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అల్లురామునాయుడు వబ్బలరెడ్డి వెంకటరమణ (గోవి ంద)రుత్తల శేషుకుమార్ రుత్తల జోగిపాత్రుడు అర్.నందకిషోర్ కె.చిరంజీవి అధిక సంఖ్యలో మహిళలు కార్యకర్తలు ప్రజలు హాజరయ్యారు.

# సంక్రాంతి సెలవుల్లో ప్రత్యేక తరగతులు నిరోధించండి

## బాలల కమిషన్‌కు రాష్ట్ర ఎఇఎల్లి యూనియన్ వినతి



జగదాంబ, జనవరి 10, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన సంక్రాంతి పండుగ సెలవుల్లో ప్రత్యేక తరగతులు ఎట్టి పరిస్థితుల్లోను నిర్వహించకుండా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రైవేటు, కార్పొరేట్, ఎయిడెడ్ పాఠశాలలు, కళాశాలల్లో చర్యలు చేపట్టేలా ఆదేశాలు జారీ చేయాలని ఎపి రాష్ట్రబాలలహక్కుల పరిరక్షణ మకిషన్‌సభ్యులు గొండు సీతారాంను రాష్ట్రప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ యూనియన్ (పిఎల్టియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాళ్ళలోకనాధం, విశాఖ జిల్లా కన్వీనర్‌కోట్ల గణేష్‌లు సోమవారం ఆశీలుమెట్టలో గల కార్యాలయం వద్ద వినతిపత్రంను అందజేశారు. కమిషన్ సభ్యులు గొండు సీతారాం మాట్లాడుతూ ప్రభుత్వం తెలిపిన సంక్రాంతి సెలవులను ఎట్టి పరిస్థితుల్లోను నూటికి నూరుశాతం అమలు జరిగేలాతనిఖీ బృందాలను ఏర్పాటు చేయాలని కమిషన్‌చైర్‌పర్సన్‌కేసలి అప్పారావు నేతృత్వంలో ఇప్పటికే అన్ని జిల్లాల అర్‌ఐఒలు, డిఇఒలకు స్పష్టమైన ఆదేశాలు జారీచేశారన్నారు. ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై కఠినచర్యలు తీసుంటారని తెలిపారు.సంబంధిత ఫిర్యాదులను జిల్లాల విద్యాశాఖాధికారులు, ఆర్ఐఒలతో పాటు కమిషన్‌మెయిల్ అడ్రస్ ఎపిఎస్‌సిపిసిఆర్ 2018 అట్‌దిరేట్ ఆఫ్ జిమెయిల్.కామ్‌కు పంపాలని కోరారు.

# మన్యంలో పూలవనం

చింతపల్లి జనవరి 10 ప్రభాతవార్త

చింతపల్లి మండల కేంద్రంలో వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోధనా స్థానంలో వివిధ రకాల పూలను ప్రత్యేక శ్రద్ధతో పెంచుతున్నారు. ఇతర దేశాల్లో సాగు చేసే ఈ పూలను ఇక్కడ సాగు చేయడం విశేషం. జర్బారా, గ్లాడియస్, లిలియం, చైనా అస్టర్ వంటి రకాలను పెంచుతున్నారు. ఇవి చ్చుపరులను కనువిందు చేస్తున్నాయి. ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉప కులపతి డా.విష్ణువర్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు గిరిజన ప్రాంతంలో పూలసాగును అగ్రీ టూరిజంలో భాగంగా గత ఏడాది నుంచి ఈ సాగు చేపట్టడం జరిగిందని స్థానిక ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం అసోసియేట్ డైరెక్టర్ డా.ఎం.సురేష్ కుమార్ ప్రభాతవార్తతో తెలిపారు. వివిధ రకాలైనటువంటి గ్లాడియోలస్, లిలీయం, చైనా ఆస్ట్రో వంటివి గత ఏడాది నుంచి ఇక్కడ పరిశీలించామన్నారు. అందులో గ్లాడియోలస్ పూలు విజయవంతమయ్యిందన్నారు. వివిధ రంగులకు చెందిన గ్లాడియోలస్ పూలు పరిశోధన స్థానంలో చూపరులను కనువిందు చేస్తుందన్నారు. దీంతో పాటు గత ఏడాది ఎల్లో, పావియా, లిల్లీ రకాలను ఏషియాటిర్ లిల్లీయంలో పావియా రకాన్ని తీసుకువచ్చి ఇక్కడ పరిశీలించడం జరిగిందన్నారు. అది విజయవంతమైందని, ఫలితాలను దృష్టిలో పెట్టుకొని ఈ ఏడాది ఏషియాటిక్, లిలీయం, ఓరియాటిక్, లిలీయం, అనే రకాలను ఏషియోటిక్ లిలీయంలో ఆర్బాటిక్స్, పావియా పెరాన్, యిరానో ఇటువంటి రకాలను రోమియో, టెరాకో, మోంటినో రకాలు వివిధ రంగులకు చెందినవని తెలిపారు. ఏషియాటిక్ లిలీయంలో ఒకే రంగు పువ్వులు పూస్తాయన్నారు. ఓరియంటల్ లిలీయంలో రెండు, మూడు రకాల రంగుల పూలు పూస్తాయన్నారు. ఈ రంగులకు చెందిన వివిధ పూల సాగులు పరిశీలించడం జరిగిందన్నారు. ఈ ఏడాది పరిశోధనలన్నీ విజయవంతమయ్యి పుష్పాలు వికసించడం జరిగిందని తెలిపారు. ఇవి మన గిరిజన ప్రాంతంలోని గిరిజన రైతులక ఆర్థిక స్తోమతకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ప్రత్యామ్నాయ సాగు కింద ఈ పూలు వివిధ రకాలుగా ఉపయోగించుకోవచ్చునన్నారు. శుభకార్యాల అలంకరణలకు, బొకేలకు, వినియోగిస్తే అధిక లాభాలు పొందడానికి ఎక్కువ అవకాశం ఉంటుందన్నారు. మన ప్రాంతం నుంచి విశాఖ, కాకినాడ, తుని దగ్గరలో ఉన్నటువంటి సిటీలకు వీటిని పంపించినట్లయితే అధిక లాభాలను ఆర్జించవచ్చున్నారు. వీటిని విదేశాలకు కూడా ఎగుమతి చేసే అవకాశం ఉందన్నారు. భవిష్యత్తులో మన గిరిజన ప్రాంత రైతులకు,యువతకు ఈ సాగు వైపు ముగ్గు చూపే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని శీతల ప్రాంత పూల మొక్కలు అయిన రెనాన్, కిల్లస్, టూలిప్స్ వంటి వివిధ పుష్పల మొక్కలను ఇక్కడ పరిశీలిస్తున్నామన్నారు. వాటి ఫలితాలను కూడా జోడించి భవిష్యత్తులో ఒక సమగ్రమైనటువంటి ప్రణాళికను రూపొందించి, ఈ ప్రాంత గిరిజనుల రైతులందరికి ఈ పూల సాగు కార్యక్రమానికి అగ్రి టూరిజంలో భాగంగా భవిష్యత్తులో గిరిజనులకు అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# నాడు-నేడు పనులపై జిల్లా కలెక్టర్ అసంతృప్తి .. ఈఈకు షోకాజ్ నోటీసు

పాడేరు, జనవరి10,ప్రభాతవార్త

నాడు- నేడు కింద చేపట్టిన జి. మాడుగుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనులలో నాణ్యతా లోపాలు గుర్తించిన కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత కార్య నిర్వాహక ఇంజినీర్ బాల సుందర బాబుపై తీవ్ర ఆగ్రహం వ్యక్త పరిచి షోకాజ్ నోటీసు జారీ చేయాల్సిందిగా ఆదేశించారు. మంగళవారం జి.మాడుగుల మండలంలో పర్యటించిన కలెక్టర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి నాడు- నేడు పనులను పరిశీలించారు. అదే విధంగా ఆసుపత్రిలో సౌకర్యాల పట్ల అసంతృప్తి వ్యక్త పరిచిన కలెక్టర్ బెడ్ షీట్లు ఎప్పుడికప్పుడు మార్చాలని, పారిశుధ్యం మెరుగు పరచాలని మెడి కల్ అధికారిని ఆదేశించారు. ఆసుపత్రి అభివృద్ధి నిధులను వినియోగించి అవసరమైన మందు లు, బెడ్ షీట్లు కొనుగోలు చేయాలని ఆదేశించారు. ఆసుపత్రి నిర్వహణపై అసంతృప్తి వ్యక్త పరి చిన కలెక్టర్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి జమాల్ బాషాను ఆసుపత్రి సందర్శించి పూర్తి నివే దిక సమర్పించాలని ఆదేశించారు. ఆరోగ్యశ్రీ నమోదులు తప్పనిసరిగా చేయాలన్నారు. ఈ సందర్భంగా గేమ్మలి, జి.మాడుగుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వారి కోరికపై రెండు డెలివరీ టేబుల్స్ మంజూరు చేశారు. బర్త్ వెయిటింగ్ హాల్‌కు సంబంధించి ఫుడ్ బిల్లులు వెంటనే అప్లోడ్ చేయాలని ఆదేశించారు. ముందుగా జి.మాడుగుల సంతను సందర్శించిన కలెక్టర్ అక్కడ కాఫీ, అల్లం, పసుపు, రాజ్మా వర్తకులతో చర్చించి గిట్టుబాటు ధరకు మాత్రమె అమ్ముకోవాలని, రైతు నష్టపోకుండా చూడాలని సూచించారు. కాఫీ లైజన్ వర్కర్, ఉద్యాన, వ్యవసాయ సహాయకులు, సబ్ అసిస్టంట్ ఒక బృందంగా ఏర్పడి రైతులకు ధరలపై అవగాహన కల్పించాలని సూచించారు. పసుపులంక, గొడుగుమామిడి, తోక గరువు గ్రామాల రైతులతో మాట్లాడిన కలెక్టర్ వారికి పసుపు, రాజ్మా అమ్మకాలకు సంబంధించి కొనుగోలు దారులతో చర్చించి మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. సొలభం పంచాయితీ రీమలి గ్రామం రైతులు కమ్యూనిటి కాఫీ పల్పింగ్ యూనిట్ మంజూరుకు కోరగా రైతులు ఐక్యంగా ముందుకు వచ్చి 50% పెట్టుబడి పెడితే మిగిలిన 50% ఇవ్వడానికి కలెక్టర్ సుముఖత వ్యక్త పరిచారు. ఎం.నిట్టపాడులో కాఫీ కొనుగోలు చేసిన వర్తకులతో మాటాడి కాఫీ కొనుగోలులో తేమ ఉందని బస్తాకి రెండు కేజీలు తగ్గించటం సరికాదని, 600 గ్రాములు మించి తగ్గించరాదని కలెక్టర్ ఆదేశించారు. జిసిసి కుడా కాఫీ కొనుగోలులో వీలైనంత ఎక్కువ ధరకు కొనుగోలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కాఫీ ఎ.డి అశోక్, జిసిసి డిఎం కె.పార్వతమ్మ, ఎంపిడిఓ లోహిత్ సాగర్, ఆయా పంచాయితీ సర్పంచ్లు పాల్గొన్నారు.

# మారేపల్లిలో డిప్యూటీ సీఎం బూడి పర్యటన

మాడుగుల జనవరి 10 ప్రభాతవార్త

ప్రభుత్వం నిర్వహిస్తున్న గడపగడపకు కార్యక్రమంలో భాగంగా మాడుగుల నియోజకవర్గం దేవరపల్లి మండలంలోని మారేపల్లి గ్రామ సచివాలయంలో మంగళవారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు పర్యటించి గడపగడపలో ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రభుత్వం ద్వారా అందిన లబ్ధిని వివరిస్తూ రానున్న రోజుల్లో కూడా మరింత లబ్ధి చేకూరాలంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని దీవించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ మత్స్య శాఖ, ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకంలో భాగంగా మరేపల్లి గ్రామంలో మంత్రి బూడి ముత్యాలనాయుడు చేతులు మీదుగా 17 మందికి మోటార్ సైకిళ్ళను మాడుగుల, చీడికాడ, దేవారపల్లి, కోటపాడు మండలాల లబ్ధిదారులకు అందజేశారు. గ్రామ ప్రజల నీటి అవసరాల కోసం రూ.49 లక్షలతో ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. రూ.40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం భవనాన్ని, రూ.17.50 లక్షలతో నిర్మించిన వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ భవనాన్ని, మంత్రి ప్రారంభించారు. అనంతరం 3లక్షల చేప పిల్లలను రైవాడ జలాశయంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమం మండల ఎంపిపి రాజేశ్వరీ భాస్కర రావు, ఎంపీడీఓ పార్టీ అధ్యక్షులు బాబురావు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# ఓవర్ స్పీడ్ వాహనాలపై ప్రత్యేక డ్రైవ్

మాధవధార, జనవరి 10 ప్రభాతవార్త

వేగ పరిమితికి మించి వేగంగా ప్రయాణం చేస్తున్న వాహనాలను నిరోధించడానికి ఇంటర్ సెక్టర్ వెహికల్ ద్వారా మంగళవారం కంచరపాలెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోగల రామన్న కాలనీ ఎన్ఎస్టీఎల్ మధ్యలో గల జాతీయ రహదారిపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్‌లో భాగంగా అధిక వేగంతో ప్రయాణం చేస్తున్న వాహనాలను గుర్తించే ఇంటర్ సెక్టర్ వాహనంలోగల అధిక వేగాన్ని గుర్తించే సాధనం సహాయంతో అధిక వేగంతో ప్రయాణం చేస్తున్న 123 వాహనాలను గుర్తించి వాటిపై కేసులు నమోదు చేశారని తెలిపారు. కంచరపాలెం ట్రాఫిక్ సిఐ మళ్ళ అప్పారావు ఆధ్వర్యంలో హెడ్ కానిస్టేబుల్స్ నాగేశ్వరరావు, తాతబాబు, సిబ్బంది శ్రీనులతో కలసి పరిమితికిమించి వేగంగా ప్రయాణం చేస్తున్న వాహనాలను ఇంటర్సెఫెటర్ వాహనం ద్వారా గుర్తించి వారిపై కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా కంచరపాలెం ట్రాఫిక్ సిఐ మళ్ళ అప్పారావు మాట్లాడుతూ రోడ్లపై నిర్దేశించిన పరిమితికి మించి వేగంతో ప్రయాణం చేసిన నేరమని వాహన చోదకులు వాహనాలు నడిపేటప్పుడు సదరు మార్గంలో నిర్దేశించిన వేగ పరిమితులోనే వాహనాలు నడపాలని అంతకు మించిన వేగంతో వాహనాలు నడుపుట నేరమని, అధిక వేగమే ప్రమాదలకు కారణాలు అవుతున్నాయని కావున వాహన చోదకులు రోడ్లు కండిషన్స్ ప్రకారం నిర్దేశించిన వేగంలోనే ప్రయాణించాలని సూచించారు. వాహన చోదకులు పరిమితికి మించిన వేగంతో వాహనాలు స్పీడుగా నలిపితే వారిపై కేసులు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

# రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి.. మరొకరి గాయాలు

చోడవరం జనవరి 10 ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందగా మన వ్యక్తి గాయలు పాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంఘటన మంగళవారం రాత్రి చోడవరం మండలం రాయపు రాజుపేట సమీపంలో జరిగింది. చోడవరం ఎస్ఐ అందించిన వివరాలు ప్రకారం కేకోటిపాడు మండలం పైడింపేట గ్రామానికి చెందిన కే.సాయి (19) అనే వ్యక్తి, మోటార్ సైకిల్‌పై మరో వ్యక్తితో కలిసి రాయపురాజుపేట వెళ్తున్నాడు. అదే దారిలో వెళ్తున్న లారీ కుడివైపు వున్నా మట్టిరోడ్డులోకి టర్నింగ్ తీసుకోవడంతో స్కూటీ వచ్చి లారీకి ఢీకొట్టింది దీంతో స్కూటర్‌పై ప్రయాణిస్తున్న సాయికి తలపై బలమైన గాయమై మృతి చెందాడు. ఇక స్కూటర్ వెనుక కూర్చున్న రెండో వ్యక్తికి కాలికి గాయాలవడంతో 108 అంబులెన్సులో అనకాపల్లి ఎన్టీఆర్ వైద్యాలయానికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

# మారుమూల జర్రిల కొత్తూరు గ్రామాన్ని సందర్శించిన ఏఎస్‌పి ప్రతాప్ శివ కిషోర్

## సమస్యల పరిష్కారానికి సహకరిస్తాం: ప్రజలతో ఏఎస్‌పి ప్రతాప్ శివ కిషోర్ వెల్లడి

గూడెంకొత్తవీధి జనవరి 10 ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి మండలంలో చింతపల్లి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ ప్రతాప్ శివ కిషోర్ జర్రిల పంచాయితీ పరిధిలోగల జర్రిల కొత్తూరు గ్రామాన్ని సందర్శించి గ్రామస్తులతో సమావేశం నిర్వహించి గ్రామ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గతంలో గంజాయి పంటలు ఎక్కువగా ఉండే ఈ గ్రామ పరిసర ప్రాంతాల్లో ఎక్కడ కూడా గంజాయి పంట లేకుండా రాజ్మా చిక్కుల్లు కాఫీ పంటలు పండిస్తుండడంతో ఏఎస్‌పి గ్రామస్తులను అభినందించారు. గ్రామస్తులందరూ కలిసిమెలిసి ఉండాలని ఎటువంటి గొడవలు లేకుండా ప్రశాంతంగా ఉండాలన్నారు. నాటుసారా కాయడం తాగడం వంటివి చేయవద్దని హెచ్చరించారు. పిల్లలను పాఠశాలలకు పంపించి వాళ్ళని విద్యావంతులను చేయాలని చింతపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రమేష్, గూడెంకొత్తవీధి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అశోక్ కుమార్‌లకు సూచించారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
25 Glorious years
వార్త
బుధవారం, 11 జనవరి 2023

## ఈ రాజకీయం

# కోలగట్లకు ఇరకాటమే!

వైయస్ఆర్ కాంగ్రెస్

విజయనగరం (ప్రభాతవార్త) :

ఉపసభాపతి కోలగట్ల వీరభద్రస్వామి కాళ్ళకు పెద్ద ముడే పడింది.. డిప్యూటీ మేయర్ పదవిలా డిప్యూటీ ఎమ్మెల్యే పదవి ఉండాలంటే కుదరదే.. విజయనగరం మేయర్ పదవిని తన అనుచరుడి సతీమణికి కట్టబెట్టి కూతుర్ని డిప్యూటీ మేయర్ చేసి తద్వారా విజయనగరం కార్పొరేషన్‌ను తన గుప్పిట్లో పెట్టుకున్న కోలగట్ల రానున్న రోజుల్లో డిప్యూటీ ఎమ్మెల్యే పదవిని కూడా సృష్టించి విజయనగరం అసెంబ్లీలో తన ప్రభ చెదరిపోకుండా చూసుకోవాల్సిన సంకట పరిస్థితులు సంభవిస్తాయేమో... అది సాధ్యమయ్యే పని కాదు కదా... అలా స్వామి ఇరకాటంలో పడేలా పిళ్ళా విజయకుమార్, అవనాపు విజయ్ బంతిని ఆయన కోర్టులోకి నెట్టారు..!

ఇంతకీ అసలు కథేమిటంటే... విజయనగరం నియోజకవర్గం వైసిపి టికెట్ ఈసారి బిసిలకు కేటాయించాలనే నినాదాన్ని అవనాపు విజయ్.. పిళ్లా విజయకుమార్ ఏ ముహూర్తాన ఎత్తుకున్నారో అప్పటి నుంచి స్వామి సీటు కింద కుంపటి రగిలినట్టే అయింది. మొదట్లో స్వామి అదేదో ఆషామాషీ వ్యవహారంగా తీసుకున్నా ముఖ్యమంత్రి జగన్ కూడా ఈసారి బిసిల వైపు మొగ్గు చూపుతుండడం కొంత ఇబ్బందికర పరిస్థితికి దారి తీసింది. ఈలోగా విజయనగరం నియోజకవర్గంలో బిసిలంతా ఐక్యతారాగం అందుకోవడం మరో ఆసక్తికర పరిణామం. తమలో ఎవరికి టికెట్ ఇచ్చినా గెలిపించుకుని విజయనగరం స్థానం నుంచి ఈసారి బిసి సభ్యున్ని శాసనసభకు పంపి చరిత్ర సృష్టిస్తామని ఢంకా బజాయిస్తున్నారు.

ఇప్పుడు కథ ముదురు పాకాన పడింది. ఈలోగా స్వామి కూడా బిసిల ఓట్ల కోసం ఎర వేస్తూ మొన్నటికి మొన్న నగరంలో సావిత్రీ భాయి పూలే విగ్రహాన్ని కార్పొరేషన్ నిధులతో ఏర్పాటు చేసి కొంత హంగామా చేశారు. అయితే కార్యక్రమంలో సాక్షాత్తు మంత్రి బొత్స.. జెడ్పీ చైర్మన్ చిన్న శ్రీను.. తదితర బిసి నాయకులంతా పాల్గొనడంతో మొత్తానికి అది బిసి నేతల కార్యక్రమంగా మారిపోయింది. స్వామి వ్యూహం అలా బెడిసి కొట్టినట్టే అయింది.

ఇదిలా ఉండగా వైసిపి విజయనగరం టికెట్ బిసిలకే ఇవ్వడం అనివార్యమైన పరిస్థితుల్లో అదేదో తన వర్గానికే చెందిన బిసికి టికెట్ వచ్చేలా చేసి అలా నియోజకవర్గంపై తన పట్టు చేజారిపోకుండా చేసుకోవాలన్న ఆలోచన స్వామి చేస్తున్నట్టు సమాచారం ఉంది. ఇదే వ్యూహాన్ని ఆయన విజయనగరం కార్పొరేషన్లలో అమలు చేసి అక్కడ అధికారం మొత్తాన్ని తన గుప్పిట్లో పెట్టుకున్న సంగతి బహిరంగ రహస్యమే.

ఎమ్మెల్యే టికెట్ విషయంలో అదే ప్లాన్ అమలు చెయ్యాలని ఆయన భావిస్తున్నారట. అయితే ఇది అంత సులభంగా సాధ్య పడేది కాదు. ఇప్పుడు పిళ్లా, అవానాపు కొత్త రాగం అందుకున్నారు. తమ వర్గానికే కాక స్వామి వర్గంలో ఎవరికైనా టికెట్ దక్కేలా ఆయన పెద్ద మనసుతో టికెట్ త్యాగం చేసి బిసిల పట్ల తనకు గల అభిమానాన్ని రుజువు చేసుకోవాలని కోరుతున్నారు.

**ఇది స్వామికి మరో పరీక్షే..!**

మొదట తాను టికెట్ వదులుకోవడానికి సిద్ధపడాలి.. తన వర్గంలో ఎవరికైనా టికెట్ దక్కేలా చేసుకోవాలి.. నిజానికి స్వామిని నమ్ముకుని ఎంతో కాలం నుంచి ఆయన వెంట ఉన్న ప్రధాన అనుచరుల్లో ఒకరిద్దరికి ఎమ్మెల్యే టికెట్ మీద ఆశ లేకపోలేదు. మొన్న మేయర్ పదవే తమకు ఇస్తారని ఆశపడితే అది కాస్త పూర్తిగా తన చెప్పు చేతల్లో ఉండే వ్యక్తి సతీమణికి కట్టబెట్టి మరోవైపు కుమార్తె శ్రావణిని డిప్యూటీ మేయర్ చేసి కార్పొరేషన్‌లో చక్రం తిప్పుతున్నారు. కార్పొరేషన్‌లో గనక అది సాధ్యపడింది. ఎమ్మెల్యే విషయంలో అది జరిగేది కాదు. తనకు నమ్మకస్థుడు.. విశ్వాసపాత్రుడు అయిన వ్యక్తిని ఎమ్మెల్యే చేసి చక్రం తిప్పుదామని అనుకున్నా అసెంబ్లీ స్థాయిలో అదంతా జరిగేది కాదు.

పోనీ డిప్యూటీ ఎమ్మెల్యే పదవి అస్సలు రాజ్యాంగంలోనే లేదాయె... ఇంతా చేసి గెలిచిన బిసి వ్యక్తి ఎల్లకాలం తన అదుపాజ్ఞల్లో ఉంటాడని అనుకోడానికి లేదు.. అక్కడ ఉన్నది ఎమ్మెల్యే పదవి.. ఒకసారి మజా రుచి చూసాక పద్ధతి మారుతుంది. మొత్తానికి ఈసారి నియోజకవర్గం చేజారితే ఇక స్వామి శకం ప్రమాదంలో పడినట్టే.. ఏం జరుగుతుందో చూడాలి.. మొత్తానికి విజయనగరం వైసిపి రాజకీయాలు రసకందాయంలో పడినట్టే..కుడితిలో ఎలక పడ్డ చందమే..

## విజయనగరం బీసీల ఖిల్లా..

**– వైసీపీ టికెట్ బీసీలకే ఇవ్వాలి – బీసీ నినాద సారధి పిళ్లా విజయ్‌కుమార్**



విజయనగరం, జనవరి 10 (ప్రభాత వార్త) :

విజయనగరం బీసీల ఖిల్లా అని, వైసీపీ టికెట్ బీసీలకే ఇవ్వాలని బీసీ నినాద సారధి, వైసీపీ సీనియర్ నాయకుడు పిళ్లా విజయ్‌కుమార్ మరో మారు నినదించారు. మంగళవారం స్వర్గీయ అవనాపు సూరిబాబు స్వగృహంలో ఆయన కుమారుడు అవనాపు విజయ్‌తో కలిసి ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో విజయ్‌కుమార్ మాట్లాడారు. విజయనగరం నియోజకవర్గంలోని ప్రజల మనోభావాలను, పెద్దల ఆలోచనా విధానం తెలుసుకోవడం జరిగిందన్నారు. ఈ జిల్లాలో 9 అసెంబ్లీ సీట్లలో, మూడు సీట్లు రిజర్వేషన్లకు పోగా మిగిలిన ఆరు సీట్లలోని విజయనగరం నియోజకవర్గం టికెట్ ఓసీలకు ఇవ్వడం దారుణమని, అన్యాయమని తొలి నుంచీ తాము గొంతెత్తి నినదిస్తున్నామన్నారు. అప్పటికి నూతనంగా వచ్చిన తమ వైఎస్ఆర్ పార్టీ కావడం, ఇతర కారణాలు వల్ల అప్పటి వరకు పార్టీకి పెద్ద దిక్కుగా ఉన్న అవనాపు సూరిబాబు కుటుంబంలో వారికి కాకుండా, అప్పటికప్పుడు పార్టీలో చేరిన వారికి నాయకులు టికెట్ ఇచ్చారని తెలిపారు. నాటి పార్టీ పెద్దల కోరిక మేరకు జగన్మోహన్ రెడ్డిని సీఎం చేసేలా పార్టీ కోసం కృషి చేస్తామని జిల్లాలో రాజకీయ పెద్దలు సాంబశివరాజు, అవనాపు సూరిబాబు, తాను శపథం పూనామన్నారు. సాంబశివరావు రాజకీయ అనుభవం, ఎత్తుగడలతో విజయనగరం నియోజకవర్గంలో ఎట్టికేలక వైఎస్ఆర్‌సీపీ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిందని తెలిపారు. అప్పటి పరిణామాల్లో టికెట్ వస్తుందని ఆశాభావంతో ఉన్న అవనాపు విజయ్‌ను ఆ ఎన్నికల్లో ఆగిపొమ్మని, పార్టీకి ఈ ఎన్నికలు కీలకమని, అధికారంలోకి రాగానే తనకు సముచిత స్థానం ఇస్తామని జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చారని గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో టికెట్ ఇస్తామని నాయకుడు చెప్పిన మాటకు తలొగ్గిన విజయ్ పార్టీ గెలుపు కోసం కృషి చేశారని తెలిపారు. న్యాయం చేస్తారన్న ధీమాతో, ఆనాటి నుంచి జగన్మోహన్ రెడ్డి, షర్మిల పాదయాత్రల్లో సైతం అనేక వ్యయ ప్రయాసలకోర్చి విజయ్ పార్టీ అవనాపు కుటుంబం ఆ పార్టీ పెద్దలకు కేంద్ర స్థానంగా నిలిచిందన్నారు. ఇక ఈనాటి పరిస్థితుల విషయానికొస్తే, విజయనగరం నియోజకవర్గంలో 2.30 లక్షల ఓటర్లు ఉన్నారని, వారిలో 2.10 లక్షల మంది బీసీ ఓటర్లు ఉన్నారని వివరించారు. ఇంత మంది బీసీలున్న నియోజకవర్గంలో టికెట్ బీసీలకు ఇవ్వడం న్యాయమా, ఓసీలకు ఇవ్వడం న్యాయమా అని ప్రశ్నించారు. దీన్ని ప్రజలు గమనించాలని కోరారు. ప్రజల అభీష్టానికి తాము నాంది పలుకుతూ, బస్సు యాత్రకు వచ్చిన మంత్రులకు, పార్టీ ఇన్‌చార్జి విజయ సాయి రెడ్డి, మంత్రి బొత్సకు, పార్టీ జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావుకి టికెట్ బీసీలకు ఇవ్వాలని వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని వివరించారు. అప్పటి నుంచి విజయనగరం బీసీల ఖిల్లా అని నినాదం ఊపందుకుందని తెలిపారు. సీఎం జగన్మోహన్ రెడ్డి కూడా ఏ పార్టీకైనా వెన్నుముక బీసీలేనని గుర్తించి, అధికారంలోకి రావాలంటే బీసీలే బలమని గుర్తించి, ఇటీవల బీసీ గర్జన నిర్వహించారని గుర్తు చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో విజయనగరంలో సావిత్రి బాయి పూలే విగ్రహం పెట్టడం శుభపరిణామమన్నారు. ఈ క్రమంలోనే విజయనగరం బీసీలకు టికెట్ కూడా వస్తుందన్న ఆశాభావంతో ఉన్నామన్నారు. ఇక్కడ బీసీలకు ఎవరికిచ్చినా వారి గెలుపు కోసం తాము కృషి చేసి, జగన్మోహన్ రెడ్డికి బహుమానంగా అందిస్తామన్నారు. స్థానిక ఎమ్మెల్యే బీసీలకు టికెట్ వచ్చేందుకు కృషి చేసి, బీసీల హృదయాల్లో స్థిరస్థాయిగా నిలిచిపోవాలని కోరారు. వైఎస్ఆర్‌సీపీ బీసీ యువ నేత అవనాపు విజయ్ మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి బీసీలకు ఎంతో న్యాయం చేస్తున్నారన్నారు. ఆర్థికంగా, రాజకీయంగా బీసీలను ఆదుకుంటున్నారన్నారు. అదే క్రమంలో విజయనగరం బీసీల మనోభిప్రాయాలను, ఆలోచనలను పరిగణనలోకి తీసుకుని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ నియోజకవర్గం టికెట్ బీసీలకు ఇస్తారని ఆశిస్తున్నామని తెలిపారు. ఈ నియోజకవర్గంలో ఎన్నో బీసీ కులాలు వారున్నారని, వారందరి మనోభావాలను పరిగణనలోకి తీసుకుని, వారిలో ఎవరికి పార్టీ టికెట్ ఇచ్చినా, వారి గెలుపునకు కృషి చేస్తామని కోరుకుంటున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు గాడు అప్పారావు, పొట్నూరు పద్మ, వెంకటరాజు, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క బేటీకే జగన్ భయపడ్డాడు




శృంగవరపుకోట, జనవరి 10 ప్రభాతవార్త :

టిడిపి అధినేత చంద్రబాబు, జనసేన అధినేత జగన్‌ల మధ్య జరిగిన ఒక్క బేటీకే సీఎం జగన్ భయపడ్డాడని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి మధుసూదనరెడ్డి అన్నారు. మంగళవారం ఎస్.కోట జనసేన పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మధుసూదనరెడ్డి పాల్గొని మాట్లాడుతూ చంద్రబాబును పరామర్శించడానికి పవన్ కళ్యాణ్ వెళితే వైసీపీ నేతలు ఎందుకు వణుకుపోతున్నారో తెలియడం లేదన్నారు. ఇంకా ముందుముందు చంద్రబాబు పవన్‌ల మధ్య చాలా బేటీలు ఉన్నాయని వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపడమే ఈబేటికి ముఖ్య ఉద్దేశ్యమన్నారు. చీకటి జీవోలతో ప్రతిపక్షాల ప్రచారాలను అడ్డుకోవడం తగదన్నారు. పవన్ కళ్యాణ్ పై వైసీపీ నేతలు అంబటి, అమర్నాధ్,రోజా,జోగి రమేష్ చేస్తున్న ఆరోపణలును ఆయన తిప్పి కొట్టారు.వైసీపీ నేతలు ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని ఆయన హెచ్చరించారు. శ్రీకాకుళం జిల్లా రణస్థలంలో ఈనెల12వ తేదీన పవన్ కళ్యాణ్ సమక్షంలో జరగనున్న యువశక్తి కార్యక్రమానికి పెద్ద ఎత్తున యువత తరలి రావాలని సమస్యలు చెప్పుకోవాలని, జనసేన పార్టీతోనే యువతకు మంచి భవిష్యత్తు ఉంటుందని ఆయన తెలిపారు. రానున్న ఎన్నికల్లో జనసేన పార్టీని గెలిపించాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో ఎస్ కోట నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు,పబ్లిసిటీ కమిటీ జాయింట్ కన్వీనర్ వబ్బిన సత్యనారాయణ, వబ్బిన సన్యాసినాయుడు,మండల జనసేన పార్టీ అధ్యక్షుడు రామకోటి, నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సమస్యలపై తాహశీల్దార్‌కు వినతి



సాలూరు, జనవరి 10 ప్రభాతవార్త :

అంగన్వాడీలకు కనీస వేతనం పెంచాలని,ఫేస్ యాప్ రద్దు చేయాలని, అంగన్వాడీ కేంద్రాలకు కనీస సౌకర్యాలు కల్పించాలని అలాగే వివిధ సమస్యలపై అధ్యక్షురాలు బలగ రాధ ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు పట్టణ ఎమ్మార్వో రామస్వామికి వినతిపత్రం అందించారు. మంగళవారం ఉదయం తాహశీల్దార్ కార్యాలయం వద్ద సాలూరు అర్బన్ ,అంగన్వాడి అంగన్వాడి కార్యక ర్తలు నిర సన చేపట్టారు. అనంతరం వారు మాట్లాడు తు రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడి సెంటర్ల పరిధిలో ఉన్న పేద గర్భి ణీలు, బాలింతులు, చిన్నపిల్లలకు అనేక సేవలు అంగన్వాడి కార్యకర్తలు అందిస్తున్నారన్నారు. వైయస్సా ర్ సంపూర్ణ పోషణ చార్జీలు పెంచాలని, పర్యవేక్షణ పేరుతో వేధింపులు ఆపాలని, కనీస వేతనం 26, 000 పెంచాలన్నారు. సీనియారిటీ ప్రకారం వేతనాలు ఇవ్వాలని, సూపర్వైజర్ పోస్టులకు వయో పరిమి తొలగించాలని ఇలా అనేక సమస్యలపై మాట్లాడారు. సెక్టార్ లీడర్లు వరలక్ష్మి, సత్యవతి, విజయ, సత్యసూ ర్యకళ, రాజే శ్వరి రమణమ్మ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**– సెబ్ జిల్లా ఎఎస్పి అష్మా పరీన్**



నెల్లిమర్ల, జనవరి 10, ప్రభాతవార్త :

విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (సెబ్) జిల్లా అదనపు ఎస్పీ ఆష్మా పరీన్ సూచించారు. స్థానిక సికెఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం సెబ్ నెల్లిమర్ల అధికారుల ఆధ్వర్యంలో మత్తు రహిత సమాజ నిర్మాణంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మజ్జి సత్యనారాయ ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి సెబ్ ఎఎస్పీ అష్మా పరీన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మత్తు పదార్థాలకు, మాదక ద్రవ్యాలకు అలవాటయితే ఆరోగ్యంతో పాటు జీవితం నాశనమవుతుందని ఈ విషయాన్ని ప్రతి ఒక్క విద్యార్థి తెలుసు కోవాలన్నారు. క్రమశిక్షణ విద్యార్థి దశ నుంచే అవసరమని అన్నారు. మత్తు పదార్థాలు వినియోగించినా, అమ్మకం చేసినా చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సెబ్ విజయనగరం అసిస్టెంట్ సూపరింటెండెంట్ శైలజారాణి, నెల్లిమర్ల సిఐ జీఎస్ రాజశేఖరనాయుడు, ఎస్ఐ నాగలక్ష్మి, నెల్లిమర్ల శాంతి భద్రతల విభాగం ఎస్ఐ పి.నారాయణరావు, కళాశాల ప్రిన్సిపాల్ మజ్జి సత్యనారాయణ, అధ్యాపకులు చంద్రశేఖర్, రమాదేవి మాట్లాడారు.

## జీవో నెంబర్ ఒకటి రద్దు చేయాలి

**– సీఐటీయూ జిల్లా కార్యదర్శి బివి రమణ డిమాండ్**



గరుగుబిల్లి, జనవరి 10 ప్రభాతవార్త :

కార్మిక వర్గ పోరాటాలను, ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజలు చేసే నిరసనలను అణిచివేసే జీవో నెంబర్ 1ని రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బి.వి.రమణ డిమాండ్ చేసారు ఈమేరకు మంగళవారం గరుగుబిల్లి, నాగూరు గ్రామాలలో సీఐటీయూ ఆధ్వర్యంలో వివిధ రంగాల కార్మికులతో నిరసన ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఎన్నడూ లేనివిధంగా భారత రాజ్యాంగం కల్పించిన భావ ప్రకటనా స్వేచ్ఛను హరించే విధంగా జీవో నెంబర్ ఒకటిని రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి వ్యతిరేకమని విమర్శించారు. ఇప్పటికైనా ప్రజా ఉద్యమాలపై ఇలాంటి నిర్బంధం ప్రయోగించే చర్యలు విరమించుకోవాలని డిమాండ్ చేసారు. లేనియెడల ప్రజాగ్రహానికి రాష్ట్ర ప్రభుత్వం గురికాక తప్పదని హెచ్చరించారు. సీఐటీయూ జాతి మహాసభలు జనవరి 18 19 20 తేదీలలో బెంగళూరులో జరుగుతున్న నేపథ్యంలో సీఐటీయూ జెండాలను గరుగుబిల్లి బస్టాండ్ ఆవరణలో, నాగురు రైస్ మిల్లుల సెంటర్లో ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు వెంకట్ నాయుడు, బాబురావు ,నాగేశ్వరరావు, అంగన్వాడి యూనియన్ నాయకులు గౌరీ, సావిత్రమ్మ, ఆరుణకుమారి, చంద్రయ్య ,ఎం ప్రసాద్ రావు, తదితరులు పాల్గొన్నారు.


## శంబర పోలమాంబ జాతరపై సమీక్ష



మక్కువ, జనవరి 11 ప్రభాతవార్త :

గిరిజనుల ఆరాధ్య దేవత శంబర పోలమాంబ జాతర గురించి ఆర్డీవో కే హేమలత మంగళవారం శంబరలో వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో పోలమాంబ జాతరకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులను ఆర్డీవో హేమలత అడిగి తెలుసుకున్నారు. డీఎస్పీ సుభాష్ మాట్లాడుతూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా పోలీస్ శాఖ నిరంతరం పర్యవేక్షిస్తుందని ఆర్డీవోకు తెలిపారు. సినిమాను యోగ్యతను ఆర్ అండ్ బి మరియు అటవీ శాఖ అధికారులు సంయుక్తంగా ధ్రువ పత్రం సమర్పిస్తామని తెలియజేశారు. విద్యుత్ శాఖ జేఈ పి శాంతారామ్ మాట్లాడుతూ ఇప్పటికే సుమారు కోటి రూపాయల వరకు విద్యుత్ స్తంభాల పునరుద్ధనకు శాంక్షన్ అయిందని పనులు కూడా చాలావరకు పూర్తి చేస్తున్నామని జేఈ తెలియజేశారు. ఏపీఎస్ఆర్టీసీ సాలూరు నుండి శంబరకు 33 బస్సులు పార్వతీపురం నుండి శంబరకు 33 బస్సులు తిప్పనున్నట్టు ఆర్టీసీ అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా దేవాదాయ అధికారిని కేఎల్ సుధారాణి, పోలమాంబ కార్యనిర్వహణ అధికారి వాకచర్ల రాధాకృష్ణ, ఆరోగ్యశాఖ, పంచాయతీరాజ్ శాఖ, రవాణా శాఖతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పంట నూర్పిడి యంత్రం బోల్తా ఇరువురు మృతి





బొబ్బిలి, జనవరి 10 ప్రభాతవార్త :

పంటనూర్పిడి యంత్రం బోల్తాపడి ఇరువుమహిళా కూలీలు మృతి చెందిన ఘటన బొబ్బిలి మండలం అన్నంనాయుడు వలస గ్రామంలో చోటుచేసుకొంది. ఇద్దరు మహిళలు గొర్జి తిరుపతమ్మ (50), కొల లక్ష్మణమ్మ(48) మృతి చెందారు. గేదెల శ్రీదేవి, మడక సత్యవతిలకు తీవ్రగాయాలు కావడంతో మెరుగైన వైద్యం కోసం విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రోజు కూలీకి వెళితేకాని పూటగడవని ఆ కుటుంబాలు మంగళవారం ఉదయం ప్రతీ రోజు వల్లే పొట్టకూటికోసం వరిచేను నూర్పుకు బయలుదేరారు. చొక్కాపు చంద్రరావు ట్రాక్టరుతో వరి నూర్పు యంత్రం రెండు ప్రక్కలు బల్లలపై బయలుదేరారు. మధ్యలో గట్టు ఎక్కడంతో ట్రాక్టర్ బోల్తా పడడంతో ఈ ప్రమాదం సంభవించిందని తెలియజేసారు. ప్రమాదం జరగడంతో ఆ గ్రామంలో విషాదచాయలు నెలకోన్నాయి. బొబ్బిలి ఎస్ఐ చదులవాడ సత్యన్నారాయణ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని తెలియజేసారు.


## పాంచాలిలో డిప్యూటీ సీఎంకి ఘన స్వాగతం



పాచిపెంట, జనవరి 10 ప్రభాతవార్త :

మండలంలో పాంచాలి గ్రామంలో మంగళవారం డిప్యూటీ సీఎం గిరిజన శాఖ మాత్యులు పీడిక రాజన్నదొరకు గ్రామస్తులు మహిళలు ఘన స్వాగతం పలికారు. మన ప్రభుత్వం గడపగడప కార్యక్రమంలో భాగంగా గత కొన్ని రోజుల్లో గ్రామంలో గడపగడప కార్యక్రమం నిర్వహించినప్పటికీ కొంతమంది లబ్ధిదారులను కలవలేక పోవడం వలన ఈరోజు మిగిలిన గృహాలకు రాజన్న దొర మరచి పోకుండా ఇంటింటికి వెళ్లి కుటుంబ సభ్యులను కలసి తమ ప్రభుత్వం చేసిన సంక్షేమ ఫలాలను వివరించి అర్హులైన వారందరికీ నవ రత్నాలు అందినివి లేనివి తెలుసు కొన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు నుంచి సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసిన పథకాలు వివరాలను ప్రజలకు వివరించారు. నవరత్నాలకు అర్హులైన వారు ఎవరైనా ఉంటే తక్షణమే మీ యొక్క వాలంటీర్ల ద్వారా తెలియజేయాలని ప్రజలను కోరారు. తమ ప్రభుత్వం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలు పరిష్కరించడమే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ ధ్యేయమని ఆయన అన్నారు. నిరంతరము ప్రజల సేవ చేసుకునే భాగ్యం తమ ప్రభుత్వానికి కల్పించిన ప్రజానీకానికి సీఎంజగన్మోహన్ రెడ్డి, నేను ఎప్పుడు రుణపడి ఉంటామని ఆయన అన్నారు. ఈయన వెంట మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షులు జి.ముత్యాల నాయడు ఎంపీపీ ప్రతినిధి,పాచిపెంట వీరమనాయుడు , పాంచాలి వైయస్సార్ పార్టీ నాయకులు ఎస్ నారాయణరావు పెద్ది బాబు కోటికి పెంట సర్పంచ్ ఇ జ్జాడ అప్పల నాయుడు వైయస్సార్ పార్టీ కార్యకర్తలు సచివాలయం సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

## యువజన సంఘాల ఆధ్వర్యంలో బస్సుయాత్ర



విజయనగరం కలెక్టరేట్, జనవరి 10 ప్రభాతవార్త :

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీల అమలు సాధన కోసం యువజన విద్యార్థి సంఘాల బస్సు యాత్రను నిర్వహించనున్నట్లు విద్యార్థి సంఘాల నాయకులు వెల్లడించారు. ఈ మేరకు భారత ప్రజాతంత్ర యువజన సంఘాల సమాఖ్య(డివైఎఫ్ఐ) నేతృత్వంలో మంగళవారం స్థానిక అంబేద్కర్ భవనంలో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆయా సంఘాల నాయకులు మాట్లాడారు. ఈ నెల 20వ తేదీనుంచి వచ్చే నెల 4వరకు హిందూపురం నుంచి ఇచ్ఛాపురం వరకు ఈ బస్సు యాత్రలో రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై పలు అంశాలను వివరించనున్నామన్నారు. రాష్ట్ర విభజన జరిగి తొమ్మిదేళ్లు గడిచినప్పటికీ విభజన చట్టంలో పేర్కొన్న నిధులు,ప్యాకేజీలు,ఉన్నత విద్యాసంస్థలు, పరిశ్రమలు, ప్రాజెక్టులు కల్పించలేదని,రాష్ట్రానికి ప్రత్యేక హోదా,వెనుకబడిన రాయలసీమ,ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీలతో పాటు విభజన హామీలు ఇవ్వాలని,ప్రత్యేక హోదా ఉంటే కేంద్రం 90శాతం నిధులు గ్రాంట్‌గా ఇస్తుందని దానివలన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ఈ బస్సు యాత్రలో విద్యార్థులు, యువజన సంఘాలు ఐక్యంగా ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత విజయనగరం పార్లమెంటు అధ్యక్షుడు వేమలి చైతన్యబాబు,సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు టి.వి రమణ,సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ,డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎన్.రుద్రప్రసాద్,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రామ్మోహన్,ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నాగభూషణ్,ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్,నాయకులు రామకృష్ణ,వెంకటేష్,సతీష్,హర్ష,రవి,తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.సి, ఎస్.టి సబ్‌ప్లాన్‌చట్టాన్ని కొనసాగించాలి


**– బిబిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టిబాబు**



విజయనగరం కార్పొరేషన్, జనవరి 10 ప్రభాతవార్త :

ఎస్.సి, ఎస్.టి సబ్‌ప్లాన్ చట్టాన్ని కొనసాగించాలని దళిత బహుజన శ్రామిక యూనియన్ (డిబిఎస్‌యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.చిట్టిబాబు డిమాండ్ చేశారు. ఈమేరకు డిబిఎస్‌యు కార్యాలయంలో ఈ చట్టాన్ని కొనసాగించాలని కోరుతూ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్.సి, ఎస్.టి సబ్‌ప్లాన్‌చట్టం 2023 జనవరి 23తో పది సంవత్సరాల కాలపరిమితి ముగుస్తున్నందున ఈ చట్టాన్ని కొనసాగించాలని కోరారు. రాష్ట్ర విభజన తరువాత కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల విధానాల్లో వచ్చిన ప్రాధాన్యతల్లో ఎస్.సి, ఎస్.టి సబ్‌ప్లాన్ చట్టం 2013 అనుకున్న లక్ష్యాలను సాధించుకోలేకపోయిందని ఆయన అన్నారు. రాజ్యాంగ లక్ష్యాలకు అనుగుణంగా దళిత గిరిజనుల జీవన ప్రమాణాల్లో మార్పు తెచ్చేందుకు దోహదపడే ఎస్.సి, ఎస్.టి సబ్‌ప్లాన్ చట్టాన్ని కాలపరిమితితో సంబంధం లేకుండా ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు జరిపి పాత చట్టం స్థానంలో సరికొత్త శాశ్వత చట్టాన్ని రూపొందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిబిఎస్ఇ జిల్లా కార్యదర్శి రాయి ఈశ్వరరావు, శ్రామిక మహిళా విభాగం కన్వీనర్ పీరుబండి సత్యవతి, డొమెస్టిక్ వర్కర్స్ ఫోరం ఆఫ్ ఇండియా కోఆర్డినేటర్ కె.వరలక్ష్మి, దళిత బహుజన శ్రామిక యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు కొత్తపల్లి స్వప్న, సురగాల యమున, కింతాడ పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## మైత్రి మీడియా సంక్రాంతి సంబరాలు



విజయనగరం (ప్రభాత వార్త) :

సంక్రాంతి సంబరాలలో భాగంగా మైత్రి మీడియా, జీతెలుగు సంయుక్తంగా నిర్వహించిన రంగుల రంగవల్లుల రంగోలీ, కిడ్స్ ఫాన్సీ డ్రెస్ పోటీలు అంగరంగ వైభవంగా జరిగాయి. విజయనగరం చరిత్రలో ఎన్నడూలేని విధంగా ఆ సంబరాలు అంబరాన్నంటాయి. బిగ్ బాస్ ఫేం సిరి, జీతెలుగు మేనేజర్ అర్జున్, సినీ నేపథ్య గాయని సురభి శ్రావణిలతో కలిసి విజయనగరం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. క్రిస్మస్, న్యూఇయర్ సందర్భంగా నిర్వహించిన ట్రెజర్ హంట్, సంక్రాంతి సంబరాలలో భాగంగా మంగళవారం గురజాడ కళాభారతిలో మైత్రీ మీడియా ఆధ్వర్యంలో జరిగిన రంగోలీ, కిడ్స్ ఫాన్సీ డ్రెస్ విజేతలకు అతిథులు బహుమతులు అందజేసారు. ఈ సందర్భంగా మైత్రీ మీడియా మేనేజింగ్ డైరెక్టర్, జడ్పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. మైత్రి మీడియా దిన, దిన ప్రవర్ధమానం చెందుతూ, అత్యున్నత టెక్నాలజీని ఉపయోగిస్తూ, వినూత్న ప్రసారాలతో నిరంతరం వినోద, విజ్ఞాన, సందేసాత్మక కార్యక్రమాలను ప్రేక్షకులకు అందిస్తుందన్నారు. మైత్రి మీడియా డైరెక్టర్ అవనాపు విక్రమ్ మాట్లాడుతూ ప్రతి ఏడాది సంక్రాంతి సంబరాలను మైత్రి మీడియా కుటుంబ సభ్యులైన ఉత్తరంధ్ర ప్రేక్షకులు,ఆపరేటర్లతో కలిసి జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. తమకు ఇది ఆనవాయితీగా మారిందని హర్షం వ్యక్తం చేసారు. సనాతన సంప్రదాయాలు, విలువైన సంస్కృతి, కనుమరుగైపోకుండా భావితరాలకు అందాలన్న ఉద్దేశ్యంతో సంక్రాంతి సంబరాలను మైత్రి మీడియా నిర్వహిస్తోందన్నారు. రంగోలి పోటీలలో ప్రధమ బహుమతి పొందిన దివ్య భారతికి యాభై వేలు నగదు, ద్వితీయ బహుమతి పొందిన ఆశకి బంగారు నెక్లెస్, తృతియ బహుమతి పొందిన లక్ష్మికి బంగారు చెవిదిద్దులు, మరో పదిమందికి వెండి దీపపు కుందుల జతలు బహుమతిగా అతిధులు అందించారు.

## విద్యతో పాటు సామాజిక సేవా స్ఫూర్తి అలవర్చుకోవాలి



**విజయనగరం కలెక్టరేట్, జనవరి 10 ప్రభాతవార్త :**

విద్యతో పాటు సామాజిక సేవా స్ఫూర్తిని ప్రతీ విద్యార్థి అలవరుచుకోవాలని ఎజిఎల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బొడ్డెపల్లి నీలిమ అన్నారు. సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా మంగళవారం కళాశాలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు రామవరం గ్రామంలో సేవా కార్యక్రమాలను చేపట్టారు. ఇందులో భాగంగా ఆయా గ్రామాలలో వృద్ధ, అనాధ ఆశ్రమాలలోని వృద్ధులకు, పిల్లలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ నీలిమ మాట్లాడుతూ కళాశాల చైర్మన్ శీర సత్యనారాయణ, సంచాలకులు శీర రవికిరణ్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. విద్యార్థినీ, విద్యార్థులు కేవలం నాలుగు గోడల మధ్య పుస్తక విద్యకే పరిమితం కారదన్నారు. కుటుంబ వ్యవస్థకు మూలమైన సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు ఇతోధికంగా సేవ చేయాల్సిన అవశ్యకతను నీలిమ వివరించారు. పినవేమలి గ్రామంలోని ఎబిసిడి వృద్దాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు. రామవరం గ్రామంలోని అనాదా శ్రమంలోని పిల్లలకు అన్నదానం చేసి, వారికి అవసరమైన దుస్తులు, ఇతర సామాగ్రిని అందజేశారు. విద్యార్థినీ, విద్యార్థులలో సామాజిక సేవా స్ఫూర్తిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## యువనేత గొంప ప్రచారానికి అడుగు పడింది



**శృంగవరపుకోట, జనవరి 10 ప్రభాతవార్త :**

శృంగవరపుకోట నియోజకవర్గ టీడీపీ పార్టీ యువనేత ఎన్ఆర్ఐ గొంపక్రిష్ణ ప్రచారానికి తొలి అడుగు పడింది. ఇప్పటి వరకు తానా సభ్యుడుగా తానా ఆధ్వర్యంలో గొంప క్రిష్ణ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఇకపై కూడా తానా ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎస్ కోట నియోజకవర్గంలో టీడీపీ పార్టీ బలోపేతానికి, పూర్వవైభవాన్ని తీసుకోచ్చేందుకు గొంపక్రిష్ణ నియోజకవర్గంలో అడుగు పెట్టారు. ఒకరకంగా గొంపక్రిష్ణ నియోజకవర్గ నివాసి అయినప్పటికీ ఉద్యోగనిమిత్తం అమెరికాలో ఉన్నారు. గొంపక్రిష్ణ ఇక అమెరికా ఉద్యోగానికి స్వస్తిపలికి నియోజకవర్గంలో స్థిరపడి టీడీపీ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. ఇటీవలే విజయనగరంలో టీడీపీ అధినేత చంద్రబాబు నిర్వహించిన "మనఖర్మ మనరాష్ట్రానికి" కార్యక్రమానికి గొంపక్రిష్ణ నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున టిడిపి కార్యకర్తలను తరలించి పార్టీ అధినేత చంద్రబాబు కానుంచి జిల్లా, నియోజకవర్గం టీడీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు నుంచి గట్టిగానే మన్నలను పొందినట్లు తెలుస్తోంది. అయితే గొంపక్రిష్ణ గత15ఏళ్ల క్రితమే టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఇక నియోజకవర్గంలో టీడీపీ పార్టీ కార్యక్రమాలను విశృతంగా నిర్వహించేందుకు కార్యచరణ రూపొందించు కున్నట్లు తెలుస్తోంది. అదే తరుణంలో నియోజకవర్గంలో జామి మండలంలో గొంపక్రిష్ణ తొలి ప్రచారం ప్రారంభించారు. గత రెండు రోజులుగా జామి మండలంలో మనఖర్మ మనరాష్ట్రానికి కార్యక్రమం నిర్వహిస్తూ వైసీపీ ప్రభుత్వం పై నిప్పులు చెరుగుతూ ఇంటింటి ప్రచారంలో ప్రజలకు దగ్గరవుతున్నారు. ఇకపై కూడా నియోజకవర్గంలో యువనేత గొంపక్రిష్ణ కార్యాక్రమాలు ముమ్మరంగా జరగనున్నట్లు సమాచారం. మొత్తం మీద ఎస్ కోట నియోజకవర్గ టిడిపి యువనేత గొంపక్రిష్ణ పార్టీ నుంచి పక్కగా ప్రచారం ప్రారంభమైంది. ఇకముందు ముందు యువనేత గొంపక్రిష్ణ కార్యాక్రమాలు నియోజకవర్గంలో ఏస్థాయిలో ఉంటాయో చూడాల్సిందే.

## వలస కూలీల పిల్లల కోసం వసతిగృహం ప్రారంభం



**సాలూరు, జనవరి 10 ప్రభాతవార్త :**

గ్రామాల్లో ఉన్న వలస కూలీలు సంక్రాంతి అయిన తర్వాత పనులు కోసం హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వంటి నగరాలకు వెళుతుంటారు అలాంటి వారి పిల్లల కోసం పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఆదేశాల మే రకు ఇలాంటి వసతి గృహాలు ప్రారంభిస్తారు. అందులో భాగంగా సాలూరు మండలం తోణాం గ్రామంలో ఐఆర్డిఎస్ నిర్వహణ సంస్థ ఎన్జీవో చిక్కాల చిన్నమ్మలు ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం వసతి గృహాన్ని (సీజనల్ హస్టల్) ప్రారంభించారు. దీనికి కురుకూటి గిరిజన ఆశ్రమ పాఠశాల హెడ్మాస్టర్ సింహ చలం ముఖ్య అతిథిగా పాల్గొని పిల్లలకు పలక, పుస్తకాలు పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిన్నమ్మలు మాట్లాడుతూ వలసకూలీల పిల్లలకు అన్ని విధాలుగా ఆదుకుని వారికి నాణ్యమైన విద్యను అందించాలని ఉద్దేశంతో వసతి గృహాన్ని ప్రారంభించామన్నారు. పిల్లలకు విద్యాబోధన కోసం ఉపాధ్యాయులను ఏర్పాటు చేస్తామన్నారు. ఐఆర్డిఎస్ అధ్యక్షురాలు స్వాతిశ్రీ, ఎంపీటీసీ ఆదయ్య, ఫుడ్‌వెల్ఫేర్ కమిటీ వికాస్, ఎం.ఎస్.కె.అన్నపూర్ణ, రామునాయుడు పాల్గొన్నారు.

## సికెఎం జూనియర్ కళాశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు



**నెల్లిమర్ల, జనవరి 10 ప్రభాతవార్త :**

నెల్లిమర్ల సికెఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మంగళవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. విద్యార్థినీ విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో కళాశాలకు హాజరై ఈ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు కలిసి బోగి మంట వేశారు. కళాశాల ఆవరణలో ముగ్గలు వేసి అందంగా తీర్చిదిద్దారు. మహిళా అధ్యాపకులకు, విద్యార్థినులకు మెహిందీ పెట్టారు. అలాగే సంక్రాంతి పండివంటలు చేశారు. విద్యార్థులు గీతాలాపన చేశారు. నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది విద్యార్థులు పాల్గొనడంతో సందడిగా, ఉల్లాసంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మజ్జి సత్యనారాయణ, ఎన్ఎస్ఎస్ పిఓ సంధ్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పూత దశలో జాగ్రత్తలు తీసుకోవాలి



**బొండపల్లి, జనవరి 10 ప్రభాతవార్త :**

అపరాల పూత దశలో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని గజపతినగరం వ్యవసాయ సహయ సంచాలకులు కె.మహారాజన్ చెప్పారు. మంగళవారం మండలంలోని గరుడబిల్లి గ్రామంలో మండల వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రబీ పొలంబడి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గజపతినగరం వ్యవసాయ సహయ సంచాలకులు కె.మహరాజన్ మాట్లాడుతూ రైతులకు అపరాలులో నాటిన 45 రోజులకు పూత దశలో పోటాషియన్ నైట్రేట్ ద్రావణంను ఐదు గ్రామాలు లీటర్ నీటికి ఒక ఎకరానికి ఒక కేజి పిచికారి చేయాలన్నారు. దీవలన పూత, పిందె బాగా వచ్చి దాదాపుగా ఒక బస్తా వరకు దిగుబడి పెరిగే అవకాశం ఉంటుందని తెలియాజేశారు. మారుకా మచ్చల పురుగు, బూడిద తెగలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని ఆయన రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మల్లికార్జునరావు, గ్రామ వ్యవసాయ సహయకులు అప్పలనాయుడు, రైతులు పాల్గొన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన ఇద్దరు ఉద్యోగులపై వేటు

**విజయనగరం కార్పొరేషన్, జనవరి 10 ప్రభాతవార్త :**

విధులపట్ల నిర్లక్ష్యం వహించిన ఇద్దరు ఉద్యోగులపై నగరపాలక సంస్థ కమీషనర్ రెడ్డి శ్రీరాములునాయుడు చర్యలు తీసుకున్నారు. తోటపాలెంలో ఎస్పీ బంగ్లా సమీపంలో క్షేత్రస్థాయి పరిశీలన చేస్తున్న క్రమంలో వాల్వ ఆపరేటింగ్ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన పిహెచ్ వర్కర్ చెల్లూరు తాతారావు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి రొక్కం రామారావుపై వేటు వేశారు. ఈ మేరకు రెగ్యులర్ ఉద్యోగి చెల్లూరు తాతారావును సస్పెండ్ చేయగా, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి రామారావును విధుల నుంచి తొలగించారు. నగరపాలక సంస్థలో చాలా రోజుల నుంచి అనేక విభాగాలకు చెందిన ఉద్యోగులు సక్రమంగా బాధ్యతలు నిర్వహించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా ప్రజారోగ్య విభాగం, ఇంజనీరింగ్ విభాగాల్లో దిగువస్థాయి సిబ్బంది బాధ్యతలు నిర్వహణపట్ల బాధ్యతగా వ్యవహరించడం లేదని విమర్శలు కూడా ఉన్నాయి. నగరంలో అనేకచోట్ల పైపులైన్లు లీకులు జరిగి మంచినీరు వృధా పోతోంది. ముఖ్యంగా పైపులైన్లు లీకుల వల్ల రోడ్లు బురదమయం కావడమే కాకుండా రంగుమారిన నీరు కూడా సరఫరా జరుగుతోంది. దీనిపై ఎన్నిసార్లు ఫిర్యాదులు అందినా నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులు కనీస చర్యలు చేపట్టడం లేదు. అదేవిధంగా ప్రజారోగ్యవిభాగానికి సంబంధించి పారిశుధ్య ఉద్యోగులపై కూడా ఆరోపణలు వస్తున్నాయి. వార్డు ఎన్విరాల్‌మెంట్, శానిటేషన్ కార్యదర్శులు పారిశుధ్య నిర్వహణపట్ల ఏమాత్రం శ్రద్ధ చూపడం లేదని, ప్లాస్టిక్ నియంత్రణపై తగిన చర్యలు చేపట్టడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ నియంత్రణపై దృష్టిసారించి, ప్లాస్టిక్ అమ్మకాలను చేపట్టే దుకాణ యజమానులపై చర్యలు తీసుకోవాలని కమీషనర్ ఆదేశించినా శానిటేషన్ సెక్రటరీలు కనీసం పట్టించుకోవడం లేదనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.

## సాగునీటి కాలువ పనులు పరిశీలించిన జిల్లా కలెక్టర్



**మక్కువ, జనవరి 10 ప్రభాతవార్త :**

వెంగళరాయ సాగరం రిజర్వాయర్ ప్రాజెక్టు కుడి ప్రధాన కాలువ ఆధునీకరణ లైనింగ్ పనులను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పరిశీలించారు. మక్కువ మండలం చెముడు గ్రామం వద్ద కాలువ లైనింగ్ పనులను మంగళవారం పరిశీలించారు. ప్రాజెక్టు కుడి ప్రధాన కాలువ ద్వారా మక్కువ, సీతానగరం, బొబ్బిలి మండలాల పరిధిలోని సుమారు 16,150 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందిస్తున్నామని ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. లెఫ్ట్ బ్రాంచ్ కెనాల్ వద్ద నున్న ఆక్విడక్ట్ ద్వారా ఎంత మేర సాగునీరు అందినది, ప్రస్తుత స్థితిగతులపై ఆరా తీశారు. లైనింగ్ పనులతో పాటు నూతన ఆక్విడక్ట్ నిర్మాణం చేపట్టాలని, శివారు ప్రాంతం ప్రతీ సెంటు భూమికి కూడా సాగునీటి సౌలభ్యం కల్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వెంగళరాయ సాగరం రిజర్వాయర్ ప్రాజెక్టు విస్తీర్ణం, నీటి సామర్థ్యం తదితర విషయాలను మ్యాప్ ద్వారా అధికారులు కలెక్టర్ కు వివరించారు. అనంతరం హెడ్ సప్లైస్, స్పిల్ వే, గేట్లు, సైరన్ పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జల వనరుల శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్ ఆర్. అప్పలనాయుడు, డిఈ సురేష్, జేఈఈలు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కె.స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనగా పక్కి గ్రామ దేవత పండుగ





**బొబ్బిలి, జనవరి 10 ప్రభాతవార్త :**

మండలంలో పక్కి గ్రామ దేవతపెద పోలమ్మ అమ్మవారు పండుగ ఘణంగా నిర్వహించారు. మంగళవారం బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పలనాయుడు సొంత గ్రామం కావడంతో పెదపోలమ్మతల్లి పండగ బల్లవేషాలుతో దేదీప్యమైన విద్యుత్ అలంకరణలతో పక్కిగ్రామ దేవత తల్లి ప్రజలను పులకింపజేసింది. మేళతాలతో డోగ్రీ మేళాలతో పండగ కనువిదందు చేసింది. గ్రామ పెద్ద ఎంపిపి లక్ష్మీచ గ్రామ పెద్ద శంబంగి వేణుగోపాలనాయుడు ఆధ్వర్యంలో నియోజకర్గ ప్రజలకు చక్కని విందు భోజనం తయారు చేసి పెట్టారు. అమ్మవారును దర్శించుకొన్నవారు జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర, మున్సిపల్ చైర్మన్ సావు వెంకటమురళీకృష్ణ, వైఎస్ చూచర్మన్లు, బుడా చైర్మన్ ఇంటిపార్వతి, గోపాలరావు, జిల్లాలో ఆనేక చోట్లునుంచి మండలపార్టీ నాయకులు, జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## భావ వ్యక్తీకరణకు ఆంగ్ల భాష కీలకం

### – వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు




**నెల్లిమర్ల, జనవరి 10 ప్రభాతవార్త :**

ప్రతి విద్యార్థి ఆంగ్లంలో భావ వ్యక్తీకరణ చేయగల స్థాయిలో ఉండాలని సెంచూరియన్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు అన్నారు. మంగళవారం సెంచూరియన్ కెపాబిలిటీ అండ్ కాంపిటెన్సీ డెవలప్‌మెంట్ సెంటర్ (సిసిసిడిసి) ఆధ్వర్యంలో ఆంగ్ల భాష శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రెండు వారాలపాటు జరిగే ఈ శిక్షణ కార్యక్రమం అనంతరం విద్యార్థులకు ధ్రువపత్రాలను అందజేస్తామని తెలిపారు. ఈ రెండు వారాల్లో ఆంగ్ల భాష ఉచ్చారణలో లోపాలను సరిదిద్దుకోవాలన్నారు. ఈ సందర్భంగా కొవ్విడి మాట్లాడుతూ నిత్యం సాధన చేయడం ద్వారా మంచి వక్తగా మారవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రమణారావు, డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ ఎస్ వర్మ, ప్రొఫెసర్ కృష్ణమూర్తి, పారా మెడికల్ డీన్ ప్రొఫెసర్ లక్ష్మీనరసింహాచార్యులు సిసిసిడిసి సభ్యులు బెనర్జీ, గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## డైరీలు పంపిణీ



**కొత్తవలస జనవరి 10 ప్రభాతవార్త :**

మండలంలో మంగళపాలెం గ్రామానికి చెందిన శ్రీ గురుదేవాచారిటబుల్ ట్రస్ట్ గురుదేవా హాస్పిటల్స్ చైర్మన్ రాపర్తి జగదీశ్‌బాబు పిహెచ్‌సి కొత్తవలస సిబ్బందికి, ఎఎన్ఎంలకు, ఆశవర్కర్స్‌కి 80 డైరీస్, పీహెచ్‌సీ వియ్యంపేట సిబ్బందికి, ఏఎన్ఎమ్స్, ఆశ వర్కర్స్‌కి 55 డైరీస్ వైద్యధికారులు చేతులు మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా జగదీష్ బాబు మాట్లాడుతూ దేవుడు మానవులకు మనిషి జన్మ ఇచ్చి ప్రాణం పోసినా, ఆ మనిషి ఎల్లవేళలా ఆరోగ్యంగా జీవించాలంటే అది డాక్టర్లు, ఎఎన్ఎంలు చేతుల్లో మాత్రమే ఉందన్నారు. అందువల్ల ప్రతీ ఒక్కరూ మెడికల్ సిబ్బందిని గుర్తుంచుకోవాలన్నారు, రెండు ఆసుపత్రుల డాక్టర్లకు, సిబ్బందికి, నూతన సంవత్సరం, సంక్రాతి శుభాకాంక్షలు తెలియజేసారు. అదేవిధంగా, పిహెచ్‌సి సిబ్బంది, ఆశ వర్కర్స్, ఎంఎల్‌హెచ్‌పీలు, గురుదేవా హాస్పిటల్స్ చైర్మన్‌కి కృతజ్ఞతలు తెలిపారు.


## ఆడపిల్లలకు అవకాశం ఇద్దాం



**సంతకవిటి, జనవరి 10 ప్రభాతవార్త :**

ఆడపిల్లలకు అవకాశం ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానిక ఎస్.ఐ జనార్ధనరావు అన్నారు. మంగళవారం అంబేద్కర్ కూడలిలో ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం నిర్వహించారు. కళాశాల విద్యార్థిలకు ఈ సందర్భంగా ఆడపిల్లలకు అందిస్తున్న పథకాలు, అవకాశాలపై వివరించారు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన మానవ అక్రమ రవాణా, బాల్య వివాహాలు నిర్మూలనలో రద్దు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఆడపిల్లలు రక్షణకు సంబంధించిన చట్టాలు ఎలా వినియోగించుకోవాలనే అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.జనార్ధనరావు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా గ్రూపులకు ముగిసిన శిక్షణా తరగతులు



**వంగర, జనవరి 10 ప్రభాతవార్త :**

మండలం పరిషత్ సమావేశ మందిరంలో రెండు రోజులుగా మహిళా గ్రూపులకు నిర్వహించిన శిక్షణా తరగతులు ఆదివారంతో ముగిశాయి. మండలంలో గల 998 మహిళా స్వయం శక్తి సంఘాలకు ఆదివారం, సోమవారం రెండు రోజులు మహిళలకు శిక్షణా తరగతులు ముగిసినట్లు ఎలేసి ఏపీఎం ఎన్.అప్పలనాయుడు తెలియజేశారు. మంగళవారం సెర్ప్ నుంచి నిర్వహించిన జూమ్ మీటింగ్‌లో గ్రామ సంఘాల పాలకవర్గ విధులు, తదితర వాటి మీదను మహిళలకు శిక్షణా తరగతుల్లో వివరించారు. అంతేకాకుండా మొత్తం 998 గ్రూపులకు ఆడిట్ చేపట్టనున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం మూడు వివోఏల్లో ఆడిట్ జరుగుతున్న విషయం విధితమే. ఈ శిక్షణాతరగతుల్లో భాగంగా చిన్న సంఘాల సమావేశాలు పెట్టుకొనే విధానంపై వివరించారు. మహిళా సంఘాలకు రుణాలు పొందటం, రుణాలు తిరిగి చెల్లించడం వాటి వివరాలను తెలియజేశారు. కార్యక్రమంలో ఎలేసి ఏపిఎం అప్పలనాయుడు, సీసీలు మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కె.భగవతి, మహిళా సంఘాల సభ్యులు హాజరయ్యారు.

## అన్నక్యాంటిన్ ప్రారంభించి 200 వందల రోజులు



**బొబ్బిలి, జనవరి 10 ప్రభాతవార్త :**

బొబ్బిలిలో అన్నాక్యాంటిన్ ప్రారంభించి రెండువందల రోజులు అయ్యాయని బొబ్బిలి నియోజకవర్గ రాజులు ఆర్‌విఎస్ సుజయ్‌కృష్ణ రంగారావు, ఆర్‌విఎస్‌కెకె రంగారావు (బేబినాయన) తెలియజేసారు. రాష్ట్రంలో గత ప్రభుత్వం తెలుగుదేశం ద్వారా అన్నాక్యాంటిన్ పెట్టి పేద ప్రజలకు భోజనం పెట్టేవారు. దానిని ప్రస్తుత ప్రభుత్వం నిలుపుదల చేయడంతో రాష్ట్ర నాయకులు చంద్రబాబునాయుడు ఆదేశాలతో బేబినాయన సొంత నిధులుతో అన్నాక్యాంటిన్ పెట్టి 200 రోజులు అయ్యాయి. పది మందికి తృప్తిగా భోజనం పెట్టడంతో నాయన కార్యక్రమానికి అభినందనలు వెల్లివిరుస్తున్నాయి.

### బిఎల్‌ఓలుగా సక్రమంగా విధులు నిర్వహించని

## 43 మంది సచివాలయ ఉద్యోగులపై షోకాజ్ నోటీసులు

**విజయనగరం కార్పొరేషన్, జనవరి 10 ప్రభాతవార్త :**

విజయనగరం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి బూత్‌లెవెల్ అధికారులు (బిఎల్ ఓ)గా విధులు సక్రమంగా నిర్వహించని నగర పాలక సంస్థకు చెందిన 43 మంది సచివాలయ ఉద్యోగులకు షోకాజ్ నోటీసులు జారీ అయ్యాయి. ఈ మేరకు మూడురోజుల్లో సంజాయిషీ ఇవ్వాలని ఎన్నికల నమోదు అధికారి, కె.ఆర్.ఆర్.సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సత్యనారాయణ షోకాజ్ నోటీసు సిఫార్సు ఉత్తర్వులను జారీ చేశారు. బిఎల్ఓ విధులు, ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమం 2023, ఫారం -6కు సంబంధించి గరుడ అప్లికేషన్లు పురోగతి లేనందున 43 మంది బిఎల్‌ఒలకు ఇచ్చిన షోకాజ్ నోటీసుల్లో పేర్కొన్నారు. జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు, ఎన్నికల నమోదు అధికారి సూచనలను అనుసరించి బూత్‌లెవెల్ అధికారులకు ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం 2023లో భాగంగా ఫారం-6, ముఖ్యంగా యువ ఓటర్ల నమోదు కోసం ఓటర్ల జాబితా ప్రకారం గరుడ అప్లికేషన్లలో పురోగతి చూపించాలని ఆదేశించారు. దీనిలో భాగంగా గత నవంబర్ 9 నుంచి డిసెంబర్ 8వ తేదీ వరకు పోలింగ్‌స్టేషన్ల పరిధిలో బిఎల్‌ఒలకు ఓటర్ల జాబితాలు మార్పులు, చేర్పులు కోసం నిర్దేశించిన ఫారం-6,7,8 సేకరణలో భాగంగా అర్హత కలిగి ఉండి 43 మంది బిఎల్‌ఒలు తక్కువ పురోగతిని చూపించారు. ఈ మేరకు వీరిపై ప్రజాప్రాతినిధ్య చట్టం 1951 అనుసరించి బూత్‌లెవెల్ అధికార విధులను సక్రమంగా నిర్వహించలేనందున, ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమం 2023లో ముఖ్యంగా కొత్త ఓటర్లకు నమోదు, మార్పులు, చేర్పులు చేయనందున ఫారం-6లో (10 క్లయిమ్స్ కన్నా తక్కువ) పురోగతి లేనందున అభియోగం మోపుతూ మీపై ఎందుకు చర్యలు తీసుకోరాదో షోకాజ్ నోటీసు అందిన మూడురోజుల్లో సంజాయిషీ ఇవ్వాలని ఆదేశించారు.

## వైసీపీకి ఓటమి తథ్యం : ఎంపీ జీవీఎల్



**గజపతినరం, జనవరి 10 ప్రభాతవార్త :**

2024 ఎన్నికల్లో అధికార వైకాపా పార్టీకి ఓటమి తప్పదని బిజెపి రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు జోష్యం చెప్పారు. మండలంలోని మరుపల్లి బాలాజీ పాలిటెక్నికల్ కాలేజీలో నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో ఆయన పాల్గొన్నారు. కాలేజ్ ఆవరణంలో నిర్వహించిన భోగి పండుగ, ముగ్గుల పోటీలను ఆయన తిలకించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక పాలనకు ప్రజలు విసిగి వేసారి పోయారన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం నేర్పుతారన్నారు. బ్రిటిష్ కాలం నాటి జీవో నెంబర్ ఒకటి తీసుకువచ్చి ప్రతిపక్షాల గొంతును ప్రభుత్వ నొక్కుతుందన్నారు. ఈ జీవో అధికార పార్టీకి వర్తించదా? అని ప్రశ్నించారు. ప్రతిపక్షాలను వేధించే చర్యగా జీవో నెంబర్ ఒకటిని ప్రయోగిస్తే తమ పార్టీ అడ్డుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షురాలు రెడ్డి పావని, బాలాజీ పాలిటెక్నిక్ కాలేజ్ కరస్పాండెంట్ రెడ్డి శేఖర్ పాల్గొన్నారు.

## రైతు భరోసా కేంద్రాల్లో ధాన్యం వేగవంతం చేయాలి



**గంట్యాడ, జనవరి 10 ప్రభాతవార్త :**

రైతు భరోసా కేంద్రాల్లో గల ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని రైతుల వద్ద నుండి ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని విజయనగరం వ్యవసాయ శాఖ జెడి జె.త్రినాథ్‌స్వామి అన్నారు. మండలంలోని నరవ, లక్కిడం గ్రామాల్లో గల రైతు భరోసా కేంద్రాలను ఆయన మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. రైతులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కొటారు బిల్లి లో గల శ్రీలక్ష్మి మోడరన్ రైస్ మిల్లును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏడి శ్రీనివాసరావు, ఏవో శ్యామ్ కుమార్, రైతు భరోసా కేంద్రం సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి చంద్రబాబు నాయకత్వం అవసరం

### – మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి



**శృంగవరపుకోట, జనవరి 10 ప్రభాతవార్త :**

ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రానికి టీడీపీ అధినేత చంద్రబాబు నాయకత్వం అవసరమని ఎస్.కోట మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి తెలిపారు. మంగళవారం ఎస్ కోట పట్టణ శివారు పుణ్యగిరిలో మనఖర్మ మనరాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో కోళ్ల ముఖ్య అతిథిగా పాల్గొని రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అరాచక, అవినీతి పరిపాలనపై ప్రజలకు వివరిస్తూ ఇంటింట ప్రచారం నిర్వహించారు. సంక్షేమం అనే జపంతో సీఎం జగన్ పరిపాలన అస్థవ్యస్థంగా తయారైందన్నారు. నిత్యవసర ధరలు పెరుగుదల, విధ్యుత్ చార్జీల మోత, ఉపాధి, ఉద్యోగవకాశాలు లేక యువత వలసలుకు పోవడం ఇలా అన్ని రకాలుగా సీఎం జగన్ రాష్ట్రాన్ని అప్పులు పాలు చేశాడని ఆమె ఆరోపించారు. ఈకార్యక్రమంలో మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు జిఎస్. నాయుడు, మాజీ ఎంపీపీ రెడ్డివెంకన్న, మాజీ ఎంపీపీ రమణాజి, టీడీపీ నాయకులు మల్లేశ్వరరావు ,ఐటిడిపి రాష్ట్ర సెక్రటరీ సీహెచ్ కిరణ్, రామకృష్ణ, అప్పలరాజు, చిన్ని క్రిష్ణ పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూసర్వేను వేగవంతం చేయాలి

### – టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన



**నెల్లిమర్ల, జనవరి 10 ప్రభాతవార్త :**

సమగ్ర భూసర్వేను వేగవంతం చేసి యజమానులకు భూహక్కు కల్పించాలని రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు అన్నారు. మండలం లోని సీతారామునిపేట గ్రామంలో జరుగుతున్న భూసర్వేను ఆయన మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందితో మాట్లాడారు. ఇచ్చిన గడువుకు ముందే సర్వేను పూర్తి చేయాలని అన్నారు. వంద సంవత్సరాల నుంచి భూసర్వే జరగలేదని సిఎం జగన్మోహనరెడ్డి ముందు చూపుతో సర్వే జరుగుతున్నదని అన్నారు. సర్వే పూర్తయితే భూవివాదాలకు చెక్ పడుతుందని ఆయన వివరించారు. సర్వేకు గ్రామస్తులు, రైతులు, భూయజమానులు సహకరించాలని రేగాన శ్రీనివాసరావు సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, మాజీ సర్పంచ్ రాంబార్కి రామారావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రేమించి మోసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు

**గంట్యాడ, జనవరి 10 ప్రభాతవార్త :**

మండలంలోని లక్కిడం గ్రామానికి చెందిన ఓ దళిత యువతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నరవ గ్రామానికి చెందిన సుంకరి శేఖర్ అనే వ్యక్తిపై అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కిరణ్ కుమార్ నాయుడు మంగళవారం తెలిపారు. ఆయన అందించిన వివరాల ప్రకారం లెక్కడం గ్రామానికి చెందిన యువతితో నిందితుడు శేఖర్ గత పది నెలలుగా ప్రేమించి పెళ్లి చేసుకుంటానని చెప్పి నమ్మించి ఇప్పుడు దళిత కులానికి చెందిన అమ్మాయిని ఇప్పుడు పెళ్లి చేసుకోనని మోసం చేయడంతో యువతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేసి అట్రాసిటీ కేసు నమోదు చేసి నిందితున్ని అరెస్ట్ చేసినట్లు ఆయన తెలిపారు.

## ప్రజలకు ప్రభుత్వానికి వారధి మీడియా

### – అసిస్టెంట్ డైరక్టర్ డి.రమేష్



**విజయనగరం (ప్రభాత వార్త) :**

ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా మీడియా వ్యవహరిస్తుందని, ఆ విషయంలో వాజీచానల్ సఫలీకృతమైందని పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరక్టర్ డి.రమేష్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం వాజీ చానల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని యూట్యూబ్ సబ్‌స్క్రయిబర్ల విజేతలకు ఆయన చేతుల మీదుగా బహుమతులను అందచేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 27 ఏళ్లగా రాజకీయాలకు అతీతంగా, ప్రజలకు, ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులకు మధ్య వారధిగా నిలుస్తూ సమస్యలను పరిష్కరిచడంలో తనదైన పాత్రను పోషిస్తుందని అభినందించారు. ఈ సందర్భంగా రమేష్‌ను దుశ్శాలువాతో సత్కరించారు.

# పక్కా బ్లాక్ బస్టర్..రాసిపెట్టుకోండి

## -వీరసింహారెడ్డి' మూవీ దర్శకుడు గోపీచంద్ మలినేని

గాడ్ ఆఫ్ మాసస్ నటసింహ నందమూరి బాలకృష్ణ హీరోగా, బ్లాక్‌బస్టర్ మేకర్ గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న చిత్రం వీరసింహారెడ్డి.. శ్రుతిహాసన్ హీరోయిన్‌గా



నటిస్తోంది. ఈచిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్‌యెర్నేని, వై.రవిశంకర్ భారీగా నిర్మిస్తున్నారు.. ఈసినిమా రిలీజ్‌డేట్ దగ్గర పడటంతో యూనిట్ జోరుగా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తోంది.. థమన్ సంగీతం అందిస్తున్నారు. మ్యూజికల్ ప్రమోషన్స్‌లో భాగంగా తాజాగా నాలుగోపాట మాస్ మొగుడు..ను గ్రాండ్‌గా విడుదల చేశారు. బాలకృష్ణ శ్రుతిహాసన్‌పై థమన్ మాసివ్.. ఎనర్జిటిక్ ట్రాక్‌ను అందించారు.. మనో, రమ్య బెహరా సూపర్ ఎనర్జిటిక్‌గా పాడారు. రామజోగయ్య శాస్త్రి రచించారు.. ఈపాటలో బాలయ్య లైవ్లీగా , గ్రేస్‌ఫుల్ డ్యాన్స్ మూమెంట్స్‌తో మెస్మరైజ్ చేశారు. శ్రుతిహాసన్ చాలా అందంగా



కన్పించింది. వైబ్రెంట్ సెట్స్‌లో ఈపాటను చిత్రీకరించారు. విజవల్స్ కలర్‌ఫుల్‌గా ఉన్నాయి.. ఆఖరి విజువల్‌లో పవన్‌కల్యాణ్ సెట్‌లోకి రావటం కన్పించింది.. ఈసందర్భంగా జరిగిన ఈవెంట్ లో దర్శకుడు మలినేని గోపీచంద్ మాట్లాడారు. ఈచిత్రం సెన్సార్ పూర్తయిన తర్వాత బ్లాక్‌బస్టర్ అని కాల్స్ వస్తున్నాయన్నారు. చాలా ఆనందంగా ఉందన్నారు. ఒంగోలు ఈవెంట్‌లో రిలీజ్ చేసిన ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చిందన్నారు. ఇది బాలయ్యబాబు మాస్‌లా ఉంటుందో జస్ట్ శాంపిల్ మాత్రమే అన్నారు. సినిమాలో మామూలుగా ఉండదని అన్నారు.. పండక్కి రాబోయే రెండు చిత్రాలు పెద్ద విజయాలు సాధించాలని మెగాస్టార్ చిరంజీవిగారు మనస్ఫూర్తిగా కోరకున్నారని అన్నారు. చిరంజీవిగారికి హృదయపూర్వక శుభాకాంక్షలు అని అన్నారు. వీరసింహారెడ్డి లాగే వాల్తేరు వీరయ్య పెద్దహిట్ అవ్వాలని కోరుకుంటున్నానని అన్నారు. అన్నీ మా సినిమాలే అన్ని సినిమాలు బావుండాలి అన్నారు. కార్యక్రమంలో రామజోగయ్యశాస్త్రి తదితరులు మాట్లాడారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాతలు, యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో గాయాలు : నభా నటేష్‌కు సర్జరీ

ఇస్మార్ట్‌శంకర్ బ్యూటీ నభా నటేష్ ఇపుడు కొంత గ్యాప్ తీసుకున్నట్టు తెలిసిందే.. ఇందుకు కారణం కూడ ఉంది.. ఆ విషయాన్ని చెబుతూ,. ' గడిచిన ఏడాదిచాలా కష్టంగా సాగిపోయింది. నాకొక ప్రమాదం జరిగింది.. అపుడే నా ఎడమ భుజానికి తీవ్ర గాయమై క్లిష్టమైన సర్జరీ చేయించు కోవాల్సి వచ్చింది.. అని తన ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్ ద్వారా నభానటేష్ తెలిపారు.. చికిత్సలో భాగంగా తను తీవ్రమైన శారీరక, మానసిక బాధను ఎదుర్కొన్నట్టు పేర్కొన్నారు.. తాను మళ్లీ నటించటం మొదలుపెడతానని, తిరిగి చిత్రాలు చేస్తానని పేర్కొంది..






ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీమేకర్స్ పతాకంపై నిర్మాతలు యెర్నేని నవీన్, వై.రవిశంకర్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న బాలకృష్ణ, గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో వీరసింహారెడ్డి , మెగాస్టార్ చిరంజీవి బాబీ కొల్లి కాంబినేషన్‌లో వాల్తేరు వీరయ్య చిత్రాలు సంక్రాంతి కానుకగా ప్రపంచ వ్యాప్తంగా విడుదల అవుతున్నాయి.. వీరసింహారెడ్డి ఈనెల 12న విడుదల కానుండగా, వాల్తేరు వీరయ్య ఈనెల 13న విడుదల కాబోతోంది.. ఈరెండు చిత్రాల్లో స్టార్ హీరోయిన్ శృతిహాసన్ హీరోయిన్‌గా నటించటం విశేషం.. ఈసందర్భంగా శృతిహాసన్‌తో ఇంటర్వ్యూ విశేషాలు మీకోసం..

# ఆ లెజెండ్స్‌తో కలిసి పనిచేయటం నా అదృష్టం




**ఈ సంక్రాంతికి డబుల్‌ట్రీట్ ఇస్తున్నారు కదా.. ఎలా అన్పిస్తోంది?**

నిజానికి ఇది నేను ఊహించలేదు.. నా కెరీర్‌లో ఇలా జరగటం రెండోసారి. ఏడళ్లే క్రితం నేను చేసిన రెండు సినిమాలు ఒకేసారి విడుదల అయ్యాయి. చాలా ఏళ్ల తర్వాత ఇపుడు మరోసారి సంక్రాంతికి రెండు పెద్దసినిమాలు బాలకృష్ణగారు, చిరంజీవిగారు లాంటి ఇద్దరు లెజెండరీ స్టార్‌ల సినిమాలు విడుదల అవుతున్నాయి. చాలా ఆనందంగా ఉంది. ఈ విషయంలో చాలా అదృష్టంగా ఫీలవుతున్నా..

**రెండు సినిమాల్లోని ఏ క్యారెక్టర్ బావుందో అనే పోలికలు అభిమానుల్లో వస్తాయి కదా.. ఈ విషయంలో ఒత్తిడి ఉందా?**

పోలికలు పెట్టుకునే అవకాశం లేదండీ.. ఎందుకంటే రంఎడు భిన్నమైన కథలు.. భిన్నమైన పాత్రలు. వీరసింహారెడ్డిలో నా పాత్ర ఫన్‌ఫుల్‌గా ఉంటుంది. వాల్తేరు వీరయ్యలో పూర్తిగా డిఫరెంట్. రెండు పాత్రలు సవాల్‌లో కూడుకున్నవి .. వాల్తేరు వీరయ్యలోనా పాత్రను దర్శకుడు బాబీ చక్కగా డిజైన్ చేశ్యారు. ఈ విషయంలో ఆయనకు థాంక్స్ చెప్పాలి.. వీరసింహారెడ్డి విషయానికొస్తే. నాపాత్రలో కామెడీ ఉంటుంది. కామెడీ చేయటం చాలా కష్టం.. అందుకే ఏపాత్రకు ఆపాత్రే ప్రత్యేకం.

**'వాల్తేరు వీరయ్య'లో మెగాస్టార్‌తో ఫైట్ కూడ ఉందని విన్నాం?**

అవునండి.. రామ్‌లక్ష్మణ్ మాస్టర్లు చాలా మంచి కాన్సెప్ట్‌తో వచ్చారు. నాకు యాక్షన్ అంటే చాలా ఇష్టం.. ఆ ఫైట్ గురించి ఇపుడే చెప్పేస్తే ప్రేక్షకులకు థ్రిల్‌పోతుంది (నవ్వుతూ)..

**చిరంజీవి, బాలకృష్ణ చాలా మంచి డ్యాన్సర్లు. వారితో డ్యాన్స్ చేయటం కష్టం అన్పించిందా?**

వారితో డ్యాన్స్ చేయటం నైస్ ఎక్స్‌పీరియన్స్.. వారిద్దరూ చాలా మంచిడ్యాన్సర్లు.. సుందరి పాట చాలా వైడ్‌గా రీచ్ అయ్యింది.. శ్రీదేవి చిరంజీవి సాంగ్ కూడ అద్భుతంగా వచ్చింది.

**ఇందులో ఒక పాట చాలా వేడిలో మరో పాట విపరీతమైన చలిలో తీశారు కదా.. సవాల్‌గా అన్పించిందా?**

వేడి మనకి సవాల్ కాదు.. కానీ చలిని మాత్రం హ్యాండిల్ చేయటం చాలా కష్టం.. ఆ చలికి తట్టుకోవటం ఒక కోట్‌తో సరిపోదు.. నాలుగు కోట్స్ కావాలి.. యూనిట్ అంతా నాలుగైదు లేయర్ల కోట్స్ వేసుకున్నారు.. చిరంజీవిగారు కూడ చాలా హార్డ్‌వర్క్‌చేశారు. అయితే ఫైనల్‌గా అవుట్‌పుట్ చూసేసరికి మేం పడిన కష్టం అంతా మర్చిపోయాం..

**ఇద్దరుస్టార్ హీరోలతో కలిసి పనిచేయటం ఎలా అన్పించింది?**

బాలకృష్ణగారు, చిరంజీవిగారితో పనిచేయటం గొప్ప అనుభవం.. బాలకృష్ణగారు చాలా పాజిటివ్ ఎనర్జీతో ఉంటారు. దేవుడిని బలంగా నమ్ముతారు. చిరంజీవిగారు చాలా ప్రశాంతత, సున్నితంగా ఉంటారు. వారిద్దరి నుంచి చాలా మంచి విషయాలు నేర్చుకున్నాను.

**మైత్రీ మూవీస్ మేకర్స్‌తో వర్క్‌చేయటం గురించి?**

మైత్రీ మూవీ మేకర్స్ మొదటి సినిమా శ్రీమంతుడులో పని చేశాను. అప్పటి నుంచి ఇప్పటి వరకు వారి జర్నీ అద్భుతం.. చాలా మంచి సినిమాలు తీశారు. వండర్‌ఫుల్ నిర్మాతలు. ఒకేసారి రెండు పెద్ద సినిమాలు తీసుకురావటం మామూలు విషయం కాదు.. చాలా హార్డ్‌వర్క్ చేశారు. నవీన్‌గారు, రవిగారు చాలా పాజిటివ్‌గా ఉంటారు. ఎవరికైనా సహాయం చేసే గుణం ఉన్న నిర్మాతలు.

**సంక్రాంతిని ఎలా సెలబ్రేట్ చేసుకోబోతున్నారు?**

సంక్రాంతి పండుగ నేను తెలుగు పరిశ్రమలోకి అడుగుపెట్టిన తర్వాత నా జీవితంలోకి వచ్చింది. తమిళ్‌లో పొంగల్ అంటాం.. అందరిలాగే ఆ రోజుపూజ చేయటం, ఫ్యామిలీతో గడపటం ఇష్టం..

**కొత్త సినిమాలు?**

ప్రభాస్‌గారు, ప్రశాంత్‌నీల్ గారితో 'సలార్' చేస్తున్నా.

# 'వరల్డ్ ఆఫ్ శబరి' గ్లింప్స్ విడుదల



విలక్షణ పాత్రల్లో కన్పిస్తూ, పాత్రకు తగ్గట్టుగా స్టైల్, యాక్టింగ్ మారుస్తున్న నటి వరలక్ష్మీ శరత్‌కుమార్.తెలుగు సినిమా ఇండస్ట్రీలో మోస్ట్ హ్యాపెనింగ్ లేడీగా పేరుతెచ్చుకున్నా రామె.. ఆమె ప్రధాన పాత్రలో నటించిన పాన్‌ఇండియా మూవీ శబరి.. మహా మూవీస్ పతాకంపై మహర్షి కూండ్ల సమర్పణలో మహేంద్రనాథ్ కూండ్ల నిర్మిస్తున్నారు. అనిల్ కాట్జ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. తెలుగు, తమిళ, మలయాళ, హిందీ భాషల్లో రూపొందుతోంది.. వరల్డ్ ఆఫ్ శబరి పేరుతో మంగళవారం వీడియోగ్లింప్స్‌ను విడుదల చేశారు. సినిమాలో మెయిన్ క్యారెక్టర్లు ఇంట్రడ్యూస్ చేయటంతో పాటు సుమారు నిముషం నిడివి గల వీడియోలో శబరి టీం మూడ్ ఎలా ఉంటుందనేది చూపించారు. ప్రకృతికి చిరునామా లాంటి ఓ హిల్ స్టేష్‌లో ఓ మహిళ. తన చిన్నారి కుమార్తెతో జీవిస్తుంటుంది. మమ్మీ.. అనే అరుపుతో ఒక్కసారి మూడ్ మారింది.. మృగం మీ ఇంటిలోకి అడుగుపెడితే.. మీరు ప్రేమించే మనుషులను కాపాడుకోవటం కోసం ఎంత దూరం వెళతారు... అని వీడియోలో ఓ కోట్ వచ్చింది. విజువల్స్ బాగున్నాయి.. పాపను ఎవరో కిడ్నాప్ చేసినట్టు తెలుస్తోంది.. గోపీసుందర్ సంగీతం అందిస్తున్నారు. స్ట్రాంగ్ ఎమోషనల్ థ్రిల్లర్‌గా రూపొందుతోంది. షూటింగ్ పూర్తిచేసుకుంది..

# ఫెస్టివల్ స్పెషల్‌గా 'సంక్రాంతి తకధై'

ఏటా సంక్రాంతి పండుగ కోసం తెలుగు రాష్ట్రాల్లోని ప్రజలు ఎంతో ఆతృతగా ఎదురుచూస్తారనే సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా



పండుగ వాతావరణం ఉట్టిపడేలా 'సంక్రాంతి తకధై' పాటను సోషల్‌మీడియా ద్వారా విడుదల చేశారు. అనీ మాస్టర్ నృత్య దర్శకత్వంలో శరద్ గుమస్తీ నిర్మించిన సంక్రాంతి తకధై.. పాటకు అనూప్ రూబెన్స్ అద్భుతమైన మ్యూజిక్ కంపోజిషన్, మానస్ నాగులపల్లి, బిగ్‌బాస్ ఫేం కీర్తి భట్, నిఖిల్ నటించారు అంతేకాకుండా ఈ పాటలో కన్నడ సూపర్‌స్టార్‌రమేష్ అరవింద్ స్పెషల్ అప్పియరెన్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అవినాష్ రావి నూతల రచించారు. అనూప్ మీనన్, లక్ష్మీ హిసల్ అద్భుతంగా ఆలపించారు. విజువల్స్ కూడ ఆకట్టుకున్నాయి.

# 'జీ2'ని ప్రపంచ వ్యాప్తంగా తీసుకెళ్తాం: అడివి శేష్

ప్రామిసింగ్ హీరో అడివి శేష్ తన తదుపరి ప్రాజెక్టుగా గూఢచారి సీక్వెల్ అయిన జీ2ను ఇటీవల ప్రకటించారు. గూఢచారి ఇండియాలో సెట్ చేయగా, జీ2 ఇంటర్నేషనల్‌గా ఉండుంది. ఈచిత్రానికి శేష్ స్వయంగా కథను అందించారు. టీజీ విశ్వప్రసాద్, అభిషేక్ అగార్వాల్ ఆర్ట్స్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్,ఏకె ఎంటర్‌టైన్‌మెంట్స్ ఇండియా



ప్రై.లి. బ్యానర్లపై సంయుక్తంగా నిర్మిస్తున్నారు. మంగళవారం జీ2 యూనిట్ మీడియాతో మాట్లాడింది.. అడివి శేష్ మాట్లాడుతూ, జీ2ను ఒక ఫ్రాంచైజీగా ప్రపంచ వ్యాప్తంగా తీసుకెళ్లాలనే తపన ఉందన్నారు. కొత్త దర్శకుడు వినయ్‌కు గ్రేట్ విజన్ ఉందన్నారు. మా నిర్మాతలకు కృతజ్ఞతలు అని అన్నారు.. జీ2 ఆల్ ఇండియా ఫ్రాంచైజీగా మారబోతోందన్నారు.. శ్రీచరణ్ సంగీతం అందిస్తున్నారని అన్నారు.

# స్పీకర్లు పగిలిపోతాయి: థమన్



నందమూరి బాలకృష్ణ, గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లోరాబోతున్నచిత్రం వీరసింహారెడ్డి.. ఈచిత్రం ఈనెల 12న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. మైత్రీ మూవీమేకర్స్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది.. ఈసందర్భంగా సంగీత దర్శకుడు థమన్‌తో ఇంటర్వ్యూ విశేషాలు.ఆయన మాట ల్లోనే.. వీరసింహారెడ్డి కోసం చాలా హార్డ్‌వర్క్‌చేశాం.. ఈచిత్రం వేరే రేంజ్‌లో ఉంటుంది.. బాలకృష్ణగారి కల్ట్ మూవీ ఇది.. బాలకృష్ణగారిని ఫ్యామిలీ, మాస్ ఆడియెన్స్ ఎంత అభిమానిస్తారో వీరసింహారెడ్డి రిజల్ట్ చెబుతుంది..ఈచిత్రానికి అఖండతో పోలిక ఉండదు.. ఎమోషనల్‌గా హై సిస్టర్ సెంటిమెంట్, బాలకృష్ణగారి మాస్ అదిరిపోతుంది.. గోపీచంద్ బాలకృష్ణగారి అభిమానిగా చాలా గొప్పగా తీశారు. నేపథ్య సంగీతం కూడ చాలా బాగా వచ్చింది. బాలయ్యగారి ద్విపాత్రా భినయం చాలా అద్భుతంగా ఉంటారు.. ఈపాత్రలను దర్శకుడు చాలా బాగా డిజైన్ చేశారు.. సంక్రాంతి పోటీ అనేది ప్రతిచోటా ఉంటుంది.. పోటీ ఉన్నపుడే మంచి కంటెంట్ వస్తుంది.. ఆరోగ్యకమైన పోటీ మంచి విషయమే కదా.. అన్ని సినిమాలు గొప్పగా ఆడాలి. అందరూ బాగుండాలి.. తెలుగు సినిమా ఇపుడు మంచి స్థితిలో ఉంది.. చిరంజీవిగారి వాల్తేరు వీరయ్య, బాలకృష్ణగారి వీరిసింహారెడ్డి రెండూ గొప్పగా ఆడాలని కోరుకుంటున్నాను. వీరసింహారెడ్డిలో కూడ స్పీకర్లు పగులుతాయి.. జాగ్రత్త అని ముందే చెప్పాను.. బాలకృష్ణగారి చూస్తేనే ఎక్కువ వాయించేయాలని అన్పిస్తుంది.. నన్ను ఏం చేమమంటారు (నవ్వుతూ) బాలయ్యగారి కటౌట్ ఎక్కువ మ్యూజిక్ అడుగుతుంది.. నేనేం చేయలేను. ఈచిత్రంలో బాలయ్యగారి లుక్స్ అదిరిపోతాయి.. కొత్త సినిమాల విషయానికొస్తే రామ్‌చరణ్ గారితో సినిమా అల్బమ్ పూర్తయింది.. మహేష్‌బాబుగారి సినిమా వర్క్ జరుగుతోంది.

# మాటలు గుర్తుండిపోతాయి

## -'వినరో భాగ్యము విష్ణు కథ' టీజర్ రిలీజ్ ఈవెంట్‌లో కిరణ్ అబ్బవరం

మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ జీఎ2 పిక్చర్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న చిత్రం వినరో భాగ్యము విష్ణు కథ.. బన్నీవాసు నిర్మాత.. ఈసినిమా టీజర్, రిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ, చాలా మంది యంగ్ మేకర్స్‌కు అల్లు అరవింద్‌గారు ఇన్‌స్పైరింగ్‌అన్నారు. గీతా ఆర్ట్స్‌లో ఏదైనా వర్క్‌చేస్తే చాలు అనుకునే



వాళ్లు చాలా మంది ఉన్నారన్నారు.. నాకు ఈ అవకాశం ఇచ్చిన వాసుగారికి థాంక్స్ అన్నారు. ఫిబ్రవరి 17న విడుదల అవుతుందన్నారు.. గీతా ఆర్ట్స్‌లో గుర్తుండిపోయే సినిమా అవుతుందన్నారు.. ఈసినిమాలో డైలాగులు అలా గుర్తుండిపోతాయన్నారు. సినిమాచాలా ఇంపాక్ట్ ఫుల్‌గా ఉంటుందన్నారు. నిర్మాత బన్నీవాసు మాట్లాడుతూ, మా సంస్థ చాలా మంది కొత్త దర్శకులకు ఫ్లాట్‌ఫామ్ అవ్వాలని అనుకున్నామని, సాంగ్స్‌కు మంచి స్పందన వస్తోందన్నారు.. కార్యక్రమంలో సంగీత దర్శకుడు చైతన్ భరద్వాజ్, లిరిసిస్ట్ కళ్యాణ్ చక్రవర్తి, దర్శకుడు మురళి కిషోర్, హీరోయిన్ కశ్మీర పర్దేశీ తదితరులు మాట్లాడారు.

# 'కళ్యాణం కమనీయం' ఒక లైఫ్ ఎక్స్‌పీరియన్స్: హీరో సంతోష్ శోభన్



పేపర్ బాయ్, ఏక్‌మినీ కథ, మంచి రోజులు వచ్చాయి.. వంటి చిత్రాలతో టాలెంటెడ్ యంగ్ హీరోగా పేరుతెచ్చున్నారు సంతోష్ శోభన్.. ఆయన నటించిన తాజా చిత్రం కళ్యాణం కమనీయం.. ఇందులోప్రియా భవానీ శంకర్ హీరోయిన్‌గా నటించింది. యూవీ కాన్సెప్ట్స్ నిర్మాణంలో దర్శకులు అనిల్ కుమార్ ఆళ్ల రూపొందించారు.. సంక్రాంతి పండుగ సందర్భంగా ఈనెల 14న ఈచిత్రం విడుదల కానుంది.. ఈసందర్భంగా హీరో సంతోష్ శోభన్ మీడియాతో మట్లాడారు. ఆయన మాటల్లోనే.. సంక్రాంతికి సిని మా రిలీజ్ చేసుకోవాలనేది నా కల.. అది ఈచిత్రంతో తీరుతోం ది.. బిగ్‌స్టార్స్ సినిమాలు కూడ విడుదల అవుతున్నాయి. కోవిడ్ తర్వాత ఇది బిగ్ సంక్రాంతి ఫర్ టాలీవుడ్ అనుకుంటున్నాను. నేనైతే రిలీజ్ ప్రకారం వీరసింహారెడ్డి, వాల్తేరు వీరయ్య, వారసుటు చిత్రాలు చూస్తాను.. వీటితోపాటు నా సినిమా కాబట్టి కళ్యాణం కమనీయం మరింత స్పెషల్ అనుకుంటా.. నాన్న దర్శకత్వంలో ప్రభాస్ అన్న నటించిన వర్షం సినిమా కూడ సంక్రాంతికి రిలీజ్ అయ్యింది.. ఇవన్నీ కో ఇన్సిడెంటల్‌గా మా మూవీకి కలిసొచ్చాయి.. ఏక్‌మినీ కథ సమయంలో ఈచిత్రం కథ విన్నాను.. నా మిత్రుడు సినిమా కోప్రొడ్యూసర్ అజయ్ దర్శకుడు అనిల్ కుమార్‌ను పరిచయం చేశారు. ఆయన చెప్పిన కథ బాగా నచ్చింది. మనం రెండు రకాల సినిమాలు చూస్తుంటాం... ఒకటి అస్పిరేషనల్, రెండోది రిలేటబుల్.. ఇది మనందరికీ రిలేట్ అయ్యే కథ.. ఇలాంటి కథలు అరుదుగా వస్తుంటాయి.. కథ చెప్పగానే సంతోషంగా ఒప్పుకున్నాను. అలా ఈ ప్రాజెక్టు స్టార్ట్ అయ్యింది.. ఈచిత్రంలో నేను చేసిన శివ క్యారెక్టర్ చాలా జెన్యూన్‌గా ఉంటుంది.. ఇందులో ఫేక్‌నెస్ లేదు. ఆ సిట్యూవేషన్‌కు తగినట్టుగా శివ క్యారెక్టర్ నిజాయితీగా రెస్పాండ్ అవుతుంది. యూవీ క్రియేషన్స్ సంస్థ నా ఫ్యామిలీ బ్యానర్ లాంటిది.. ఇక్కడ మూడు చిత్రాలు చేశాను. మరో ముప్పై చేసేందుకైనా సిద్ధం.. నా లైఫ్‌లో పేరున్న దర్శకులు మారుతి, మేర్లపాక గాంధీ లాంటి వారితో కలిసి పనిచేయటం అదృష్టంగా భావిస్తున్నారు.. ప్రభాస్ అన్న నాకిచ్చే సపోర్ట్ గురించి మాటల్లో చెప్పలేను..

## లోహరిబందలో మంత్రి రజిని

మందస, జనవరి 10 ప్రభాతవార్త



మండలంలో లోహరిబంద పంచాయతీలో రాష్ట్ర వైద్యశాఖ మంత్రి విడదల రజిని కిడ్నీ వ్యాధిగ్రస్తులతో సమావేశమయ్యారు. పంచాయతీ సర్పంచ్ రాపాక శేషగిరి ఆధ్వర్యంలో రజిని కిడ్నీ వ్యాధి గ్రస్తులతో మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల పలు జాగ్రత్తలను సూచించారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన వైఎస్సార్ క్లీనిక్‌లను ప్రజలు ఎల్లప్పుడు వినియోగించుకోవాలని అన్నారు. నిరంతరం బీపీ, షుగర్ వంటి టెస్టులను చేసుకుని ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. గత ప్రభుత్వంలో కన్నా ఈ ప్రభుత్వంలో కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని రజిని తెలిపారు. మంత్రి అప్పలరాజు మాట్లాడుతూ కిడ్నీ వ్యాధిగ్రస్తుల కోసం హరిపురంలో డయాలసిస్ కేంద్రం కూడా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్యశాఖ కమిషనర్‌తో పాటు జిల్లా కలెక్టర్ మరియు జెడ్పీటిసి, ఎంపిపి, పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.



## క్రీడాకారులకు అండగా శిరీష

మందస, జనవరి 10 ప్రభాతవార్త

మందస మండలం అంబుగాం పంచాయతీ లింబుగాం గ్రామం, నారాయణపురం పంచాయతీ నారాయణ పురం గ్రామాల్లో యువతకు స్పోర్ట్స్ డ్రెస్‌లు పలాస నియోజకవర్గ ఇన్‌చార్జ్ గౌతు శిరీష పంపిణీ చేస్తూ యువత ఆటల్లో రాణించాలని, యువతకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, జాబు రావాలంటే బాబు రావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బావన దుర్యోధన, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బమ్మిడి కర్రయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ రట్టి లింగరాజు, ప్రధాన కార్యదర్శి లబ్బ రుద్రయ్య, ఎంపిటిసి ప్రతినిధి దున్న పురుషోత్తం, మండల సీనియర్ నాయకులు మండల లచ్చయ్య, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు మురుముంచి నవీన్‌కుమార్, ఏరియా కన్వీనర్ బత్తిన కృష్ణారావు, ఐటిడిపి కన్వీనర్ తలగాన రాజశేఖర్, మండల తెలుగు యువత అధ్యక్షుడు శివంగి వాసుదేవరావు, మాజీ ఎంపిటిసి కోనారి తులసీరావు, మండల సీనియర్ నాయకులు మడియా శ్రీరాములు, బొంగు దామోదర్, గుజ్జు తులసయ్య, నారాయణపురం గ్రామ కమిటీ అధ్యక్షుడు మడియా ధర్మారావు, దుర్యోధన, మురళీ, పులారి వీరాస్వామి, రాపాక రామారావు, ఈశ్వరరావు, సప్ప శ్రీనివాస్ పాల్గొన్నారు.

## లోకకళ్యాణార్థం సుబ్రహ్మణ్య అవార్ణర్చన

ఆమదాలవలస, జనవరి 10 ప్రభాతవార్త



మండలం శ్రీహరిపురం సమీపంలో గల శ్రీలలితాదేవి పీఠంలో సంకటహార చతుర్ధి సందర్భంగా పీఠం వ్యవస్థాపకులు ఆరవిల్లి భాస్కర్ శర్మ ఆధ్వర్యంలో లోక కళ్యాణార్ధం ఈ సందర్భంగా శ్రీసుబ్రహ్మణ్వేరస్వామి అవార ్ణర్చన, శ్రీలలితా సహస్రనామ స్తోత్రము పారాయణ, హోమం, లోక కళ్యాణార్ధం విశ్వశాంతి చేకూరాలని కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీలలితాదేవి పీఠం వ్యవస్థాపకులు ఆరవెల్లి భాస్కరశర్మ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం మరల భయపెడుతున ్న కరోనా మహమ్మారిని తరిమి కొట్టేందుకు అలాగే విశ్వశాంతి చేకూరాలని లోకకళ్యాణార్ధం ఈ కార్యక్రమం తలపెట్టడం జరిగిందని తెలిపారు. భక్తులు ఈ కార్యక్రమానికి హాజరై తీర్ధప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు బుచ్చిబాబుశర్మ, వినోద్‌శర్మ, సత్యన్నారాయణశర్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కోడిగుడ్డు నిమ్మరసం ద్రావణం తయారీ



కోటబొమ్మాళి, జనవరి 10 ప్రభాతవార్త

పల్లివలస గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఆధ్వర్యంలో రైతులు పంటలకు ఉపయోగించడం కోసం కోడిగుడ్డు నిమ్మరసం ద్రావణాన్ని తయారు చేసుకున్నారు. ముఖ్యంగా ఈ ద్రావణం పంటలపై పిచికారి చేయడం వలన పంట నాణ్యత పెరిగి దిగుబడి పెరుగుతుందని అలాగే ఈ ద్రావణం పంటలకు మంచి గ్రోత్ ప్రమోటర్‌గా పని చేస్తుందని అలాగే రైతులు పంటల్లో దిగుబడి రావాలని విచక్షణ రహితంగా పురుగు మందులు పిచికారి చేయడం వలన నేల నిస్సారంగా మారడంతో పాటు రైతులకు పెట్టుబడులు కూడా ఎక్కువగా అవుతున్నాయి. అందువలన ఈ ప్రకృతి వ్యవసాయంలో పంటలను పంటించుకోవడం వలన పెట్టుబడులు తక్కువగా అవుతాయని రైతులకి సిబ్బంది భాస్కర్ మరియు కల్పనలు వివరించారు. ఈకార్యక్రమంలో తులసి, రామలక్ష్మి పాల్గొన్నారు.

## జనసైనికులారా... కదలిరండి ఛలో రణస్థలం : ప్రచారకర్త కిరణ్ రాయల్

కొత్తూరు, జనవరి 10 ప్రభాతవార్త



జన సైనికులారా.. కదం తొక్కుతూ కదలిరండి ఛలో రణస్థలం అంటూ చిత్తూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ మరియు పాతపట్నం టెక్కలి నియోజకవర్గాల యువశక్తి కార్యక్రమ ప్రచారకర్త కిరణ్ రాయల్ పాతపట్నం నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్‌చార్జ్ గేదెల చైతన్యలు సంయుక్తంగా పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక బుయ్యాల చిట్టిబాబు కాంప్లెక్స్‌లో నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ గేదెల చైతన్య అధ్యక్షతన జనసేన మండల యూత్ ఆధ్వర్యంలో యువశక్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమ ప్రచారకర్త కిరణ్‌రాయల్ మరియు నియోజకవర్గ ఇన్‌చార్జ్ గేదెల చైతన్యలు మాట్లాడుతూ ఈ నెల 12 గురువారం జనసేన పార్టీ నేతృత్వంలో జిల్లాకు చెందిన రణస్థలంలో జరగనున్న భారీ బహిరంగ సభకు పార్టీ అధినేత యువత భవిత కోసం అనునిత్యం ఆలోచన చేసే నిజమైన నాయకుడు కొణెదల పవన్‌కళ్యాణ్ విచ్చేయుచున్న సందర్భంగా మండలానికి చెందిన జనసైనికులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. యువత భవిష్యత్తు కోసం బంగారు బాటలు వేసేందుకు నవతరాన్ని నిర్లక్ష్యం చేస్తున్న పాలకుల ధోరణిని నిలదీసేందుకు మన ప్రాంత వైభవాన్ని సంస్కృతి సంప్రదాయాలను కళలను చాటి చెప్పేందుకు అలాగే మనతరానిక ఏం కావాలి మనతో పాటు మన సమాజం అభివృద్ధికి ఏం సాధించుకోవాలో యువశక్తి వేదిక నుంచే గళం వినిపించేందుకు వస్తున ్న పార్టీ అధినేతకు ఘన స్వాగతం పలికేందుకు మండలానికి చెందిన జనసైనికులు కదలి రావాలని కోరారు. అలాగే చిత్తూరు జనసేన ఇన్‌చార్జ్ కిరణ్‌రాయల్ చేతుల మీదుగా ఛలో రణస్థలం జనసేన పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ గేదెల చైతన్య కొత్తూరు జనసైనికులు సంయుక్తంగా ప్రచారకర్త కిరణ్ రాయల్‌కు దుశ్శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మండల జనసేన యువత అదపాక అశోక్, ఇసై వెంకటేష్, దోంపాక జయరాజ్, గొర్లె కృష్ణ, చోడవరపు సింహాచలం, రాయల రాజు, సారిపల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## దళితవాడలో ఇంటిపై కప్పు స్లాబ్‌ల మంజూరుకై ఎమ్మెల్యేకు వినతిపత్రం



కొత్తూరు, జనవరి 10 ప్రభాతవార్త

కొత్తూరు దళితవాడకు చెందిన వార్డు సభ్యులు దుర్గాశి దేవరాజ్ స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతికి ఇంటిపైకప్పు స్లాబ్‌ల మంజూరుకై వినతిపత్రం అందజేస్తూ మంగళవారం అభ్యర్థించారు. ఈ మేరకు వార్డు సభ్యులు దేవరాజ్ శాసనసభ్యురాలురెడ్డి శాంతితో మాట్లాడుతూ 1991 మే నెల కొత్తూరు దళితవాడలో జరిగిన ఘోర అగ్నిప్రమాదం గురించి వివరించారు. ఈ అగ్ని ప్రమాదంలో సుమారు 90 ఇళ్లు అగ్నికి ఆహుతయ్యాయన్నారు. ఈ ప్రమాదానికి గురైన కుటుంబాలన్నీ నిలువ నీడ లేకుండా కట్టుబట్టలతో రోడ్డున పడ్డారన్నారు. అయితే విషయాన్ని తెలుసుకున్న ఆనాటి జిల్లా కలెక్టర్, ఎస్‌పి సింగ్ దళితవాడను సందర్శించి ప్రమాద కుటుంబాలకు పాక్షిక సాయమందించి అనంతరం ఒక్కో ఇంటికి నిర్మాణం కొరకు హౌసింగ్ స్కీం కింద రూ.4వేలు చొప్పున మంజూరు చేయగా కట్టుబట్టలతో రోడ్డున పడ్డ కుటుంబాలు 4వేల రూపాయలతో నిర్మాణం చేపట్టలేక ఏమి చేయాలో పాలుపోక స్థానిక ఆర్టిక్ స్వచ్ఛంద సేవా సంస్థను అన్ని కుటుంబాలు సంప్రదించగా ఆర్టిక్ డైరెక్టర్ హెచ్‌ఆర్ ప్రకాష్ ఘటనా స్థలాన్ని పరిశీలించి మంజూరైన 4వేల రూపాయలు ఇస్తే మిగిలిన మొత్తాన్ని ఆర్టిక్ సంస్థ ద్వారా తానే స్వయంగా నిర్మాణం చేపడతానంటూ ముందుకొచ్చారు. అన్ని దళిత కుటుంబాలు అంగీకారం తెల్పగా ఇంటిపైకప్పులను సిమెంట్ పలకలతో నిర్మాణం చేపట్టి ఆర్టిక్ సంస్థ ఆదుకున్నట్లు దేవరాజ్ తెలిపారు. ఇంటిపైకప్పులు వేసి 30 ఏళ్లు పూర్తవ్వడంతో ఇళ్లన్నీ చాలా ఏళ్ల నుంచి వర్షాలకు కారిపోవడంతో చిన్న పిల్లలు వయస్సులో ఉన్న ఆడపిల్లలతో, ముసలివాళ్లతో దళిత కుటుంబాలు చాలా అవస్థలు పడుతున్నాయని తెలిపారు. కావున దళిత కుటుంబాలు పడుతున్న ఇబ్బందులను నేరుగా పరిశీలించి అన్ని కుటుంబాల ఇళ్లకు స్లాబ్‌లు వేసుకునేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే రెడ్డి శాంతిని కోరుతూ వార్డు సభ్యులు దుర్గాశి దేవరాజ్ వినతిపత్రాన్ని అందజేశారు. అలాగే ఇదే సమస్యపై పలుమార్లు గత పాలకులను కలిసినా ఫలితం లేకపోవడమే కాకుండా పట్టించుకునే పరిస్థితులు లేకపోవడం దురదృష్టకరమన్నారు. అయితే విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చినట్లు తెలిసింది. దళిత కుటుంబాల ఇళ్ల సమస్యలపై ఎమ్మెల్యే రెడ్డి శాంతిని కలిసిన వారిలో ఎఎంసి చైర్‌పర్సన్ ప్రతినిధి గోగుల వరప్రసాదరావునాయుడు, కొత్తూరు సర్పంచ్ ప్రతినిధి పడాల లక్ష్మణరావు, గూనభద్ర ఆర్‌అండ్‌ఆర్ అపోజిట్ కాలనీ సర్పంచ్ పెదకోట సాధుబాబు, కొత్తూరు వైకాపా నేత లోతుగెడ్డ జనార్ధన్‌లతో పాటు కొత్తూరు 14వ వార్డు సభ్యులు దుర్గాశి దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యమత్యానికి ప్రతీక క్రీడలు



కవిటి,జనవరి10ప్రభాతవార్త:

ఐక్యమత్యానికి ప్రతీక క్రీడలు అంటూ స్థానిక ఎమ్మెల్యే డాక్టరు బెందాళం ఆశోక్ అన్నారు.ఈమేరకు మంగళవారంనాడు కవిటిమండలం బొరివంక గ్రామములో ఉద్దానం యూత్‌క్లబ్ 10వ వార్షికోత్సవం సందర్భముగా జరిగిన ఉత్తరాంధ్రస్థాయి కబాడీ పోటీలను ఎమ్మెల్యే డాక్టరు బెందాళం ఆశోక్ ప్రారంబోత్సవం చేసారు.కబాడ్డీ కోర్టును విఆర్ఒ సంఘం అధ్యక్షులు వజ్జ బాలక్రిష్ణ ప్రారంబోత్సం చేసారు.ఈ సందర్భముగా ఎమ్మెల్యే ఆశోక్ మాట్లాడుతూ మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని వివిద ప్రాంతాల మధ్య,వివిద వ్యక్తుల మధ్య క్రీడలతో స్నేహబావం పొంపొందుతుందని ఆయన అన్నారు.క్రీడల్లో గెలుపు ఓటములు దైవాదీనమని మీరంతా క్రమశిక్షణతో క్రీడల్లో పాల్గొని చక్కని ప్రతిభ కనబరిచి ఉత్తమ పలితాలు సాదించాలని అన్నారు.ఈ కార్యక్రమములో ఎంపిపి కడియాల పద్మప్రకాష్,జనసేననేత లోళ్ళ రాజేష్,స్వచ్ఛభారత్ డైరెక్టరు క్రిష్ణరౌళో,సర్పంచ్ బెందాళం శ్రీరాంప్రసాద్,సచివాలయ కన్వినర్ దుద్ది విజయకుమార్,ఎంపిటిసి దుద్ది సతీష్, ఎఎంసి ఉపాధ్యక్షులు యలమంచి నీలయ్యలతోపాటు పలువురు గ్రామపెద్దలు,క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డయాలసిస్ కేంద్రాల్లో బెడ్‌ల సంఖ్య పెంచండి



కవిటి,డిశంబరు10ప్రభాతవార్త:

కవిటి,సోంపేట కేంద్రాల్లో గల ప్రభుత్వ ఆసుపత్రిల్లో డయాలసిస్ రోగుల సంఖ్య వందల సంఖ్యల్లో పెరుగుతున్నారని అయితే ఈ కేంద్రాల్లో డయాలసిస్ చేసే బెడ్‌ల సంఖ్య పరిమితంగా ఉందని తక్షణమే ఈ బెడ్‌ల సంఖ్య పెంచి కిడ్నీ రోగులకు అండగా నిలవాలంటూ ఆరోగ్యశాఖామంత్రి విడుదల రజనికి కవిటి,కంచిలి ఎంపిపిలు కడియాల పద్మప్రకాష్ అలానే పైల దేవదాస్‌రెడ్డి లు వినతిపత్రం అందించి వేడుకున్నారు.మంగళవారంనాడు కంచిలిమండలం విచ్చేసిన ఆరోగ్యశాఖమంత్రి విడుదల రజనీకి కవిటి,కంచిలి ఎంపిపిలు కిడ్నీరోగుల సమస్యల పరిష్కారంపై వినతిపత్రం అందించారు.ఈ సందర్భముగా మ ంత్రి రజనీతో వారు మాట్లాడుతూ ఉద్దానం ప్రాంతంలో కిడ్నీరోగుల సంఖయ రోజురోజుకూ పెరుగుతుందని ఇప్పటికే కవిటి,సోంపేట ఆసుపత్రిల్లో డయాలసిస్ కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిఉందని అన్నారు.అయితే రోగులకు తగ్గ బెడ్‌లు లేక రోగులు ప్రయివేట్ ఆసుపత్రులను ఆశ్రయించి అనేక వ్యయప్రయాసలకు గురౌతున్నారని తక్షణమే కవిటి,కంచిలి,ఇచ్చాపురం,సోంపేటల్లోగల ప్రాధమిక ఆరోగ్యకేంద్రాల్లోను డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటుచేయడంతోపాటు ఉన్న కేంద్రాల్లో బెడ్‌ల సంఖ్యపెంచి అందుకు తగ్గ వసతులు కల్పించాలని కోరారు.

## అర్హులందరికీ సంక్షేమ పలాలు జగనన్న ధ్యేయం



కవిటి,జనవరి10ప్రభాతవార్త:

అర్హులందరికీ సంక్షేమ పలాలు ముఖ్యమంత్రి జగనన్న ధ్యేయం అంటూ మాజీ ఎమ్మెల్యే ఇచ్చాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజు అన్నారు.ఈమేరకు మంగళవారంనాడు కవిటిమండలం కవిటిపంచాయితీ గొండ్యాలపుట్టుగ గ్రామములో గడగడపకు కార్యక్రమము జరిగింది.ఈ సందర్భముగా ఆయన గ్రామములోగల ప్రతి ఇంటికి వెల్లి ప్రజల మోగక్షేమాలు అలానే ప్రభుత్వ సంక్షేమపలాలు అందుతున్న తీరుపై అడిగి తెలుసుకున్నారు.అలనానే సమస్యలు ఏవైనా ఉంటే వాటిని అడిగి తెలుసుకుంటూ సంబందిత అధికారులతో చర్యలు జరిపారు.ఈ సందర్భముగా ఆయన పలుచోట్ల మాట్లాడుతూ జగనన్న పాలనలో రాజకీయాలుకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పలాలు అందించిన ఘనత ధైర్యం ముఖ్యమంత్రి జగనన్నకే చెల్లుతుందని అన్నారు.ఈ కార్యక్రమములో ఎంపిపి కడియాల పద్మప్రకాష్,సర్పంచ్ పూడి లక్ష్మణరావు,ఎఎంసి ఉపాధ్యక్షులు యలమంచి నీలయ్య,ఎంపిటిసి దుద్ది హేమలత ధర్మారావు,పూడి నీలాచలం,స్వచ్ఛబారత్ డైరెక్టరు క్రిష్ణరౌళో, మండలకోప్షన్ పాండవ చంద్రశేఖర్,ఉపసర్పంచ్ కుమారి దుర్యోధన,రాష్ట్రరెడ్డికి సంఘం కార్యదర్శి బర్ల నాగభూషణం,సచివాలయ కన్వినర్ బెందాళం రమణమూర్తి,వైసిపినేతుల పిన్నింటి జైరామ్,తులసి,భీన డిల్లీరావులతోపాటు పలువురు ప్రజాప్రతినిధులు,వైసిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## స్మశానం ఆక్రమణలు తొలగించాలి

కంచిలి, జనవరి 10 ప్రభాతవార్త



కంచిలి మండలం తలతంపర రెవెన్యూ పరిధిలో గల స్మశానం ఆక్రమణలను తొలగించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్‌కు శ్రీరామ యువజన సంఘం సభ్యులు ఎం.పూర్ణ కోరారు. మంగళవారం గ్రామానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తూ సర్వే నెంబరు 32-4లో స్మశాన వాటిక కోసం భూమి కేటాయించబడి ఉందని ఆ భూమిలో కొంతభాగం కొంత మంది ఆక్రమణలు చేసుకున్నారని, ఆక్రమణలు తొలగించి సర్వేజరిపి ప్రహరీగోడ నిర్మాణంకు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ స్మశాన వాటికను పంచాయతీలో తలతంపరలో గల స్మశాన వాటికను 13 కులాలు దహన వాటిక కోసం ఉపయోగిస్తున్నారని తెలిపారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు.

## కిడ్నీ రోగులకు అన్ని విధాలా ఆదుకుంటాం



కంచిలి, జనవరి 10 ప్రభాతవార్త

ఈ ప్రాంతంలో గల కిడ్నీ రోగులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని రకాల ఆదుకుంటామని వైద్య ఆరోగ్యశాఖమాత్యులు విడదల రజిని చెప్పారు. మంగళవారం కంచిలి మండలం తలతంపర గ్రామంలో వర్యటించి కిడ్నీ రోగులతో ముఖాముఖిగా మాట్లాడారు. గత ప్రభుత్వం వలె కాకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన వెంటనే ఇచ్చిన హామీ ప్రకారం డయాలసిస్ చేసుకుంటున్న రోగులకు పది వేల రూపాయలు పెన్షన్ అందజేస్తున్నారని 172 రకాల మందులు ఉచితంగా అందిస్తున్నారని చెప్పారు. పలాసలో కిడ్నీ రోగుల కోసం ఆసుపత్రి శరవేగంగా నిర్మాణం జరుగుతుందని చెప్పారు. సోంపేట, కంచిలి మండలాల ఆసుపత్రుల్లో కిడ్నీ రోగులకు బెడ్‌లు పెంచుతామని అన్నారు. కార్యక్రమంలో పశుసంవర్ధకశాఖామంత్రి సీదిరి అప్పలరాజు, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయసాయిరాజ్, నియోజకవర్గ సమన్వయకర్త పిరియాసాయిరాజ్, ఎంపీపీ పైల దేవదాసురెడ్డి, హెల్త్ మెడికల్ ఫ్యామిలీ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరీ కృష్ణబాబు, ఆరోగ్య కుటుంబ మరియు సంక్షేమ కమిషనర్ జె.నివాస్, జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బిలాఠకర్, గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ నర్తురామారావు, దుక్క లోకేశ్వరరెడ్డి, చల్ల సుగుణ దేవరాజు, జెడ్పీటిసి ఇప్పిలి లోలాక్షి కృష్ణారావు, కవిటి ఎంపిపి కడియాల ప్రకాష్, సర్పంచ్ జగబందు దొళాయి, తదితరులు పాల్గొన్నారు.

## బందపల్లి ఆశ్రమ పాఠశాల తనిఖీ

మెళియాపుట్టి, జనవరి 10 ప్రభాతవార్త



విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని మెళియాపుట్టి తహశీల్దార్ సరోజిని అన్నారు. మంగళవారం ఆమె మెళియాపుట్టి మండలంలోని బందపల్లిలోని బాలికల ఆశ్రమ పాఠశాలను పరిశీలించారు. మెనూ ప్రకారం ఆహారం అందించాలని అన్నారు. మరుగుదొడ్లు, మెనూ నిర్వహణ, పారిశుధ్య లోపాలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని పాఠశాలను అభివృద్ధి విషయాలను నడిపిస్తుందని, ప్రభుత్వం అందిస్తున్న అన్ని సౌకర్యాలు విద్యార్థినులకు అందజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఆమెతో పాటు మండల విద్యాశాఖాధికారి దేవేంద్రరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.వి.లలిత, వీఆర్వో సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రులు రజిని, అప్పలరాజు

పలాస, జనవరి 10 ప్రభాతవార్త

కంచిలి మండలం తలతంపర గ్రామంలో కిడ్నీ వ్యాధిగ్రస్తులతో ఏర్పాటు చేసిన ముఖాముఖి సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రులు డాక్టర్ సీదిరి మరియు విడుదల రజినీ. పలాస మండలం లోహరిబంద గ్రామంలో ఉద్దానం కిడ్నీ వ్యాధిగ్రస్తులతో ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో పాల్గొన్న మంత్రులు డాక్టర్ సీదిరి అప్పలరాజు, విడుదల రజినీ. హరిపురం సామాజిక ఆసుపత్రిని పరిశీలించిన మంత్రులు. పలాస-కాశీబుగ్గ మున్సిపల్ కార్యాలయంలో వైద్య ఆరోగ్యవిభాగానికి చెందిన అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న మంత్రులు. ఈ కార్యక్రమాల్లో మంత్రులతో పాటు స్పెషల్ చీఫ్ సెక్రటరీ కృష్ణబాబు, వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ నివాస్, వైద్య విద్యా డైరెక్టర్ వినోద్, జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్, జిల్లా వైద్యాధికారి మీనాక్షి, వైఎస్సార్ కా ంగ్రెస్‌పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బాదములతో ఆరోగ్యం

అరసవిల్లి, జనవరి 10 ప్రభాతవార్త

రానున్న హార్వెస్ట్ తదితర పండుగలు సందర్భంగా ఇచ్చే బహుమతులలో బాదములను ఉండేలా చూసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రపంచ వ్యాప్తంగా హార్వెస్ట్ వేడుక విభిన్న ప్రాంతాలలో విభిన్న పంట కాలాలకు అనుగుణంగా మాఘి సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్తర భారతదేశంలో లోహ్రి కంటే ముందుగా వస్తుందని, ఈశాన్య రాష్ట్రాల్లో మాఘ్‌బిహు అంటే పశ్చిమ భారత్‌లో ఉత్తరాయణ్ అని దక్షిణ భారతదేశంలో పొంగల్, మకర సంక్రాంతి అని వేడుక చేసుకుంటారన్నారు. స్వీట్లతో కూడిన బాక్స్ అందించడంకు బదులుగా ఓ బాక్స్ బాదంలను అందించవచ్చునని, బాదములంటేనే చక్కటి ఆరోగ్య బహుమతి అన్నారు. బాదములలో మెగ్నీషియం, రాగి, డైటరీ ఫైబర్, అధిక ప్రోటీన్‌లు ఉంటాయని, వీటితో పాటుగా రోగ నిరోధక శక్తి పెంపొందించే యాంటీ ఆక్సిడెంట్ విటమిన్ ఈ కూడా ఉందని, బాదములలో అన్‌శాచురేటెడ్ ఫ్యాట్ కూడా అధికంగా ఉందని వివరించారు. న్యూట్రిషన్ వెల్‌నెస్ కన్సల్టెంట్ షీలా కృష్ణస్వామి, సినీనటి నిషా గణేష్ తదితరులు పాల్గొన్నారు.


శ్రీకాకుళం వార్త

25




## సమావేశం నుంచి సభ్యులు వాకౌట్

కోటబొమ్మాళి, జనవరి 10 ప్రభాతవార్త



ఒకే పార్టీకి చెందిన పలువురు ఎంపీటిసిలు, సర్పంచ్‌లు మంగళవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపిపి రోణంకి ఉమా అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల సర్వసభ్య సమావేశం నుంచి వాకౌట్ చేశారు. సమావేశం ప్రారంభంలోనే ఎంపిటిసిలు, సర్పంచ్‌లు ఏకంగా ప్రశ్నల వర్షం ఎంపిడిఓ ఫణీంద్రకుమార్‌పై సంధించారు. మండల పరిషత్ ఆవరణకి సభ్యులందరూ చేరుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల పరిషత్ ఉపాధ్యక్షుడు బోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ గత నాలుగు సమావేశాల నుంచి మేము అడిగిన పనులు అధికారులు ఏమీ చేయడం లేదని సమావేశానికి అధికారులు హాజరు కాకపోవడంతో సమాచారం తెలియడం లేదని అలాగే 14, 15 ఆర్థిక సంఘం నిధులు, జనరల్ ఫండ్స్ నిధులు ఎంత వరకు మంజూరు అయ్యాయి. ఏఏ గ్రామాలకు ఎంతెంత నిధులు మంజూరు చేసింది లిఖితపూర్వకంగా అడిగినప్పటికి సమాధానం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చీపుర్లపాడు ఎంపిటిసి బొడ్డు అప్పన్న మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో అభివృద్ధి జరుగుతుందని అభివృద్ధి చెందని పంచాయతీలపై అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి సారించాలని ఆయన కోరారు. ఈ నిరసన చేశారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు దుక్క రోజా రామకృష్ణారెడ్డి, కోఆప్షన్ సభ్యులు షేక్ రంజాన్ రాజుభాయ్, కురుడు ఎంపిటిసి చుక్క లోకనాథం, హరిశ్చంద్రపురం ఎంపిటిసిలు సత్యం, బగాది మాధురి దివాకర్, హరిశ్చంద్రపురం, చిట్టివలస సర్పంచ్‌లు గురువెల్లి కేశవరావు, ఎస్.వెంకటరమణమూర్తి, అక్కయ్యవలస, చిన్నసాన సర్పంచ్ ప్రతినిధులు ఎస్.జనార్ధనరావు, బోనెల ఎల్లయ్య, తదితరులు ఉన్నారు.

రైతు భరోసా కేంద్రాలకు ధాన్యం కొనుగోలుకు అవకాశం కల్పించాలి:

రైతు భరోసా కేంద్రాలకు ధాన్యం కొనుగోలుకు అవకాశం కల్పించి రైతులకు మేలు చేయాలని చిన్నసాన ఎంపిటిసి నంబాళ్ల రాజశేఖర్ సమావేశం దృష్టికి తీసుకు వచ్చారు. అలాగే అధికారుల గైర్హాజరుపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మెమోలు జారీ చేస్తామని ఎంపిడిఓ సమాధానం తెలిపారు. మహాసాహెబ్‌పేట పంచాయతీలో ఉపాధిహామీ పథకం ద్వారా పనులు గుర్తింపు గ్రామసభకు సర్పంచ్‌ను ఆహ్వానించకపోవడంపై కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ ఎస్.హేమసుందరరాజు ఎపిఓను ప్రశ్నించారు. ఈ సమావేశంలో జెడ్పీటిసి సభ్యులు దుబ్బ వెంకటరావు, మండల ప్రత్యేక ఆహ్వానితులు రోణంకి మల్లేశ్వరరావు, తహశీల్దార్ ఈశ్వరమ్మ, ఎంఇఓ గోవిందరావు, వివిధ పంచాయతీల నుంచి వచ్చిన సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అధికారులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌ల కలయికతో వైకాపా వెన్నులో వణుకు : ఎమ్మెల్యే కలమట

కొత్తూరు, జనవరి 10 ప్రభాతవార్త

తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడు జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ కలయికపై వైకాపా రాష్ట్ర మంత్రులు ఎందుకు విమర్శలు చేస్తున్నారని మీడియా ద్వారా పాతపట్నం మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి సూటిగా ప్రశ్నించారు. సోమవారం మండలంలోని మాతల క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ మొన్న కుప్పం పర్యటనలో వైకాపా ప్రభుత్వం మరియు పోలీసు యంత్రాంగం చేసిన దుర్ఘతానికి సంఘీభావం తెలపడానికి వెళితే అతనిపై తీవ్ర విమర్శలు చేయడం పట్ల మాజీ ఎమ్మెల్యే కలమట ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఇద్దరూ కలిసి ఒక కప్పు టీ త్రాగితే ఏడుగురు రాష్ట్ర మంత్రులు ఏడు చెరువులు నీళ్ల తాగుతున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మంత్రులు ఎందుకు దుమ్మెత్తి పోస్తున్నారో తెలియదంటూ అధికార పార్టీ నేతలకు వెన్నులో వణుకు పుడుతుందని చమత్కరించారు. ఇద్దరు కలిసింది ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడడం కోసం కలిస్తే తప్పా? రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూచీకటి జీవోలు తెచ్చి ఎమర్జెన్సీ తలపిస్తున్న వైకాపా ప్రభుత్వ తీరుపై ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రాష్ట్రంలో జరుగుతున్న తీరుపై చర్చించడానికి వెళితే అధికార పార్టీ మంత్రులు తట్టుకోలేక అవాకులు చవాకులు పేలుతున్నారని తప్పుబట్టారు. ఇప్పటికే రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ గెలుస్తుందని సుస్పష్టం అయ్యిందని ఆయన జోస్యం చెప్పారు. అయితే జనసేన పార్టీతో కలిసి పోటీచేస్తే ఈ రాష్ట్రంలో వైకాపా సింగిల్ డిజిట్‌కే పరిమితం అవుతుందని, వైకాపా పార్టీ నామ రూపాలు లేకుండా పోతుందన్న భయం రాష్ట్ర మంత్రులకు పట్టుకుందని అందుకే ప్రతిపక్ష పార్టీలపై తీవ్ర విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఈ ప్రజాస్వామ్యంలో ఒక రాజకీయ పార్టీ ఎన్ని సీట్లు పోటీ చేయాలో చేయకూడదో ఆ పార్టీ నిర్ణయంపై ఆధారపడి వుంటుందని దాన్ని ప్రశ్నించే హక్కు మీకు ఎవరు ఇచ్చారని అడుగుతున్నానన్నారు. మీ టైం దగ్గర పడిందని త్వరలోనే ప్రజలు మీకు బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయని ఆయన మీడియా ద్వారా తెలియజేశారు.

## ఆచార సాంప్రదాయాలు భావితరాలకు అందజేయాలి

కోటబొమ్మాళి, జనవరి 10 ప్రభాతవార్త



మన ఆచార సాంప్రదాయాలు భావితరాలకు అందజేయాలని మండలం కొత్తపల్లి గ్రామంలోని ఎస్‌విఎం పాఠశాల కరస్పాండెంట్ నౌపడ రామారావు, డైరెక్టర్ దుబ్బ శివాజీనాయుడులు అన్నారు. పాఠశాల ఆవరణలో మంగళవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. విద్యార్థులకు భోగిపళ్లుపోసారు. సాంప్రదాయంగా చెరకు గడలు ఏర్పాటు చేశారు. ఆవరణలో ఆకర్షణీయమైన రంగులతో సాంప్రదాయ ముగ్గులు వేశారు. భోగి మంటలు నిర్వహించారు. విద్యార్థులు వేసిన వేషధారణలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ నౌపడ సింహాచలం, ప్రిన్సిపాల్ కర్రి రామగోపాలం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## హరిపురం డయాలసిస్ కేంద్రం పరిశీలన

మందస, జనవరి 10 ప్రభాతవార్త

మండలంలో హరిపురం గ్రామంలో ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని మత్స్యశాఖ, పశుసంవర్ధకశాఖ మంత్రి అప్పలరాజు పర్యవేక్షణ అధికారి డాక్టర్ ప్రకాష్‌వర్మ ఆధ్వర్యంలో పరిశీలించారు. మంత్రి రజిని వైఎస్సార్ ఆరోగ్యశ్రీ హెల్ప్ డెస్క్ ప్రారంభించారు. ఆసుపత్రిలో జరుగుతున్న నాడునేడు పనులను క్షుణ్ణంగా పరిశీలించారు. మంత్రి రజిని మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల రోగులు గ్రామాల్లో ఉన్న విలేజ్ క్లినిక్‌లు కూడా ఉపయోగించుకుని బిపి, షుగర్ వంటి బ్లడ్‌టెస్ట్‌లను రెండు వారాలకు ఒకసారి చేసుకోవాలని సూచించారు. ఆసుపత్రి శుభ్రతను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైద్య శాఖ కమిషనర్ కలెక్టర్‌తో పాటు స్థానిక ఎంపీపీ, జెడ్పీటిసిలు మరియు సర్పంచ్, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వహిందీ దివస్ వేడుకలు

ఇచ్ఛాపురం, జనవరి 10 ప్రభాతవార్త




స్థానిక జ్ఞానభారతి ఇంగ్లీష్‌మీడియం స్కూల్ ఆవరణలో ప్రపంచ హిందీ దివస్ వేడకలు నిర్వహించారు. ఈ-థియేటర్‌లో హిందీ భాష ఆవశ్యకతను వివరించారు. 1975లో విశ్వహిందు సమ్మేళనం ఏర్పడి భాషాభివృద్ధికి కృషి చేయడంతో 2006లో అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్ గుర్తింపు ఇచ్చారని చెప్పారు. ఈ సందర్భంగా కవితలు, ఉపన్యాసాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సెక్రటరీ, సిఇఓ జోహార్‌ఖాన్, ట్రస్టీ రమణమూర్తి, ప్రిన్సిపాల్ ఐ.బి.పండా, హెచ్‌ఎం రషీదా సుల్తానా, ఏఓ ప్రేమ్‌ఖాన్, తదితరులు పాల్గొన్నారు.



## మండపల్లిలో పాడైన బోరు

ఇచ్ఛాపురం, జనవరి 10 ప్రభాతవార్త

మండలం మండపల్లి పంచాయతీ కుమ్మరవీధిలో తాగునీటి బోరు మరమ్మతులకు గురైంది. పది రోజులుగా నీరు అందక వీధి ప్రజలు అవస్థలు పడుతున్నారు. బోరు రిపేరు చేయమని పంచాయతీ కార్యదర్శికి చెప్పినప్పటికి పట్టించుకోవడం లేదని అన్నారు. వెంటనే బోరును బాగు చేయాలని కోరుతున్నారు.

## కేన్సర్ బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

ఇచ్ఛాపురం, జనవరి 10 ప్రభాతవార్త

మండలం నీలాపుపుట్టుగ గ్రామానికి చెందిన మజ్జి సంతోషి అనే మహిళ కేన్సర్ బారిన పడి మృతి చెందింది. గ్రామానికి చెందిన హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ పదివేల రూపాయలు నగదు రెండు నెలలకు సరిపడే నిత్యావసర సరుకులు అందజేశారు. ఇందుకు గాను హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులకు గ్రామ యువత కృతజ్ఞతలు తెలియజేశారు.

11-1Pg10:Layout 1 1/11/23 11:51 PM Page 1



# ఇది కచ్చితంగా సవాల్: రోహిత్




**గువహాటి:** శ్రీలంకతో తొలి వన్డే ఆడేందుకు టీమిండియా రెడీ అయింది. గువహాటి వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో శ్రీలంక కెప్టెన్ దాసున్ టాస్ గెలిచాడు. తాము ముందుగా బౌలింగ్ చేస్తామని వెల్లడించాడు. దీనిపై స్పందించిన రోహిత్ శర్మ తాము కూడా ముందుగా బౌలింగ్ చేయాలనే అనుకున్నామని చెప్పాడు. ప్రాక్టీస్ సమయంలోనే ఇక్కడ మంచు ప్రభావం ఉన్నట్లు తమకు అర్థమైందని, అందుకే ముందుగా బౌలింగ్ చేయాలని అనుకున్నానని చెప్పాడు. లంక జట్టు బౌలింగ్ ఎంచుకోవడంతో ఆ అవకాశం లేదన్న రోహిత్ ఇది తమకు ఖచ్చితంగా ఒక సవాల్ అని పేర్కొన్నాడు. అదే సమయంలో వన్డే వరల్డ్ కప్ కూడా భారత్‌లోనే జరగనున్న నేపథ్యంలో మంచు వంటి అంశాలకు కూడా జట్టు అలవాటు పడితే బెటర్ అని అభిప్రాయపడ్డాడు. ఈ మ్యాచ్‌లో ఆడే జట్టులో స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్‌కు చోటు దక్కలేదు. టాస్ సమయంలో జట్టును ప్రకటించిన రోహిత్ జట్టులో సూర్య లేని విషయాన్ని వెల్లడించాడు. చివరగా న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌లో ఆడిన సూర్యకుమార్ పెద్దగా ఆకట్టుకోలేదు. టీ20ల్లో రాణిస్తున్నప్పటికీ అతని వన్డే ఫామ్ అంత గొప్పగా లేదు. ఈ క్రమంలోనే అతన్ని పక్కన పెట్టినట్లు తెలుస్తోంది. అదే సమయంలో ఫామ్ లేక తంటాలు పడుతున్న కెఎల్ రాహుల్‌కు మరో అవకాశం ఇవ్వాలని టీం మేనేజ్‌మెంట్ భావించింది. రోహిత్, గిల్ ఓపెనర్లుగా బరిలో దిగుతున్నారు. శ్రీలంక జట్టులో కూడా ఒక మార్పు చేసినట్లు దాసున్ షనక తెలిపాడు. మహీష్ తీక్షణ ఆడటం లేదని వెల్లడించాడు. అతని స్థానంలో దునిత్ వెల్లెలిగా ఆడుతున్నట్లు చెప్పాడు.

# రెడ్‌హాట్ ఫామ్‌లో ఉన్నవాళ్లకు ఛాన్స్ ఇవ్వలేదని మండిపడుతున్న అభిమానులు

**ముంబయి:** టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్‌పై అభిమానులు మండిపడుతున్నారు. శ్రీలంకతో తొలి వన్డేకు ఎంపిక చేసిన భారత తుది జట్టుపై ఫ్యాన్స్ అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఈ మ్యాచ్‌కు స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్‌తో పాటు యువ ఓపెనర్ ఇషాన్ కిషన్, మణికట్టు స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌ను ఎంపిక చేయలేదు. రెడ్ హాట్ ఫామ్‌లో ఉన్న ఈ ముగ్గురి ఆటగాళ్లను బెంచ్‌పై కూర్చోబెట్టడాన్ని ఫ్యాన్స్ సహించలేకపోతున్నారు. ఇదేం టీమ్ సెలక్షన్ అని మండిపడుతున్నారు. దాంతో రోహిత్ శర్మ, బిసిసిఐ, హ్యాష్ ట్యాగ్‌లో ట్విటర్‌లో ట్రెండ్ అవుతున్నాయి. శ్రీలంకతో మూడో టీ20లో సెంచరీతో చెలరేగి ఒంటిచేత్తో విజయాన్ని అందించిన సూర్యకుమార్ యాదవ్‌ను బెంచ్‌పై కూర్చోబెట్టడాన్ని ఫ్యాన్స్ జీర్ణించుకోలేకపోతున్నారు. తనకే సాధ్యమైన 360 ఆటతో శ్రీలంక బౌలర్లకు చుక్కలు చూపించిన సూర్యను పక్కనపెట్టడం నమ్మశక్యంగా లేదని మండిపడుతున్నారు. ఫ్యాన్స్‌తో పాటు మాజీ క్రికెటర్లు, విశ్లేషకులు సైతం టీమిండియా మేనేజ్‌మెంట్ నిర్ణయాన్ని తప్పుడుతున్నారు. అసలు ఏ ఉద్దేశంతో టీమ్ సెలెక్ట్ చేస్తున్నారో అర్థం కావడం లేదని, రెడ్ హాట్ ఫామ్‌లో ఉన్న ఆటగాళ్లను పక్కనపెట్టడం ఏం స్ట్రాటజీ అర్థం కావడం లేదంటున్నారు. బంగ్లాదేశ్ పర్యటనలో ఓపెనర్‌గా బరిలోకి దిగి డబుల్ సెంచరీ బాదిన ఇషాన్ కిషన్‌కు టీమ్‌మేనేజ్‌మెంట్ మొండిచెయ్యి చూపించింది. శుభమన్ గిల్‌ను సాకుగా చూపిస్తూ ఇషాన్ కిషన్‌పై వేటు వేసింది. వాస్తవానికి కెఎల్ రాహుల్ కోసమే ఇషాన్‌కిషన్, సూర్యకుమార్ యాదవ్‌ను పక్కనపెట్టినట్లు తెలుస్తున్నది. గత కొంతకాలంగా నిలకడలేని ఫామ్‌తో టీమిండియా ఓటములకు కారణమవుతున్న కెఎల్ రాహుల్‌కు అవకాశాలు ఇవ్వడంపై ఫ్యాన్స్ మండిపడుతున్నారు. రాహుల్‌ద్రవిడ్, రోహిత్ శర్మలే కెఎల్ రాహుల్‌కు అనవసర ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపిస్తున్నారు. వెటరన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ పరిస్థితి అయితే మరీ దారుణంగా ఉంది. గతేడాది కాలంగా బెంచ్‌కే పరిమితం అవుతున్న ఈ మణికట్టు స్పిన్నర్ వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నా పట్టించుకోవడం లేదు. డబుల్ సెంచరీతో చేసిన ఇషాన్‌కిషన్, సెంచరీతో సూపర్ ఫామ్‌లో ఉన్న సూర్యకుమార్‌యాదవ్, బంగ్లా పర్యనటనలో సత్తా చాటిన కుల్దీప్‌యాదవ్‌ను పక్కన పెట్టడం ఏంటో తమకు అర్థం కావడం లేదని, టీమిండియాను ఆ దేవుడే కాపాడాలని, జట్టును పదేపదే మార్చడంతో రెండు ప్రపంచకప్‌లు కోల్పోయినా బుద్ధి రాలేదని ఘాటుగా విమర్శిస్తున్నారు.



# ఆట

# తొలి వన్డేలో భారత్ విజయం




## శతక్కొట్టిన విరాట్ కోహ్లీ

**గౌహతి, జనవరి 10:** శ్రీలంకతో జరిగిన తొలి వన్డేలో భారత జట్టు 67 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. భారత్ నిర్దేశించిన 374 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంక నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 306 పరుగులు చేసి పరాజయం పాలైంది. శ్రీలంక కెప్టెన్ దాసున్ షనక ఒంటరి పోరాటం చేసి సెంచరీ సాధించినప్పటికీ జట్టును విజయ తీరాలకు చేర్చలేకపోయాడు. భారీ విజయ లక్ష్యంతో బ్యాటింగ్ చేపట్టిన శ్రీలంకకు ఆరంభం కలిసి రాలేదు. 19 పరుగుల వద్ద అవిష్క ఫెర్నాండో వికెట్‌ను కోల్పోయిన శ్రీలంక..ఆ తర్వాత 23 పరుగుల వద్ద మరో వికెట్‌ను, 64 పరుగుల వద్ద మూడో వికెట్‌ను కోల్పోయింది. క్రీజులో పాతుకుపోయిన ఓపెనర్ పాథుమ్ నిశ్శంక మాత్రం భారత బౌలర్లకు ఎదురొడ్డి నిలిచాడు. 80 బంతుల్లో 11 ఫోర్లతో 72 పరుగులు చేసి అవుటయ్యాడు. చరిత్ అసలంక 23 పరుగులకు, ధనంజయ డి సిల్వా 47 పరుగులకు అవుటయ్యారు. కెప్టెన్ షనక ఇన్నింగ్స్ ప్రారంభించే సమయానికే టాపార్డర్ పెవిలియన్ దారి పట్టింది. దాంతో, టీమిండియాను జాగ్రత్తగా ఎదుర్కొంటూ వికెట్‌ను కాపాడుకుంటూ పరుగులు తీశాడు. మొత్తంగా 88 బంతుల్లో 12 ఫోర్లు, 3 సిక్సర్లతో సెంచరీ(108) సాధించాడు. అంతకుముందు టీమిండియా నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 373 పరుగుల భారీ స్కోర్ సాధించింది. భారత బ్యాటర్లు దుమ్మురేపారు. టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ శతక్కొట్టగా రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ హాఫ్ సెంచరీలతో రాణించారు. దాంతో శ్రీలంక ముందు టీమిండియా 374 పరుగుల భారీ లక్ష్యాన్ని నమోదు చేసింది. రోహిత్, శుభమన్‌గిల్ అద్భుత ఆరంభానికి విరాట్ కోహ్లీ సెంచరీ తోడవడంతో భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లకు 373 పరుగులు చేసింది. శ్రీలంక బౌలర్లలో కసున్ రజితా మూడు వికెట్లు తీయగా దిల్షాన్ మదుషంక, చమిక కరుణరత్నే, దసన్ షనక, ధనుంజయ డిసిల్వా తలో వికెట్ తీసారు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా ఓపెనర్లు రోహిత్ శర్మ, శుభమన్‌గిల్ శుభారంభం అందించారు. ఆరంభం నుంచే శ్రీలంక బౌలర్లపై రోహిత్ ఎదురుదాడికి దిగగా శుభమన్ తనదైన శైలిలో పరుగులు రాబట్టాడు. దాంతో పవర్ ప్లేలో టీమిండియా వికెట్ నష్టపోకుండా 75 పరుగులు చేసింది. కెప్టెన్ రోహిత్‌శర్మ 83 పరుగులు చేసి సెంచరీ ముంగిట అవుటయ్యాడు. శుభమన్‌గిల్ 70, శ్రేయాస్ అయ్యర్ 28, కెఎల్ రాహుల్ 39, హార్దిక్ పాండ్యా 14 పరుగులు చేశారు. శ్రీలంక బౌలర్లలో కాసున్ రజిత 3 వికెట్లు పడగొట్టాడు. భారత బౌలర్లలో ఉమ్రాన్ మాలిక్ 3 వికెట్లు పడగొట్టాడు. ఈ విజయంతో మూడు వన్డేల సిరీస్‌ను 1..0తో భారత్ శుభారంభం చేసింది.

# సచిన్ రికార్డును అధిగమించిన కోహ్లీ

**న్యూఢిల్లీ:** టీమిండియా క్రికెట్ అభిమానులకు తన బ్యాటింగ్‌తో అలరించే స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ. తన ఫామ్‌ను కొనసాగిస్తూ శ్రీలంకతో తొలి వన్డేలో సెంచరీ బాదేశాడు. వన్డే ప్రపంచకప్ జరిగే ఈ యేడాది విరాట్ కోహ్లీ అద్భుతంగా ప్రారంభించడం విశేషం. ఇదే ఫామ్‌ను కొనసాగిస్తే మాత్రం భారత్‌కు అదనపు బలం కావడం ఖాయం. ఇక ఈ సెంచరీతో విరాట్ కోహ్లీ పలు రికార్డులను తన ఖాతాలో వేసుకొన్నాడు. స్వదేశంలో 20 సెంచరీలు సాధించి, సచిన్‌తో సమంగా కోహ్లీ నిలిచాడు. అయితే మొత్తం 49 వన్డే సెంచరీల్లో సచిన్ 20 కొట్టగా కేవలం 102 వన్డేల్లోనే 20 సెంచరీలు భారత్ వేదికగా బాదాడు. శ్రీలంకపై అత్యధికంగా సెంచరీలు సాధించిన బ్యాటర్‌గా విరాట్ రికార్డు సృష్టించాడు. ఇంతకుముందు ఎనిమిదేసి శతకాలతో సచిన్, కోహ్లీ సమంగా ఉండేవారు. ఇప్పుడు 9వ సెంచరీని కోహ్లీ తన ఖాతాలో వేసుకొన్నాడు. అలాగే ఆస్ట్రేలియా, శ్రీలంక జట్లపై తొమ్మిది సెంచరీలు సాధించిన బ్యాటర్‌గా అవతరించాడు. అన్ని ఫార్మాట్లలో కలిపి విరాట్ శతకాల సంఖ్య 73కి చేరింది. ఇందులో 27 టెస్టు సెంచరీలు కాగా మరో 45 వన్డే శతకాలు ఉన్నాయి. గతేడాది ఆసియా కప్‌లో తొలిసారి టీ20ల్లోనూ సెంచరీ నమోదు చేశాడు. దీంతో సచిన్ తర్వాత విరాట్ అత్యధిక శతకాలతో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. ప్రస్తుతం వన్డేల్లో విరాట్ కోహ్లీ 12,584 పరుగులతో ఆరో స్థానంలో ఉన్నాడు. అతడి కాస్త దూరంలో జయవర్ధనె ఉన్నాడు. ఇక ఈ జాబితాలో సచిన్ 18,426 పరుగులతో అగ్రస్థానంలో ఉండడం విశేషం.

# చందా కొచ్చర్ జైలు నుంచి విడుదల..

**న్యూఢిల్లీ, జనవరి 10:** ఐసిఐసిఐ బ్యాంకు మాజీ సిఇఒ చందా కొచ్చర్, ఆమె భర్త చందా కొచ్చర్ అరెస్ట్ అక్రమమంటూ బాంబే హైకోర్ట్ తీర్పు వెలువరించింది. దీంతో మంగళవారం చందా, దీపక్ కొచ్చర్‌లు జైలు నుంచి విడుదలయ్యారు. నిబంధనలకు విరుద్ధంగా విడియో కాన్ గ్రూప్‌కు రూ.3 వేల కోట్ల రుణం మంజూరు చేశారంటూ గతేడాది డిసెంబరు 23న సిబిఐ అధికారులు కొచ్చర్ దంపతుల్ని అరెస్ట్ చేశారు. జనవరి 25న కొచ్చర్‌ల కుమారుడు వివాహం జరగాల్సి ఉండగా, అంతకంటే ముందే వారిద్దరి అరెస్ట్ సరైంది కాదంటూ కోర్టు తీర్పు ఇవ్వడంతో భారీ ఊరట లభించినట్లయింది. కేసు నమోదు చేసిన నాలుగేళ్ల తర్వాత ఆ జంటను అరెస్టు చేయడానికి గత కారణాన్ని అరెస్ట్ మెమోలలో పేర్కొనలేదని కోర్టు సోమవారం తెలిపింది. అరెస్ట్ మెమోలలో పేర్కొన్న పిటిషనర్లను అరెస్టుచేయడానికి కారణం తప్పనిసరి నిబంధనలను స్పష్టంగా ఉల్లంఘించడమే అని పేర్కొంది. నిందితులు చేసిన తప్పు ఒప్పుకోకపోతే, వాళ్ల విచారణకు సహకరించలేమని చెప్పలేమని తెలిపింది. అవినీతి నిరోధక చట్టం కింద తమ అరెస్టు చట్టవిరుద్ధమని, దర్యాప్తు ప్రారంభించేందుకు చట్టంలోని సెక్షన్ 17ఎ కింద అనుమతి తప్పనిసరి అని, ఈ దర్యాప్తును ప్రారంభించడానికి ఏజెన్సీకి అలాంటి అనుమతి లేదని కొచ్చర్ దంపతులు గతంలో కోర్టు ముందు వాదించారు. కాగా ఇప్పటి ఐసిఐసిఐ రుణం కేసులో విడియోకాన్ గ్రూప్ చైర్మన్ వేణుగోపాల్ ధూత్‌ను కూడా సిబిఐ అరెస్ట్ చేసిన విషయం విదితమే.



# అన్లాన్ టెక్నాలజీ లిస్టింగ్ అదుర్స్

**ముంబై, జనవరి 10:** కరోనా తర్వాత రిటైల్ ఇన్వెస్టర్లు మార్కెట్లకు చాలా కీలకంగా మారారు. ఈ క్రమంలో ఐపిఒలో షేర్ల కోసం చాలా సార్లు పాల్గొంటున్నారు. ఎందుకంటే లిస్టింగ్ సమయంలో మంచి లాభాలను ఆర్జించవచ్చనేది వారి ప్లాన్. అలాంటి వారికి ఎస్ఎంఇ విభాగంలో కొత్తగా లిస్ట్ అయిన అన్లాస్ టెక్నాలజీ సొల్యూషన్స్ లిమిటెడ్ షేర్ మొదటి రోజే మంచి రాబడిని అందించింది. అన్లాన్ టెక్నాలజీ సొల్యూషన్స్ స్టాక్ ప్రస్తుతం ఎన్ఎస్ఇలో దాదాపుగా రూ.251 వద్ద ట్రేడవుతోంది. ఇది కంపెనీ ఇష్యూ సమయంలో ప్రకటించిన రేటు కంటే దాదాపుగా 150 శాతం అధికం. కంపెనీ ఐపిఒ ప్రైస్ బ్యాండ్‌ను రూ.90 -100గా నిర్ణయించింది. దీంతో ఇన్వెస్టర్లు మొదటి రోజే ధనవంతులయ్యారు. అంటే ఎవరైనా ఈ కంపెనీ షేర్లలో రూ.లక్ష పెట్టుబడి పెట్టినట్లయితే వారికి లిస్టింగ్ తర్వాత రూ.1.50 లక్షల వరకు లాభం వచ్చి ఉండేది. స్టాక్ లిస్టింగ్ సమయంలో అత్యధికంగా 163 శాతం మేర లాభపడింది. అలా కంపెనీ షేర్లు తొలిరోజు దూకుడుగా రూ.263.65 స్థాయికి చేరుకున్నాయి. అయితే లిస్టింగ్ సమయంలో మాత్రం షేర్ రూ.251.10 వద్ద తన ప్రయాణాన్ని మొదలుపెట్టింది. కంపెనీ ఐపిఒ క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషన్ కొనుగోలుదారుల విభాగంలో 54సార్లు, ఎన్ఐఐల ద్వాఆర 883 సార్లు, రిటైల్ పోర్షన్ 447 సార్లు సబ్‌స్క్రైబ్ అయింది. కంపెనీ షేర్లు గ్రే మార్కెట్లో కూడా మంచి రేటు పలికాయి. ఎటిఎస్ కంపెనీ ముంబై కేంద్రంగా తన వ్యాపారాన్ని కొనసాగిస్తోంది. దీనికి ఢిల్లీ, బెంగళూరులతో పాటు మరిన్ని చోట్ల ఆఫీసులు కూడా ఉన్నాయి. కంపెనీ విమాన యానం, పెట్రోకెమికల్స్, రిఫైనరీస్, ట్రాన్స్‌పోర్ట్, ఎనర్జీ, మైనింగ్ వంటి కీలక వ్యాపారాల్లో ఉండే కంపెనీలకు టెక్నికల్ సొల్యూషన్స్ అందిస్తుంది. ఈ రంగాల్లోని కంపెనీలు వినియోగించే వివిధయంత్రాలకు అవసరమైన నాణ్యమైన స్పేర్‌పార్ట్స్, యాక్సిసరీస్ వంటి వాటిని అందిస్తుంటుంది. అలా హై ఎండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కంపెనీల్లోని మెషిన్ల జీవితకాలాన్ని కాపాడేందుకు అవసరమైన సాంకేతిక సేవలను అందిస్తోంది.

# బంగారంపై 16% రాబడి ఇస్తాం: ఫింటెక్ యాప్

**ముంబై, జనవరి 10:** ఫైనాన్షియల్ సేవలు అందించే ఫింటెక్ యాప్ గుల్లక్ 'గుల్లక్ గోల్డ్ ప్లస్' అనే పథకాన్ని ప్రకటించింది. బంగారాన్ని ఆభరణాల వర్తకులకు ఇస్తే ఏకంగా 16శాతం రాబడిఇస్తానని ఈ సంస్థ హామీ ఇస్తోంది. బంగారంలో పెట్టుబడులపై చారిత్రకంగా చూస్తే సగటున వార్షిక రాబడి 11 శాతంగా ఉంది. దీని కంటే 5శాతం అధిక రాబడిని గుల్లక్ ఆఫర్ చేస్తోంది. 5శాతం అదనపు రాబడిని 24కె బంగారం రూపంలో, అది కూడా తన నెట్ వర్క్ పరిధిలోని జ్యుయెలర్ల నుంచి ఆఫర్ చేస్తోంది. జ్యుయెలర్‌కు ఇచ్చే బంగారానికి 100 శాతం బ్యాంకు గ్యారంటీ ఉంటుంది. బంగారాన్ని లీజుకు ఇచ్చే విధానం ఆఫ్ లైన్‌లో ఉంది. కానీ ఇది కేవలం 0.01 శాతం జనాభాకే పరిమితమైంది. గుల్లక్ మొదటి సారి డిజిటల్ రూపంలో ఈ సేవలను ఆఫర్ చేస్తోంది. యూజర్లు మరింత సంపాదించేందుకు వీలుగా సురక్షిత మార్గాలను ఆఫర్ చేయాలని అనుకుంటున్నాం అని సంస్థ సహ వ్యవస్థాపకుడు దిలీప్ జైన్ తెలిపారు. ఇలా లీజుకు తీసుకునే బంగారంతో జ్యుయెలర్లు తమ మూలధన అవసరాలను తీర్చుకుంటారు. ధరల అస్థిరతలను అధిగమించే వెసులుబాటు ఏర్పడుతుంది. గుల్లక్ యాప్ ద్వారా బంగారాన్ని లీజుకు తీసుకునే జ్యుయెలర్లను అగ్మంట్ ధ్రువీకరిస్తుంది. ప్రతి జ్యుయెలర్ తీసుకునే బంగారానికి అగ్మంట్ భద్రతకు హామీ ఇస్తోంది. కావాలంటే బంగారం లేదంటే నగదును ఇంటి వద్దకే తెచ్చిస్తారు. కనీసం 0.5గ్రాముల నుంచి బంగారాన్ని లీజుకు ఇచ్చుకోవచ్చు.




# బ్లాక్ మనీ కేసులో అనిల్ అంబానీ.. టాక్స్ అధికారులకు కోర్టు ప్రశ్నలు!

**ముంబై, జనవరి 10:** సంపన్న వ్యాపారవేత్త రిలయన్స్ చైర్మన్ ముఖేష్ అంబానీ తమ్ముడు అనిల్ అంబానీ. వ్యాపారాలు పతనం తర్వాత ఆయనను అనేక కేసులు చుట్టుముట్టాయి. చాలా కంపెనీలు దివాలా ప్రక్రియలో భాగంగా విక్రయానికి కూడా వచ్చాయి. అయితే ఇప్పుడు ఆయన మళ్లీ చిక్కుల్లో పడే సంకేతాలు కనిపిస్తున్నాయి. పన్ను ఎగవేత కేసులో రిలయన్స్ అడాగ్ చైర్మన్ అనిల్ అంబానీపై ఆదాయపు పన్ను శాఖ నోటీసులు పంపింది. ఈ నోటీసుకు వ్యతిరేకంగా అనిల్ అంబానీ బాంబే హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే ఈ విషయంపై బాంబే హైకోర్టు కొన్ని ప్రశ్నలు సంధించింది. ఈ నోటీసుల విషయంలో బ్లాక్ మనీకి సంబంధించిన కొన్ని నిబంధనలు రిట్రోస్పెక్టివ్ ఎఫెక్ట్ అంటే గతకాలం నుంచి అమలుకావడంపై కోర్టు ప్రశ్నలు లేవనెత్తింది. పిటిషన్ విచారణ సమయంలో కోర్టు వ్యాఖ్యానిస్తూ, భవిష్యత్తులో ప్రభుత్వం ఏం చేస్తుందనే విషయాలను ఒక వ్యక్తి ఎలా పొందడం సాధ్యపడుతుందని ప్రశ్నించింది. పన్ను ఎగవేత కేసులో అనిల్ అంబానీకి ఆదాయపు పన్నుశాఖ నోటీసులిచ్చింది. ఈ వ్యవహారంలో అనిల్ అంబానీ మొత్తం రూ.420 కోట్ల పన్ను ఎగవేతకు పాల్పడినట్లు ఐటి శాఖ తన నోటీసుల్లో వెల్లడించింది. అంబానీ సోదరుడు మొత్తంగా రెండు స్విస్ బ్యాంకు ఖాతాల్లో రూ.814 కోట్లపై పన్ను ఆదా చేసి నట్లు ఐటి అధికారులు వెల్లడించా రు. బ్లాక్ మనీ టాక్స్ ఇంపోజిషన్ యాక్ట్-2015లోని పలు సెక్షన్ల కింద తాజాగా అనిల్ అంబానీకి నోటీసులు జారీచేసింది. అయితే తాజాగా ఈ వ్యవ హారం కోర్టుకు చేరుకోవడంతో వివాదం చెలరేగుతోంది. ఐటి నోటీసులకు ఛాలెం జ్ చేస్తూ అనిల్ అంబానీ కోర్టుకు వెళ్ల డంతో బాంబే హైకోర్టు ప్రశ్నల వర్షం కురిపించింది. ఇరు పక్షాల వాదనలు విన్న కోర్టు కేసును ఫిబ్రవరి 20కి వాయిదా వేసింది. అప్పటి వరకు అనిల్ అంబానీపై కఠిన చర్యలు తీసుకోవద్దని కోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీచేసింది. గత సంవత్సరం ఆగస్టు 8న నోటీసులు పంపిన ఐటి అధికారులు పన్నును వ్యాపారవేత్త ఉద్దేశపూర్వకంగానే ఎగవేశారని ఆరోపించింది. స్విస్ ఖాతాలో ఉన్న డబ్బు వివరాలను ఆదాయపు పన్ను శాఖకు తెలియ చేయలేదంది. అందుకే బ్లాక్ మనీయాక్ట్ కింద షోకాజ్ నోటీసులు జారీచేసింది.



# వాణిజ్యం

## సెర్బియాలో సోనాకు వాటాలు

**ముంబై, జనవరి 10:** ఆటో విడిభాగాల తయారీ సంస్థ సోనా బిఎల్‌డబ్ల్యూ ప్రెసిషన్ ఫోర్జింగ్స్ తాజాగా సెర్బియాకు చెందిన నోవోలిక్‌లో 54శాతం వాటాలు కొనుగోలు చేసింది. ఈ డీల్ విలువ 40.5మిలియన్ యూరోలు అంటే దాదాపు రూ.356 కోట్లు. అధునాతన డ్రైవర్ అసిస్టెన్స్ సిస్టమ్స్ సెన్సార్స్ మార్కెట్లోకి ప్రవేశించేందుకు ఇది ఉపయోగపడనుంది. ఆటోమోటివ్ పరిశ్రమలో అత్యంత వేగంగా ఎదుగుతున్న ఈ విభాగం 2030 నాటికి 43 బిలియన్ డాలర్ల స్థాయికి చేరుతుందన్న అంచనాలు ఉన్నాయి. వాటాల కొనుగోలు డీల్ 2023 ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికంలో పూర్తయ్యే అవకాశాలున్నాయని సోనా కామ్‌స్టార్ ఎడి వివేక్ విక్రమ్ సింగ్ తెలిపారు. తదుపరి దశ వృద్ధి కోసం సోనాతో భాగస్వామ్యం ఉపయోగపడగలదని నోవెలిక్ సహ వ్యవస్థాపకుడు వెల్కో మిహాయ్‌లోవిక్ చెప్పారు. గతేడాది నోవెలిక్ ఆదాయం 9.3మిలియన్ యూరోలుగా ఉండగా, లాభం 2.5 మిలియన్ యూరోలుగా నమోదైంది.

## టాటా ఏస్ ఎలక్ట్రిక్ డెలివరీలు షురూ

**ముంబై, జనవరి 10:** వాహన తయారీ సంస్థ టాటా మోటార్స్ ఏస్ ఎలక్ట్రిక్ మినీ ట్రక్ డెలివరీలు ప్రారంభించింది. ముందుగా 10 నగరాల్లో డెలివరీలను చేపట్టినట్లు కంపెనీ వెల్లడించింది. ఢిల్లీ, పుణె, ముంబై, బెంగళూరు, హైదరాబాద్, చెన్నై వీటిలో ఉన్నాయని వెల్లడించింది. ఈవిజెన్ పవర్‌ట్రెయిన్‌తో టాటా నుంచి తొలిసారిగా ఇది రూపుదిద్దుకుంది. 130 ఎన్ఎం గరిష్ట టార్క్‌తో 27 కిలోవాట్ పవర్ మోటార్ ఏర్పాటు ఉంది. ఒకసారి ఛార్జింగ్‌తో 154 కిలోమీటర్లు ప్రయాణిస్తుందని కంపెనీ తెలిపింది. 2022 మే నెలలో ఏస్ ఎలక్ట్రిక్‌ను టాటా మోటార్స్ ఆవిష్కరించింది. ఆ సందర్భంగా అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, బిగ్‌బాస్కెట్, సిటీ లింక్, డివోటి, లెక్స్‌ట్రాన్స్‌పోర్ట్, మూవింగ్, యేలో ఈవీతదితర కంపెనీలతో మొత్తం39వేల యూనిట్ల ఎలక్ట్రిక్ ఏస్‌సరఫరాకు ఒప్పందం కుదిరింది. కాగా పెట్రోల్,డీజిల్, సిఎన్‌జి వేరియంట్లలోనూ లభిస్తుంది.




## మూడు లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరి

**ముంబై, జనవరి 10:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం భారీ నష్టాల్లో ముగిసాయి. ఎఫ్ఐఐల అమ్మకాల ఒత్తిడి, ఫెడ్ వడ్డీరేట్ల భయాల కారణంగా, మంగళవారం సెన్సెక్స్ 700 పాయింట్లకుపైగా నష్టపోయింది. ఆరంభంలోనే డీలాపడిన సూచీలు రోజంతా అదే ధోరణిని కనబరచాయి. ఐటి, ఫైనాన్షియల్స్, బ్యాంకింగ్ సహా దాదాపు అన్ని రంగాల షేర్లలోనూ అమ్మకాల ఒత్తిడి నెలకొంది. దీంతో నిఫ్టీ 18వేల స్థాయి దిగువకు చేరింది. చివరికి సెన్సెక్స్ 632 పాయింట్లు క్షీణించి 60,115 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ 176పాయింట్లు క్షీణించి 17,925 వద్ద స్థిరపడింది. టాటా మోటార్స్, దివీస్ ల్యాబ్స్, అపోలో హాస్పిటల్స్, హిండాల్కో, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, బిపిసిఎల్ వంటి షేర్లు లాభపడ్డాయి. అదానీ ఎంటర్ ప్రైజెస్, ఐషర్ మోటార్స్, భారతీఎయిర్‌టెల్, అదానీ పోర్ట్స్, ఎస్‌బిఐ, భారతీ ఎయిర్‌టెల్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అటు డారుతో మారకంలో రూపాయి విలువ కూడా రూ.62 పైసలు పెరిగి రూ.81.85 స్థాయికి చేరింది. ఈ పతనంతో లక్షల కోట్ల బిఎస్ఇ మార్కెట్ విలువ తుడిచిపెట్టుకుపోయింది. బిఎస్ఇ మార్కెట్ విలువ నమోదు ప్రకారం సోమవారం నాటి రూ.282.99 లక్షల కోట్ల విలువతో పోలిస్తే దలాల్ స్ట్రీట్ రూ.3 లక్షల కోట్లను కోల్పోయింది. సోమవారం వెలువడ్డ టిసిఎస్ ఫలితాలు ఇన్వెస్టర్లను నిరాశపర్చాయి. దీంతో ఇంట్రాడేలో రెండుశాతం మేర నష్టపోయిన ఈ స్టాక్ చివరికి 1.11 శాతం క్షీణించి రూ.3,283 వద్ద నిలిచింది. టాటా మోటార్స్‌కు చెందిన జాగ్వార్ ల్యాండ్‌రోవర్ రిటైల్ విక్రయాలు 5.9శాతం పెరిగిన నేపథ్యంలో కంపెనీ షేరు ఇంట్రాడేలో 6శాతానికిపైగా పెరిగింది. చివరి 5.92 శాతం పుంజుకుని రూ.412.50 వద్ద నిలిచింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.